

ఆంధ్రజ్యోతి



గురువారం | 22-3-2018 | పేజీలు: 18 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 336 | శ్రీవిళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంతరుతువు, చైత్రమాసం, శుక్లపక్షం; తిథి: పంచమి మ. 1.52 తదుపరి షష్ఠి; నక్షత్రం: కృత్తిక సా. 6.05 తదుపరి రోహిణి; వర్జ్యం: ఉ. 6.33-8.05; దుర్ముహూర్తం: ఉ. 10.23-11.11, మ. 3.11-3.59; అమృతఘడియలు: మ. 3.46-5.18; రాహుకాలం: మ. 1.30-3.00 వరకు; సూర్యోదయం: 6.22; సూర్యాస్తమయం: 6.24 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ఎన్డీయే నుంచి టీడీపీ నిష్క్రమణను తొలుత 'లైట్'గా తీసుకున్న బీజేపీ వైఖరిలో కాస్త మార్పు కనిపిస్తోంది. రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని.. దూరం పెంచుకోవద్దని టీడీపీ ఎంపీలను బుజ్జగించే ప్రయత్నాలు జరిగినట్లు తెలుస్తోంది. అయితే హోదా ఇస్తున్నట్లు ప్రకటించి, విభజన హామీలన్నీ నెరవేరిస్తేనే స్వాగతిస్తామని, రాజీ ప్రసక్తే లేదని టీడీపీ తేల్చి చెప్పినట్లు తెలిసింది.



బుధవారం పార్లమెంటు ప్రాంగణంలో టీడీపీ ఎంపీల ఆందోళన

కలహమెందుకు.. కలిసుందాం!

నిధులివ్వడంలో జాప్యం నిజమే

ప్యాకేజీ సహాయం పూర్తి చేస్తాం

పోలవరానికి 1400 కోట్లు ఇచ్చాం

మీ పార్టీతో ఇతర విభేదాలేవీ లేవు

ఇంకా దూరం పెంచుకోవద్దు!

కేంద్ర మంత్రి రాజీ ప్రతిపాదన

సీఎంకు వివరించిన టీడీపీ ఎంపీలు

నాలుగేళ్లుగా మాటలే చెప్పారు

హోదాపై ప్రకటన చేయమనండి

విభజన హామీలపై స్పష్టత కావాలి

అప్పుడే స్వాగతిస్తామన్న సీఎం

రంగంలోకి కేంద్ర కీలక మంత్రి

(అమరావతి - ఆంధ్రజ్యోతి)

ఎన్డీయేకు కటీఫ్ చెప్పిన టీడీపీపై బీజేపీ వైఖరిలో కాస్త మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం... కేంద్ర ప్రభుత్వంలో కీలక శాఖ నిర్వహిస్తున్న మంత్రి ఒకరు మంగళవారం టీడీపీ ఎంపీల్లో కొందరితో మాట్లాడారు. "టీడీపీని దూరం చేసుకోవాలని మాకు లేదు. మమ్మల్ని శత్రువుగా చూడవద్దు. రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలో కొంత జాప్యం జరిగిన మాట వాస్తవమే. ఆ సమస్య పరిష్కరిస్తాం. హోదాకు సమానమైన ప్రయోజనాలతో ప్రకటించిన ప్రత్యేక ఆర్థిక సాయం కింద ఇవ్వాల్సిన నిధులు కూడా ఇస్తాం. దీనివల్ల మీ రాష్ట్రానికి ప్రయోజనం కలుగుతుంది" అని ఆయన వివరించారు. పరిస్థితి ఇక్కడిదాకా తెచ్చుకోకుండా ఉంటే బాగుండేదని ఆ కేంద్ర మంత్రి అభిప్రాయపడ్డారు. "టీడీపీతో మాకు ఇతరత్రా విభేదాలు ఏవీ లేవు. మీకు కూడా వేరే కారణాలు ఉన్నాయని మేం అనుకోవడం లేదు. కేంద్రంలో మీ మంత్రుల రాజీనామాకు ముందు ప్రధాని మీ ముఖ్యమంత్రికి ఫోన్ చేసి చర్చలకు

మిగతా 2వ పేజీలో...



బాబును బోనెక్కిస్తాం

అందుకు చేయాల్సిందంతా చేస్తాం

ప్రధానిని కలవడానికి కారణం ఉంది

చంద్రబాబు అవినీతిని మోదీ దృష్టికి తీసుకెళ్లా: సాయిరెడ్డి

18

ఉద్యమిద్దాం

రోజూ అరగంట నిరసన.. గంట ఎక్కువ పని చేద్దాం: సీఎం

నాకు జాతీయ రాజకీయాలపై ఆసక్తిలేదని, రాష్ట్రానికే పరిమితమవుతానని చెప్పాను. అయినప్పటికీ టీడీపీపై బీజేపీ అనుమానం పెంచుకుంది. అందుకే రాష్ట్రపతి ఎన్నికల్లో అవసరం లేకున్నా వైసీపీ మద్దతు తీసుకుంది.

నాలుగేళ్లు ఓపిగ్గా వేచి చూశాం. సామరస్యంగా అడిగినా వినిపించుకోలేదు. మా మంత్రులు రాజీనామాలు చేసినా పట్టించుకోలేదు. కేంద్రం ఇంత మొండిగా వ్యవహరించడం వెనుక వ్యూహం ఏంటి? ఏ భరోసాతో ఏపీపై ఇలా కఠినంగా వ్యవహరిస్తున్నారు?

- చంద్రబాబు

నల్లబ్యాడ్జీలతో కేంద్రానికి నిరసన

అవిశ్వాసం నుంచి తప్పించుకోలేరు

వాయిదా వేసేకొద్దీ ప్రజాగ్రహం



బుధవారం తిరుమలలో భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న సీఎం చంద్రబాబు దంపతులు

వైసీపీది లాలూచీ అవిశ్వాసం

మాది ప్రజల తరపున పోరాటం

పీఎంవోలో విజయసాయికేం పని?

వారి చిత్తశుద్ధి ఏమిటో తెలిసిపోతోంది

ఏపీపై కేంద్రానిది మొండి వైఖరి

ఎవరి భరోసాతో రాష్ట్రంపై కాఠిన్యం?

విభజనతో 20 ఏళ్లు వెనక్కి పోయాం

కేంద్రంపై సీఎం చంద్రబాబు ఫైర్

అమరావతి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): "కేంద్రం వైఖరికి నిరసనగా నల్లబ్యాడ్జీలు ధరిద్దాం. రోజూ అరగంట నిరసన తెలుపుదాం! గంటసేపు ఎక్కువ పని చేద్దాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆందోళనలకు మాత్రమే పరిమితమై అభివృద్ధిని విస్మరిస్తే మనకు మనమే నష్టం చేసుకున్న వాళ్లమవుతామన్నారు. అందుకే... జపాన్ తరహాలో అభివృద్ధికోసం పని చేస్తూనే కేంద్రంపై పోరాడాలన్నారు. బుధవారం ఆయన తిరుమలలో విలేకరులతో మాట్లాడారు. అక్కడి నుంచే ఎంపీలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆ తర్వాత అమరావతిలో జరిగిన 'సాధికార మిత్రల' సమావేశంలోనూ పాల్గొన్నారు. రాష్ట్రానికి జరిగిన అన్యాయం, కేంద్రంపై జరుగుతున్న

మిగతా 2వ పేజీలో...



టీడీపీ, వైసీపీ రాజకీయం!

వారు ఏమైనా చేసుకోనివ్వండి

మేం ఏపీకి న్యాయం చేస్తాం

కొత్తపల్లి గీతతో ప్రధాని మోదీ

16

నేడు జాతీయ రహదారుల దిగ్బంధం

లెఫ్ట్, వైసీపీ, జనసేన మద్దతు.. శాంతియుతంగా టీడీపీ నిరసన

16

నాలుగో రోజూ అదే తంతు

సభ ఆర్డర్‌లో లేదంటూ అవిశ్వాసం మళ్లీ పక్కకు

పట్టిసీమపై ఫైట్

6

అసెంబ్లీలో బీజేపీ - టీడీపీ మాటల యుద్ధం

విష్ణుకుమార్ ఆరోపణలు.. తిప్పికొట్టిన మంత్రులు











ఆఫీసు రూం వద్ద రేకుల కింద పేపర్లు దిద్దుతున్న దృశ్యం

వరండాల్లో వాల్యూయేషన్!

రేకుల కింద మూల్యాంకనం

విజయవాడ ఎస్‌ఆర్‌ఆర్‌లో ఇంటర్ పేపర్ల దిద్దుడు తీరు

వసతుల్లేక ఎగ్జామినర్ల పాట్లు

విజయవాడ(గవర్నర్‌పేట), మార్చి 21: లక్షలమంది ఇంటర్ విద్యార్థుల భవిష్యత్తు ఆన్సర్‌షీట్లలో నిక్షిప్తమయి ఉంది. ఆ జవాబు పత్రాలు ఇప్పుడు ఎగ్జామినర్ల చేతుల్లో ఉన్నాయి. ఇంతటి కీలక బాధ్యతలను నిర్వహిస్తున్న వీరికి వసతులు మాత్రం అంతంత

మిగతా 2వ పేజీలో...

ఫేస్‌బుక్ యుద్ధం!

డేటా లీక్‌పై కాంగ్రెస్, బీజేపీ సమరం

'ఎనలిటికా'తో హస్తం దోస్తీ: బీజేపీ

మీరే ఆ సేవలు వాడుకున్నారు: కాంగ్రెస్

సంస్థ సైట్‌లో బీజేపీ, కాంగ్రెస్, జేడీయూ

18





ఫేస్‌బుక్‌ను డిలీట్ చేయండి

వాట్సాప్ సహ వ్యవస్థాపకుడి సూచన

నాలుగేళ్ల క్రితం 20 వేల కోట్ల వాటా

ఏడాది క్రితమే అమ్ముకొన్న ఆక్టన్

వినియోగదారుల్లో అపనమ్మకాలు

ఫేస్‌బుక్ రాజీ పడిందనే సందేహాలు

ఏపీలో 'హీరో'

11

'చిత్తూరు'లో రేపు భూమిపూజ.. 3200కోట్ల పెట్టుబడి.. 15 వేల మందికి ఉపాధి





మరో కుంభకోణం.. దేశ ఆర్థిక రంగానికి ఇంకో కుదుపు.. ఈసారి తమిళనాడు వంతు! దక్షిణాది రాష్ట్రాల్లో వ్యాపార కార్యకలాపాలు సాగిస్తున్న 'కనిష్క్ గోల్డ్' దాదాపు 14 బ్యాంకులకు రూ. 1,000 కోట్ల దాకా టోపీ వేసినట్టు బయట పడింది. దొంగ దెబ్బతీసి, రాత్రికి రాత్రే బిచాణా ఎత్తేసిన ఈ సంస్థ డైరెక్టర్లు- ఇతర మహాచోరుల, దగాకోరుల దారిలోనే నడుస్తూ ఇప్పటికే మారిషస్ చెక్కేశారు.

12





రూ.1000 కోట్ల ఘరానా మోసం

14 బ్యాంకుల్ని ముంచిన కనిష్క్ గోల్డ్.. డైరెక్టర్లు పరార్

రికార్డులు తారుమారు.. ఏడాది కిందటే దుకాణం బంద్





అమరత్వ సిద్ధి పొందడమే జీవిత లక్ష్యం

ఈ చరాచర సృష్టిలో ప్రతిప్రాణికీ ఒక లక్ష్యముంది. మరి మానవులుగా ఉత్కృష్టంగా పుట్టిన మన లక్ష్యమేమిటి? సృష్టిలోని అన్ని జీవాలకూ మూలమైన శుద్ధ చైతన్యంలో కలిసిపోవడమే మానవజన్మ అంతిమ లక్ష్యం. ఆ లక్ష్యాన్ని చేరుకునే మార్గం? అసలైన నువ్వు ఎవరో తెలుసుకోవడమే. నువ్వు నీ భార్యకు భర్తవి. కొడుక్కి తండ్రివి. మనవడికి తాతవి. కానీ అవేవీ అసలైన 'నువ్వు' కాదు. బంధాలు మాత్రమే. నువ్వు అంటే నీ శరీరమూ కాదు. మరి అసలైన నువ్వు ఏమిటి? నీలో జ్యోతి స్వరూపంగా ఉన్న చైతన్యమే నువ్వు. అది ఉన్నంత కాలం నువ్వు 'శివం'. ఆ దివ్య చైతన్యం నీలో నుంచి వెళ్లిపోయిన మరుక్షణం నువ్వు 'శవం'. ఆధ్యాత్మిక పథంలో అసలుసిసలైన ఆలోచనాతత్వమిది. మనందరం దివ్యాత్మలమే. మనందరి స్వస్థానం ఆత్మచైతన్యమే. అందరం అక్కడి నుంచే వచ్చాం. ఆ ఎరుక మరచి 'నేను' అనే అహంకారంతో విర్రవీగుతున్నాం. ఎక్కడెక్కడో తిరుగుతున్నాం. ఏమేమో చేస్తున్నాం. దుష్కర్మలు, సత్కర్మలు చేసి వాటిని అనుభవించడానికి చావు పుట్టుకల మధ్య గిరగిర కొట్టుకుంటున్నాం. ఆ చక్రబంధాన్ని ఛేదించి శుద్ధ చైతన్యంలో కలిసిపోవడానికి ప్రయత్నం చేయాలి. ఆ అమరత్వ సిద్ధి పొందటమే, పొందగలగటమే మన జీవిత లక్ష్యం. అదే మన జీవనతత్వం. అందుకు ఉన్న ఏకైక మార్గం భగవంతుడి శరణాగతి చెయ్యడమే. చేసేది, చేయించేది భగవంతుడే అని మనసావాచా నమ్మి కర్మలను ఆచరిస్తే ఫలితం అంటక జన్మరాహిత్యం సిద్ధిస్తుంది. మనలోని జ్యోతిస్వరూప చైతన్యం శుద్ధచైతన్యంలో లయిస్తుంది.

-రమాప్రసాద్ ఆదిభట్ల

Paramjyothi పరంజ్యోతి



సహాయ ప్రొఫెసర్ల పోస్టులకు..
9 నుంచి స్క్రీనింగ్ టెస్ట్

- ఏపీపీఎస్సీ ద్వారా 11 సెంటర్లలో నిర్వహణ
- 1,109 పోస్టుల భర్తీకి ఏర్పాట్లు
- ఒక్కో పోస్టుకు 69 మంది అభ్యర్థుల పోటీ
- 25 నుంచి హాల్‌టికెట్ల పంపిణీ: గంటా

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని 14 విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న 1,109 అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్‌మెంట్‌లో భాగంగా ఏప్రిల్ 9 నుంచి 13 వరకు స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహిస్తున్నట్టు మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. పరీక్ష నిర్వహణ బాధ్యతను ఏపీపీఎస్సీకి అప్పగించామన్నారు. అనంతపురం, గుంటూరు, కడప, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ, శ్రీకాకుళం, హైదరాబాద్ సెంటర్లలో పరీక్ష జరుగుతుందన్నారు. మొత్తం 76,356 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఒక్కో పోస్టుకు 69 మంది పోటీ పడుతున్నారని, ఈ నెల 25 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని చెప్పారు. స్క్రీనింగ్ టెస్ట్ రెండు పేపర్లలో జరుగుతుందని, ఏప్రిల్ 9న పేపర్-1 టీచింగ్ అండ్ రిసెర్చ్ ఆప్టిట్యూడ్ (కామన్)పై ఉదయం 9 నుంచి 11.30 గంటల వరకు.. ఏప్రిల్ 10 నుంచి 13 వరకు పేపర్-2 సబ్జెక్టుల వారీగా ఉదయం 9.30 నుంచి 12.30 వరకు నిర్వహిస్తారన్నారు. రెండు పేపర్లలో కలిపి 300 మార్కులకు పరీక్ష జరుగుతుందన్నారు. తప్పు సమాధానాలకు నెగిటివ్ మార్కులు ఉంటాయన్నారు. ఓసీ కేటగిరీ అభ్యర్థులకు 40%, బీసీ అభ్యర్థులకు 35%, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ కేటగిరీ అభ్యర్థులకు 30% మార్కులను కనీస అర్హతగా నిర్ణయించినట్లు వివరించారు. మరోవైపు... రాష్ట్రంలోని అన్ని వర్సిటీలకు కలిపి పీహెచ్‌డీ అడ్మిషన్లకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ నిర్వహించనున్నట్టు మంత్రి గంటా తెలిపారు. గతంలో కొన్ని వర్సిటీల్లో అడ్మిషన్లపై ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు.

కలహమెందుకు

(మొదటి పేజీ తరువాయి)

రావాలని కోరారు. వస్తే బాగుండేది. ఇప్పటికైనా మీరు చొరవ తీసుకొని మాట్లాడండి" అని ఆయన వారిని కోరారు. వాతావరణం బాగుండాలనే ఉద్దేశంతోనే నాబార్డ్ నుంచి పోలవరం ప్రాజెక్టుకు ఇవ్వాల్సిన రూ.1400 కోట్లు కూడా తాజాగా మంజూరు చేయించామని, అర్థం చేసుకోవాలని ఆయన వారితో అన్నారు.

ఆ పని ముందే చేసి ఉంటే...

నాలుగేళ్లు చూసీచూసీ విసిగిపోయిన తర్వాతే తాము కేంద్ర మంత్రివర్గం నుంచి, ఎన్డీయే నుంచి బయటకు వచ్చామని టీడీపీ ఎంపీలు సదరు కేంద్ర మంత్రికి చెప్పారు. ఇచ్చే నిధులేవో ముందే ఇచ్చి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చి ఉండేది కాదని అన్నారు. "జైట్లీ విలేకరుల సమావేశం పెట్టి రాష్ట్రానికి ఇక ఇచ్చేదేమీ లేదన్నట్లుగా మాట్లాడటం వల్లే వాతావరణం చెడిపోయింది. మా మంత్రులు రాజీనామా చేశారు. ప్రధానిని మా ముఖ్యమంత్రి ఎన్నిసార్లు కలిసి మాట్లాడినా ఫలితం లేకపోయింది. మా కేంద్ర మంత్రులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన మర్నాడు ప్రధాని ఫోన్ చేసి మాట్లాడారు. అప్పటికే నిర్ణయం తీసుకోవడం జరిగిపోయింది" అని వారు వివరించారు. ఈ విషయాలను ఎంపీలు బుధవారం తమ పార్టీ అధినేత చంద్రబాబుకు వివరించారు. "ఇలాంటి మాటలు ఎన్నోసార్లు చెప్పారు. వారికి సమయం ఇవ్వాలని మనం ఎంతో సహనంతో నాలుగేళ్లు ఎదురు చూశాం. ఇంకా అవే మాటలు చెబితే ఎలా? హోదా ఇవ్వడానికి ముందుకు వచ్చి ప్రకటన చేయమనండి. విభజన హామీలన్నీ నెరవేర్చమనండి. స్వాగతిద్దాం. అది తప్ప మరో మాట లేదు. అదే మన వైఖరి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

అంతకు ముందు ఇలా...

మహారాష్ట్రకు చెందిన ఒక సీనియర్ మంత్రి కొద్ది రోజుల క్రితం ఢిల్లీలో తమ పార్టీ అధిష్ఠాన ప్రముఖుడిని కలిశారు. టీడీపీని వదులుకోవడం తప్పని, నమ్మకంగా ఉన్న మిత్రపక్షాన్ని దూరం చేసుకోవడంపై పార్టీలో కూడా అసంతృప్తి ఉందని ఆయనతో అన్నారు. అయితే... ఇందులో తమ తప్పేమీ లేదని బీజేపీ ప్రముఖుడు స్పందించారు. "మనం ఊహించనంత వేగంగా ఆ పార్టీ మనకు దూరం అయింది. అంత వేగంగా నిర్ణయాలు తీసుకొంటారని అనుకోలేదు. ఏదైనా చేయడానికి మనం సిద్ధంగా ఉన్నాం. మీకు ఏవైనా మార్గం ఉంటే మాట్లాడండి" అని సూచించారు. దీంతో... సదరు మంత్రి ఏపీలో తనకు బాగా పరిచయం ఉన్న టీడీపీ సీనియర్ ఎమ్మెల్యేకు ఫోన్ చేశారు. చంద్రబాబుతో తాను మాట్లాడదామని అనుకొంటున్నానని అన్నారు. అయితే, ఈ అంశం చాలా దూరం వెళ్లిపోయిందని, ఇప్పుడు ఈ స్థాయిలో మాట్లాడటం సాధ్యం కాదని ఆయన తేల్చేశారు.

శ్రీవారి సేవలో
సీఎం కుటుంబం

- మనవడి పుట్టిన రోజున స్వామి దర్శనం



తిరుమల, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ముద్దుల మనవడు దేవాన్ష్ పుట్టిన రోజు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కుటుంబ సభ్యులు తిరుమల వెంకన్నను దర్శించుకున్నారు. దేవాన్ష్‌తోపాటు చంద్రబాబు తన సతీమణి భువనేశ్వరి, కుమారుడు లోకేశ్, కోడలు బ్రాహ్మణి, వియ్యంకుడు బాలకృష్ణ దంపతులు... బుధవారం ఉదయం 8 గంటలకు మొదటి వైకుంఠం క్యూకాంప్లెక్స్‌కు చేరుకున్నారు. అక్కడి నుంచి క్యూలో మహద్వారం వద్దకు చేరుకోగానే అర్చకులు ముఖ్యమంత్రికి ఇస్తికఫాల్ స్వాగతం పలికారు. ఆలయంలోకి ప్రవేశించిన సీఎం బలిపీఠం, ధ్వజస్తంభాన్ని తాకుతూ మొక్కుకున్నారు. ఆ తర్వాత అంతా కలిసి మూలమూర్తిని దర్శించుకున్నారు. జియ్యంగార్లు సీఎం మెడలో శేషవస్త్రాన్ని వేశారు. ఆ తర్వాత విమాన ప్రాకారం గుండా వస్తూ హుండీలో కానుకలు సమర్పించారు. పడికావలివద్ద ఇటీవల ఏర్పాటు చేసిన కదిలే పైకప్పు (మూవింగ్‌రూఫ్) పని తీరును చంద్రబాబు పరిశీలించారు. రంగనాయకుల మండపంలో సీఎం, ఆయన కుటుంబ సభ్యులకు వేదపండితులు ఆశీర్వచనం పలికారు. టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్, జేఈవో శ్రీనివాసరాజు స్వామివారి చిత్రపటం, లడ్డూ ప్రసాదాలు, విళంబినామ సంవత్సరం పంచాంగం అందజేశారు.



తాతను అనుకరిస్తూ ధ్వజస్తంభాన్ని మొక్కుతున్న దేవాన్ష్

భక్తులకు అన్నం వడ్డించి..

దేవాన్ష్ నాలుగో పుట్టిన రోజును పురస్కరించుకుని ఒక రోజు అన్నప్రసాద వితరణకు అయ్యే ఖర్చు రూ.26 లక్షలను ఆన్‌లైన్ ద్వారా టీటీడీకి జమ చేశారు. ఆ రశీదును దేవాన్ష్ చేతులమీదుగా అధికారులకు అప్పగించారు. అంతకుముందే కుటుంబ సభ్యులతో కలిసి సీఎం చంద్రబాబు వెంగమాంబ నిత్యాన్నదాన భవన సముదాయానికి చేరుకున్నారు. భక్తులకు అన్నప్రసాదాలను వడ్డించారు. అనంతరం భక్తులకు వడ్డించే అల్పాహారాన్నే సీఎం, ఆయన కుటుంబ సభ్యులు స్వీకరించారు. దేవాన్ష్ నాలుగో సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా తమ కులదైవాన్ని దర్శించుకున్నామని... దేవాన్ష్ మంచి పౌరుడిగా ఎదగాలని కోరుకున్నానని చంద్రబాబు చెప్పారు.

కశ్మీర్‌లో భీకర ఎన్‌కౌంటర్.. 10 మంది మృతి

- ఐదుగురు ఉగ్రవాదుల హతం
- ఐదుగురు జవాన్లు వీరమరణం

శ్రీనగర్, మార్చి 21: జమ్ముకశ్మీరులోని కుప్వారా జిల్లాలో ఉగ్రవాదులు నియంత్రణ రేఖను దాటి భారత భూభాగంలోకి ప్రవేశించారు! హల్మత్‌పొరా ప్రాంతంలో బీఎస్ఎఫ్, సైన్యం కళ్లుగప్పి ఎల్‌వోసీ దాటిన ఉగ్రవాదులు షంసాబారి పర్వత శ్రేణులు దాటి 8 కిలోమీటర్లు ముందుకొచ్చారు! అప్పటికే అక్కడున్న మరికొందరు ఉగ్రవాదులతో కలిసి కుప్వారా పట్టణంవైపు వస్తుండగా మంగళవారం ఉదయం స్థానిక పోలీసుల కంట పడ్డారు. పోలీసులను చూసి ఉగ్రవాదులు అటవీ ప్రాంతంలోకి పారిపోయేందుకు ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు, సైన్యం, సీఆర్‌పీఎఫ్ సంయుక్తంగా వారిపై ఎదురుదాడికి దిగారు. మంగళవారం ఉదయం మొదలైన భీకర ఎన్‌కౌంటర్ సుమారు 48 గంటల పాటు కొనసాగింది. ఉగ్రవాదులు స్థానిక మసీదుల్లో నక్కి భద్రతా దళాలపై కాల్పులు జరిపారు. భద్రతా దళాలు మంగళవారమే నలుగురు ముష్కరులను మట్టుబెట్టాయి. ఐదో ఉగ్రవాదిని బుధవారం హతమార్చాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు భద్రతా సిబ్బంది కూడా మరణించారు. వీరిలో ఇద్దరు పోలీసులు, ముగ్గురు జవాన్లు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఓ సైనికుడు గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు వెల్లడించారు. కుప్వారా వైపు దూసుకొచ్చింది పాక్ ఉగ్రవాదులేనని అనుమానం వ్యక్తం చేశారు. అమరులైన భద్రతా సిబ్బందికి జమ్మూకశ్మీర్ సీఎం మెహబూబా ముఫ్తీ నివాళులర్పించారు.



ఎన్‌కౌంటర్‌లో మరణించిన జవాన్ల మృతదేహాలు

ఉద్యమిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

పోరాటం గురించి మూడుచోట్ల వివరించారు. వైసీపీపై విరుచుకుపడ్డారు. "వైసీపీది లాలూచీ అవిశ్వాసం. తెలుగుదేశం పార్టీది ఐదుకోట్ల ప్రజల తరపున పెట్టిన అవిశ్వాసం! రెండింటి మధ్య చాలా తేడా ఉంది" అని చంద్రబాబు తెలిపారు. అవిశ్వాసం పెట్టిన వైసీపీకి ప్రధానమంత్రి కార్యాలయంలో పనేంటని ప్రశ్నించారు. "అక్కడున్న విజయసాయిరెడ్డిని ఫొటో తీయగానే పీఎంవో సిబ్బంది మీడియాను గదమాయించారు. ఒకవైపు అవిశ్వాసమంటారు. మరోవైపు పీఎంవోలో ఉంటారు. వైసీపీ చిత్తశుద్ధి అక్కడే తెలిసిపోతోంది" అని వ్యాఖ్యానించారు. "మనకు ఎవరిమీద కోపం లేదు. ఎవరిమీదా ద్వేషం లేదు. కేంద్ర పెద్దలు చెప్పిన మాట నిలబెట్టుకోలేదు. పైపెచ్చు అన్యాయం చేశారనే భావన ప్రజల్లో ఉంది" అని చంద్రబాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమస్యలు జాతీయ స్థాయి అంశంగా మారాయన్నారు. బీజేపీ మినహా అన్ని పార్టీలు ఏపీ పట్ల సానుభూతిగా ఉన్నాయని, మద్దతు ఇస్తున్నాయని తెలిపారు. ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఎంపీలకు సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో అవిశ్వాసం నోటీసును అనుమతించాల్సిందేనన్నారు. సభను వాయిదాలు వేసుకుంటూ పోతే మరింత ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. "అవిశ్వాసంపై చర్చకు అంతా సన్నద్ధం కావాలి. చట్టంలో కేంద్రం ఏం చేస్తానంది? ఏం చేశారు? ఇంకా ఏం చేయాలి? అనే అంశాలపై అందరికీ అవగాహన ఉండాలి. దానిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి" అని ఎంపీలను ఆదేశించారు. 1985 ఆగస్టు సంక్షోభంలో 161మంది ఎమ్మెల్యేలు చివరివరకూ ఒకే మాటమీద నిలిచి విజయం సాధించారని గుర్తు చేశారు. ఇప్పుడూ ఎంపీలందరిలో అదే స్ఫూర్తి కనిపించాలన్నారు.

> నవ్యాంధ్రకు ఎంత చేసినా తక్కువే! విభజనతో నవ్యాంధ్ర 20 ఏళ్లు వెనక్కుపోయింది. ఎంత కష్టపడినప్పటికీ తలసరి ఆదాయంలో తెలంగాణకంటే రూ.33వేలు వెనుకున్నాం. ఇది మీరు చేసింది కాదా? ఈ అగాథాన్ని పూడ్చాలంటే కేంద్ర ఎంతో తోడ్పాటు అందించాలి. చేయాల్సిన దానితో పోల్చుకుంటే చేసింది చాలా స్వల్పం!
>
> - చంద్రబాబు

పోరాటం... అభివృద్ధి!

జపాన్ తరహాలో అభివృద్ధిని కొనసాగిస్తూనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చేదాకా పోరాడతామని చంద్రబాబు స్పష్టం చేశారు. "రాష్ట్ర ప్రజానీకం ఇప్పటికే ఎన్నో కష్టాలు, ఇక్కట్లు ఎదుర్కొంది. 60 సంవత్సరాలు శ్రమించిన తరువాత విభజన జరిగి అక్కడి నుంచి కట్టుబట్టలతో అమరావతికి వచ్చేశాం.

వెంకన్నా... దీవించు!

రాష్ట్ర సమస్యలను పరిష్కరించేలా ఆశీర్వదించాల్సిందిగా వెంకన్నను ప్రార్థించానని చంద్రబాబు తెలిపారు. "మీ పాదాల చెంత ఉండే తెలుగుజాతి దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే అత్యున్నత స్థానంలో ఉండేలా దీవించాలని వేడుకున్నాను. స్వామివారు మన ఆకాంక్షలను నెరవేరుస్తారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశంలోనే అగ్రగామిగా నిలిపేలా శక్తిని ప్రసాదించాలని వేడుకున్నాను" అని చంద్రబాబు తిరుమలలో తెలిపారు.

విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలు, పార్లమెంటులో ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేర్చకపోవడంతో మళ్లీ పోరాడే పరిస్థితి నెలకొంది" అని తెలిపారు. ఎన్ని విధాలుగా చెప్పినా వినకపోవడంతోనే కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టి దేశంలో ఉండే అన్ని పార్టీల సహకారంతో ప్రజలకు న్యాయం జరిగేలా పోరాడుతున్నామని చంద్రబాబు వివరించారు.

ఎవరికైనా మద్దతు!

రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోసం ప్రతిపక్షంతో పాటు ఎవరు ఆందోళన చేపట్టినా సహకరిస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. అయితే, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రాష్ట్రాభివృద్ధికి పెట్టుబడులు పెట్టేవారు ముందుకు రారని తెలిపారు. "చిన్న పిల్లలను ఎంత జాగ్రత్తగా చూసుకోవాలో... కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని కూడా అంతే జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ముంది. లేదంటే ప్రజలు నష్టపోతారు" అని అన్నారు. హక్కులను కాపాడుకోవడంలో రాజీలేదని తేల్చి చెప్పారు. "రాష్ట్ర ప్రభుత్వం అడుగుతున్నవి గొంతెమ్మ కోర్కెలు కాదు? చట్టంలో పెట్టిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నాం. రాష్ట్రాభివృద్ధి కోసం ఎన్ని త్యాగాలు చేయడానికైనా సిద్ధం" అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

వరండాల్లో వాల్యూయేషన్!

(మొదటి పేజీ తరువాయి)

మాత్రంగానే ఉన్నాయి. ప్రశాంత వాతావరణంలో, సమ్యక్ దృష్టితో పరీక్ష పేపర్ల మూల్యాంకనం జరపాల్సిన అధ్యాపకులు ఆసాంతం ఆందోళన, ఒత్తిళ్ల మధ్య పని చేయాల్సిన పరిస్థితి! తమకు ఏ గదిని కేటాయిస్తారు..ఎక్కడ కూర్చోమంటారనేది తెలియక ఎగ్జామినర్లు టెన్షన్‌కు గురి అయిన దృశ్యం రాజధాని నగరం విజయవాడలో బుధవారం కనిపించింది.

విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల కేంద్రంగా ఈ నెల 16వ తేదీనుంచి ఇంటర్ పరీక్ష పేపర్ల మూల్యాంకనం కొనసాగుతోంది. వచ్చే నెల మూడో తేదీనాటికి సుమారు అరవై వేల పరీక్ష పేపర్ల వాల్యూయేషన్ జరగాల్సి ఉంది. బుధవారం నిర్వహించిన మూల్యాంకనంలో దాదాపు 16 వందల మంది ఎగ్జామినర్లు పాల్గొన్నారు. ఇప్పటిదాకా రెండు దశల వాల్యూయేషన్ పూర్తయింది. మూడో దశలో.. సంస్కృతం, ఇంగ్లీషు, తెలుగు, హిందీ, మ్యాథ్స్, సివిక్స్, ఫిజిక్స్, ఎకనామిక్స్, కెమిస్ట్రీ, హిస్టరీ.. ఇలా ఎక్కువ సబ్జెక్టులపై వచ్చిన పేపర్లను క్లియర్ చేయాల్సి ఉంది. దీనికోసం భారీఎత్తున ఎగ్జామినర్లు ఈ కేంద్రానికి చేరుకొన్నారు. వీరితోపాటు 183 మంది చీఫ్ ఎగ్జామినర్లు, 234 మంది స్క్రూటినైజర్లు, 34 మంది సబ్జెక్ట్ ఎక్స్‌పర్టులు ప్రత్యక్షంగా పాల్గొంటున్నారు. అయితే, ఆ స్థాయి వసతులు ఈ కాలేజీలో లేవు. ఎగ్జామినర్లు కూర్చోడానికి సరిపడా గదులు లేవు. దీంతో కాలేజీ వరండాలోనే బెంచీలు వేశారు. ఎగ్జామినర్లు ఆ బెంచీలపై సర్దుకొని కూర్చొని వాల్యూయేషన్ చేయడం కనిపించింది. కాలేజీ ఆవరణలో కొంతమంది, ఆఫీస్ రూమ్ వద్ద రేకుల షెడ్డుల కింద మరికొంతమంది పేపర్లు దిద్దారు. ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ కళాశాల విజయవాడలోనే అతిపెద్ద విద్యాలయం. ఇందులోనే ఇంటర్, డిగ్రీ కాలేజీలు ఉన్నాయి. ఈ రెండు కాలేజీలను కలుపుకొంటే.. ఇన్విజిలేషన్‌కు ఏ ఇబ్బందీ ఉండేది కాదు. అయితే, ప్రస్తుతం డిగ్రీ కాలేజీలో వార్షిక పరీక్షలు జరుగుతున్నాయి. దీంతో ఇంటర్ తరగతి గదులను మాత్రమే మూల్యాంకనానికి కేటాయించారు. ఆ అరకొర వసతిలోనే ఎలాగో సర్దుకొందామంటే.. అడుగడుగునా ఎదురవుతున్న ఇబ్బందులు ఎగ్జామినర్లకు పెద్ద పరీక్షగా మారాయి. తరగతి గదుల్లో సరిపడా లైటింగు లేదు. వేసవి ఉక్కపోతకు ఫ్యాన్లు తిరగడం లేదు. రేకుల కింద బల్లలపై కూర్చున్నవారు ఎండ తాపానికి అల్లాడిపోయారు. అధ్యాపకులు చెమటలు కక్కుతూనే తొలి రోజు మూల్యాంకనం పూర్తిచేశారు. కాగా, ఈ కేంద్రంలో మొత్తం 5,73,992 పేపర్ల మూల్యాంకనం కొనసాగుతోంది. ఇందులో మొదటి సంవత్సరం ఇంటర్మీడియెట్‌కు చెందిన 3,03,241 పేపర్లు, రెండో సంవత్సరానికి చెందిన 2,70,751 పేపర్లు ఉన్నాయి.



ఎగ్జామినర్ల డ్యూటీ కోసం నిరీక్షిస్తున్న అధ్యాపకులు

గదుల కొరత నిజమే..

కళాశాలలో తరగతి గదులకు కొరత ఉన్న మాట నిజమే. కానీ, ఎగ్జామినర్లకు ఆ ఇబ్బంది తెలియకుండా అన్ని చర్యలూ తీసుకొన్నాం. గదుల్లో కాంతివంతమైన లైట్లు అమర్చాం. మరికొన్ని ఫ్యాన్లు బిగించాం. మంచినీటికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఈనెల 16న మొదలయిన మూల్యాంకన ప్రక్రియ సజావుగా సాగుతోంది.

- ఆర్ఐవో సీ శివ సత్యనారాయణరెడ్డి

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
అనంతపురం	40.5	22.8
కర్నూలు	40.1	25.9
చిత్తూరు	38.3	23.5
హైదరాబాద్	37.6	24.8
విజయనగరం	37.0	24.0
నెల్లూరు	36.9	22.0
విజయవాడ	36.6	24.1
రాజమండ్రి	36.5	24.0
ఒంగోలు	35.6	23.8
ఏలూరు	35.0	22.0
శ్రీకాకుళం	34.0	21.0

అనంతపురంలో 40.5 డిగ్రీలు

విశాఖపట్నం, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రాయలసీమ బుధవారం ఉడికిపోయింది. ఉదయం నుంచి ఎండ తీవ్రత కొనసాగింది. మధ్యాహ్నానికి వేడి వాతావరణం నెలకొంది. వడగాడ్పులు లేకపోయినా ప్రజలు తారెత్తిపోయారు. అనంతపురంలో 40.5, కర్నూలులో 40 డిగ్రీలు నమోదైంది. బుధవారం దేశంలో అత్యధికంగా పగటి ఉష్ణోగ్రత అనంతపురంలోనే నమోదైంది. కోస్తాలో కూడా ఎండలు కొనసాగాయి. రానున్న రెండు, మూడురోజుల్లో ఎండలు మరింత తీవ్రంగా వుంటాయని వాతావరణ నిపుణులొకరు తెలిపారు. రాయలసీమ, కోస్తాలో పలుచోట్ల వేడితీవ్రత పెరుగుతుందన్నారు.



రాక్షసులకు, మీకు తేడా లేదు

నేను అందంగా ఉన్నానంటూ కర్ణాటక మాజీ డీజీపీ సంగళియణ్ణ వ్యాఖ్యలు పితృస్వామ్య వైఖరిని తేటతెల్లం చేస్తున్నాయి. అఘాయిత్యం జరిగేటపుడు బాలికలు లొంగిపోవాలని ఆయన ఇచ్చిన సలహా చాలా దారుణం. రాక్షసులకి ఇలాంటి వాళ్లకు తేడా ఏంటి?


- మాజీ డీజీపీపై నిర్భయ తల్లి మండిపాటు



ఐఐటీ సీటు సాధిస్తే ల్యాప్‌టాప్

నీట్, జేఈఈ, ఎంసెట్ కోసం ప్రభుత్వ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులంతా కష్టపడి చదవండి. ఐఐటీ సీటు సాధించే విద్యార్థులకు ల్యాప్‌టాప్ ఇస్తా. ఫీజు చెల్లిస్తా. ఎంబీబీఎస్, వెటర్నరీ, అగ్రికల్చర్ సీట్లు పొందినవారికీ ప్రోత్సాహకాలిస్తా.

- మంచిర్యాల కలెక్టర్ ఆర్వీ కర్ణన్



మాంసం మోతాదు మించితే కాలేయానికి చేటు

జెరుసలెం, మార్చి 21: నిల్వ ఉంచిన మాంసం ఎక్కువగా తీసుకుంటే కాలేయానికి ప్రమాదమని పరిశోధనలో వెల్లడైంది. మాంసం మోతాదుకు మించి తీసుకోవడం వల్ల నాన్ ఆల్కహాలిక్ ఫ్యాటీ లివర్ డిసీజ్ (ఎన్ఏఎఫ్ఎల్‌డీ) వచ్చే అవకాశముందని పరిశోధకులు చెప్పారు. ముఖ్యంగా పురుషుల్లో బీఎంఐలో భారీ మార్పులు జరిగి జీవక్రియ దెబ్బతింటుందని ఇజ్రాయిల్‌లోని యూనివర్సిటీ ఆఫ్ హైఫా పరిశోధకులు వెల్లడించారు. ఎన్ఏఎఫ్ఎల్‌డీ ఉన్న వారికి కేన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు.

జీవం పుట్టుకలో సైనైడ్ పాత్ర!


బోస్టన్, మార్చి 21: సైనైడ్ పేరు వినగానే ప్రమాదకరమైన విషం అని గుర్తుకు వస్తుంది. కానీ భూమి మీద జీవం పుట్టుకలో సైనైడ్ పాత్ర ఉండొచ్చని పరిశోధకులు చెబుతున్నారు. సైనైడ్, కాపర్ మిశ్రమంపై అతినీలలోహిత కిరణాలు ప్రసరించినప్పుడు చక్కెర పోషకాలు ఏర్పడి.. భూమి మీద జీవం పుట్టుక మొదలైందని అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.



పెన్షన్ తీసుకోడానికీ ఆధార్ ఉండాలా?

- కేంద్రానికి సుప్రీం సూటి ప్రశ్న
- మొత్తం డేటా సేకరణ, సమీకృతం ఎందుకు?
- డేటా ఎంతవరకూ సురక్షితం? గోప్యత మాటేంటి?
- ఆధార్‌పై సుప్రీంలో త్వరలో పీపీటీ.. కేంద్ర అభ్యర్థనకు బెంచ్ ఓకే

న్యూఢిల్లీ, మార్చి 21: ఆధార్ వ్యవహారంపై ఓ పవర్‌పాయింట్ ప్రజంటేషన్‌ను సుప్రీంకోర్టులో ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలని కేంద్రం అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించింది. విశిష్ట సంఖ్య ప్రాధికార సంస్థ సీఈఓ అజయ్ భూషణ్ పాండే ఈ పీపీటీ ఇస్తారని పేర్కొనగా ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం అందుకు అంగీకరించింది. ఇది ఎప్పుడు ఎలా అన్నది తరువాత నిర్ణయిస్తామని ఛీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా తెలిపారు. ఆధార్ అవసరంపై అటార్నీ జనరల్ కేకే వేణుగోపాల్- ధర్మాసనానికి విపులంగా వివరించారు. మీ లక్ష్యం కేవలం పౌరుడి గుర్తింపు మాత్రమే అయినపుడు ప్రస్తుతం మీరు అనుసరిస్తున్న మార్గం కంటే తక్కువ స్థాయిలో ఆ వివరాన్ని సాధించే మార్గాలున్నాయి.. వాటిని ఎందుకు అనుసరించరు? అదీ గాక- డేటాను క్రోడీకరించడం అసలు అవసరం లేనేలేదు.. ఎందుకు చేస్తున్నారు అని బెంచ్ ప్రశ్నించింది. ఇందుకు ఉదాహరణగా సింగపూర్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రస్తావించింది. "సింగపూర్‌లో ప్రతీ వ్యక్తికీ ఓ చిప్ ఉన్న కార్డు ఇస్తారు. అందులో చాలా తక్కువ వివరాలే ఉంటాయి. అసలైన వ్యక్తిగత వివరాలన్నీ ఆ వ్యక్తి వద్దే ఉంటాయి. వాటిని సేకరించాలని అక్కడి ప్రభుత్వం భావించడం లేదు" అని బెంచ్ వివరించింది. దీనికి సమాధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఇస్తామని అటార్నీ జనరల్ తెలిపారు. పదవీ విరమణ చేసిన ఒక ఉద్యోగి తన పెన్షన్ తీసుకోడానికి కూడా ఆధార్ అడుగుతున్నారు. ఇది దారుణం కాదా? వారు మాజీ ప్రభుత్వోద్యోగులు. ప్రభుత్వానికి వారిపై నమ్మకం ఉంటుంది. వారి గుర్తింపుపై అసలు సందేహమే ఉండరాదు కదా? అని బెంచ్ ప్రశ్నించింది. " పెన్షనర్ల అకౌంట్లను ఎవరికి వారు వ్యక్తిగతంగా ఆపరేట్ చేసుకుంటారు. మా నాన్న మాజీ ఛీఫ్ జస్టిస్ వైవీ చంద్రచూడ్ కూడా తన పెన్షన్ అకౌంట్‌ను తానే స్వయంగా చూసుకునే వారు. 70-80 ఏళ్ల వయసు వచ్చిన వారిని మీరు మీ ఐడెంటిటీ చూపితేనే పెన్షనిస్తాం అని అనడం ఎంతవరకూ కరెక్టు?" అని జస్టిస్ డీవై చంద్రచూడ్ నిలదీశారు. ఒకరి పేరున మరొకరు తీసుకుంటారనే ఆలోచనతో అందరినీ ఇబ్బంది పెట్టడం సరికాదు అని ఛీఫ్ జస్టిస్ దీపక్ మిశ్రా పేర్కొన్నారు. ఆధార్ వల్ల గోప్యత, వ్యక్తిగత గౌరవం, నిఘా, ఇచ్చిన వివరాలకు భద్రత లేకపోవడం, క్రోడీకరణ వల్ల అందరికీ తమ డేటా తెలియడం... మొదలైనవెన్నో ముడిపడి ఉన్నాయని, కేవలం కొద్దిమంది ఉగ్రవాదుల ఆచూకీ కోసం- మొత్తం జనాభాను ఈ కార్డు ద్వారా రచ్చ చేయడం తప్పు అని పిటిషనర్లు వాదిస్తున్నట్లు బెంచ్ - అటార్నీ జనరల్ దృష్టికి తీసుకెళ్లింది. దీనికి బదులిచ్చిన కేకే వేణుగోపాల్- 'ఆర్టికల్ 21 కింద జీవించే హక్కు ప్రధానంగా రెండు విధాలు. ఒకటి- ఆహారం, విద్య..మొదలైనవి పొందే హక్కు. రెండోది-ఆత్మగౌరవం, గోప్యతలకు సంబంధించినది. ఆధార్ తేవడానికి ముందు-చాలా సంక్షేమ పథకాలు పక్కదారి పట్టేవి.లబ్ధిదారుడికి అందాల్సిన ఆహారం- జీవించే హక్కు కిందకే వస్తుంది. ఇక్కడ గోప్యత అనే అంశం ముఖ్యం కాదు' అని వాదించారు. నిమ్నవర్గాల గోప్యత కూడా ముఖ్యమే అన్న బెంచ్ ప్రశ్నకు- దీనిని పరిరక్షించడానికి సకల చర్యలూ ప్రభుత్వం తీసుకొంటోంది. 2006 నుంచి నేటి దాకా 61 కమిటీలు రకరకాల సిఫార్సులు చేశాయని, వాటిని పరిశీలించి- ఓ సమగ్రవిధానం తెస్తున్నామని ప్రభుత్వం వివరించింది. ఆధార్‌తో అసలైన లబ్ధిదారుల గుర్తింపు వీలవుతుందని వివరించారు.



రైల్వే భద్రతా దళంలో 9,500 పోస్టుల భర్తీ!

- నోటిఫికేషన్ జారీ.. మహిళలకు 50% ఉద్యోగాలు

న్యూఢిల్లీ, మార్చి 21: రైల్వే భద్రతా దళం (ఆర్పీఎఫ్)లో 9,500 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. భారతీయ రైల్వే బుధవారం ఈ మేరకు ట్వీట్ చేసింది. మొత్తం పోస్టుల భర్తీలో యాభై శాతం కోటాను మహిళలకు కేటాయించనున్నట్లు పేర్కొంది. ఇది మహిళా నిరుద్యోగులకు గొప్ప వార్త అని తెలిపింది. కాగా.. ఇటీవలే భారతీయ రైల్వే 90వేల పోస్టుల భర్తీకి వేర్వేరు నోటిఫికేషన్లు జారీ చేసిన విషయం తెలిసిందే.





ఇరాక్‌లో నాలుగేళ్లక్రితం ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు అపహరించిన 39మంది భారతీయ వలస కార్మికులు ఇక లేరన్న వార్త దేశాన్ని నిర్ఘాంత పరిచింది. ఈ కార్మికులను ఉగ్రవాదులు కాల్చి చంపి మోసుల్ పట్టణం సమీపంలోని బదోష్ అనే గ్రామం సమీపంలో పూడ్చిపెట్టినట్టు రాజ్యసభలో సుష్మాస్వరాజ్ ప్రకటించారు. డీఎన్ఏ పరీక్షల ఆధారంగానే ఈ మాట చెబుతున్నట్టుగా ఆమె చేసిన ఈ ప్రకటన, గతంలో ఆమె ఇదే సభలో పలుమార్లు చేసిన వ్యాఖ్యకు అనుగుణంగానే ఉన్నది. కచ్చితంగా తేలనంతవరకూ ఎవరూ మరణించినట్టు కాదన్న సూత్రం ఆధారంగా ఆమె ఇంతకాలం వారు జీవించివున్నారన్న వాదన కొనసాగిస్తూ వచ్చారు. కార్మికుల విషయంలో ప్రభుత్వం ఇన్నాళ్లూ తప్పుదోవపట్టించిందన్న విపక్షాల విమర్శలను అటుంచితే, ఈ నాలుగేళ్లకాలంలో ప్రభుత్వం ఆశాభావంతో కాక, నిర్ధారణ వ్యవహరించిందనడానికి ఇప్పుడు ఈ వార్త ఈ కార్మిక కుటుంబాల వారికి గుండెల్లో ఒక్కసారిగా పిడుగుపడింది.

హర్జిత్ మసీహ్ అనే ఓ కార్మికుడు ఉగ్రవాదుల చెరనుంచి తప్పించుకొని స్వదేశం తిరిగివచ్చిన తరువాత ఏం చెప్పాడో అదే ఇప్పుడు నిజమైంది. మోసుల్‌లో నాలుగేళ్లక్రితం నెలకొనివున్న భయానకమైన వాతావరణం కానీ, వీరిని బందీలుగా పట్టుకున్నవారి నేపథ్యంగానీ చూసినప్పుడు ఈ కార్మికులు బతికి బట్టకట్టే అవకాశాలు దాదాపు లేవన్నది వాస్తవం. మసీహ్ వాదనతో ప్రభుత్వం ఏకీభవించకున్నా, 8నెలల క్రితం కూడా అంతా సవ్యంగానే ఉందని, వారంతా సుఖంగానే ఉన్నారని నిర్ధారించడం తగనిది. సరైన ఆధారాలు లేకుండా మరణాన్ని ఎలా నిర్ధారిస్తానన్న సుష్మా మాటలో ఔచిత్యం లేకపోలేదు కానీ, భారత దౌత్యవేత్తలు, ఇరాకీ ప్రభుత్వ పెద్దలు తనను వారు జీవించివున్నారని ఏమాత్రం చెప్పలేదని అంటున్నప్పుడు కూడా ఆమె మాత్రమే నిర్ధారణ చెప్పడం మాయగానే కనిపిస్తుంది. తన సమక్షంలో మిగతావారినంతా ఉగ్రవాదులు కాల్చిచంపారని మసీహ్ ప్రత్యక్షంగా చెప్పాడు. అప్పటినుంచి అతడు ప్రభుత్వం దృష్టిలో విలన్‌గా మారిపోయాడు. స్వదేశానికి రాగానే రీసెర్చ్ అండ్ అనాలిసిస్ వింగ్ (రా) అతడిని పట్టుకుపోయి దాదాపు 9నెలలు దాచిపెట్టింది. ప్రభుత్వం

వలస విషాదం

దీనిని అతడికి రక్షణ కల్పించడంగా అభివర్ణించింది. భయానకమైన ఉగ్రవాదుల చెరనుంచి తప్పించుకు వచ్చిన ఈ కార్మికుడికి ఈ దేశంలో వచ్చిన ప్రమాదమేమిటో తెలియదు. మిగతావారంతా మరణించారని ఎక్కడా చెప్పకూడదన్న ప్రభుత్వ హెచ్చరికను బయటకు రాగానే అతడు బేఖాతరు చేసి కేసుల్లో ఇరుక్కున్నాడు. మానవ అక్రమ రవాణాకు పాల్పడుతున్న కేసు పెట్టారు. చివరకు తండ్రి చావు సమయంలో కూడా తనను ప్రభుత్వ వ్యవస్థలు వేధించడం మానలేదని అతడు వాపోతున్నాడు. అతడివాదన నచ్చనంత మాత్రాన ఇంతగా వేధించాల్సిన అవసరం లేదు. మిగతావారంతా తన కళ్లముందే పోయారన్న ఆ మాట రాష్ట్రాల ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వం అసమర్థతను ఎత్తిచూపి ఓట్లు పోగొడుతుందన్న భయం దీనికి కారణం కావచ్చు. భారీగా ముడుపులు పుచ్చుకొని విడిచిపెట్టారన్న కథనాలను అటుంచితే, ఇస్లామిక్ స్టేట్ గుప్పిట్లో ఉన్న 46మంది నర్సులను విడిపించడం, సౌదీ అరేబియా దాడితో అతలాకుతలమైన యెమెన్ నుంచి వేలాది మంది భారతీయులను స్వదేశానికి రప్పించడం వంటి వీరోచిత చర్యలతో జేజేలు అందుకుంటున్న ప్రభుత్వం ఈ దుర్వార్త ప్రజల చెవినబడకూడదని అనుకొని ఉంటుంది.

వీరంతా ఎలా మరణించారో, ఎప్పుడు చనిపోయారో ప్రభుత్వం చెప్పలేదు కానీ, ఇరాక్ టెలివిజన్ ఈ విషయాన్ని ప్రసారం చేసి, అది బాధిత కుటుంబీకులకు చేరి అనుమానాలు రేగిన తరువాత ప్రభుత్వం దీనిని నిర్ధారించినట్టుగా చెబుతున్నారు. అది నిజమో కాదో అటుంచితే, డీఎన్ఏ పరీక్ష ఫలితాల కోసం నిరీక్షించిన ఆ కొన్ని వారాల సమయాన్నయినా ప్రభుత్వం కుటుంబీకులకు ఈ విషయాన్ని చేరవేసేందుకు ఉపయోగించి వుంటే వారు మానసికంగా కాస్తంత సంసిద్ధులైవుండేవారు. ఇస్లామిక్ స్టేట్ గుప్పిట్లోకి మోసుల్ పోయి, తిరిగి అది అధీనంలోకి వచ్చేవరకూ ఇరాకీ ప్రభుత్వానికే అక్కడ జరుగుతున్న విధ్వంసంపై అవగాహన లేదు. అంతటి భయానకమైన స్థితి ఉన్నది కనుకనే ఇరాక్ ప్రభుత్వాధికారులు ఈ కార్మికుల విషయంలో పెదవి విరుస్తూ వచ్చారు. కుర్దిష్ ఇంటలిజెన్స్ సంస్థ ఒకటి 2014లోనే బదోష్ సమీపంలో ఇస్లామిక్ స్టేట్ ఒక సామూహిక ఖననం జరిపిందని ప్రకటించింది. రెడ్‌క్రాస్ కూడా భారతీయులు జీవించివున్నట్టుగా ఎన్నడూ నిర్ధారించలేకపోయింది. ఈ నాలుగేళ్లకాలంలో వీరంతా జీవించివున్నారన్న ఒక్క ఆధారం తన వద్ద లేకున్నా, అంతమాత్రాన మరణించారని ఎలా చెబుతాం? అన్న ఒక్క మాటతో ప్రభుత్వం నిజాన్ని దాచి తీవ్ర అపఖ్యాతి మూటగట్టుకుంది.

విద్వేషకారులపై ఉక్కుపాదం


జనవాక్యం

దేశంలో ఇటీవల జరుగుతున్న పరిణామాల్ని చూస్తే, రాజ్యాంగ స్ఫూర్తికి భంగం వాటిల్లుతుందేమోనని భయమేస్తోంది. ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడిన తరువాత దేశంలో దళితులు, ముస్లిం మైనార్టీలపై తీవ్ర స్థాయిలో దాడులు జరుగుతున్నాయి. తినే తిండి, వేసుకొనే బట్టలు, చదివే చదువుపై ఆంక్షలు అధికమయ్యాయి. గోమాతను పూజించాలని, హిందూ సంస్కృతిని గౌరవించాలని కొన్ని రాష్ట్రాల్లో మత విద్వేష అల్లర్లు కూడా జరిగాయి. ఇటీవల త్రిపుర రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దాడుల సంస్కృతి విగ్రహాల పైకి సైతం మళ్లింది. కార్మిక ఆలోచనలు రేకెత్తించిన రష్యా సంస్కర్త లెనిన్ విగ్రహాన్ని కూల్చారు. తమిళనాడులో పెరియార్ విగ్రహానికి కూడా ఇదే పరిస్థితి ఎదురైంది. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహాలనూ వదలడం లేదు. బహుజనుల చదువుల తల్లిగా భావించే సావిత్రిబాయి ఫూలే విగ్రహాన్ని సైతం ధ్వంసం చేశారు. దేశంలో కుల, మతపరమైన దాడుల సంస్కృతి పెచ్చుమీరుతుండడంతో ఇవన్నీ సహజ సాక్ష్యాలు. విన్న మతాలు, కులాలు, జాతులు, ఆచార వ్యవహారాలు, సంస్కృతులు, సాంప్రదాయాలు ఉన్నచోట ఆయా సమూహాల ప్రజల మనోభావాలను గౌరవించడం అనివార్యం కావాలి. మన దేశం ప్రపంచంతో పోటీ పడగలిగేలా ఎదగాలంటే, మతపరమైన విద్వేషకారులపై ఉక్కుపాదం మోపకతప్పదు. అల్లరి, కొట్లాటమంది ప్రజలలో నిత్యం చైతన్యవంతం అదర్శనీయుల మహనీయుల ప్రతిమలను అవమానించేవారిని కఠినంగా శిక్షించాలి.

కురేటి ప్రేమ్ సాగర్, హైదరాబాద్

మలుపుల, మెరుపుల మహారంగస్థలం

సందర్భం




■ కె. శ్రీనివాస్

రాజకీయ పరిణామాలను ప్రజలకు నివేదించడమైనా, వాటి మీద వ్యాఖ్యానించడమైనా నాటక రంగ విమర్శలాగానో, సినిమా విమర్శలాగానో మారిపోయిందని అమెరికాలో మీడియా పండితులు ఆవేదనతో చెబుతుంటారు. ఒక నాయకుడో అతని/ ఆమె పార్టీయో అనుసరించే విధానాలేమిటి, వాటి పర్యవసానాలేమిటి? ప్రత్యర్థుల విధానాలతో పోల్చినప్పుడు వాటి మంచిచెడ్డలేమిటి– వంటి అంశాలతో రాజకీయాలను విశ్లేషించడం పాతబడిపోయిందని, రంగస్థల అలంకరణ, ఒక్కొక్కరి నటనావిన్యాసం, నాటకీయమైన సంభాషణలు, ఉత్కంఠతోనో ఉత్సాహంతోనో ప్రేక్షకులను రంజింపజేయడం– అంశాల ఆధారంగా వ్యాఖ్యానించడమే అత్యాధునికమని అమెరికాలోనే కాదు, మన దేశంలోనూ అనుకుంటున్నాము. రాజకీయరంగస్థలానికి మంచి చెడ్డలేమీ లేవు. ఉద్వేగాలతో తప్ప ప్రేక్షకుడికి వేదిక మీద జరిగే పరిణామాలతో ప్రమేయమేమీ లేదు. చివరికి ఏమి జరుగనున్నదో నన్న కుతూహలం తప్ప, కథను మలుపుతిప్పగలిగే కీలకమేదీ జనం దగ్గర లేదు.

బుధవారం నాడు తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి కెసిఆర్ మాట్లాడుతున్నారు. ఒక రాష్ట్రం అభివృద్ధి చెందితే అది దేశాభివృద్ధి కూడానన్న ఇంగితం కేంద్రంలోని పాలకులకు ఎందుకు లేదని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి ప్రాజెక్టులకు కనీసపు సాయం కూడా కేంద్రం నుంచి రాలేదని గుర్తు చేస్తున్నారు. పనిలో పనిగా యుపిఎ హయాంలో కాంగ్రెస్ తీరును ఎండగట్టారు. బహిష్కృతులు, శిక్షితులు పోను పట్టుమని పదిమంది కూడా లేని ప్రతిపక్షానికి బాధ్యతాయుతంగా ఎట్లా మాట్లాడాలో ఆయన హితవు చెప్పారు. అంతకు కొన్ని నిమిషాల ముందు, కెసిఆర్ పార్టీకి చెందిన పార్లమెంటు సభ్యులు లోక్‌సభను నినాదాలతో హోరెత్తిస్తున్నారు. రిజర్వేషన్ల విషయంలో నిర్ణయాధికారం రాష్ట్రానికి కావాలని వారు అడుగుతున్నారు. కావేరీ జలాల విషయంలో ఒక వ్యవస్థ కావాలని మరోపక్క అన్నాడిఎంకె సభ్యులు కూడా సీట్లలోనుంచి లేచి వచ్చి గందరగోళం చేస్తున్నారు. ఈ రెండు ఆందోళనల వల్లనే అవిశ్వాస తీర్మానాన్ని చర్చకు తీసుకోలేకపోతున్నానని స్పీకర్ సుమిత్ర మహాజన్ వాయిదాలు వేస్తున్నారు. సభలో ఆమె స్పందనలు కానీ, అనునయింపులు కానీ అత్యంత సహజశైలిలో ఉన్నాయి. సజీవనటనలతో అన్ని సన్నివేశాలు రసవత్తరంగా ఉన్నాయని తప్ప మరేమి వ్యాఖ్యానించగలము?

ఎవరు ఎవరికి అనుకూలంగా ఉండి, ఏమి చేస్తున్నారో, ఎవరి వెనుక ఎవరు ఉండి వ్యవహరిస్తున్నారో తెలియని పరిస్థితి. కెసిఆర్ కేంద్రం మీద మాట్లాడుతున్న తీరును, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన పార్టీ కేంద్రంపైనా, అక్కడి అధికారపార్టీ బిజెపి పైనా ధ్వజమెత్తుతున్న తీరును గమనించి, డిఎంకె నాయకుడు స్టాలిన్ అత్యుత్సాహంతో 'ద్రవిడ నాడు' దాకా వెళ్లారు. నిజానికి లోక్‌సభలో ఏమి జరుగుతున్నది? ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రెండు పార్టీలు టిడిపి, వైసిపి ప్రతిపాదించిన తీర్మానాన్ని, మరో రెండు దక్షిణాది రాష్ట్రాల పార్టీలు అన్నా డిఎంకె, టిఆర్ఎస్‌లు సభలో చేస్తున్న ఆందోళనలను కారణంగా చూపించి, చర్చకు స్వీకరించడం లేదు. దక్షిణాది–ఉత్తరాది అంతరాల గురించి, వివక్షల గురించి అనేక మంది మాట్లాడుతున్న నేపథ్యంలో, దక్షిణాది పక్షాలే ప్రయోజనాల ఘర్షణలో పడిపోయాయి. పక్కఇంట్లో పెండ్లి అయితే, మన ఇంటికి రంగులు వేసుకోవాలా– అన్న ప్రశ్నలూ వచ్చాయి. మమ్మల్నడిగి ప్రభుత్వంలో చేరారా, మాకు చెప్పి వెళ్లిపోయారా – అనీ నిలదీస్తున్నారు. ప్రత్యేక హోదా గురించి పోరాడండి, కానీ విభజన గురించి పొల్లు మాట మాట్లాడకండి– అంటున్నారు. దక్షిణాది కొరకరాని కొయ్యగా మారుతోందని భయపడవలసింది పోయి, కొరకలేకపోయినా జీర్ణం చేసుకోగలం లెమ్మని అమిత్ షాకు బహుశా ధీమా కలిగి ఉంటుంది.



తాను జాతీయ రాజకీయాలలోకి వచ్చి సంచలనం సృష్టించాలనుకున్న సందర్భంలోనే, అనుకోకుండా చంద్రబాబు కూడా రావడం కెసిఆర్ కోరుకుని ఉండరు. ఇంతకాలం చంద్రబాబుతో ఉన్న బిజెపి, ఇప్పుడు తన వెనుక ఉన్నదని గిట్టనివారు మాట్లాడుకోవడం కూడా ఆయన ఇష్టపడరు. ఎవరి వెనుక ఎవరు ఉన్నా, ఎవరి వెనుక ప్రజలు ఉంటే వారిదే విజయం అన్నది మంచి మాటే కానీ, ఇన్ని గజకర్ణగోకర్ణ రాజకీయాలలో మంచిచెడ్డలను ఎంచి, రంగస్థలాన్ని ఆక్రమించగలిగే శక్తి, సంకల్పం ప్రజలకు ఉన్నాయా అన్నది ప్రశ్న.

ఒకప్పుడు కలిసి ఉన్న ఆంధ్రప్రదేశ్‌తో ఎటువంటి వైఖరి తీసుకోవాలనే విషయంలో తెలంగాణ సమాజంలో ఇంకా అస్పష్టత మిగిలి ఉంది. అందువల్ల రాష్ట్ర నేత ఏ సందర్భంలో ఏ అడుగు వేస్తే, అందులోనే ఔచిత్యాన్ని వెదుక్కోవడం అలవాటయింది. ఆలింగనం చేసుకుని, అమితమైన అప్యాయత చూపితే, అది పెద్ద మన సు అని, ఒక్కోసారి కటువుగా మాట్లాడితే, అది ఉద్యమధోరణి అని సమాధానపడుతున్నారు. ఉభయ రాష్ట్రాల మధ్య వనరులు, ఆర్థిక ప్రయోజనాలు, ఉద్యోగులు–వంటి అంశాలలో పంపకాల వైరం ఉన్నప్పుడు, స్వరాష్ట్రానికి అనుకూలంగా తీవ్రవైఖరులు తీసుకోవడం సహజం. ఎటువంటి ప్రయోజనాల ఘర్షణ లేని అంశాలలో కలిసి పనిచేయడం, ఒకరికొకరు సాయం అందించుకోవడం వాంఛనీయం. ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పినప్పుడు, ఇచ్చి తీరాలి– అని ఆ మధ్య కెసిఆర్ స్పష్టంగా అన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ సమాజం ఆహ్వానించింది. తెలంగాణ సమాజం కూడా హర్షించింది. మోదిని తీవ్రపదజాలంతో విమర్శించినప్పుడు కూడా ఉభయరాష్ట్రాల ప్రజలూ వేర్వేరు కారణాల వల్ల సంతోషించారు. అవిశ్వాసం విషయంలో ఇప్పుడు కెసిఆర్ సహకారం ఇవ్వకపోవడం, టిడిపి కానీ, వైసిపి కాని తమను అందుకోసం ప్రత్యేకంగా అభ్యర్థించలేదన్న కినుకతోనా? జాతీయస్థాయిలో తాను భిన్నంగా ఉండాలనుకోవడం వల్లనా?– జనానికి అర్థం కావడం లేదు. నువ్వు మోదీకి సహాయం చేస్తున్నావు, నీ వెనుక మోదీ ఉన్నాడు– వంటి ఆరోపణలేమీ రావడం లేదు కానీ, టిఆర్ఎస్ ఎంపిల వైఖరి పరోక్షంగా ఈ సందర్భంలో ఎవరికి సహాయపడుతున్నదో అందరికీ అర్థం అవుతూనే ఉన్నది.

ఒక పక్క ఇటువంటి ప్రత్యేకమైన వైఖరి అనుసరిస్తూనే కెసిఆర్ కోల్‌కతా వెళ్లి వచ్చారు. రెండు పక్షాలను వ్యతిరేకిస్తున్న వాళ్లం, అందులో ఒకదానికి వ్యతిరేకంగా ఎందుకు ఓటు చేయాలి?– వంటి ప్రశ్న ఏదో ఈ సందర్భంగా విలేఖరులకు ఆయన సంధించారు. జాతీయస్థాయిలో కొత్త రాజకీయాలను ఆవిష్కరించాలని తపనపడుతున్న కెసిఆర్ నూతన తరహా ఆచరణలను కూడా ప్రతిపాదిస్తున్నారు. గతంలోనే కాదు, రానున్న రోజులలో కూడా కెసిఆర్ పాత్ర అనూహ్యమైన మలుపులతో, రకరకాల ఛాయలతో మనలను రంజింపజేస్తుంది.

కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకమైన కేటాయింపులేవీ లేని స్థితి, ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయాలను ఉద్రిక్తపరిచింది. హోదా బదులుగా తత్సమానమైన ప్యాకేజీ– అన్న ప్రతిపాదనకు టిడిపి సమాధానపడింది, కష్టంగానైనా ఆంధ్రప్రదేశ్ సమాజాన్ని సమాధానపరిచే ప్రయత్నం చేసింది. బడ్జెట్ తరువాత కేంద్రం మీద ఆగ్రహం 'హోదా'కు తిరిగి ప్రాణం పోసింది. ఇంతకాలం ప్రత్యేక హోదా అంశాన్ని వార్తల్లో నిలుపుతూ వచ్చిన వైసిపి కానీ, సాధనసమితి వంటి సంస్థలు కానీ ఆ మేరకు విజయం సాధించినట్టే అనిపించింది. టిడిపి ప్రభుత్వం అనివార్యంగా తీవ్రవైఖరి తీసుకోవలసి వచ్చింది. చంద్రబాబు నాయుడు నాయకత్వ చమత్కారం ఎక్కడుందంటే, మంత్రివర్గం నుంచి వైదొలగి, ఇంకా ఎన్‌డిఎ కూటమిలోనే ఉంటూ కూడా, ప్రత్యర్థి పక్షాలను బిజెపి అనుకూలురన్న ప్రచారాన్ని ఆయన తీవ్రం చేశారు. మధ్యలో పవన్ కల్యాణ్ రంగం మీదికి వచ్చి చంద్రబాబు మీద తీవ్రమైన విమర్శలు చేసే సరికి, పరిణామాలు వేగం పుంజుకున్నాయి. వైసిపి ఆలోచన అయిన అవిశ్వాసాన్ని తాను కూడా ప్రతిపాదించి, ఆగమేఘాల మీద ప్రతిపక్షాల మద్దతును కూడగట్టి చంద్రబాబు, అలముకున్న ప్రతికూల వాతావరణం తీవ్రతను గణనీయంగా తగ్గించగలిగారు మొన్నమొన్నటి దాకా కేంద్రప్రభుత్వంలో ఉండి, హోదా ఒక పాత మాట అని చెప్పిన తెలుగుదేశం పార్టీ ఇప్పుడు హోదా డిమాండ్ నుంచి అవిశ్వాసతీర్మానం దాకా వెళ్లింది. తనకు బిజెపితో ఉన్న సంబంధాన్ని జనం జ్ఞాపకంలోనుంచి చెరిపివేయడానికి రోజు ముప్పూటలా కేంద్రంపై ధ్వజమెత్తే కార్యక్రమాన్ని చంద్రబాబు నిష్ఠగా కొనసాగిస్తున్నారు. పైగా, పవన్ కళ్యాణ్ వెనుక, వైసిపి వెనుక బిజెపి ఉన్నదనే ఆరోపణను టిడిపి పదే పదే చేస్తూ వస్తున్నది. చూస్తూ ఉండగానే, టిడిపి ఒకవైపు, వైసిపి, జనసేన, బిజెపి ఒకవైపు అన్నంతగా జనం చర్చించుకుంటున్నారు. మతతత్వం, అసహనం– వంటి అంశాలతో నిమిత్తం లేకుండా బిజెపి ఒక అవాంఛనీయ అంశంగా మారిపోవడం ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే జరిగిందేమో? ప్రతికూల పరిణామాలను అనుకూలంగా మలచుకోవడంలోను, రాష్ట్ర ప్రయోజనాలే తనకు ప్రమాణం అని వక్కాణించడంలోను చంద్రబాబు మంచి నైపుణ్యాన్ని, ప్రతిభను ప్రదర్శించారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో జగన్ చూపిన ప్రత్యేకమైన విన్యాసం ఏమీ లేదు కానీ, స్వయంగా నటుడైన పవన్ కల్యాణ్ రాజకీయపాత్రలో జీవించడానికి ఇంకా తడబడుతూనే ఉండడం విశేషం. మంచి ఆహార్యంతో, నాటకీయ శైలితో రంజింపజేసే మోదీ, ఈ మొత్తం ఉదంతంలో తెరముందుకు రాకుండా చక్రం తిప్పడం గమనించవలసిన విషయం.

ఇవన్నీ ఒక ఆరునెలల తరువాత జరిగి ఉంటే, ఇప్పటి ఆవేశాలు ఎన్నికలను ఎక్కువ ప్రభావితం చేయగలిగేవి. సమయం ఇంకా ఏడాది ఉన్నందున, పరిస్థితులు ఎటు మలుపు తిరుగుతాయో తెలియదు. తాను జాతీయ రాజకీయాలలోకి వచ్చి సంచలనం సృష్టించాలనుకున్న సందర్భంలోనే, అనుకోకుండా చంద్రబాబు కూడా రావడం కెసిఆర్ కోరుకుని ఉండరు. ఇంతకాలం చంద్రబాబుతో ఉన్న బిజెపి, ఇప్పుడు తన వెనుక ఉన్నదని గిట్టనివారు మాట్లాడుకోవడం కూడా ఆయన ఇష్టపడరు. ఎవరి వెనుక ఎవరు ఉన్నా, ఎవరి వెనుక ప్రజలు ఉంటే వారిదే విజయం అన్నది మంచి మాటే కానీ, ఇన్ని గజకర్ణగోకర్ణ రాజకీయాలలో మంచిచెడ్డలను ఎంచి, రంగస్థలాన్ని ఆక్రమించగలిగే శక్తి, సంకల్పం ప్రజలకు ఉన్నాయా అన్నది ప్రశ్న.

జల వివేకమే జాతి సౌభాగ్యం!



■ ముప్పవరపు వెంకయ్యనాయుడు

మహాసముద్రంలో నౌకాయానం చేస్తూ మంచినీరు అందుబాటులో లేకపోవడంతో ఒక పురాతన నావికుడు ఎదుర్కొన్న అవస్థను ఒక ఆంగ్ల మహాకవి అద్భుతంగా కవితీకరించారు. ' 'ఎల్లెడలా నీరు ఉన్నది గానీ, తాగడానికి ఒక చుక్క కూడా లభ్యం కావడంలేదని' కోలెరిడ్జ్ (1772–1834) వాపోయాడు. 21 వ శతాబ్దిలో నవీన నాగరీకులకు ఆసన్నమవుతున్న నీటి సంక్షోభాన్ని ఆ కవీశ్వరుడు రెండు శతాబ్దాల క్రితమే అసంకల్పితంగా సూచించారా ఏమి?

నీరు మన జీవధార. ఈ ధరిత్రి మనకు ప్రసాదించిన అత్యంత విలువైన వనరు అది. ఆ సహజ సంపదను మనం గతంలో వలే అడ్డు అదుపు లేకుండా వాడుకునే పరిస్థితి ఇంకెంత మాత్రం లేదు. ఈ కఠోర వాస్తవం గురించే కేప్‌టౌన్ (దక్షిణాఫ్రికా) లో నెలకొన్న తీవ్ర నీటి సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా విధాన నిర్ణేతల నుంచి సామాన్య పౌరుల వరకు ప్రతి ఒక్కరినీ అప్రమత్తం చేస్తోంది. నిర్లక్ష్యంగా , నిరాలోచనగా ప్రజలు నీటిని వాడుకోవడం కొనసాగిస్తున్న కారణంగా బెంగళూరుతో సహా ప్రపంచ వ్యాప్తంగా పలు నగరాలు సమీప భవిష్యత్తులో తీవ్ర నీటి సంకటాన్ని ఎదుర్కోనున్నాయి.

ప్రపంచం తీవ్ర నీటి సంక్షోభంలో ఉన్నదని దేశ దేశాల పాలకులను హెచ్చరిస్తూ వారం రోజుల క్రితం పన్నెండుమంది ప్రపంచ నాయకులు– 11మంది ప్రభుత్వాధినేతలు, మరొకరు ఒక ఉన్నత స్థాయి కమిటీ ప్రత్యేక సలహాదారు– ఒక బహిరంగ లేఖ రాశారంటే పరిస్థితి ఎంత కలవరం కలిగిస్తుందో అర్థం చేసుకోవచ్చు. ' న్యూ ఎజెండా ఫర్ యాక్షన్' అనే డాక్యుమెంట్ నొకదాన్ని కూడా వారు విడుదల చేశారు. 'ప్రతి నీటి చుక్కనూ మనం లెక్కలోకి తీసుకోవల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని' వారు స్పష్టం చేశారు . ఈ ప్రపంచ నాయకుల బృందంలో మారిషస్, మెక్సికో, హంగరీ, పెరూ, దక్షిణాఫ్రికా, సెనెగల్, తజికిస్థాన్ అధ్యక్షులు; ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, జోర్డాన్, నెదర్లాండ్స్ ప్రధానమంత్రులతో పాటు ప్రత్యేక సలహాదారుగా దక్షిణ కొరియా మాజీ ప్రధానమంత్రి ఉన్నారు. ' మానవ సమాజాలకు నీటి సంబంధిత ప్రయోజనాలు గరిష్ఠ స్థాయిలో సమకూరేలా నీటి కేటాయింపులు జరగాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని' వారు పేర్కొన్నారు. నీటి సంబంధిత సదుపాయాల అభివృద్ధికి తోడ్పడే మదుపులను రాబోయే ఐదేళ్లలో కనీసం రెట్టింపు చేసేందుకు అనుకూలించే విధానాలను రూపొందించి అమలుపరచాలని కూడా ఈ ప్రపంచ నాయకుల బృందం ప్రత్యేకంగా పేర్కొంది. నీటి సంక్షోభాన్ని అధిగమించడానికి ఒక సమ్మిళిత మార్గాన్ని అనుసరించాల్సిన అవసరమున్నదని వారు నొక్కి చెప్పారు. ప్రభుత్వాలు, సమాజాల మధ్య ; ప్రైవేట్ రంగం, పరిశోధకుల మధ్య సహకారం మరింతగా పెంపొందాలని వారు స్పష్టం చేశారు. ' మనమందరమూ బాధ్యతాయుత వ్యక్తులుగా వ్యవహరించాలి. నీటిని అత్యంత విలువైన వనరుగా పరిగణిస్తూ దానిని ఏమాత్రం వ్యర్థం చేయకుండా, కలుషితపరచకుండా వివేకవంతంగా వినియోగించుకొంటూ అలా వ్యవహరించేలా ఇతరులకు స్ఫూర్తి కలిగించాలని' ఆ ప్రపంచ నాయకుల బృందం హితవు చెప్పింది. సరే, భారత్‌లో మనం ఇంకెంత మాత్రం నిశ్చింతగా ఉండలేము. పెరుగుతున్న జనాభా, సరైన ప్రణాళికా రచన లేకపోవడం, శిథిలమవుతున్న సదుపాయాలు, విచక్షణారహితంగా భూగర్భ జలాలను వినియోగించుకోవడం, వివిధ అవసరాలకు నీటిని అపరిమితంగా వాడుకోవడం, ఇష్టంవచ్చిన రీతిలో నీటిని వినియోగించుకోవడంలో తమకు హక్కు ఉన్నదనే తప్పుడు భావన మొదలైనవి నీటికొరతకు కారణమవుతున్నాయి.

నీటిని సంరక్షించడానికి, నీటి వాడకాన్ని తగ్గించడానికి పటిష్ఠ, కఠిన చర్యలు చేపట్టిన పక్షంలో బెంగళూరు లాంటి నగరాలలో నీటి సరఫరాపై తీవ్ర పరిమితులు విధించే రోజు ఎంతో దూరంలో లేదు (భయానక నీటి సంక్షోభం అంచున ఉన్న పదకొండు ప్రపంచ నగరాల జాబితాలో బెంగళూరు ద్వితీయ స్థానంలో ఉన్నది). ఇప్పటికే వివిధ నగరాలలో నీటి సరఫరాను ప్రత్యామ్నాయ రోజుల్లోను, కొన్ని ప్రదేశాలలో పరిమిత సమయంలో మాత్రమే జరుగుతున్నది.

భారతదేశపు ప్రస్తుత అవసరాలకు ఏటా దాదాపు 1100 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీరు అవసరమవుతోంది. ఇది, 2050 సంవత్సరంనాటికి 1447 బిలియన్ క్యూబిక్ మీటర్లకు పెరగలదని అంచనా. నీటిని సంరక్షించుకోవడంలోనూ, ఆ విలువైన వనరును వివేకవంతంగా వినియోగించుకొనే విషయంలోనూ ఇంకెంత మాత్రం జాప్యం తగదు. 2030 సంవత్సరం నాటికి భారత్ 50 శాతం నీటి లోటును ఎదుర్కోనున్నదని ఆసియన్ డెవెలప్‌మెంట్ బ్యాంక్ అంచనా. భారత్ తన నీటి అవసరాలను ప్రాథమికంగా





భారత్ ప్రస్తుత అవసరాలకు ఏటా 1100 బిలియన్ క్యూబిక్ మీటర్‌ల నీరు అవసరమవుతోంది. ఇది, 2050 నాటికి 1447 బిలియన్ క్యూబిక్ మీటర్‌లకు పెరగగలదని అంచనా. ప్రపంచవ్యాప్తంగా 200 కోట్లమందికి పైగా రక్షిత మంచినీరు అందుబాటులో లేదు... ఈ ధరిత్రిని నివాసయోగ్యమైన జీవధాత్రిగా భావి తరాలకు అందజేయాలంటే నీటి వాడకం విషయంలో తగ్గింపు, పునర్వినియోగం, పునఃచక్రీకరణం అనే ఆచరణలు విధిగా మన విధ్యుక్తధర్మాలు అయితీరాలి.

నదీజలాలు, భూగర్భ జలాలతో తీర్చుకొంటున్నది. వ్యవసాయం చాల వరకు వర్షాధారం అయినందున నీటికొరత తీవ్రమయితే ఆహారోత్పత్తిలో మనం తీవ్ర వినాశకర పర్యవసానాలను ఎదుర్కొవలసివుంటుంది. దేశ సాగునీటి అవసరాలలో 60 శాతం, గ్రామీణ ప్రజల తాగునీటి అవసరాలలో 85 శాతం, పట్టణ ప్రాంతనీటి అవసరాలలో 50 శాతం భూగర్భ జలాల ద్వారానే తీరుతున్నాయి. కనుక భూగర్భ జలస్తరాలు సదా నీటితో నిండివుండేలా చేయడానికి అగ్ర ప్రాధాన్యమివ్వాలి. ఇప్పటికీ దేశవ్యాప్తంగా కోట్లాది ప్రజలకు రక్షిత తాగునీరు సమకూరడం లేదు. ఈ సమస్యను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి.

ప్రపంచవ్యాప్తంగా200 కోట్లమందికి పైగా రక్షిత మంచినీరు అందుబాటులో లేదని, ప్రతి పదిమందిలోను నలుగురు నీటి కొరత సమస్యకు బాధితులవుతున్నారని, ఏటా 3.4 లక్షల మంది బాలలు అతిసార వ్యాధులతో మరణిస్తున్నారని ఐక్యరాజ్యసమితి వెల్లడించింది. వ్యక్తిగత, గృహ సంబంధి అవసరాలకు సరిపడా నీరు పొందడమనేది ప్రతి మానవుని హక్కు అని 2010లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ గుర్తించింది. ప్రతి వ్యక్తికి ప్రతిరోజూ 50 నుంచి 100 లీటర్ల నీరు అవసరమవుతుంది. ఈ నీటి కోసం చేసే వ్యయం కుటుంబ ఆదాయంలో మూడుశాతానికి మించి ఉండకూడదని , ఈ నీరు నివశిస్తున్న ఇంటికి 1000 మీటర్ల పరిధిలోనే అందుబాటులో ఉండాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించింది.

ప్రపంచబ్యాంకు సహాయంతో ప్రధాని మోదీ ప్రభుత్వం 6000 కోట్ల రూపాయల వ్యయంతో 'అటల్ భూజల్' ప్రాజెక్టును అమలుపరచడానికి పూనుకోవడం ఎంతైనా ముదావహం, మితిమీరిన వినియోగం వల్ల అడుగంటిపోయిన భూగర్భ జలాలను పునరుద్ధరించి , ఏడు రాష్ట్రాలలో సుస్థిర భూగర్భ జలాల నిర్వహణకు ఈ ప్రాజెక్టును ఉద్దేశించారు. జాతీయ గ్రామీణ తాగునీటి ప్రాజెక్టు కింద దేశవ్యాప్తంగా 77 శాతం గ్రామాలలో రోజుకు తలసరిన 40 లీటర్ల నీటిని సరఫరా లక్ష్యాన్ని పరిపూర్తి చేసినట్టు తాగునీటి, పారిశుధ్య మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక వెల్లడించింది. 55 శాతం గ్రామీణ జనాభాకు కుళాయి నీరు అందుబాటులో ఉన్నదని కూడా ఆ నివేదిక పేర్కొంది.

భారతదేశపు సగటు వార్షిక వర్షపాతం 1170 మిల్లీ మీటర్లు అయితే కేవలం ఆరు శాతం వర్షపునీటిని మాత్రమే నిల్వచేసుకోవడం జరుగుతోంది. నగరాలలో పరిస్థితి మరింతగా విషమించక ముందే మనం మేల్కోవాలి. ముంచుకొస్తోన్న నీటి సంక్షోభాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు మనం ఇప్పుడే ఇక్కడే సమష్టిగా కార్యాచరణకు దిగాలి. ప్రాచీన కాలంలో మన పూర్వీకులు బావులు, కాలువల వ్యవస్థను ప్రశస్తంగా నిర్వహించుకున్నారన్న విషయాన్ని మనం గుర్తు చేసుకోవాలి. సింధు నాగరికతలో కాలువల వ్యవస్థను పటిష్ఠంగా నిర్వహించారు. కౌటిల్యుడు తన 'అర్థశాస్త్రం'లో నీటిపారుదల సదుపాయాల ప్రాముఖ్యత గురించి వివరంగారాశారు. పురాతనకాలంలో భారత ఉపఖండమంతటా వివిధ రకాల నీటి సంరక్షణ వ్యవస్థలను అభి వృద్ధి పరిచారు. ఆ వ్యవస్థలను పునరుద్ధరించాల్సిన అవసరమున్నది. చెరువులు మొదలైన నీటి సంరక్షణ వ్యవస్థలను పునరుద్ధరించి కాపాడుకోవాలి. బిందు సేచనం మొదలైన సూక్ష్మ సేద్య పద్ధతులను మనం మరింతగా ఆచరించవలసిన అవసరమున్నది. వాటివల్ల వ్యవసాయానికి మరింత సమర్థంగా నీటిని వినియోగించుకోవడం సాధ్యమవుతుంది.

గ్రామాలలోను , పట్టణాలలోను వర్షపు నీటని సంరక్షించుకోవడానికి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడాన్ని తప్పనిసరిచేయాలి. ప్రకృతి ప్రసాదించే ప్రతి నీటిబొట్టును కాపాడుకోవడానికి ప్రభుత్వాలు, సమాజాలు, వ్యక్తులు, సంస్థలు సమష్టిగా కృషి చేయాలి. కాలుష్యం భారిన పడకుండా జలవనరులను కాపాడుకోవాలి. భూగర్భ జలాలు కలుషితమవ్వడాన్ని అరికట్టాలి. ఈ ధరిత్రిని నివాసయోగ్యమైన జీవధాత్రిగా భావి తరాలకు అందజేయాలంటే నీటి వాడకం విషయంలో తగ్గింపు, పునర్వినియోగం, పునః చక్రీకరణం అనే ఆచరణలు విధిగా మన విధ్యుక్తధర్మాలు అయితీరాలి.

వ్యాసకర్త భారత ఉపరాష్ట్రపతి
(నేడు ప్రపంచ జలదినోత్సవం)

ముందస్తుగా టీచర్ల బదిలీలు!

పాలకులు, అధికారులు మారిన ప్రతిసారీ అప్పటి వరకు వున్నవారు చేసిందంతా శుద్ధ దండగ మారన పని అనీ, ఇప్పటి నుంచి మేము వ్యవస్థ మొత్తాన్ని సక్రమమైన దారిలో నడిపించబోతున్నామని ప్రకటనలు చేస్తారు. అప్పటి వరకూ ఉన్న వాటిని రద్దు చేసి, కొత్త వాటిని ప్రవేశపెట్టేందుకు పూనుకుంటారు. ఆచరణలో మాత్రం విఫలమవుతారు. విద్యా వ్యవస్థ కూడా ఇందుకు అతీతమేమీ కాదు. గత నాలుగేళ్ళలో విద్యా మంత్రిత్వ శాఖ ఒక సమగ్ర విద్యా విధానానికి పునాదులు వేసిన దాఖలాలు కనబడవు. ముఖ్యంగా ఈ విద్యా సంవత్సరంలో అయితే విద్యా ప్రణాళిక గాని, పరీక్షా ప్రణాళిక గాని ఒక పద్ధతి ప్రకారం అమలు జరిగిన తీరు కనిపించదు. ప్రస్తుతం పదవ తరగతికి జరగుతున్న పరీక్షలు ఈ నెల 27తో ముగుస్తాయి. ఆ తరువాత వారం రోజులలో మిగిలిన తరగతులకు కూడా వార్షిక పరీక్షలు ప్రారంభమవుతాయి. అయితే 8, 9 తరగతులకు సెప్టెంబర్‌లో నిర్వహించిన ఎస్.ఎ 1 పరీక్షలు, ప్రశ్నపత్రాల వెల్లడి కారణంగా రద్దయ్యాయి. తరువాత అధికారులు ఎస్.ఎ 2 పరీక్షలను రద్దు చేసి డిసెంబర్‌లో ఆబ్జెక్టివ్ పద్ధతిలో నిర్వహించారు. దీనితో ఈ విద్యార్థులకు వ్యాసరూప పద్ధతిలో కూడా ఒక పరీక్ష నిర్వహించినట్లయ్యింది. ఇది 9వ తరగతి విద్యార్థులకు ఇబ్బందిని కలిగించే అంశం. విద్యార్థులకు నిరంతరం శిక్షణ ఇస్తుంటేనే వారు వ్యాసరూప పద్ధతికి అలవాటు పడి ఉంటారు. అటువంటిది ఒక సంవత్సరం పాటు పూర్తిగా అటువంటి పరీక్షావిధానానికి దూరంగా వుండటం వలన విద్యార్థులు చేతి రాతను కోల్పోయే ప్రమాదం ఏర్పడింది. గత సంవత్సరం ఇదే సమయానికి 6 నుండి 9 తరగతుల విద్యార్థులకు కూడా పరీక్షలు నిర్వహించారు. ఏప్రిల్ నెలలో మూడు వారాలు ఎటువంటి ప్రణాళిక లేకుండా పునశ్చరణ తరగతులు నిర్వహించారు. తిరిగి అదే తప్పిదాన్ని ఈ ఏడాది చేయకపోవడం అధికారులు తీసుకున్న మంచి నిర్ణయంగా భావించవచ్చు.

మున్సిపల్ పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి గురించి ఆ శాఖ మంత్రి నారాయణ మార్చి 2018న ఆంధ్రజ్యోతిలో ఒక వ్యాసం ద్వారా వివరిస్తూ 'స్వతంత్ర భారతదేశంలో ఎన్నడూ జరగని అభివృద్ధి నేడు మున్సిపల్ పాఠశాలల్లో చోటు చేసుకుంది. ప్రతి మున్సిపల్ పాఠశాలలో లేబరేటరి, కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ క్లాస్‌రూమ్, బయోమెట్రిక్, గ్రంథాలయం వంటివి వుండేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం' అంటూ గతంలో లేని అభివృద్ధి ఇప్పుడు జరుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. 1970లలోనే మున్సిపల్, జిల్లా పరిషత్ పాఠశాలల్లో ల్యాబ్స్, గ్రంథాలయాలు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా వుండేవనే అంశాన్ని ఆయన విస్మరించారు. గత 25 సంవత్సరాలుగా పాలకులు ప్రభుత్వ పాఠశాలలను విస్మరించి ప్రైవేటు విద్యను ప్రోత్సహిస్తూ పాఠశాలల నిర్వహణను నిర్వీర్యం చేస్తున్న సంగతి అందరికి తెలిసిందే. అందులో భాగంగానే మౌలిక వసతుల రూపకల్పనలో కాని, నాణ్యమైన విద్యను అందించడంలో కాని వారు తగిన శ్రద్ధ తీసుకోలేదనేది నిర్వివాద అంశం. ఇప్పుడిప్పుడే ఆయా పాఠశాలల పూర్వ విద్యార్థుల సంఘాలు, గ్రామ పెద్దలు సహకారంతో మౌలిక వసతుల రూపకల్పన జరుగుతోంది.

మరొక ముఖ్యమైన అంశం ఏమిటంటే, ఇటీవల ముఖ్యమంత్రి ప్రకటించినట్లుగా తెలుగును ఒక అంశంగా ఇంటర్ వరకు నిర్బంధం చేయడం. అయితే, దీనికి సంబంధించి కూడా ఇప్పటివరకు కొత్త ఉత్తర్వులు ఏవీ రాలేదు. కనీసం 2003లో వెలువడిన జి.ఓ. నం. 86 అయినా పూర్తిస్థాయిలో అమలు చేస్తారా అంటే అదీ లేదు. తెలుగును తప్పనిసరి చేసే ఉత్తర్వులు ఇవ్వాల్సిన సరైన

కొన్ని పాఠశాలల్లో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉండటం, మరికొన్ని పాఠశాలల్లో తగినంతమంది ఉపాధ్యాయులు లేకపోవడం, సరైన సమయానికి సిలబస్ పూర్తికాక పోవడం, చివరిలో ఏదో అయిపోయిందన్నట్లు ముగించేయడం ప్రతి సంవత్సరం జరుగుతూ ఉంది. కనీసం ఈ ఏడాదైనా ముందస్తు ప్రణాళికతో ఉపాధ్యాయ బదిలీలను పూర్తిచేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది.

సమయం ఇదే. పాఠశాలలు, కళాశాలలు పునఃప్రారంభానికి ముందే ఈ జి.ఓ.86 విడుదల చేయడంతో పాటు ప్రసార మాధ్యమాల ద్వారా దీనికి విస్తృత ప్రచారం కల్పించవలసిన అవసరం ఎంతో వుంది. అప్పుడు మాత్రమే ఇది 2018–19 విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలలు, కళాశాలలు అమలు జరిపే వీలుంటుంది.

గత పది సంవత్సరాలుగా సి.బి.ఎస్.సి. అమలు చేస్తున్న సి.సి.ఇ. విద్యావిధాన పద్ధతి సత్ఫలితాలను ఇవ్వడం లేదని గమనించిన



బోర్డు మళ్లీ కొత్త విధానాలను రూపకల్పన చేస్తోంది. అయితే ఎస్.సి.ఇ.ఆర్.టి. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం అదే పద్ధతిని మూస విధానంగా ఇక్కడ అమలు చేయమని ఉత్తర్వులు ఇచ్చింది. అయితే ఈ విధానంలో అంతర్గత మూల్యాంకనం ద్వారా ఇచ్చే 20 మార్కులకు ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన ఈ విధానం అభాసుపాలవుతోంది. ఎస్.ఎ పరీక్షలు గాని, ఎసైన్‌మెంట్స్ గాని నిర్వహించేటప్పుడు తీసుకోవాల్సిన కొన్ని సూచనలను పాఠశాలలకు అందించినప్పటికీ ప్రైవేటు పాఠశాలలో ఒక విధంగానూ, ప్రభుత్వ పాఠశాలల్లో మరొక విధంగానూ ఈ పరీక్ష విధానం అమలవుతోంది.

ప్రతి సంవత్సరం చివరి క్షణం వరకు ముగింపునకు రాని ప్రధాన సమస్య ఉపాధ్యాయ బదిలీలు. విద్యా సంవత్సరం ప్రారంభం అయిన మూడు, నాలుగు నెలల వరకు ఈ ప్రక్రియ కొనసాగుతూనే వుంటుంది. దీని వలన కొన్ని పాఠశాలల్లో ఎక్కువ మంది ఉపాధ్యాయులు ఉండటం, మరికొన్ని పాఠశాలల్లో తగినంతమంది ఉపాధ్యాయులు లేకపోవడం, సరైన సమయానికి సిలబస్ పూర్తికాక పోవడం, చివరిలో ఏదో అయిపోయిందన్నట్లు ముగించేయడం ప్రతి సంవత్సరం జరుగుతూ ఉంది. కనీసం ఈ ఏడాదైనా ముందస్తు ప్రణాళికతో ఉపాధ్యాయ బదిలీలను పూర్తిచేస్తే విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుంది. సరైన ప్రణాళిక, దానిని సక్రమంగా అమలు జరిపే అధికార యంత్రాంగం కొరవడినప్పుడు ఇటువంటి అనర్థాలు అనేకం జరుగుతుంటాయి. విద్యా లక్ష్యాలు, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొన్నప్పుడు ఈ తప్పిదాలు తీవ్రమైనవని చెప్పకతప్పదు. వచ్చే విద్యాసంవత్సరమైనా ఇటువంటివి జరగకుండా అధికార యంత్రాంగం ముందునుంచే సరైన చర్యలు తీసుకొంటుందని ఆశిద్దాం.

■ బండ్ల మాధవరావు

ఏపీకి 'స్వచ్ఛ' నిధులు 101 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛ భారత్ మిషన్ కింద ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం రూ.101.55 కోట్ల నిధులను విడుదల చేసింది. ఈ మేరకు బుధవారం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. పట్టణ ప్రాంతాల్లో ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టుల కోసం వెచ్చించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది.

బైఠాయించి వసూలు చేశారు

▸ పన్ను బకాయిలపై అధికారుల యుద్ధం

అమలాపురం టౌన్, మార్చి 21: మాజీ ఎంపీ చెల్లించాల్సిన పన్ను బకాయి వసూలుకు మున్సిపల్ అధికారులు ఆయన గోడౌన్ వద్దకు వెళ్లి బైఠాయించారు. దీంతో చేసేది లేక ఆయన అప్పటికప్పుడు 1.5 లక్షలు చెల్లించిన ఘటన తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో బుధవారం చోటుచేసుకుంది. అమలాపురం మాజీ ఎంపీ కుసుమ కృష్ణమూర్తి పురపాలక సంఘానికి రూ.7.70 లక్షల పన్ను బకాయిపడినట్టు రెవెన్యూ అధికారి జి.అమరనాథ్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజుతోపాటు ఉద్యోగులు, సిబ్బంది బుధవారం కృష్ణమూర్తి గోడౌన్ వద్దకు వెళ్లి బైఠాయించారు. అప్పటికే జప్తు నోటీసులను గోడౌన్ గోడకు అతికించారు. దీంతో కృష్ణమూర్తి హుటాహుటిన అక్కడికి చేరుకుని అధికారులతో మాట్లాడారు. అప్పటికప్పుడు రూ.1.50 లక్షల చెక్కును ఇచ్చారు. మిగిలిన మొత్తాన్ని త్వరలో చెల్లిస్తానని హామీ ఇవ్వడంతో అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.





రూ.3070 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం

▸ మండలిలో సోమిరెడ్డి

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): గడిచిన నాలుగేళ్ల (2014-15 నుంచి 2017-18)లో రాష్ట్రంలో కరువు ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్ర పంటల కింద 29.72 లక్షల మంది రైతులకు రూ.3070 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని విడుదల చేశామని మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులడిగిన ప్రశ్నలకు మంత్రి ఈ సమాధానం చెప్పారు. ఉద్యానవన పంటల కోసం 3 జిల్లాల్లో 2695 మంది రైతులకు రూ.4.8 కోట్లు విడుదల చేశామన్నారు. 2017-18 రబీలో 98 కరువు ప్రభావిత మండలాలుగా ప్రకటించినట్లు చెప్పారు. 2014-15లో 1.13 లక్షల రైతులు రూ.80 కోట్లు, 2015-16లో 4 లక్షల మంది రైతులు 1.98 కోట్లు, 2016-17లో 8.89 లక్షల మంది రైతులు రూ.819 కోట్ల బీమా క్లెయిమ్ చేసుకున్నారని తెలిపారు. 2017-18 బీమా క్లెయిమ్‌లు ఇంకా ప్రాసెస్‌లో ఉన్నాయని పేర్కొన్నారు.

రిజిస్ట్రేషన్...

వెంటనే మ్యుటేషన్!

▸ ఎస్ఆర్‌వోకు కీలక బాధ్యతలు

▸ ఆర్‌వోఆర్ చట్టసవరణకు రెవెన్యూ కసరత్తు

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): భూముల మ్యుటేషన్‌లో తెరచాటు దందాలకు అడ్డుకట్టవేసేందుకు రెవెన్యూశాఖ అస్త్రాలను సిద్ధం చేస్తోంది. ఇప్పటికే డీమ్డ్ మ్యుటేషన్ విధానం అమలు చేస్తున్న రెవెన్యూ... ఇంకా సంస్థాగతంగా ఉన్న లోపాలను సరిదిద్దేందుకు కసరత్తు చేస్తోంది. ఆటోమ్యుటేషన్ విధానం ద్వారా కీలక సంస్కరణలు తీసుకురానున్న ఆ శాఖ... భూముల రిజిస్ట్రేషన్ అయిన వెంటనే రికార్డుల మ్యుటేషన్ జరిగేలా ఏర్పాట్లు చేస్తోంది. ఇందుకోసం భూమి హక్కుల చట్టం(రికార్డ్ ఆఫ్ రైట్స్-ఆర్‌వోఆర్)లో కీలక సవరణలు తీసుకొచ్చేందుకు కసరత్తు చేపట్టింది. రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలను అనుసంధానించే బృహత్తర ప్రాజెక్టులో భాగంగా ఆర్‌వోఆర్ పరంగా ఎలాంటి అవాంతరాలూ ఉండకుండా సవరణలు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు కీలకమైన ఐదు సెక్షన్లు సవరించాలనుకుంటున్నారు. ఆటోమ్యుటేషన్ ప్రాజెక్టును పైలెట్‌గా అమలు చేసిన తర్వాత చేయాలా?... లేక ముందే చట్టసవరణ చేశాక ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకొస్తారా అన్నది తేలాల్సి ఉంది.

భూముల క్రయవిక్రయాల అనంతరం రికార్డుల సవరణ, నిర్వహణ అంతా రెవెన్యూశాఖ నియంత్రణలోనే ఉంది. ఖాతాదారులకు పట్టాల జారీ నుంచి మ్యుటేషన్ వరకు సేవలను రెవెన్యూశాఖనే అందిస్తోంది. అయితే, ఇందులో మితిమీరిన జాప్యం చోటుచేసుకుంటోంది. కొందరు అధికారులు అంతులేని అవినీతికి పాల్పడుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. పక్కాగా డాక్యుమెంట్లు ఉంటే రిజిస్ట్రేషన్ అయిన తర్వాత కూడా సంవత్సరాల తరబడి మ్యుటేషన్ చేసి పాసుపుస్తకాలు ఇవ్వని కేసులు కోకొల్లలుగా ఉన్నాయి. రెండు నెలల్లో కేసులను పరిష్కరించాల్సిన చోట రెండేళ్లయినా పూర్తిచేయని ఉదంతాలు ఎన్నెన్నో. ఈ సమస్యను అధిగమించేందుకు రెవెన్యూ శాఖ ఎన్ని ప్రయత్నాలు చేసినా క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితులు నెలకొనడం లేదు. కొందరు అధికారుల తీరుమారడం లేదు. దీంతో డీమ్డ్ మ్యుటేషన్ విధానం తీసుకొచ్చారు. నిర్దిష్ట గడువు తీరిన తర్వాత కూడా తహసిల్దార్ మ్యుటేషన్ చేయకపోతే వెబ్‌ల్యాండ్‌తో అనుసంధానమైన కంప్యూటరే డిజిటల్ సిగ్నేచర్ చేసేలా ఏర్పాటు చేశారు. ఇలా 1.63 లక్షల డీమ్డ్ మ్యుటేషన్లు జరిగాయి. ఇప్పుడు రెవెన్యూ శాఖ మరో ముందడుగు వేసి ఆటోమ్యుటేషన్ విధానం తీసుకురానుంది. రెండేళ్ల క్రితం ఆర్‌వోఆర్ చట్టాన్ని సవరించి వెబ్‌ల్యాండ్(మీభూమి డాట్ కామ్)ను అధికారికం చేశారు. రెవెన్యూతోపాటు బ్యాంకులు, రిజిస్ట్రేషన్ శాఖ వెబ్‌ల్యాండ్‌ను వినియోగించుకుంటున్నాయి. ఇప్పుడు రెవెన్యూ, రిజిస్ట్రేషన్‌ను అనుసంధానం చేసేందుకు, ఆటోమ్యుటేషన్‌ను కొనసాగించేందుకు మరోసారి ఆర్‌వోఆర్ చట్టాన్ని సవరించాలని నిర్ణయించారు. ఆటోమ్యుటేషన్ కింద... భూముల రిజిస్ట్రేషన్ అయిన వెంటనే సంబంధిత సబ్‌రిజిస్ట్రారే భూమి యజమాని పేరిట ప్రొవిజనల్ మ్యుటేషన్ చేస్తారు. అది వెంటనే వెబ్‌ల్యాండ్ రికార్డుల్లో ప్రత్యక్షమవుతుంది. దీనివల్ల ఇటు తహసిల్దార్‌కు, అటు భూమి యజమానిపై ఎలాంటి భారమూ ఉండదు. అయితే, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ (ఎస్ఆర్‌వో) చేసే ప్రొవిజనల్ మ్యుటేషన్‌ను సంబంధిత తహసిల్దార్ 40 రోజుల్లోగా ఆర్‌వోఆర్ నిబంధనల మేరకు విచారణ జరిపి ధ్రువీకరించాలి. ప్రస్తుతం ఉన్న నిబంధనల మేరకు మండల సర్వేయర్, తహసిల్దారులు నోషనల్ సబ్‌డివిజనల్ నంబర్లు ఇస్తారు. అయితే, ఆటోమ్యుటేషన్ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ ఇచ్చిన నోషనల్ సబ్‌డివిజన్ నంబర్ ఇచ్చేలా సవరణలు ప్రతిపాదించారు. ఈ మేరకు ఆర్‌వోఆర్ చట్టంలోని సెక్షన్ 2(10)ని సవరించాలని రెవెన్యూశాఖ ప్రతిపాదించనుంది. ఇక్కడ మరో ట్విస్ట్ కూడా ఉంది. సబ్‌రిజిస్ట్రార్ ఇచ్చిన నోషనల్ సబ్‌డివిజన్ నంబర్‌ను రెవెన్యూ అధికారులు పాటించి తీరాల్సిందే. అంటే ఈ విషయంలో రెవెన్యూ అధికారానికి కత్తెరపడినట్లే. ప్రస్తుతం ఉన్న విధానంలో మ్యుటేషన్లపై వివాదం వస్తే ఎప్పటిలోగా ఆర్డీవో పరిష్కరించాలన్న దానిపై స్పష్టత లేదు. తాజా సవరణల్లో కాలపరిమితిని విధించారు. అది కూడా అప్పీల్‌ను మీ-సేవ ద్వారానే సమర్పించేలా, దాన్ని ఆర్డీవో కేవలం 30 రోజుల్లోనే పరిష్కరించేలా ఆర్‌వోఆర్‌లో సవరణలు ప్రతిపాదించారు. ఒకవేళ సబ్‌రిజిస్ట్రార్ చేసిన ప్రొవిజనల్ మ్యుటేషన్‌ను తహసిల్దార్ తిరస్కరిస్తే... దానికి సంబంధించిన ఫైలును ఎలక్ట్రానిక్ మోడ్‌లోనే ఆర్డీవోకు పంపించాల్సి ఉంటుంది. దీంతో ఆర్డీవో పరిధిలోకి కేసు వచ్చాక... రికార్డులు తీసురావాలని అధికారులను ఆదేశించాల్సిన అవసరం, వాటి కోసం ఎదురుచూసే పేరిట కాలయాపన చేసే పరిస్థితి తాజా సవరణతో ఉండదు. ఈ సవరణలపై ఇప్పటికే రెవెన్యూలో ఏకాభిప్రాయం వచ్చింది. ఆటోమ్యుటేషన్‌ను పూర్తిసాయిలో తెరమీదకు తీసుకురావడానికి ముందే ఆర్‌వోఆర్ చట్టాన్ని సవరించాల్సి ఉంటుంది.

ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారిపై క్రిమినల్ కేసు

▸ రుణం స్వాహా ఘటనలో ఎట్టకేలకు చర్యలు

రౌతులపూడి, మార్చి 21: ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీశివకుమారిపై తూర్పుగోదావరి జిల్లా కోటనందూరు పోలీసుస్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదైంది. 2012-13 సంవత్సరానికి సంబంధించి స్త్రీ నిధి సొమ్ములు స్వాహా చేశారన్న అభియోగంపై ఆమెపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఫణిమోహన్ తెలిపారు. రౌతులపూడి మండలంలో ఎమ్మెల్సీతోపాటు సర్పంచ్, గ్రామ నిర్వాహకులు, మహిళా సమాఖ్య సభ్యులు మొత్తం 21 మంది కలిసి.. రూ.50 లక్షలు రుణంగా తీసుకుని స్వాహాచేశారు. ఇందులో ఎమ్మెల్సీ శివకుమారి.. ఎ.మల్లవరం గ్రామం నుంచి రూ.3.50 లక్షలు తీసుకున్నట్టు గతంలో వెలుగు అధికారుల విచారణలో నిర్ధారణ అయ్యింది. ఎంత ప్రయత్నించినా రికవరీ చేయలేక అధికారులు చేతులెత్తేశారు. మొత్తం గ్రూపు సభ్యులు తీసుకున్న రుణం వడ్డీతో కలిపితే రూ.93 లక్షలైందని వెలుగు అధికారులు చెబుతున్నారు. ఈ వ్యవహారంతో సంబంధం మొత్తం 21 మందిపై ఈ మేరకు అన్నవరం, కోటనందూరు, పోలీసుస్టేషన్లలో కేసులు నమోదుచేశారు.

2న గుంటూరులో మాదిగల తిరుగుబాటు సభ

ఒంగోలు కార్పొరేషన్, మార్చి 21: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 2వ తేదీ గుంటూరులోని గోరంట్ల వద్ద లక్షలాది మందితో మాదిగల తిరుగుబాటు మహాసభ నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ తెలిపారు. బుధవారం ప్రకాశం జిల్లా ఒంగోలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఫస్ట్ క్లాస్ కోర్టులకు

మెరైన్ కేసులు

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని తీర ప్రాంత జిల్లాల్లో ఉన్న 9 ఫస్ట్ క్లాస్ కోర్టులకు మెరైన్ సంబంధిత కేసులను విచారించేందుకు వీలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీచేసింది. 21 మెరైన్ లేదా కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ల నుంచి వచ్చే కేసులను ఇకపై ఈ కోర్టులు విచారిస్తాయి. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ చేసిన విజ్ఞప్తిని ప్రామాణికంగా తీసుకుని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. బారువ, భావనపాడు, కళింగపట్నం, చింతపల్లి, రుషికొండ, విశాఖపట్నం పోర్టు, పూడిమడక, పెంటకోట, వాకలపూడి, ఓడలరేవు, అంతర్వేదిపల్లిపాలెం, గిలకలదిండి, పాలకాయతిప్ప, ఓరలగుండితిప్ప, సూర్యలంక, నిజాంపట్నం, కొత్తపట్నం, రామాయపట్నం, ఇసుకపల్లి, దుగరాజపట్నం, శ్రీహరికోట స్టేషన్లలో నమోదయ్యే మెరైన్ కేసులను ఇకపై ఫస్ట్‌క్లాస్ కోర్టులు విచారించనున్నాయి.

పార్టీలన్నీ బీసీ డిక్లరేషన్ ప్రకటించాలి

గుంటూరు, మార్చి 21: రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు వచ్చే ఎన్నికలను పురస్కరించుకొని వెంటనే బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు డిమాండ్ చేశారు. గుంటూరులో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల విడుదలైన ఉప ఎన్నికల ఫలితాల స్ఫూర్తితో బీసీలు, బలహీనవర్గాలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు.

ఆదేశాలు పాటించాల్సిందే

▸ బేఖాతరు చేస్తే చర్యలు

▸ తెలుగు రాష్ట్రాలకు కేఆర్ఎంబీ హెచ్చరిక

▸ కృష్ణా జలాల పంపిణీ

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కృష్ణా జలాలను విడుదల చేస్తూ తాము ఇచ్చే ఆదేశాలను రెండు తెలుగు రాష్ట్రాలూ తప్పక పాటించాల్సిందేనని కృష్ణా నదీ యాజమాన్య బోర్డు స్పష్టం చేసింది. ఆదేశాలను బేఖాతరు చేస్తే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం మేరకు చర్యలు తీసుకుంటామని కేఆర్ఎంబీ హెచ్చరించింది. ఆదేశాలను ఏ రాష్ట్రమైనా పాటించకపోతే, ఆ రాష్ట్రంపై చట్టపరమైన చర్యలతో సహా అపరాధ రుసుము కూడా వసూలు చేసే అవకాశం వుందని పేర్కొంది. హైదరాబాద్ జలసౌధలో మంగళవారం రాత్రి పొద్దుపోయేదాకా కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేఆర్ఎంబీ సభ్య కార్యదర్శి ఎ.పరమేశం, ఏపీ జల వనరుల శాఖ ఈఎన్‌సీ ఎం.వెంకటేశ్వరరావు, తెలంగాణ నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ మురళీధరరావు పాల్గొన్నారు.

నీటి పంపిణీ వివరాలు: తాగు నీటి అవసరాల కోసం శ్రీశైలం నుంచి మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి ఒక టీఎంసీ, హెచ్ఎన్ఎస్ఎస్, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకానికి ఒక టీఎంసీ విడుదల చేయాలని బోర్డు ఆదేశించింది. అలాగే నాగార్జున సాగర్ నుంచి హైదరాబాద్, నల్లగొండ మంచినీటి సరఫరా కోసం 6 టీఎంసీలు, సాగునీటికి 10 టీఎంసీలు నీటిని విడుదల చేయాలని బోర్డు ఆదేశించింది. ఆంధ్రప్రదేశ్‌కు కుడి కాలువ నుంచి రోజుకు 7000 క్యూసెక్కుల చొప్పున ఈ నెల 25వ తేదీ దాకా 7 టీఎంసీలు విడుదల చేయాలని పేర్కొంది. ఎడమ కాలువ ద్వారా ఆవిరి నష్టాలతో కలుపుకుని 4 టీఎంసీలు, కృష్ణా డెల్టాకు రోజుకు 4000 క్యూసెక్కుల చొప్పున 4 టీఎంసీలు నీటిని విడుదల చేయాలని బోర్డు ఆదేశించింది. అలాగే శ్రీశైలం రిజర్వాయరులో 800 అడుగుల మేర నిల్వలు ఉండేలా సాగర్ నుంచి నీరు విడుదల చేయాలని కేఆర్ఎంబీ ఆదేశించింది.

బస్సు స్టీరింగ్‌పైనే

ఆర్టీసీ డ్రైవర్ మృతి

మాచర్ల, మార్చి 21: విధి నిర్వహణలో ఉండగానే గుండెపోటు రావడంతో ఓ ఆర్టీసీ డ్రైవర్ బుధవారం మృతిచెందాడు. గుంటూరు జిల్లా పిడుగురాళ్ల డిపోకు చెందిన బస్సు పిడుగురాళ్ల-కారంపూడికి ప్రతిరోజూ తిరుగుతుంటుంది. డ్యూటీకి వచ్చిన డ్రైవర్ సయ్యద్ తాజ్‌బాబా ఉదయం 22 మంది ప్రయాణికులతో పిడుగురాళ్ల నుంచి బయలుదేరాడు. కారంపూడి సమీపంలో హఠాత్తుగా గుండెపోటు రావడంతో బస్సును చెట్టుకు ఢీకొట్టించి, స్టీరింగ్‌పైనే ప్రాణాలు విడిచాడు. ఈ ఘటనలో 12 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి.

సీనియర్ సివిల్ జడ్జిల..
పదోన్నతులు, నియామకాలకు

చట్ట సవరణ

హైదరాబాద్ : జడ్జిల నియామకాల్లో అనవసర జాప్యాన్ని నిరోధించడానికి ప్రభు త్వం ఏపీ జ్యుడీషియల్ సర్వీస్ రూల్స్ ను సవరిస్తూ జీవో జారీ చేసింది. సీనియర్ సివిల్ జడ్జిల పదోన్నతులు, నియామకాల్లో వెసులుబాటు కల్పించింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి దుప్పల వెంకటరమణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ సివిల్ జడ్జి పదవుల్లో అర్హులైన జూనియర్ సివిల్ జడ్జిలను ఎంపిక చేసుకునేందుకు సబ్‌రూల్ 2సీ ఆఫ్ రూల్ 4కు స్వల్ప సరవణలు చేశారు. అయితే, జేసీజేలుగా ఐదేళ్లు సర్వీసు పూర్తి చేసి ఉండాలని, వారిలో మెరిట్ ప్రకారం ఎంపిక చేసుకోవచ్చని పేర్కొన్నారు.

గుంటూరులో శస్త్రచికిత్సలు.. గుజరాత్‌లో ప్రత్యక్ష ప్రసారం

▸ అంతర్జాతీయ వేదికపై ఇనుమడించనున్న జీజీహెచ్ ఖ్యాతి

గుంటూరు (మెడికల్) మార్చి 21: గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఈ నెల 23న నిర్వహించే మోకీలు శస్త్రచికిత్సలను గుజరాత్‌లోని అంతర్జాతీయ ఆర్థోపెడిక్ వైద్య సదస్సులో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు ప్రముఖ సర్జన్ డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి తెలిపారు. గుంటూరులో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గుంటూరు జీజీహెచ్ ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ జి.వరప్రసాద్‌తో కలసి ఆయన మాట్లాడారు. పీపీపీ పద్ధతిలో సాయిభాస్కర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ (గుంటూరు), ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో గుంటూరు ప్రభుత్వాస్పత్రిలో ఈ నెల 23న జీజీహెచ్‌లో మోకీలు మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు నరేంద్రరెడ్డి తెలిపారు. వీటిని గుజరాత్‌లో జరిగే ఇంటర్నేషనల్ మాస్టర్స్ కోర్స్‌లో శాటిలైట్ లింక్‌తో ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నట్లు ఆయన వివరించారు. గుంటూరు, మొహాలీ, పూణె, పట్నా, అహ్మదాబాద్‌లోని ఐదు కేంద్రాల్లో చేసే సర్జరీలను.. గుజరాత్ సదస్సులో ప్రసారం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. డాక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ మోకీలు మార్పిడి ప్రత్యక్ష ప్రసారంతో.. మరోసారి గుంటూరు ప్రభుత్వాస్పత్రి ఖ్యాతి అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడిస్తుందని తెలిపారు.

ఎల్లుండి నుంచి ఆంధ్రా బ్రహ్మసమాజం వార్షిక సమ్మేళనం

హైదరాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఆంధ్రా బ్రహ్మసమాజం 80వ వార్షిక సమ్మేళనం ఈనెల 24నుంచి హైదరాబాద్ అబిడ్స్ హనుమాన్ టేక్‌డీలోని దక్కన్ బ్రహ్మసమాజ మందిరంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు.



ఆయిల్ పామ్ రైతులు సమస్యలపై చర్చిస్తున్న మంత్రి సోమిరెడ్డి

రైతుల విషయంలో రాజీలేదు

వర్షాలు సమృద్ధిగా లేకున్నా 90 శాతం పైగా సాగు: సోమిరెడ్డి

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించడంలో, రైతుల్ని కాపాడే విషయంలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదని ఆ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టం చేశారు. రైతులకు నష్టం రాకుండా అన్నిరకాల చర్యలు చేపడతామన్నారు. బుధవారం అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై జరిగిన స్వల్పకాలిక చర్చలో మంత్రి మాట్లాడుతూ దేశంలో ఈ-క్రాప్ బుకింగ్‌ను అమలుచేస్తున్న ఏకైక రాష్ట్రం మనదేనన్నారు. రైతులకు నూరు శాతం సాయిల్ హెల్త్‌కార్డులు ఇస్తున్నామని చెప్పారు. వర్షాలు సమృద్ధిగా లేకపోయినప్పటికీ ఖరీఫ్‌లో 91, రబీలో 97 శాతం విస్తీర్ణంలో పంటలు సాగు చేశామన్నారు. పంటల దిగుబడి కూడా గణనీయంగా పెరిగిందన్నారు. రైతులకు నష్టం రాకుండా కందులను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని చెప్పారు. 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామన్నారు. అయితే ప్రభుత్వ అభివృద్ధిని చూస్తూ అసెంబ్లీలో కూర్చునే ఓపిక లేక వైసీపీ సభకు రాకుండా పారిపోయిందని విమర్శించారు. సీఎం చంద్రబాబుకు ప్రజలే ముందు అయితే, ప్రతిపక్ష నేత జగన్‌కు కోర్టులే ముందు అన్నట్టుగా పరిస్థితులు మారాయని మంత్రి ఆదినారాయణరెడ్డి విమర్శించారు. రుణమాఫీ నగదు రూ.7వేల కోట్లను లోటు బడ్జెట్ నుంచి ఎగ్గొట్టి మోదీ ఏపీ రైతులకు అన్యాయం చేశారని జీవీ ఆంజనేయులు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమల్లోకి తీసుకొచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని నిమ్మల రామానాయుడు కోరారు. ఎన్డీయే నుంచి బయటకు రావడం సంతోషంగా ఉందని ఆనందరావు అన్నారు. ఇకపై మతతత్వ పార్టీలకు దూరంగా ఉంటామన్నారు. విదేశీ విద్య కోసం దళిత విద్యార్థులకు ఇస్తున్న రాయితీ రూ.10లక్షలను రూ.20లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ రోడ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని గౌతు శ్యాంసుందర్ శివాజీ కోరారు.

ఆయిల్‌పామ్ ధరపై సమీక్ష

ఆయిల్ పామ్ గెలల ఉత్పత్తి ధరలను నిర్ణయించే ఫార్ములాపై మంత్రి చంద్రమోహనరెడ్డి సచివాలయంలో రైతు ప్రతినిధులతో చర్చించారు. గెలలను ఆయిల్ రికవరి శాతం కోసం ఐఐఓపీఆర్ ద్వారా పరీక్ష చేయించాలని నిర్ణయించారు. ఖమ్మం జిల్లా అశ్వారావుపేట, పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగిలో ఆయిల్ ఫెడ్ యూనిట్లలో గెలలను ప్రాసెసింగ్ చేయించాలని నిర్ణయించారు. ఆయిల్ ఫెడ్ యూనిట్లలో గెలలలను ప్రాసెసింగ్ చేసిన తర్వాత వచ్చే వ్యర్థాల నుంచి నమూనాలను పరీక్షించి ఆయిల్ రికవరి, వేస్టేజిని తెలుసుకొనుటకు యంత్రాల సామర్థ్యాన్ని నిర్ధారించాలని రైతు ప్రతినిధులు కోరారు. గెలల నాణ్యతను నిర్ధారించేందుకు రైతుల నుంచి ఇద్దరు, అయిల్ ఫెడ్ నుంచి ఒకరిని 8 కలెక్షన్ సెంటర్లలో నియమించాలని నిర్ణయించారు.


తండాలను పంచాయతీలుగా గుర్తించలేం

గిరిజన శాఖమంత్రి ఆనంద్‌బాబు



అమరావతి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): తక్కువ జనాభా ఉన్న గిరిజన గ్రామాలు, తండాలను పంచాయతీలుగా గుర్తించలేమని సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖమంత్రి నక్కా ఆనంద్‌బాబు స్పష్టం చేశారు. దీనిలో ఆర్థిక, సాంకేతిక ఇబ్బందులున్నాయని, ప్రభుత్వ స్థాయిలో పరిశీలన చేయాల్సి ఉందన్నారు. బుధవారం శాసనసభలో ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. 500 జనాభా కలిగిన గిరిజన తండాలు, కాలనీలను గ్రామ పంచాయతీలుగా గుర్తించే ప్రతిపాదనేదీ ప్రభుత్వం వద్ద లేదని చెప్పారు. అయితే ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరిచామని, ఇప్పుడు అలాంటిదేమీ లేదని ఎలా చెబుతారంటూ పలువురు ఎమ్మెల్యేలు సభలో అసంతృప్తి వ్యక్తం చేశారు. మరోసారి పరిశీలన చేయాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ... చిన్నచిన్న జనావాసాలున్న వాటిని పంచాయతీలుగా గుర్తించలేమన్నారు. ఐటీడీఏయేతర ప్రాంతాల్లోని పరిశీలిస్తామన్నారు. రూ.804కోట్ల వ్యయంతో 2,964 కిలోమీటర్ల మేర గిరిజన ప్రాంతాల్లో లింక్‌రోడ్లను అభివృద్ధి చేస్తామని మంత్రి మరో ప్రశ్నకు బదులిచ్చారు. దీనివల్ల 1,395 గ్రామాలకు రహదారి అనుసంధానం ఏర్పడుతుందన్నారు. కాగా, ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాలు అక్రమంగా తీసుకున్నారన్న అభియోగాలకు సంబంధించి జిల్లా స్థాయిలో 244 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి ఆనంద్‌బాబు తెలిపారు. వీటిపై విచారణను సత్వరమే పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ అంశంపై ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ ఇతర ప్రాంతాలనుంచి ఏజెన్సీకి వస్తూ అనేకమంది ఎస్టీ సర్టిఫికెట్లు తీసుకుంటున్నారని, విశాఖ జిల్లాలో ఈ సమస్య ఎక్కువగా ఉందని ఆరోపించారు.

వలసదారులకూ 'సంక్షేమం': యనమల



అమరావతి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వలస వెళ్లేవారికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రకటించారు. వారి వివరాలు కూడా ప్రజాసాధికారిక సర్వేలో పొందుపరుస్తామని వెల్లడించారు. బుధవారం శాసనసభలో ఎమ్మెల్యే ఆలపాటి రాజా అడిగిన ఓ ప్రశ్నకు మంత్రి బదులిస్తూ....సర్వే జరుగుతున్న సమయంలో గ్రామం లేనివారు ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పుడు అక్కడే తమ వివరాలను అందించాలని సూచించారు. సర్వే డేటాను ప్రతీనెలా అప్‌డేట్ చేస్తామని మంత్రి వివరించారు. కాగా, జీరో అవర్‌లో అడిగిన ప్రశ్నలు నోట్ చేసుకుని సంబంధిత మంత్రికి తెలియజేస్తామని చెబుతున్నారని, ఒక్కదానికీ సమాధానం రావట్లేదని కొందరు ఎమ్మెల్యేలు సభలో లేవనెత్తారు. దీనిపై మంత్రి యనమల సమాధానమిస్తూ చాలా రాష్ట్రాల అసెంబ్లీల్లో జీరో అవర్ లేదని, మనం కొనసాగిస్తున్నామని చెప్పారు. కాగా, కార్మిక ఉపాధి కల్పనశాఖ మంత్రిత్వశాఖకు సంబంధించి 2016-17 ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ మండలి వార్షిక నివేదిక ప్రతిని, రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ లిమిటెడ్ 32, 33, 34, 35వ వార్షిక నివేదికలను, 2018, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధిమండలి బిల్లును సభలో ప్రవేశపెట్టారు.

'అనంత' చెరువులను నింపేస్తాం: దేవినేని

అమరావతి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చెప్పారు. హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పరిధిలోని జలాశయాలను పూర్తిచేయడంతో పాటు జిల్లాలో చెరువులన్నింటిని నింపుతామని బుధవారం శాసనసభలో ప్రకటించారు. హెచ్ఎన్ఎస్ఎస్ కింద ఇప్పటికే 265 చెరువులను నింపామని, మరో 918 చెరువులు నింపేందుకు డీపీఆర్ తయారు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. దీనిద్వారా అన్ని ప్రాంతాల వారికి సమానంగా నీరు ఇచ్చినట్లవుతుందని, జలజగడాలకు ఆస్కారం ఉండదన్నారు. కర్నూలు జిల్లాలో వెనుకబడ్డ ప్రాంతాలకు నీరందిస్తామని తెలిపారు. రూ.210కోట్లతో హెచ్ఎన్ఎస్ కాలువలు బాగుచేయాలని ఆదేశించామన్నారు.

ఆర్టీసీని స్వాధీనం చేసుకోబోం: అచ్చెన్న



అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ రంగ రవాణా సంస్థ ఏపీఎస్ఆర్టీసీని స్వాధీనం చేసుకునే ఆలోచనే లేదని రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ అంశంపై గతంలోనే వైసీపీ సభ్యులు రవీంద్రనాథ్‌రెడ్డి, ఆదిమూలపు సురేష్ లేవనెత్తిన ప్రశ్నలు బుధవారం ప్రశ్నోత్తరాల్లో సభముందుకొచ్చాయి. దీనిపై మంత్రి స్పందిస్తూ.... వైసీపీ సభ్యులకు ఇలాంటి ఆలోచనలు ఎలా వస్తాయంటూ అసహనం వ్యక్తం చేశారు. ఆర్టీసీని స్వాధీనం చేసుకునే ప్రతిపాదనేదీ లేదని స్పష్టంచేశారు.

ప్రధానికి కృతజ్ఞతలు: హరిబాబు

న్యూఢిల్లీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టుకు వెనువెంటనే నిధులిస్తూ సహకరిస్తున్న ప్రధాని మోదీకి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు కృతజ్ఞతలు తెలిపారు. నాబార్డు నుంచి రూ. 1400 కోట్ల విడుదలకు ఆర్థిక శాఖ అనుమతిచ్చిందని గుర్తు చేశారు. పోలవరం ప్రాజెక్టు పట్ల కేంద్రానికి ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనమన్నారు.

పట్టిసీమపై ఫైట్

'కాగ్'లో పట్టిసీమ అక్రమాలు
మట్టి తవ్వకంలో 192 కోట్లు వృథా
మరో 371 కోట్లు దుర్వినియోగం
సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ విచారణ
విష్ణు కుమార్ రాజు డిమాండ్



నాలుగేళ్లుగా మాట్లాడలేదే?
కక్షకట్టి పోలవరం ఆపేందుకు కుట్ర
కేంద్ర ప్రాజెక్టులపైనా కాగ్ అభ్యంతరాలు
వాటిపైనా సీబీఐ విచారణ జరిపిస్తారా?
మంత్రుల మండిపాటు



సభలో బీజేపీ వర్సెస్ టీడీపీ!

విష్ణుకుమార్ రాజు ఆరోపణలు

గట్టిగా తిప్పికొట్టిన మంత్రులు

అమరావతి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్రంలో పూర్తిస్థాయి విపక్ష పాత్రలోకి ప్రవేశించింది. తెగదెంపుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణాస్త్రాలు సంధించడం మొదలుపెట్టింది. మొట్టమొదటిసారిగా బుధవారం శాసనసభలో టీడీపీ, బీజేపీ మధ్య తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం జరిగింది. పట్టిసీమ ప్రాజెక్టులో అవినీతి జరిగిందని... దీనిపై సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐతో విచారణ జరపాలని బీజేపీ శాసనసభాపక్ష నేత విష్ణు కుమార్ రాజు డిమాండ్ చేశారు. బడ్జెట్ పద్దులపై చర్చ సమయంలో ఆకస్మికంగా ఈ అంశాన్ని లేవనెత్తారు. దీనిపై టీడీపీ మంత్రులు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. "నాలుగేళ్లు పట్టిసీమను ప్రశంసించి, ఇప్పుడు తేడా రాగానే వైసీపీ స్క్రిప్ట్ చదువుతారా? నిజంగా అందులో తప్పుంటే ఇంతకాలం ఎందుకు మాట్లాడలేదు" అని ఎదురు దాడికి దిగారు. పట్టిసీమ ఎత్తిపోతలకు సంబంధించిన కాల్వ మట్టి తవ్వకంలో నిధులు దుర్వినియోగమయ్యాయని కాగ్ పరిశీలనలో తేలినందునే ఈ డిమాండ్ చేస్తున్నానని విష్ణుకుమార్ రాజు తెలిపారు. "మట్టి తవ్వకానికి క్యూబిక్ మీటరుకు రూ.21,350 చెల్లించడం వల్ల రూ.192కోట్లు అదనంగా ఖర్చు అయింది. పట్టిసీమ పనుల్లో మరో రూ.371కోట్లు దుర్వినియోగం అయ్యాయని కాగ్ పేర్కొంది. పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణాన్ని మేం తప్పు పట్టడం లేదు. అందులో అవినీతి జరిగిందని అనిపిస్తోంది కాబట్టి విచారణ కోరుతున్నాం. తప్పేమీ జరగకపోతే విచారణకు వెనుకాడాల్సిన అవసరం ఏమిటి?" అని విష్ణుకుమార్ ప్రశ్నించారు. దీనిపై మంత్రులు దేవినేని ఉమా, అచ్చెన్నాయుడు, కాల్వ శ్రీనివాసులు మండిపడ్డారు. "వైసీపీకి చెందిన ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ బుగ్గన రాజేంద్రనాథ రెడ్డి చాలాకాలంగా ఇదే వల్లెవేస్తున్నారు. ఇప్పుడు ఆయన రాసిచ్చిన లెక్కలు తెచ్చి విష్ణుకుమార్ రాజు సభలో చదువుతున్నారు. నిజంగా అందులో తప్పు జరిగితే ఈ నాలుగేళ్లలో బీజేపీ ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించలేదు?" అని దేవినేని ఉమ ప్రశ్నించారు. ఏడాదిలో పట్టిసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం పూర్తి చేయగలిగితే ప్రోత్సాహకాలు ఇస్తామని ముందే ప్రకటించామని గుర్తు చేశారు. కేవలం ఐదున్నర నెలల్లోనే పనిని పూర్తి చేయడంతో అనుకొన్న ప్రకారం చెల్లింపులు చేశామని ఆయన చెప్పారు. డయాఫ్రం టెక్నాలజీ వినియోగం వల్ల కొంత అదనపు ఖర్చయిందని... అదే సమయంలో దాని వల్ల ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసి, కృష్ణా డెల్టాలో వేల కోట్ల రూపాయల పంటలను కాపాడ గలిగామని వివరించారు. "కాగ్ కేవలం తన పరిశీలనలు మాత్రమే ఇస్తుంది. అధికారులు తమ వివరణ ఇచ్చిన తర్వాత వాటిని తొలగిస్తారు. కేంద్రం చేపట్టిన ప్రాజెక్టుల పైనా కాగ్ ఇలాగే అనేక అభ్యంతరాలు, అభిప్రాయాలు వెల్లడిస్తుంది. వాటిపై ఏనాడైనా సిట్టింగ్ న్యాయమూర్తులు, సీబీఐ విచారణ చేయించారా?" అని ప్రశ్నించారు. పట్టిసీమపై మాట్లాడిన వారు ప్రజా ద్రోహులుగా, రైతు ద్రోహులుగా మిగిలి పోతారని ఆవేశంగా అన్నారు. దీనిపై బీజేపీ సభ్యుడు మాణిక్యాలరావు జోక్యం చేసుకుని... ప్రజాధనం దుర్వినియోగంపై ప్రశ్నిస్తే ద్రోహులంటారా అని నిరసన వ్యక్తం చేశారు. మాణిక్యాలరావు మంత్రిగా ఉన్నప్పుడు ఈ అంశాన్ని కేబినెట్‌లో ఎందుకు ప్రస్తావించలేదని దేవినేని ఉమ ప్రశ్నించారు. "అప్పుడు ఈ విషయం మా దృష్టికి రాలేదు. ఇప్పుడు కాగ్ నివేదిక చూసి మాట్లాడుతున్నాం. అవకతవకలు జరగలేదంటే మేం రాజీనామా చేస్తాం. లేదంటే మీరంతా రాజీనామా చేస్తారా?" అని విష్ణుకుమార్ రాజు సవాల్ విసిరారు. దీంతో మంత్రి అచ్చెన్నాయుడు జోక్యం చేసుకుని... "పట్టిసీమ పూర్తయి మూడేళ్లయింది. మీకు అందులో ఇప్పుడు అవినీతి కనిపించిందా? ప్రభుత్వం నుంచి బయటికి వెళ్లాక... పట్టిసీమలో, పోలవరంలో అవినీతి జరిగిందని కక్ష కట్టి, పథకం ప్రకారం ప్రచారం మొదలుపెట్టారు" అని వ్యాఖ్యానించారు. పట్టిసీమ బాగుందని గతంలో సభలో విష్ణుకుమార్ రాజు చేసిన ప్రసంగం, పట్టిసీమ సందర్శన సమయంలో బీజేపీ ఎంపీల బృందం చేసిన ప్రశంసలను సభ చదివి విన్పించారు. 'తేడా రాగానే మాటలు మారిపోయాయి. ఇప్పుడు బీజేపీ అంటే అర్థం మారింది. బీ అంటే భారతీయ... జే అంటే జగన్... పీ అంటే పవన్" అని అచ్చెన్న వ్యాఖ్యానించారు. అయితే... కాగ్ నివేదిక ప్రకారం 100 శాతం అవినీతి జరిగిందని తాను నమ్ముతున్నానని విష్ణుకుమార్ రాజు పేర్కొన్నారు. స్పీకర్ జోక్యం చేసుకుని... "కాగ్ పరిశీలనపై సభలో చర్చించాల్సిన అవసరం లేదు. పనుల్లో అభ్యంతరాలుంటే చర్చించాలి" అని తెలిపారు. కాగ్ అభ్యంతరాన్నింటికీ ఇరిగేషన్ అధికారులు వివరణ ఇచ్చారని దేవినేని ఉమ తెలిపారు. పోలవరాన్ని అడ్డుకునే కుట్రలో భాగంగానే పట్టిసీమపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఇదే అంశంపై మంత్రి కాల్వ శ్రీనివాస్ మాట్లాడుతూ... తాజా బడ్జెట్‌పై మాట్లాడకుండా, 2015 నాటి లెక్కలు అడగడం ఏమిటని ప్రశ్నించారు. కాగ్ పేరిట ఆరోపణలు చేస్తున్న బీజేపీ... అదే కాగ్ రాష్ట్ర రెవెన్యూ లోటు 16778కోట్లు అని నివేదిక ఇచ్చిందని, దాని ప్రకారం కేంద్రం ఎందుకు నిధులివ్వలేదని విప్ కూన రవికుమార్ ప్రశ్నించారు.

30 బదులు 24 పంపులే!

అధిష్ఠానం కాదు, నేనే మాట్లాడుతున్నా

నేనేమీ ఇసుక తినడం లేదు: విష్ణుకుమార్

పట్టిసీమ ప్రాజెక్టులో 30 పంపులు పెట్టాలని... కానీ, 24 మాత్రమే పెట్టి, మొత్తానికి బిల్లులు చెల్లించారని విష్ణుకుమార్ రాజు ఆరోపించారు. బీజేపీ శాసనసభాపక్ష కార్యాలయంలో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "మొన్నే కాగ్ నివేదిక వచ్చింది. పట్టిసీమపై ఉన్న వివరాలను సభలో లేవనెత్తాను. కేంద్రం నాకేమీ మాట్లాడాలని చెప్పలేదు. నా అంతట నేనే మాట్లాడుతున్నా!" అని తెలిపారు. తమ పార్టీని భారతీయ జగన్ పవన్‌గా మార్చేశారని... తాము మాత్రం టీడీపీని ఏమీ అనొద్దా అని ప్రశ్నించారు. ఆధారం లేకుండా ఒక్క ఆరోపణ కూడా చేయనన్నారు. తాను గతంలో విజయవాడలోని మినర్వా హోటల్‌లో ఉండేవాడినని... అద్దె ఎక్కువ ఉండడంతో స్టేట్ గెస్ట్‌హౌస్‌లో రూ.150గదికి వచ్చేశానని చెప్పారు. 'నేనేమీ ఇసుక తినడం లేదు' అని విష్ణుకుమార్ పేర్కొన్నారు.

రాజధానిలో లక్ష కోట్ల పనులు

రూ.6,420 కోట్లతో స్మార్ట్ సిటీల అభివృద్ధి

పట్టణాల్లో 6.84 లక్షల పేదల ఇళ్లు పూర్తి

జూన్ 8 నుంచి 200 అన్న క్యాంటీన్లు: నారాయణ

మౌలిక సదుపాయాల తీరు భేష్: విష్ణుకుమార్

అమరావతి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతిలో రూ.1.02 కోట్ల మేర పనులు చేపట్టనున్నట్లు మున్సిపల్, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. బుధవారం అసెంబ్లీలో పురపాలక పట్టణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల తీరుపై జరిగిన చర్చలో మంత్రి పాల్గొన్నారు. "రాజధానిలో రూ.57,159 కోట్లతో పనులు ప్రారంభమయ్యాయి. ఈ నాలుగేళ్లలో రూ.4,172 కోట్ల విలువైన పనులు పూర్తిచేశాం. మరో రూ.37,323 కోట్ల పనులు ప్రతిపాదనదశలో ఉన్నాయి. మొత్తంగా రూ.1.02 లక్షల కోట్ల విలువైన పనులు చేయనున్నాం" అని మంత్రి వివరించారు. రాష్ట్రంలోని 110 మున్సిపల్ పట్టణాల పరిధిలో మౌలిక వసతుల కల్పనకు అనేక చర్యలు చేపడుతున్నామని, దీనికోసం 13, 14వ ఆర్థిక సంఘం, ఎస్ఎఫ్‌సీ, ప్రపంచబ్యాంకు, ఏడీబీ, ఏఐఐబీల నుంచి నిధులను సమీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో ప్రతి వ్యక్తికి 135 ఎల్‌పీసీడీల తాగునీరు అందిస్తున్నామన్నారు. "రూ.3,762 కోట్లతో లక్ష కంటే ఎక్కువ జనాభా ఉన్న పట్టణాల్లో అమృత్ పథకం ద్వారా తాగునీటి, సీవరేజ్, స్టార్మ్ వాటర్ ప్రాజెక్టులను చేపడుతున్నాం. రూ.6,420 కోట్లతో కాకినాడ, తిరుపతి, విశాఖపట్నంను స్మార్ట్ నగరాలుగా రూపొందించే పని కొనసాగుతోంది. వీటితోపాటుగా, శ్రీకాకుళం, నెల్లూరు, ఏలూరు, అనంతపురం, ఒంగోలు నగరాలను కూడా రాష్ట్ర ప్రభుత్వ నిధులతో స్మార్ట్ నగరాలుగా తీర్చిదిద్దుతాం" అని చెప్పారు. పట్టణాల్లో 9 లక్షల ఇళ్లకు దరఖాస్తులు రాగా, ఇప్పటి వరకు 6.84 లక్షల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. రూ.10,740 కోట్లతో రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పిస్తున్నామని, మరో రూ.17,962 కోట్లతో డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధరిస్తున్నామని తెలిపారు. విజయవాడ మెట్రో పనులకు త్వరలో బిడ్లు ఓపెన్ చేస్తామన్నారు. రూ.5తో పేదలకు టిఫిన్, భోజనం అందించే 200 అన్న క్యాంటీన్లను జూన్ 8 నుంచి ప్రారంభించనున్నట్లు చెప్పారు. రాజధాని ప్రాంతంలో తూర్పు నుంచి పడమరకు 18 రోడ్లు, ఉత్తరంనుంచి దక్షిణానికి 16 రోడ్లు మొత్తం 34 రోడ్లు నిర్మిస్తున్నామని, ఇందులో 28 రోడ్లు నిర్మాణంలో ఉన్నాయని మంత్రి నారాయణ తెలిపారు. కాగా, టీడీపీ ప్రభుత్వం పట్టణాల్లో మౌలికవసతులను బాగా మెరుగుపరిచిందని బీజేపీ పక్షనేత విష్ణుకుమార్ రాజు ప్రశంసించారు. హుద్‌హుద్ తుఫాను తరువాత విశాఖపట్నంలో నీటి సమస్యలు తీవ్రతరం అయ్యాయని, తన నియోజకవర్గంలోని 34, 35వ వార్డుల్లో అర్ధగంట ఎక్కువ సమయం నీళ్లు ఇవ్వాలని మంత్రి నారాయణను రాజు కోరారు. ఈ చర్చలో టీడీపీ సభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి, ప్రభాకర్‌చౌదరి, బొండ ఉమా, వీ వెంకటేశ్వరరావు, అలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

సభాపర్వం



పోలవరం విషయంలో తేడాలున్నాయి

చీఫ్ సెక్రటరీ, ఇంజనీర్‌లకు నోటీసులు పంపుతా

అవిశ్వాసంపై చంద్రబాబు తన పలుకుబడి ఉపయోగించలేదు

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ వ్యాఖ్యలు


రాజమహేంద్రవరం సిటీ, మార్చి 21: పోలవరం ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన మాటలకు, చీఫ్ సెక్రటరీ మినిట్స్‌లో స్పష్టం చేసిన దానికి చాలా తేడాలున్నాయని మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ అన్నారు. ఒక జాతీయ ప్రాజెక్టును ఈ అధికారులు చంపేద్దామనుకుంటున్నారా అని ఆయన రాజమహేంద్రవరంలో ప్రశ్నించారు. ప్రాజెక్టుకు మొత్తం ఖర్చు కేంద్రమే భరించాలని చట్టంలో పెడితే రాష్ట్ర ప్రభుత్వం జోక్యంతో నిర్వాసితులకు ఫస్ట్, సెకండ్ ఫేజ్ నష్టపరిహారాన్ని ఎప్పుడు ఇస్తారు అని కేంద్రం ప్రశ్నించే పరిస్థితి దాపురించిందన్నారు. పోలవరం ప్రాజెక్టు వద్ద రెండు టిప్పర్లు, ఐదుగురు పనివాళ్లు తప్ప మరేమీ లేదని, ప్రతి సోమవారం పోలవరం అని ముఖ్యమంత్రి చెప్పుకుంటున్నారని, అక్కడ జరిగిన ఏడు సమావేశం మినిట్స్‌లో అసలు సీఎం ప్రస్తావనే లేదని ఏద్దేవా చేశారు. పోలవరం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పింది కరెక్టా? సెక్రటరీ శశిభూషణ్, చీఫ్ ఇంజనీర్లు చెప్పింది కరెక్టా అన్న విషయం తేల్చాలన్నారు. అధికారులు చెప్పింది నిజమైతే ప్రాజెక్టు నాశనమేనని విమర్శించారు. సెక్రటరీకి, పోలవరం చీఫ్ ఇంజనీర్‌లకు నోటీసులు పంపుతున్నామని చెప్పారు. అవిశ్వాస తీర్మానం విషయానికి వస్తే చంద్రబాబు తన పలుకుబడిని పూర్తిస్థాయిలో ఉపయోగించలేదన్నారు. జగన్ అంటే పార్లమెంటులో పెద్దగా ఎవరికీ తెలియదని చెప్పారు.

కరువును జయించాం!

ఆ మాటే ఏపీలో వినపడకుండా చేస్తాం

రైతుపై మోదీసర్కారు వైఖరి మారాలి

అసెంబ్లీలో సీఎం చంద్రబాబు వ్యాఖ్య



అమరావతి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దాదాపుగా కరువును జయించామని, భవిష్యత్తులో కరువు అనేమాట వినిపించబోదని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. పట్టిసీమ, పులిచింతల, పురుషోత్తపట్నం ప్రాజెక్టుల నుంచి ఈ ఏడాది 200 టీఎంసీల నీరు లిఫ్ట్ చేసి, తుఫాను కంటే ముందే జూన్ నాటికి కృష్ణా, గోదావరి డెల్టాలకు సాగునీరు ఇస్తామని ప్రకటించారు. వ్యవసాయ రంగంపై బుధవారం అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడారు. తమ ప్రభుత్వం వ్యవసాయానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. "2014కి ముందు రైతులు ఎరువులు, విత్తనాలకోసం నానా పాట్లు పడేవారు. పోలీస్‌స్టేషన్లలో ఎరువుల పంపిణీ చేసేవారు. ఒక లాఠీ దెబ్బకు ఒక బస్తా ఎరువు ఇచ్చేవారు. పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఏడాదికి 198 మంది చొప్పున 1978 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. మా ప్రభుత్వంలో ఆత్మహత్యలు తగ్గుముఖం పట్టాయి. ఈ నాలుగేళ్లలో ఏడాదికి 60 మంది చొప్పున 248 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అయితే ఆ సంఖ్యను సున్నా చేయడానికి అన్నిరకాల చర్యలు చేపడుతున్నాం" అని సీఎం వివరించారు.

కేంద్ర విధానాలు మారాలి

కేంద్రం, ఆర్‌బీఐ సహకరించకపోయినా రైతులకు రుణవిముక్తి కల్పించామని సీఎం తెలిపారు. వ్యవసాయ రంగంపై కేంద్రం అమలుచేస్తున్న విధానాలు మారాలన్నారు. "ఎగుమతులు, దిగుమతులు, కొనుగోళ్ల విషయంలో రైతుల్లో ఆందోళన నెలకొని ఉంది. ఈ విషయంలో కేంద్రానికి స్పష్టమైన వైఖరి ఉండాలి. ప్రతికూల సమయంలో విదేశాల నుంచి దిగుమతులు చేసుకోవడం వల్ల ఇక్కడి రైతుల పంటలకు ధరలు లేక నష్టపోతున్నారు. ఏపీలో 1.3లక్షల మెట్రిక్ టన్నుల కందులు ఉత్పత్తి అయితే, 57మెట్రిక్ టన్నులు మాత్రమే కొంటామని కేంద్రం అంటోంది. కేంద్రం సహకరించకపోయినా రాష్ట్ర ప్రభుత్వమే ప్రస్తుతానికి కందులు కొంటోంది" అని చెప్పారు. రైతులకు కేంద్ర పంటల బీమా సక్రమంగా అందడం లేదని, బీమా వాటా చెల్లించడమే తప్ప రిటర్న్స్ రావడం లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తంచేశారు.

వర్షం లేకున్నా పంట సేఫ్

వచ్చే ఖరీఫ్ నుంచి 'జబా' అనే కొత్త విధానాన్ని అమలుచేయనున్నట్లు సీఎం వెల్లడించారు. జబా అనేది కరువును నివారించే పొడి అని వివరించారు. ఎకరాకు రూ.2500 ఖర్చుతో ఈ పొడిని భూమిలో కలపడం వల్ల ఒకట్రెండు సార్లు సకాలంలో వర్షాలు లేకపోయినా, పంటను కాపాడుకోవచ్చునని వివరించారు. కరువు ప్రాంతాల్లోని 2లక్షల ఎకరాల్లో 'జబా' విధానం అమలుచేస్తామని సీఎం తెలిపారు. 650 ఎకరాల్లో కర్నూలులో మెగా సీడ్ పార్కును నిర్మిస్తున్నామని, దానివల్ల రూ.700కోట్ల పెట్టుబడులు, 100 అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడికి వస్తాయన్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు లేని జీరో బడ్జెట్ ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తున్నామని, 2024 నాటికి అన్ని గ్రామాల్లోనూ ప్రకృతి సేద్యం అమలుచేయాలన్నదే తమ లక్ష్యమని చంద్రబాబు తెలిపారు.

బీజేపీ ప్రోద్బలంతోనే పవన్ దూకుడు

ఏపీలో పాగా కోసం వైసీపీతోనూ కమలం జత

టీడీపీని తొక్కేయాలని మోదీ-షాల కుట్ర!

బాబు ఎన్డీయే నుంచి రావడం మంచిదే

ఇకపై సీఎంను ఇబ్బంది పెట్టే అవకాశం

పరువు పోతుందనే మోదీ చర్చకు రావడం లేదు

'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' చర్చలో మాజీ ఎంపీ సబ్బం హరి



విశాఖపట్నం, మార్చి 21(ఆంధ్రజ్యోతి): భారతీయ జనతా పార్టీ ప్రోద్బలంతోనే టీడీపీపైనా, సీఎం చంద్రబాబు, ఆయన తనయుడు లోకేశ్‌లపైనా జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ విమర్శలు చేస్తున్నారని మాజీ ఎంపీ సబ్బం హరి పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయాలపై బుధవారం 'ఏబీఎన్-ఆంధ్రజ్యోతి' నిర్వహించిన చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఉద్దానం వంటి సమస్యలపై సానుకూల సలహాలు ఇచ్చిన పవన్ కల్యాణ్.. పార్టీ ఆవిర్భావ సభా వేదిక నుంచి బాబు, లోకేశ్‌లపై విమర్శలు గుప్పించారని, ఇదంతా బీజేపీ ప్రణాళికలో భాగమని ఆయన విశ్లేషించారు. దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా, అన్ని రాష్ట్రాల్లోను బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని మోదీ-షాలు చేస్తున్న రాజకీయ వ్యూహంలో భాగంగానే ఏపీకి ఈ కష్టాలన్నీ వచ్చాయని హరి అభిప్రాయపడ్డారు. ప్రత్యేక హోదా లేకపోవడం వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నదనే విషయంపై చర్చ సాగుతుంటే...రాజకీయ పార్టీలన్నీ దానివల్ల ఎలా లబ్ధి పొందాలనే అంశంపైనే దృష్టి సారించాయని, కేంద్రాన్ని ప్రశ్నిస్తున్న చంద్రబాబుకు అండగా నిలవకుండా స్వప్రయోజనాల కోసం రాజకీయాలు చేస్తున్నాయని హరి ఆవేదన వ్యక్తంచేశారు. అవిశ్వాస తీర్మానం చర్చకు రాకుండా ఉండేందుకు అన్నాడీఎంకే, టీఆర్ఎస్ ఎంపీలతో బీజేపీయే ఆందోళన చేయిస్తోందని, అందులో అనుమానం లేదన్నారు. సాటి తెలుగువారికి అన్యాయం జరుగుతుంటే...సాయపడాల్సిన టీఆర్ఎస్ ఇలా చేయడం తగదన్నారు. దేశంలో మొదటిసారి ప్రధాని మోదీకి వ్యతిరేకంగా అవిశ్వాసం పెట్టారని, ఇది చర్చకు వస్తే...అంతర్జాతీయంగా ఆయన పరువు పోతుందని, అందుకే చర్చకు అవకాశం ఇవ్వడం లేదన్నారు.

పవన్ గ్రాఫ్ పడిపోయింది

పవన్ కల్యాణ్ చేస్తున్న వ్యాఖ్యలు రోజుకో విధంగా ఉంటున్నాయని.. దానివల్ల ఆయన గ్రాఫ్ పడిపోయిందని సబ్బం హరి వ్యాఖ్యానించారు. మోదీపై అవిశ్వాసం పెడితే..ఢిల్లీకి వెళ్లి అందరినీ కూడగడతానని చెప్పిన ఆయన ఇప్పుడు టీడీపీ అవిశ్వాసం పెడితే..నాటకాలు ఆడుతున్నారని చెప్పడం వల్ల ప్రజల్లో పవన్‌పై నమ్మకం పోయిందన్నారు. టీడీపీని దెబ్బతీయడానికి కుట్ర జరుగుతోందా? అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. వైసీపీ, జనసేనలను ఉపయోగించుకుని టీడీపీని తొక్కేయాలని బీజేపీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోందని, అందులో అనుమానం లేదని పేర్కొన్నారు. హోదా కోసం పవన్ ఆమరణ నిరాహార దీక్ష కూడా చేస్తానని ఇటీవల ప్రకటించారని, అది కూడా బీజేపీ వ్యూహంలో ఒక భాగమని తనకు సమాచారం ఉందన్నారు. పవన్‌కల్యాణ్ దీక్ష బాగా చేశాక.. కేంద్రం దిగివచ్చి.. ఆయన డిమాండ్లను అంగీకరించి.. ఎన్నికలకు వెళ్లాలని ప్రణాళిక వేశారని, చంద్రబాబు ఏకంగా ఎన్డీఏ నుంచి బయటకు రావడంతో వారి వ్యూహం పారలేదన్నారు. ప్రస్తుతం పరిస్థితుల్లో ఏపీలో బీజేపీతో ఎవరు కలిసి నడిచినా ఓటింగ్ శాతం తగ్గిపోతుందని అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఎలాంటి పరిస్థితుల్లోను బలోపేతం కాదని సబ్బం హరి అభిప్రాయపడ్డారు. బీజేపీకి రాష్ట్రంలో కొంత వరకు సానుకూలత ఉందని, రాష్ట్ర పార్టీ అధ్యక్షులు హరిబాబు ఏదైనా అంశంపై చర్చ వస్తే గౌరవంగా మాట్లాడుతున్నారని, ఒకరిద్దరు మాత్రం అడ్డగోలుగా విరుచుకుపడుతున్నారని, దీనిని ప్రజలు అసహ్యించుకుంటున్నారని హరి పేర్కొన్నారు.

వారికి మతి భ్రమించింది?

మోదీ హోదా ఇస్తారనే విశ్వాసం ఉందని, అందుకే బీజేపీతో పోరాటం చేస్తూ..అవిశ్వాసం పెట్టామని చెబుతున్న వైసీపీ నేతలు జగన్, విజయసాయిరెడ్డిలకు మతి భ్రమించినట్లు రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని సబ్బం హరి వ్యాఖ్యానించారు. బీజేపీ కనుసన్నల్లో నడవడానికి వైసీపీ అంగీకరించిందని..అయితే ఇది పబ్లిక్‌గా చేస్తే మైనారిటీల ఓట్లు పోతాయనే భయంతో జగన్ ఆ విషయం బయటపెట్టడం లేదన్నారు.

టీడీపీపై అసంతృప్తి పోయింది, కానీ...

హోదా కోసం ఎన్డీఏ నుంచి బయటకు రావడం వల్ల టీడీపీకి మంచే జరిగిందని సబ్బం అభిప్రాయపడ్డారు. టీడీపీపై అక్కడక్కడా ఉన్న అసంతృప్తి కూడా దీంతో పోయిందని వ్యాఖ్యానించారు. అయితే ఎన్నికలకు ఇంకా 14 నెలల వ్యవధి ఉందని, ఈలోగా చంద్రబాబుకు వ్యతిరేకంగా బీజేపీ పరిస్థితులు మారుస్తుందనే అనుమానం ఉందన్నారు. చంద్రబాబును ఇబ్బందులకు గురి చేసి లబ్ధి పొందేందుకు బీజేపీ యత్నిస్తుందని తనకు అనిపిస్తోందన్నారు. రాజకీయ కుట్రలనైతే తిప్పి కొట్టగల శక్తి చంద్రబాబుకు ఉన్నదని, ఇతరత్రా అయితే కష్టమని వివరించారు. ఇకపై చంద్రబాబు గడ్డురోజులు రానున్నాయనేది మాత్రం వాస్తవమని స్పష్టంచేశారు.

ప్రజలు ఇప్పటికే నిర్ణయించారు

ఏపీలో ప్రజలు ఇప్పటికే ఎవరికి ఓట్లు వేయాలనే అంశంపై ఒక నిర్ణయానికి వచ్చారని సబ్బం చెప్పారు. ఢిల్లీలో మోదీకి వ్యతిరేకంగా ఏకమైన ప్రతిపక్షాలు, ఇదే వేదికపై కొనసాగితే...ప్రధానమంత్రిగా కొత్త వ్యక్తి వచ్చే అవకాశం ఉందన్నారు. ఆ అవకాశాలను కొట్టి పారేయలేమని, 'గుర్రం ఎగరావచ్చు' అంటూ వ్యాఖ్యానించారు.

శ్రీ శక్తి



లండన్‌లో మంచి ఉద్యోగం. మంచి జీతం. ఏసీ గది దాటి రావాల్సిన అవసరం లేదు. కానీ... అవేమీ 'త్రికళ'కు ఆనందాన్ని ఇవ్వలేదు. తోటి మనిషికి సాయం చేయడంలోనే ఆనందం లభిస్తుందని అర్థమైంది. ఆ పని మొదలుపెట్టి... సాయంలోనే సంతోషం పొందుతోంది. అందులో కూడా అమ్మాయిలు, మహిళలే తన ప్రాధాన్యంగా ఎంచుకుంది. వాళ్లకి మానసికస్థైర్యాన్నిచ్చే 'సెల్ఫ్ డిఫెన్స్'ను నేర్పిస్తున్న చెన్నా త్రికళ ప్రయాణం ఆసక్తిగా అనిపిస్తుంది.



స్కూల్ నుంచే

సెల్ఫ్ డిఫెన్స్

సెల్ఫ్ డిఫెన్స్ అనగానే కరాటే వంటి మార్షల్ ఆర్ట్స్ కోర్సులు గట్రా అనుకునేరు. ఇందులో అచ్చంగా అమ్మాయిల ఆత్మరక్షణ కోసం మాత్రమే ప్రత్యేకంగా తయారుచేసిన టెక్నిక్స్ నేర్పిస్తాం. ఈ మార్గాన్ని ఎన్నుకోవడానికి కారణం నేనూ అమ్మాయినే కావడమే. ఎందుకంటే అమ్మాయిలు, మహిళలు ఎదుర్కొనే సమస్యలన్నీ ఒకేలా ఉండవు. ఊహకు అందనంత భిన్నంగా ఉంటాయి. అందుకే వాళ్లకి ఉపయోగపడేలా నా వంతుగా ఏదన్నా చేయాలనే ఉద్దేశంతో 'ఆడపిల్లలు, మహిళలకు ఆత్మరక్షణ పద్ధతులు' నేర్పించడం మొదలుపెట్టాను. ఈ సెషన్‌కు హాజరైన వాళ్లు తమకు ఎదురైన అనుభవాలు పంచుకుంటుంటే, వినే మనకు మనసు కెలికినట్టు అవుతుంది. శరీరంలోని శక్తినంతా ఎవరో లాగేసినట్టే అవుతుంది. అంతలోనే సమస్య మీద గట్టిగా పోరాడాలన్న ఆవేశమూ వస్తుంది. అమ్మాయిలు, మహిళలు ఎన్నో దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటూ, ఇంటా బయటా ప్రతీక్షణం పోరాడుతున్నారు. నలుగురి ముందు తమకి ఎదురైన అనుభవాలు చెప్పాలంటే ఎవరికైనా ఇబ్బందిగానే ఉంటుంది. అందుకని సెషన్ ప్రారంభంలో హాజరైన వాళ్లకు మోటివేషన్ ఇచ్చేందుకు నేను కొంచెంసేపు మాట్లాడతాను. ఆ మాటల్లో నేను విన్న, చూసిన మిగతా ఆడపిల్లల అనుభవాలను వాళ్లతో పంచుకుంటాను. అప్పుడు వాళ్లు తమ సంకోచాలు వదిలి, తమకు ఎదురైన పరిస్థితుల గురించి నోరు విప్పుతారు.

వాళ్లను వాళ్లే రక్షించుకునే శిక్షణ!

ఆ తరువాత సమాజంలో చుట్టూ నెలకొన్న పరిస్థితుల గురించి అవగాహన కల్పించడంతో పాటు... మగవాళ్ల శరీరంలో బలహీనమైన భాగాలేంటి? అమ్మాయిల శరీరంలో బలంగా ఉండే భాగాలేంటి అనే విషయాలు వివరిస్తాం. ఇదేదో వాళ్లని బ్రూస్లీలా చేసేందుకు కాదు. ఎవరన్నా వాళ్ల మీద దాడిచేసినప్పుడు భయపడకుండా, ఫ్రీజ్ అయిపోకుండా, కాన్ఫిడెంట్‌గా ఎదురుదాడి చేయగలగాలి. దాడి చేసిన వ్యక్తి శరీరంలో సున్నితమైన ప్రాంతాల మీద దాడి చేస్తే వీళ్లకు పారిపోయే అవకాశం కలుగుతుంది. అంతేకాని ఎవరో వచ్చి సాయం చేయాలంటే కుదరదు. వాళ్లని వాళ్లే రక్షించుకునే శిక్షణ ఇది. గట్టిగా చెయ్యి పట్టుకుంటే ఎలా విడిపించుకోవాలి. ముందు నుంచి పట్టుకుంటే ఒకలా, వెనక నుంచి పట్టుకుంటే మరోలా, పూర్తిగా నేల మీద పడేసినప్పుడు ఎక్కడ కొడితే దాడి చేసిన వాడు వెనక్కి తగ్గుతాడు అనేవి ప్రాక్టీస్ చేయిస్తాం. మొదటిసారి వేధింపు ఎదురైనప్పుడు ఎదురుతిరిగితే మరొకరు ఆ వేధింపుల బారిన పడే అవకాశాన్ని తగ్గించిన వాళ్లవుతారు. గుర్తుంచుకోవాల్సిన మరో విషయం ఏమిటంటే... ఆ విషయాన్ని ఇంట్లో పెద్ద వాళ్లతో, స్కూల్లో టీచర్లతో చెప్పేందుకు వెనుకాడొద్దు. చాలా మంది తల్లులకి తమ పిల్లలు వేధింపులకు గురవుతున్నారని తెలిసినా ఆ విషయాన్ని తండ్రులకు చెప్పకుండా దాచేస్తున్నారు. కారణం ఏమిటంటే - ఆ విషయం తెలిస్తే పిల్లల్ని బడి మాన్పించేస్తారేమో అనే భయం!

దేశమంతటా అమలవ్వాలి

ఈ కార్యక్రమం కోసం సంవత్సరానికి నాలుగు సార్లు లండన్ నుంచి ఇండియాకు వస్తున్నాను. అమ్మాయిలు, ఆడవాళ్ల మీద జరిగే అఘాయిత్యాల గురించి విని బాధపడుతూ కూర్చుంటే సరిపోదు కదా! దానికి నా వంతుగా పరిష్కారం కోసం ఈ ప్రయత్నం చేస్తున్నా. ఒకసారి ఇంగ్లాండ్‌లోని మా స్నేహితుల్ని ఇక్కడకు రమ్మంటే 'మాకు ఇండియాలో రక్షణ లేద'న్నారు. మన దేశం గురించి వాళ్లలా మాట్లాడడం బాధగా అనిపించింది. ఈ పరిస్థితికి రక్షణగా మొబైల్ అప్లికేషన్‌లు తయారుచేసిస్తే సరిపోదు. అమ్మాయిలకు మోటివేషన్, సెల్ఫ్ డిఫెన్స్ నేర్పించాలి. అది కూడా స్కూల్, కాలేజ్ సిలబస్‌లలో భాగం కావాలి. దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో ఇది ఒక పాలసీగా అమలైతే బాగుంటుంది.

దీనికి బడ్జెట్‌లో చోటుండాల్సిందే!

ఆంధ్రప్రదేశ్‌లో ఏడు వేలు, తెలంగాణలో నాలుగువేల ఐదొందలు, మహారాష్ట్రలో రెండువేలు, పశ్చిమబెంగాల్‌లో రెండు వేలకి పైగా, కర్నాటకలో కొన్ని వందల మందికి సెల్ఫ్ డిఫెన్స్ సెషన్‌లు తీసుకున్నాం. ప్రభుత్వ బడ్జెట్‌లో ఒక్కొక్క అమ్మాయికి నెలకు 30 రూపాయలు కేటాయించగలిగితే చాలు. ఆ డబ్బుతో నెలకు నాలుగు క్లాసుల చొప్పున, మూడు నెలల్లో 12 క్లాసులు అందివ్వొచ్చు. అంటే ఏడాదికి ఒక అమ్మాయి మీద 90 రూపాయలు ఖర్చు పెట్టగలిగితే అమ్మాయిలు వాళ్లని వాళ్లు రక్షించుకోగలుగుతారు. ఈ బడ్జెట్ సెషన్స్ పూర్తయ్యేలోపు ఢిల్లీ వెళ్లి ఈ విషయమై పేపర్ ప్రెజెంటేషన్ ఇచ్చి 'ఆత్మరక్షణ' కోసం బడ్జెట్ కేటాయించమని అడుగుతా. బహుళజాతి సంస్థ(ఎమ్ఎన్‌సి)ల్లో పనిచేసేవాళ్లకి ఫైర్, ఫస్ట్ ఎయిడ్, సిపిఆర్ ట్రైనింగ్‌ల వంటివి ఇస్తారు. అలాగే మహిళా ఉద్యోగులకి సెల్ఫ్ డిఫెన్స్ కోర్సును ఉచితంగా నేర్పించాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వాలి. అలాగయితే ఎమ్ఎన్‌సిలే కాదు మిగతా అన్ని కంపెనీలు కూడా తప్పక ఆచరిస్తాయి. వీటన్నింటితో పాటు ఇప్పుడు మేము సెల్ఫ్ డిఫెన్స్ కోసం ఒక సిలబస్ కూడా తయారుచేస్తున్నాం.

• కిరణ్మయి



సెల్ఫ్ డిఫెన్స్‌ను సిలబస్‌లో చేర్చమని కేంద్రమంత్రులను కలిశా. ప్రధానమంత్రిని కూడా సంప్రదించాం. 'విమెన్ అండ్ చెల్డ్ డెవలప్‌మెంట్' మంత్రి మేనకాగాంధీని కలవమన్నారు. ఆవిడను కలిసి వినతిపత్రం ఇచ్చా. దానివల్ల 8, 9 తరగతులకి పైలట్ ప్రాజెక్టుగా శాంక్షన్ అయ్యింది. అయితే నేను స్కూల్స్, కాలేజ్, యూనివర్శిటీలకు అడిగాను. ఆ విషయం మీదే నేనిప్పుడు అన్ని రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాలను చేస్తున్నాను. నా దగ్గరున్న ప్రతీ రూపాయి ఈ కార్యక్రమానికే ఖర్చు చేస్తున్నా.

బ్రిటన్‌లో డిప్రెషన్ అనేది చాలా పెద్ద సమస్య. అక్కడ నేను మెడిటేషన్ క్లాస్‌లు తీసుకునేదాన్ని. క్లాసులకు వచ్చినప్పుడు జీవితం పట్ల ఏ మాత్రం ఆసక్తి లేనట్టు ఉండే వాళ్లు! కానీ క్లాసులకి హాజరయ్యాక మూడు వారాల్లో మారిపోయేవారు.

గ్లోబల్ సపోర్ట్ సంస్థ తరపున వృద్ధాశ్రమాలకు వెళ్లి డబ్బులు, పళ్లు, బట్టలు ఇస్తే అక్కడున్న వాళ్ల కళ్లలో ఆనందం కనిపించేది కాదు. వాళ్ల దగ్గర కూర్చొని మాట్లాడితే సంతోషించే వాళ్లు. అందుకని అనాథాశ్రమాల్లో ఉండే పిల్లల్ని తీసుకెళ్లి వృద్ధాశ్రమాల్లో ఉన్న వాళ్లతో కలిపేదాన్ని.

ఈ పనులన్నింటితో పాటు 'సత్యయుగ' కాన్సెప్ట్ చేయాలనేది బలమైన ఆలోచన. ఇది 'స్టూడెంట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ' కాన్సెప్ట్. మిగతా సబ్జెక్టులతో పాటు 'సోషల్ రెస్పాన్సిబిలిటీ'ని సబ్జెక్ట్‌గా పెట్టి పిల్లలకు నేర్పించాలి.

ఆంధ్రప్రదేశ్‌లోని గోదావరి జిల్లాల్లో పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్న 3000 మంది గ్రామీణ మహిళలు నా దృష్టికి వచ్చారు. వాళ్లకి ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తున్నా. సెల్ఫ్ డిఫెన్స్ ఒక ఎత్తయితే, సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ మరో ఎత్తు.

అక్కడ సొంత కంపెనీ ఉంది



"సమాజ సేవ దిశగా ఆలోచించడం అనేది నాకు మా అమ్మ ఉమ, నాన్న జనార్దనరావుల నుంచి వచ్చింది. మా స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లాలోని తాడేపల్లిగూడెం. పదో తరగతి వరకు అక్కడే చదివాను. చెన్నైలోని 'కేనన్ స్కూల్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీ'లో హోటల్ మేనేజ్‌మెంట్ చేశాను. ఏదైనా చేయాలనిపిస్తే దాన్ని సాధించి తీరాల్సిందే. నేను ఎప్పుడూ రేపటి గురించి భయపడలేదు. భయపడను కూడా. మనీ, పవర్... అన్నీ చూసేశాను. అవేవీ ఇవ్వలేని సంతోషం తోటి మనిషికి సాయం చేయడంలోనే లభించింది. స్కూల్లో ఉన్నప్పుడు ఎవరైనా సమస్యల్లో ఉంటే వాళ్లకి ఫీజులు కట్టేదాన్ని. 2006లో ఎంబిఎ చేసేందుకు యుకె వెళ్లాను. తరువాత అక్కడే ఉద్యోగంలో చేరాను. పర్మినెంట్ రెసిడెన్స్ (పిఆర్) వచ్చాక సొంతంగా కంపెనీ పెట్టుకోవచ్చు. ఉద్యోగం మానేసి 'టీసీ కన్సల్టెన్సీ' పేరిట అక్కడ అకౌంటెన్సీ కంపెనీ ప్రారంభించాను. సోషల్ వర్క్ చేయడమంటే చాలా ఇష్టం. కాని చాలా కష్టం కూడా అని తెలిసింది ఆ తరువాత.

మన దేశంలో మహిళలు, పిల్లలు, వృద్ధులు, శారీరక వైకల్యం ఉన్న వాళ్లకి సాయం చేయడం కోసం 'గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్' ప్రారంభించాలనుకున్నా. దాని రిజిస్ట్రేషన్ కోసం లంచం అడిగారు. 'లంచం ఇచ్చేందుకు ససేమిరా' అన్నాను. ఇవ్వకుండానే నా సంస్థను విజయవంతంగా ప్రారంభించాను. వారందరి కోసం పనిచేస్తున్నా."

నగ ధగ

ఇది పెళ్లిళ్ల సీజన్. పెళ్లి కూతురి అలంకరణ ఒక ఎత్తైతే, మెడలో కట్టించుకునే మంగళసూత్రం సొగసు మరో ఎత్తు. వాటి డిజైన్లలో కూడా కొత్త ట్రెండ్స్ వచ్చేశాయి. ఆధునికత, సంప్రదాయాల మేళవింపుతో తయారవుతున్న వాటినుంచి కొన్నింటిని ఎంచుకోవచ్చు.

మంగళసూత్రాలు

ఆధునిక డిజైన్లలో..

కాలానుగుణంగా ఆభరణాల్లో మార్పులొచ్చినట్టు మంగళసూత్రాల్లో మార్పులొచ్చినా, వాటి అర్థం, ప్రాముఖ్యతల్లో మార్పులు రాలేదు. మంగళ... అంటే పవిత్రమైన, సూత్రాలు... అంటే తాడు అని అర్థం. బోర్లించిన బంగారు కప్పులు ఇరువైపు కుటుంబాలకు సూచికలు. వధూవరుల కుటుంబాలు రెండూ ఎప్పటికీ కలిసుండాలనే ఉద్దేశంతోనే ఈ రెండింటిని జోడించి మెడలో కడతారు. అయితే మంగళసూత్రాలు కొత్త మోడల్, డిజైన్లలో తయారు చేయించుకున్నంత మాత్రాన వీటి అర్థం, పరమార్థం మారిపోదు. కాబట్టి మంగళసూత్రాల ఎంపికలో భయాలు పెట్టుకోనక్కరలేదు. పుస్తెల తాడు మొదలుకుని, మంగళసూత్రాలు, నల్లపూసల వరకూ నచ్చిన డిజైన్లలో ఎంచుకోవచ్చు.

వజ్రాల సూత్రాలు: సాధారణంగా ముత్యాలు, నల్లపూలు, పగడాలతో కలిపి మంగళసూత్రాలు తయారు చేసుకుంటుంటారు. కానీ వీటిలో వజ్రాలకూ స్థానం కల్పించవచ్చు. నల్లపూసల దండకు చక్కని నగిషీతో తయారైన బంగారపు లాకెట్, దాని అడుగున వజ్రాలు పొదిగిన



సూత్రాలు తయారు చేయించుకోవచ్చు.

పుస్తెల తాడు: నల్లపూసలు, బంగారంతోపాటు వజ్రాలు పొదిగిన పుస్తెల తాళ్లు ప్రత్యేకంగా ఉంటాయి. లేదంటే రెండు మూడు వరుసల నల్లపూసల గొలుసుకు సూత్రాలు వేసుకున్నా అందంగా ఉంటుంది. అయితే పూసల ఆకారం వినూత్నంగా ఉండేలా చూసుకోవాలి. గుండ్రటి పూసలకు బదులుగా పొడవుగా ఉండే వాటిని ఎంచుకోవచ్చు. లేదంటే మెడ కింది వరకూ బంగారు గొలుసు, దానికి నల్లపూసల గొలుసు జోడించి, సూత్రాలు వేసుకోవచ్చు.



మంజులా రావు,
మంజుల జ్యువెల్స్,
హైదరాబాద్

సమ్మర్ జ్యూస్

వుడ్ యాపిల్ స్క్వాష్



కావలసినవి:

వుడ్ యాపిల్ (వెలగ పండు) - ఒకటి, బెల్లం తురుము లేదా పంచదార - రెండు టేబుల్ స్పూన్లు, బ్లాక్ సాల్ట్ - రుచికి తగినంత, జీలకర్ర పొడి - ఒకటీ స్పూన్, నిమ్మకాయ (రసం తీసి) - ఒకటి, పుదీనా ఆకులు, మంచి నీళ్లు - సరిపడా, ఐస్‌క్యూబ్స్ - కొన్ని.

తయారీ:

- వెలగపండు షర్బత్ తయారీలో ముందు పుదీనా ఆకులను కచ్చాపచ్చాగా నలిపి పెట్టాలి.
- వెలగపండును పగలగొట్టి గుజ్జును ఒక పెద్ద గిన్నెలోకి తీయాలి.
- తరువాత ఆ గుజ్జులో కొన్ని నీళ్లు పోసి చేతితో మెదపాలి. ఇలా చేయడం వల్ల గింజలు గుజ్జు నుండి విడివడతాయి.
- గుజ్జు మొత్తం నీళ్లలో కలిసిపోయాక ఆ నీటిని వడకట్టి గింజలను వేరుచేయాలి. మళ్లీ ఒకసారి ఇలానే వాటిలో మరికొన్ని నీళ్లు పోసి వడకట్టాలి.
- తరువాత ఆ నీళ్లలో బెల్లం తురుము లేదా పంచదార, నిమ్మరసాలతో పాటు మిగతా పదార్థాలను కూడా వేసి కలపాలి. తరువాత కచ్చాపచ్చాగా చేసిన పుదీనా ఆకులను వేసి మళ్లీ ఒకసారి కలపాలి.
- ఇందులో మంచి నీళ్లు పోసి, ఐస్‌క్యూబ్స్ వేసి చల్లచల్లగా తాగితే చాలా రుచిగా ఉంటుంది. వేడి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది.

న్యూస్‌మేకర్

గ్లోబల్ టీచర్!

ది గ్లోబల్ టీచర్ ప్రైజ్... 'ప్రపంచంలో ఉత్తమ ఉపాధ్యాయిని' అవార్డు... ఈ ప్రైజ్ మనీ విలువ ఎంతో తెలుసా? అక్షరాలా ఆరున్నర కోట్ల రూపాయలు. ప్రపంచవ్యాప్తంగా 173 దేశాల నుంచి 30 వేల అప్లికేషన్లు... ఒక్కరే విజేత. ఈ ఏడాది ఆ విజేత ఎవరంటే... బ్రిటీష్ టీచర్ ఆండ్రియా జఫిరకొవ్! 'మైక్రోసాఫ్ట్' సహ వ్యవస్థాపకుడు, బిలియనీర్ అయిన బిల్‌గేట్స్ ఏర్పాటుచేసిన ఈ అవార్డును ఆమె దుబాయిలో జరిగిన భారీ వేడుకలో అందుకున్నారు. ఈ 'గ్లోబల్ టీచర్' గురించిన విశేషాలివి...

బ్రెంట్ (లండన్)లోని 'ఆల్పెర్టాన్ కమ్యూనిటీ స్కూల్'లో టీచర్‌గా పనిచేస్తోంది ఆండ్రియా. ఈ ప్రాంతంలో పని చేయటం అంత సులువు కాదు. లండన్ మొత్తంలో భిన్నంగా ఉండే ఇక్కడి స్కూళ్లలో, విద్యార్థులు ఏకంగా 130 ప్రాంతీయ భాషల్లో మాట్లాడతారు. ఈ బడులకొచ్చే విద్యార్థులందరూ నిరుపేద కుటుంబాలకు చెందినవాళ్లు, రౌడీ మూకల హింసకు బలైనవాళ్లే! ఒకే ఇంట్లో ఐదు కుటుంబాలు కలిసి ఉండడం వల్ల, ఏకాంతంగా చదువుకోవటం కోసం పిల్లలు బాత్రూమ్‌ల్లో గడిపే పరిస్థితి. పేదరికం, అక్రమ పెంపకం... ఫలితంగా పిల్లలు వ్యక్తిత్వ లోపాలు, అరకొర జీవన నైపుణ్యాలతో బడుల్లో చేరుతూ ఉంటారు. వాళ్లని సరైన దారిలోకి తీసుకొచ్చి, వాళ్లలో దాగిన సృజనాత్మకతను వెలికి తీయడం టీచర్లకు కత్తి మీద సామే. అన్నిటికంటే పెద్ద అడ్డంకి భాష సమస్య. ఇలాంటి పరిస్థితిలో 'ఆర్ట్ అండ్ టెక్స్‌టైల్' టీచర్‌గా పని చేస్తున్న ఆండ్రియా విద్యార్థులు, వాళ్ల తల్లితండ్రుల నమ్మకాన్ని చూరగొనడం కోసం స్కూలు కరిక్యులమ్‌లో మార్పులు చేసి, సాటి ఉపాధ్యాయులందరినీ ఒకే లక్ష్యం దిశగా పని చేసేలా చేసింది.

35 భాషల మీద పట్టు!

అక్షరాస్యతలో అట్టడుగున ఉన్న ఆల్పెర్టాన్ కమ్యూనిటీ స్కూల్‌ను బ్రెంట్‌లో ఉన్నతమైన మొదటి ఐదు స్కూళ్లలో స్థానం పొందేలా చేసింది ఆండ్రియా! బడిలో చేరిన ఐదు నుంచి ఏడేళ్ల వ్యవధిలో... పిల్లలు చదువులో సాధించిన వృద్ధిని, వాళ్లు సాధించిన పాయింట్ల ఆధారంగా 'నేషనల్ ఇన్‌స్పెక్షన్ టీమ్' లెక్కించి, ఈ స్కూల్ అనుసరిస్తున్న మెరుగైన ప్రమాణాలను మెచ్చుకుంది. ఇంతటి ప్రగతి రాత్రికి రాత్రి జరగలేదు. దాని వెనక ఆండ్రియా నిరంతర కృషి ఉంది. వేర్వేరు భాషలు మాట్లాడే పిల్లల మనసుల్లో చోటు సంపాదించాలంటే ముందు వాళ్ల భాషల మీద పట్టు సాధించాలనుకున్న ఆండ్రియా ఏకంగా 35 ప్రాంతీయ భాషలు నేర్చుకుంది. పిల్లలతోపాటు, వారి తల్లితండ్రులతో కూడా సన్నిహితంగా మెలిగి, విజ్ఞాన సముపార్జనకు పేదరికం అడ్డు రాదనే నమ్మకాన్ని కల్పించింది.





ఆటపాటల్లోనూ మేటిగా...

ఆండ్రియా విద్యాబోధనతోనే సరిపెట్టుకోలేదు. ఆడపిల్లల క్రికెట్ టీమ్ కోసం టైమ్ టేబుల్‌లో మార్పులు చేయించి, వారు 'మెకంజీ కప్' గెలవటానికి తోడ్పడింది. నిజ జీవిత సంఘటనలతో ముడిపెట్టి గణితం నేర్పింది. దాంతో పిల్లలకు గణితమంటే భయం పోయి, 'టెస్ 2017 మాథ్స్ టీమ్ ఆఫ్ ది ఇయర్' అవార్డు గెలుచుకున్నారు. 'ఆర్టిస్ట్ ఇన్ రెసిడెన్స్' అనే కొత్త పద్ధతిని ప్రవేశపెట్టి, పిల్లలు వారి నిరుపేద కుటుంబాల్లో తమ బాధ్యతలను మెరుగ్గా ఎలా నిర్వర్తించాలో నేర్పించింది. ఫలితంగా ఆల్పెర్టాన్ స్కూలు, విజువల్ ఆర్ట్స్‌లో స్పెషల్ స్కూల్ స్టేటస్ సంపాదించింది.


"ఉపాధ్యాయ వృత్తిని మించింది మరొకటి లేదు. ఇతరులు జీవితంలో విజయం సాధించడం కోసం అనువైన అవకాశాలు, పరిస్థితులను సృష్టించగలిగే వీలు మరే ఉద్యోగంలో ఉంటుంది? నా ప్రయత్నం వృథా పోలేదు. పిల్లలు చక్కగా చదువుకుని పైకొస్తున్నారు. ఇంతకంటే సంతోషించాల్సిన విషయం ఏముంటుంది?" అవార్డు అందుకుంటూ ఆండ్రియా అన్న మాటలివి. ప్రపంచ ఉత్తమ ఉపాధ్యాయురాలిగా బహుమతి మొత్తం ఆరున్నర కోట్ల రూపాలను ఐదేళ్లపాటు విడతలవారీగా ఆండ్రియా అందుకోనుంది. ఈ నగదు బహుమతి అందుకోవటానికి 'వర్కే ఫౌండేషన్' పెట్టిన ఒకే ఒక షరతు... ఉపాధ్యాయ వృత్తిలో కనీసం మరో ఐదేళ్లపాటు కొనసాగటం. అయితే ఆండ్రియా ఊపిరి ఉన్నంతవరకూ బోధన వృత్తిలోనే కొనసాగుతానని స్పష్టం చేసి ఆ వృత్తికే వన్నె తెచ్చింది.

నవ్య ఆంధ్రజ్యోతి యాత్ర
గురువారం ● 22 మార్చి 2018











విశాఖపట్నం జిల్లా

సొగసు చూడతరమా..!

తూర్పున నీలి సముద్రం.... పడమట ఎత్తైన పచ్చని కొండలు... మనసు దోచే ప్రకృతి సిద్ధమైన అందాలు విశాఖవి. దేశ, విదేశాల పర్యాటకులు ఇక్కడ అందాలకు ఫిదా అవుతారు. సముద్రంలో విహారం, తీరంలో షికారు, నగరంలో పర్యటన, అరకు, పాడేరు, లంబసింగి పర్వతశ్రేణుల్లో సంచారం... 120 కిలోమీటర్ల సముద్రతీరం విశాఖ జిల్లా సొంతం.

ముఖ్యమైన పర్యాటక ప్రదేశాలు

ఆర్కే బీచ్: విశాఖపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు మూడు కిలోమీటర్ల దూరంలో ఉంది. విశాఖకు పర్యాటకంగా పేరు తీసుకువస్తున్న ప్రదేశాల్లో ఆర్కే బీచ్ ఒకటి. ఈ బీచ్‌కు అభిముఖంగా కాళీమాత గుడి ఉంటుంది. సమీపంలో బస చేయడానికి స్టార్‌హోటళ్లు, బడ్జెట్ హోటళ్లు ఉన్నాయి.

రుషికొండ బీచ్: నగరానికి వచ్చే పర్యాటకులు ఎక్కువగా సందర్శించే ప్రాంతాల్లో ఒకటి. ఇక్కడ పర్యాటకాభివృద్ధి సంస్థ రిసార్ట్స్, కాటేజెస్, రెస్టారెంట్, ప్రైవేటు రిసార్ట్స్ అందుబాటులో ఉన్నాయి. ఇటీవల దేశంలో బ్లూఫ్లాగ్ బీచ్‌లకు ప్రతిపాదించిన 13 బీచ్‌లలో రుషికొండ బీచ్ ఉంది. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 13 కిలోమీటర్ల దూరం. ఈ ప్రాంతం నుంచి హెలీ టూరిజం అభివృద్ధికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

యారాడ బీచ్: యారాడ తీరం సినీ షూటింగ్‌లకు ప్రసిద్ధి. కొండల మధ్య యారాడ తీర ప్రాంతం ఎంతో సుందరంగా ఉంటుంది. ప్రస్తుతం ఈ బీచ్ విస్తరణకు పర్యాటక శాఖ పనులు చేపట్టింది.

డాల్ఫిన్ నోస్: సముద్ర మట్టానికి సుమారు 350 మీటర్ల ఎత్తులో ఉన్న ఈ కొండ డాల్ఫిన్ చేప ముక్కు ఆకారంలో ఉంటుంది. అందుకనే ఈ కొండను డాల్ఫిన్ నోస్ అని పిలుస్తారు. దీని మీద లైట్ హౌస్ ఉంది.

సింహాచలం: రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవాలయం ఒకటి. క్రీ.శ. 11వ శతాబ్దంలో నిర్మించిన ఈ దేవాలయం శిల్ప కళా సంపదకు పెట్టింది పేరు. ప్రతి ఏడాది


సింహాచలం

వైశాఖమాసంలో సింహాద్రి అప్పన్న చందనోత్సవం (స్వామి నిజరూప దర్శనం) అపురూపమైన వేడుక. విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 17 కిలోమీటర్లు, రైల్వే స్టేషన్ నుంచి 16 కిలోమీటర్లు, విమానాశ్రయం నుంచి 8 కిలోమీటర్ల దూరంలో సింహాచలం ఉంది. సింహాచలం కొండ మీద, దిగువన లాడ్జిలు, టీటీడీ కాటేజీలు, సత్రాలు ఉన్నాయి.

కైలాసగిరి: ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి 8.6. కిలోమీటర్ల దూరంలో ఉంది. రోప్‌వేలో అయితే 5.7 కిలోమీటర్లే. కొండపైకి సర్క్యులర్ రైలులో ప్రయాణం మంచి అనుభూతిని ఇస్తుంది. కొండ మీద శివపార్వతుల ఎత్తైన విగ్రహం, శ్రీవారి నామాలు, తెలుగు మ్యూజియం ప్రధాన ఆకర్షణలు. దీనికి దగ్గరలో ఏపీ టీడీసీ రిసార్ట్స్, ప్రైవేటు హోటళ్లు ఉన్నాయి.

మత్స్యదర్శిని: సింగపూర్, మలేషియా, తదితర ప్రాంతాల నుంచి తీసుకువచ్చిన రకరకాల చేపలతో అలరారే మత్స్యదర్శినిని గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) ఏర్పాటుచేసి లీజుకు ఇచ్చింది. మొదట్లో మునిసిపల్ కమిషనర్ బంగ్లాలో ఉండే మత్స్యదర్శినిని 1990లో ఆర్కే బీచ్ సమీపంలో ఏర్పాటుచేశారు.

కురుసుర మ్యూజియం: తీరంలో ఏర్పాటుచేసిన తొలి సబ్‌మెరైన్ మ్యూజియం ఇది. భారత నౌకాదళంలో నాల్గవ సబ్‌మెరైన్ కురుసుర. 1969లో భారత నౌకాదళంలో చేరిన కురుసుర 2001 వరకు సేవలు అందించింది. తరువాత దీన్ని డీకమిషన్ చేశారు. విశాఖలో మ్యూజియంగా ఏర్పాటు చే శారు. 2002 ఆగస్టులో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ప్రస్తుతం వుడా దీన్ని నిర్వహిస్తోంది. ఆర్టీసీ కాంప్లెక్స్‌కు 3.6 కిలోమీటర్ల దూరంలో ఆర్కే బీచ్ రోడ్డులో ఈ మ్యూజియం ఉంది. కురుసుర ఎదురుగానే కొత్తగా టీయూ 142 యుద్ధ విమాన మ్యూజియం ఏర్పాటుచేశారు.

బావికొండ, తొట్లకొండ: బౌద్ధమతానికి సంబంధించి బలమైన ఆనవాళ్లున్న ప్రాంతాలు బావికొండ, తొట్లకొండ. నగరానికి 18 కిలోమీటర్ల దూరంలో విశాఖ-భీమిలి బీచ్‌రోడ్డులో తొట్లకొండ ఉంది. అక్కడకు మరో కిలోమీటరు దూరంలో బావికొండ ఉంటుంది. బుద్ధుని ధాతువు(ఎముక ముక్కలు)తో కూడిన భరిణె అక్కడ లభ్యమయింది. తొట్లకొండ కొండ దిగువన తీరంలో ఇటీవల రిసార్ట్స్ నిర్మించారు.

బొర్రాగుహలు: ఈ గుహలు పది లక్షల సంవత్సరాల క్రితమే ఏర్పడి వుంటాయని అంచనా. ఇక్కడ ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆంత్రోపాలజిస్టులు నిర్వహించిన తవ్వకాల్లో 30 వేల నుంచి 50 వేల సంవత్సరాల క్రితం నాటి పనిముట్లు లభ్యమయ్యాయి. 1990లో (ఏపీటీడీసీ) వీటిని నిర్వహిస్తోంది.


బొర్రాగుహలు

విశాఖ నుంచి బొర్రా గుహలు 90 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. సమీపంలోని అనంతగిరిలో ఉన్న రిసార్ట్స్‌లో బస చేయవచ్చు.

భీమునిపట్నం: తూర్పుతీరంలో అతి ప్రాచీనమైన ఓడ రేవు భీమునిపట్నం (భీమిలి). దేశంలో రెండో పురాతన మునిసిపాలిటీ. డచ్ పాలకులకు చెందిన సమాధులు, పురాతన లైట్‌హౌస్ ఇక్కడ ఉన్నాయి. సముద్రంలో గోస్తనీ నది ఈ ప్రాంతంలోనే కలుస్తుంది. నగరానికి 28 కిలోమీటర్ల దూరంలో భీమిలి ఉంది. భీమిలిలో వుడా గెస్ట్‌హౌస్‌తోపాటు వరుణ్ నోవాటెల్ హోటల్ ఉంది.

అరకులోయ: ఆంధ్రా ఊటీగా పేరొందిన అరకులోయ రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రం. విశాఖ నుంచి 114 కిలోమీటర్ల దూరంలోని హిల్ స్టేషన్ అరకు. విశాఖ నుంచి రైలులో అరకు వెళ్లడానికి పర్యాటకులు


అరకులో థింసా నృత్యం

ఇష్టపడతారు. టన్నెల్స్‌ను దాటుకుంటూ వెళ్లే రైలు ప్రయాణం కొత్త అనుభూతినిస్తుంది. విశాఖ నుంచి అరకులోయ మీదుగా కిరండోల్ వెళ్లే ప్యాసింజర్ ఉంది. గత ఏడాది కొత్తగా అద్దాలకోచ్‌ను ఏర్పాటుచేశారు. అరకులోయలో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ)కు చెందిన రెండు రిసార్ట్స్‌తోపాటు ప్రైవేటు హోటళ్లు అందుబాటులో ఉన్నాయి. పర్యాటకులు తప్పనిసరిగా చూడాల్సినవి- పద్మాపురం గార్డెన్స్, గిరిజన మ్యూజియం, రణజల్లెడ జలపాతం, చాపరాయి తదితర ప్రాంతాలు.

ఎర్రమట్టి దిబ్బలు: విశాఖపట్నం-భీమిలి బీచ్ రోడ్డులో ఎర్రమట్టి దిబ్బలున్నాయి. వేల సంవత్సరాల క్రితం ఇవి ఏర్పడ్డాయని ఆంత్రోపాలజిస్టులు గుర్తించారు. దేశంలో ఇంత పెద్ద ఎర్రమట్టి దిబ్బలు ఇంకెక్కడా లేవు. వీటిని వారసత్వ సంపదగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా గుర్తించింది. పర్యాటక శాఖ ఇక్కడ వ్యూ పాయింట్ నిర్మించింది. తెలుగు, తమిళ భాషలకు సంబంధించి అనేక సినిమాలను ఇక్కడ చిత్రీకరించారు. విశాఖకు 24 కిలోమీటర్ల దూరంలో ఇవి ఉన్నాయి.

లంబసింగి: ఆంధ్ర కశ్మీర్‌గా పిలిచే లంబసింగి విశాఖకు 120 కిలోమీటర్ల దూరంలో ఉంది. శీతకాలంలో ఇక్కడ ఉష్ణోగ్రత జీరో డిగ్రీలకు చేరుకుంటుంది. ఇక్కడ వసతి సౌకర్యం ప్రస్తుతానికి లేదు. అయితే టెంట్ కాటేజీలు ఈ నెలాఖరుకు అందుబాటులోకి రానున్నాయి. లంబసింగి సమీపంలో కొత్తపల్లి జలపాతం, కేడీ పేటలో అల్లూరి స్మారక పార్కు తదితర ప్రదేశాలు తప్పక చూడదగినవి.

ఏపీటీడీసీ పర్యాటక ప్యాకేజీలు

★ విశాఖ నగరంలో పర్యాటక ప్రదేశాలను సందర్శించడానికి ప్రతిరోజు విశాఖ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఏపీటీడీసీ సెంట్రల్ రిజర్వేషన్ స్టేషన్ నుంచి ప్యాకేజీ టూర్లు ఉన్నాయి.

★ అరకులోయకు ఉదయం రైలులో తీసుకువెళ్లి తిరిగి సాయంత్రం రోడ్డు మార్గాన తీసుకువచ్చే రైల్ కమ్ రోడ్డు ప్యాకేజీ ఉంది.

వసతి, సమాచార కేంద్రాల ఫోన్ నెంబర్లు (విశాఖలో): 0891- 2788821, 9848813585, 0891- 2788820, 9848813584, 9848023948, **రుషికొండ:** 0891-2788826, మొబైల్ : 9948813581, 9705173600, **విశాఖ అప్పుఘర్:** 0891 2788824, **మొబైల్ :** 9848813582, 8905173100
మయూరి హిల్ రిసార్ట్స్, అరకులోయ: ఫోన్: 08936- 249204, 249393
వ్యాలీ రిసార్ట్స్, అరకులోయ: ఫోన్: 08936- 249202
హరితా హిల్ రిసార్ట్స్, అనంతగిరి: ఫోన్: 08936- 231898
తైడా జంగిల్ బెల్స్, అనంతగిరి: ఫోన్: 8985599377

మరిన్ని వివరాలకు: www.aptdc.gov.in/

పర్యాటకుల బెస్ట్ ఛాయిస్!

విశాఖను సందర్శిస్తున్న వారిలో పశ్చిమ బెంగాల్ వాసులదే అగ్రస్థానం. ఇటీవల ఒడిశా నుంచి పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులకు విశాఖ వేదిక కావడంతో ఎక్కువ మందిని ఈ నగరం ఆకర్షిస్తోంది. అన్నిరకాల స్టార్ కేటగిరీ కలిగిన హోటళ్లలో 620 గదులు అందుబాటులో ఉన్నాయి. ఏడాదిలోగా మరో 400 గదులు అందుబాటులోకి తీసుకురావాలని ప్రతిపాదన. పొరుగు రాష్ట్రాల నుంచి వైద్యం కోసం నగరానికి వస్తున్నవారి సంఖ్య బాగా పెరిగింది.

● ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం

వెళ్దొద్దామా!



కాశ్మీర్‌లో వసంతం!

కాశ్మీర్ అంటేనే ప్రకృతి సోయగాలకు నిలయం. ప్రతి సంవత్సరం నిర్వహించే తులిప్ పూల పండుగ ఆ సౌందర్యానికి అద్దం పడుతుంది. మంచు కొండల మధ్య దాల్ సరస్సు తీరంలో విరగబూసిన పూల అందాలను చూసి తీరాల్సిందే. వర్ణించడానికి మాటలు చాలవు.

తులిప్ ఫెస్టివల్

ఎక్కడ?: జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రం శ్రీనగర్‌లోని 'ఇందిరాగాంధీ మెమోరియల్ తులిప్ గార్డెన్'తో పాటు మరికొన్ని తోటల్లో
ఎప్పుడు?: ఈ నెల 25 నుంచి వచ్చే నెల 15 వరకూ
ఎలా వెళ్ళాలి?: రైలు, విమాన మార్గాల్లో శ్రీనగర్ చేరుకోవాలి. అక్కడికి దాదాపు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఇందిరాగాంధీ తులిప్ గార్డెన్ ఉంది. **ప్రత్యేకత ఏమిటి?:** ఆసియాలోనే అతి పెద్ద తులిప్ తోట ఇది. దాదాపు పాతిక ఎకరాల విస్తీర్ణంలో, డెబ్బైకి పైగా జాతులకు చెందిన సుమారు ఇరవై లక్షల తులిప్ మొక్కలు ఇక్కడున్నాయి. సాధారణమైన తులిప్‌ల నుంచి ఎక్కువ రేకులు ఉండేవి, చిలకాకుపచ్చ రంగువి, అంచులు పదునుగా ఉండేవి, వెలిసిపోయిన రంగుల్లోవి, అనేక రంగులు ఉన్నవి... ఇలా లెక్కలేనన్ని రకాల తులిప్‌లు సందర్శకుల హృదయాల్ని దోచుకుంటాయి. ప్రతి ఏటా వసంతకాలంలో, కాశ్మీర్ టూరిజం నేతృత్వంలో ఇక్కడ తులిప్ ఫెస్టివల్ జరుగుతుంది. దీన్ని 'బహార్-ఎ-కాశ్మీర్' అని వ్యవహరిస్తారు. ఈ పూల ప్రదర్శన చూడడానికి వేల మంది తరలివస్తారు. 2007 నుంచి ఈ ఉత్సవాలను శ్రీనగర్‌లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక బృందాలు కాశ్మీరీ సంప్రదాయ గీతాలాపన, నృత్యాలను ప్రదర్శిస్తాయి. కాశ్మీరీ హస్తకళలు, ప్రత్యేక వంటకాల స్టాల్స్ ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి.

మీకు తెలుసా?

థ్రిల్లింగ్ 'హైట్'



సాధారణంగా ఎగ్జిబిషన్లలో ఏర్పాటు చేసే జెయింట్ వీల్స్ ఎత్తు మహా అయితే 50 అడుగులు ఉంటుందేమో! మరి అదే జెయింట్ వీల్ ఎత్తు ఏకంగా 550 అడుగులు ఎత్తుంటే? ఇంత పెద్ద జెయింట్ వీల్ ఎక్కడుందా? అని అనుకుంటున్నారా? అమెరికాలోని లాస్ వేగాస్‌లో ఉన్న 'హై రోలర్' పేరిట ఈ జెయింట్ వీల్‌ను ఏర్పాటు చేశారు. కొంత కాలం క్రితం వరకూ 541 అడుగుల ఎత్తుతో 'సింగపూర్ ఫ్లయర్' జెయింట్ వీల్ ప్రథమ స్థానంలో ఉండేది. 2014లో 'హై రోలర్' రాకతో 'సింగపూర్ ఫ్లయర్' రెండో స్థానానికి పడిపోయింది. 'అమెరికా, సింగపూర్.... అంత దూరం వెళ్లలేం...' అనుకుంటే ఢిల్లీకి వెళ్లండి. అక్కడ మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసిన 'ఢిల్లీ ఐ' జెయింట్ వీల్ ఎక్కండి. దీని ఎత్తు 250 మీటర్లు. ఇది ప్రపంచంలోనే ఎత్తయిన జెయింట్ వీల్స్ జాబితాలో అయిదో స్థానం సంపాదించింది. ఒక్కసారి ట్రై చేయండి!

ట్రై చేయండి

చల్లని చొక్కాలు!

వేసవి కాలం మొదలైంది. కొద్దిరోజుల్లో సెలవులు కూడా వచ్చేస్తున్నాయి. ఇక చాలా మంది టూర్లకి వెళ్లడానికి ఇప్పటికే రెడీ అయిపోతూ ఉంటారు. ఈ మండుటెండల్లో ఎక్కడికైనా తెలియని ప్రదేశానికి వెళుతున్నప్పుడు అదనంగా జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బంది పడటం ఖాయం. అందుకే ఈ ఏసీ జాకెట్ ట్రై చేయండి. 'ఆక్టాకూల్' అనే సంస్థ దీన్ని రూపొందించింది. శరీర ఉష్ణోగ్రతలకు అనుగుణంగా ఇది పనిచేస్తుంది. సాధారణంగా చెమట ఆవిరి కాకపోవడం వల్ల శరీరం ఉక్కపోతకు గురవుతుంది. వేసవిలో దీని ప్రభావం మరింత దారుణం. ఈ ఏసీ జాకెట్లతో ఆ బాధ ఉండదు. జపాన్‌కు చెందిన సోనీ సంస్థ టెక్నీషియన్ హిరోషి ఈ ఏసీ చొక్కాల రూపకర్త. చల్లదనం కోసం రెండు చిన్నపాటి ఫ్యాన్స్‌ను అమర్చారు. శరీరంలోని వేడిగాలినీ, తేమనూ బయటకు పంపేసి, ఎప్పుడూ చల్లగా ఉండేలా ఏర్పాట్లు ఇందులో ఉన్నాయి. ఇంతకీ ఖాదీ ఏసీ చొక్కాలు కూడా అందుబాటులోకి వచ్చాయి. న్యూఢిల్లీకి చెందిన నిఫ్ట్ విద్యార్థులు వీటిని తయారుచేశారు. కాకపోతే ఈ చొక్కాలు కాస్తంత కాస్ట్లీనే! ఒక్కో షర్ట్ ధర సుమారు పాతికవేలు.



స్టార్ వెకేషన్



ఇష్టమైన ప్రదేశాలు: నాకు ప్యారిస్ అంటే చాలా ఇష్టం. ఎప్పుడూ సందడిగా ఉంటుంది. ఫ్యాషన్లకూ, రొమాన్స్‌కూ చిరునామా. అలాగే లండన్‌లో షాపింగ్‌ను బాగా ఎంజాయ్ చేస్తాను. మన దేశంలో అంటారా... ముంబయ్.
హాలీడే అంటే: నేను నాతో, లేదా నా కుటుంబంతో గడిపేది. హాలీడేల్లో పూర్తిగా రిలాక్స్ అవుతాను. ఎలాంటి షెడ్యూల్ ఫాలో అవను. నాకు నచ్చినట్టు ఉండడాన్ని ఆస్వాదిస్తాను.
ఇవి తప్పనిసరి: మేకప్ చేసుకోడానికి చాలా సరంజామా తీసుకెళ్తాను... లిప్ స్టిక్ దగ్గర నుంచి కాటుక వరకూ అన్నీ ఉండాల్సిందే. ఇక రెండు మూడు జతల సన్ గ్లాసెస్ మరచిపోను. చాలాసార్లు వాటిని పారేసుకుంటూ ఉంటాను, కాబట్టి ఎక్కువ జతలు ముందే సర్దుకుంటాను. అలాగే ఐపాడ్. ఎక్కువసేపు ప్రయాణాలు చేయాల్సి వస్తే దాన్లో గేమ్స్ ఆడుకుంటాను.
ఏవి కొంటానంటే: చాక్లెట్లు నాకు బాగా ఇష్టం. ఎక్కడికి వెళ్ళినా అక్కడ చాక్లెట్లు కొనేస్తాను. దుస్తులు కూడా కొంటాను.
స్పాలకు వెళ్తా: మసాజ్ సెంటర్లు, స్పాలకు వెళ్ళడం నాకో వ్యసనంలా అయిపోయింది. ముఖ్యంగా తలకు మసాజ్ చేయించుకుంటూ ఉంటాను. అలా చేస్తే శరీరం, మనసు తేలిక పడినట్టు అనిపిస్తుంది. ముఖ్యంగా దుబాయ్‌లో మసాజ్ బాగా నచ్చుతుంది.

యాత్రామిత్ర

బుకింగైనా.. క్యాన్సిల్ చేయాలన్నా...

రాజేష్, శ్రీలతలకు పెళ్లయి మూడునెలలే అయింది. ఓ అందమైన ప్రదేశానికి ట్రిప్ వెళదామనుకున్నారు. ఫ్లయిట్ టిక్కెట్స్, హోటల్ రూమ్ అన్నీ బుక్ చేసుకున్నారు. ఇక వెళ్లడమే తరువాయి! ఇంతలో రాజేష్‌కి ఆఫీసులో అర్జెంట్ పని పడింది. ట్రిప్ క్యాన్సిల్ చేసుకున్నారు. ఫ్లయిట్ టిక్కెట్లకు రిఫండ్ సౌకర్యం ఉంది. ఎంతో ఖరీదు పెట్టి బుక్ చేసుకున్న హోటల్ గదులకు రిఫండ్ లేదు. మరి ఎలా? ఇలాంటప్పుడే 'రూమర్' యాప్ ఫోన్లో ఉంటే ఆ బాధ ఉండదు. ఈ యాప్‌లోకి లాగిన్ అవండి. మీరు రిజర్వ్ చేసుకున్న గదులను ఆఖరి నిమిషంలో క్యాన్సిల్ చేసుకోవాలనుకుంటే వివరాలను ఈ యాప్‌లో పోస్ట్ చేయండి చాలు. ఇలా వేరొకరికి మీ రిజర్వేషన్‌ను అమ్మేసుకోండి. ఇందులో 15 శాతం సర్వీస్ ఛార్జ్ రూమర్‌దే! అలాగే ఎంతో తక్కువ ధరకు హోటల్ వసతిని అందుబాటులో ఉంచుతుంది రూమర్. అయితే దీనికి ఎలాంటి సర్వీసు చార్జీ వసూలు చేయదు.



డైలీ సుడోకు - 138

	4		7	2		3		
		6	9					
2		1			6			7
3	9	2				6		
				6				
		5				2	3	4
8			1			5		6
					2	7		
		3		8	7		2	

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 137 సమాధానం

[illegible]







నవ్య ఆంధ్రజ్యోతి | చిత్రజ్యోతి
గురువారం • 22 మార్చి 2018

ఎందుకంత 'పంతం'?


గోపీచంద్


"తీవ్రమైన చూపులు.. ఏదో సాధించాలన్న కసి.. వాటిని మించిన 'పంతం' ఎలా ఉంటుందో.. ఈ ఫొటోలో గోపీచంద్‌ని చూస్తే అర్థమవుతోంది కదా.. మా సినిమాలో ఇంకా డీటైల్డ్‌గా ఉంటుంది. కాకపోతే అంత పంతం ఎందుకు? ఎవరి మీద అనేది తెలియాలంటే మాత్రం ఇంకొన్నాళ్లు వెయిట్ చేయాల్సిందే" అని అంటున్నారు నిర్మాత కె.కె. రాధామోహన్. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ పతాకంపై ఆయన తెరకెక్కిస్తోన్న చిత్రం 'పంతం'. గోపీచంద్ హీరోగా నటిస్తున్నారు. మెహరీన్ నాయిక. 'ఫర్ ఎ కాజ్' అనేది ఈ చిత్రానికి ఉపశీర్షిక. 'బలుపు', 'పవర్', 'జై లవకుశ' వంటి చిత్రాలకు స్క్రీన్‌ప్లే అందించిన కె.చక్రవర్తి(చక్రి) ఈ చిత్రంతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఫస్ట్‌లుక్ విడుదలైన సందర్భంగా కె.కె.రాధామోహన్ మాట్లాడుతూ "గోపీచంద్‌గారి 25వ చిత్రం మా బ్యానర్‌లో తీయడం ఆనందంగా ఉంది. అనుకున్న ప్రణాళిక ప్రకారం 60 శాతం చిత్రీకరణ పూర్తయింది. మంచి సందేశంతో పాటు కమర్షియల్ హంగులుంటాయి. హీరో పాత్రను చక్రి పవర్‌ఫుల్‌గా తీర్చిదిద్దారు. ఒకింత స్టైలిష్‌గా ఉంటుంది. చిత్రాన్ని వేసవిలో విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాం" అన్నారు.

ఇండియా టు కెనడా!


అశోక్

బ్రిటిష్ పరిపాలన ముమ్మరంగా జరుగుతున్న రోజుల్లో జపనీస్ స్టీమ్ షిప్ 'కొమగట మరు' ఎక్కి దాదాపు 400 మంది భారతీయులు కెనెడా చేరుకున్నారు. అయితే ఆ దేశంలోకి వెళ్లడానికి వారికి అనుమతి లభించలేదు. దాంతో వారు తిరుగుముఖం పట్టారు. వారికి ఇక్కడ ఎదురైన పరిస్థితులు ఏంటి? స్వాతంత్ర్యోద్యమం ఊతం అందుకోవడంలో ఈ ఘటన పోషించిన పాత్ర ఏంటి? వంటి కీలక అంశాలతో రూపొందనున్న అంతర్జాతీయ చిత్రం 'కొమగటమరు 1914'. 1914లో జరిగిన యథార్థ ఘటనలు ప్రధానంగా అల్లుకున్న కథ ఇది. 'పిల్ల జమీందార్', 'భాగమతి' చిత్రాల ఫేమ్ అశోక్ తయారు చేసుకున్న ఈ స్క్రిప్ట్‌ను తెరకెక్కించడానికి కెనడా ప్రభుత్వం తాజాగా అంగీకరించింది. కెనడియన్ ఫిల్మ్ కౌన్సిల్ నిర్మించే ఈ అంతర్జాతీయ చిత్రాన్ని పెన్ అండ్ కేమ్ ప్రొడక్షన్స్ పర్యవేక్షిస్తుంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సెట్స్ మీదకు వెళ్లడానికి మరికాస్త సమయం పడుతుందని సమాచారం. నటీనటులు, టెక్నీషియన్ల వివరాలను అశోక్ అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.


దీపిక



ఆ డ్రస్ నాకు ఇవ్వరూ...

ఏ డ్రస్? 'పద్మావత్'లో సామూహిక ఆత్మాహుతి సన్నివేశాల్లో వేసుకున్న డ్రస్! 'నాకివ్వరూ...' అనడుగుతోంది ఎవరు? దీపికా పదుకొనే! ఎందుకట? "సవాల్‌తో కూడుకున్న భావోద్వేగభరిత సన్నివేశమది. నాకు ఎప్పటికీ గుర్తుంటుంది. నేనిప్పటివరకూ చేసిన సన్నివేశాల్లో క్లిష్టమైనది కూడా! 'పద్మావత్'కు పని చేసిన క్షణాలన్నీ జీవితాంతం నాతో ఉంటాయి. ఆత్మాహుతి సన్నివేశంలో వేసుకున్న గాగ్రా చోళీనీ జీవితాంతం భద్రంగా దాచుకోవాలనుకుంటున్నా" అన్నారామె. 'పద్మావత్'లో పతాక సన్నివేశాలు ప్రేక్షకుల్ని ఉద్వేగానికి గురి చేశాయి. దీపిక సైతం ఉద్వేగానికి లోనయి ఉంటారని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇంతకీ, డ్రస్ నాకివ్వమని ఎవర్ని రిక్వెస్ట్ చేస్తున్నారామె? దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీని! ఇటీవలే ఆయనకు మనసులో మాటను తెలియజేశారు. ఆయన ఇవ్వననే ప్రసక్తే లేదు. ఎందుకంటే... దీపిక అంటే సంజయ్‌కు అంత ఇష్టం! ఆమె కథానాయికగా ఇప్పటివరకూ మూడు చిత్రాలు తెరకెక్కించారాయన. ముచ్చటగా మూడో చిత్రం 'పద్మావత్' ఇటీవలే మూడు వందల కోట్లు వసూళ్ళ మైలురాయిని దాటింది. పలు ప్రాంతాల్లో ఈ చిత్రాన్ని ఇంకా ప్రదర్శిస్తున్నారు.

ఆమిర్‌ఖాన్ మహాభారతం?



సెల్యులాయిడ్‌పై మహాభారతం.. అనగానే ఒక ప్రత్యేకమైన క్రేజ్ ఉంటుంది. ఉత్తరాదిన మహాభారతాన్ని తెరకెక్కించాలనేది ఆమిర్‌ఖాన్‌కి ఎప్పటినుంచో ఉన్న కల. అయితే దానికి ఇంకా చాలా సమయం ఉందని గతంలో ఆమీర్ వెల్లడించారు. రూ.వెయ్యి కోట్ల బడ్జెట్‌తో, నాలుగైదు భాగాలుగా తెరకెక్కించే ఆలోచనలున్నాయని అప్పట్లో ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కోసం తాజాగా ఆయనతో రిలయన్స్ అధినేత ముఖేశ్ అంబానీ చేతులు కలిపినట్టు సమాచారం. అంతర్జాతీయ రచయితలు కథాపరంగా పనులు మొదలుపెట్టారట. ఈ విషయం గురించి ఆమీర్‌ఖాన్ అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. మరోవైపు దక్షిణాదిన ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి మహాభారతం చిత్రీకరణ మొదలవుతుంది. వాసుదేవన్ నాయర్ రచించిన 'రెండామూళం' నవల ఆధారంగా తెరకెక్కే ఈ చిత్రంలో మోహన్‌లాల్ భీముడి పాత్రలో నటిస్తారు. సుకుమారన్ దర్శకత్వం వహిస్తారు. దక్షిణాది భాషలతో పాటు హిందీ, ఆంగ్లంలోనూ ఈ సినిమాను విడుదల చేయనున్నారు. మహాభారతాన్ని తెరకెక్కించాలనే కోరిక మన దర్శకులు రాజమౌళి, త్రివిక్రమ్‌కూ ఉండటం గమనార్హం.

రాజశేఖర 'యాత్ర'


మమ్ముట్టి

దివంగతనేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి జీవితకథ ఆధారంగా మహి వి రాఘవ్ దర్శకత్వంలో 70ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మించనున్న చిత్రానికి 'యాత్ర' టైటిల్ ఖరారు చేసినట్టు తెలిపారు. ఇందులో వైయస్సార్ పాత్రలో మలయాళ స్టార్ మమ్ముట్టి నటించనున్నారు. ఈ సందర్భంగా నిర్మాతలు మాట్లాడుతూ "ప్రజలకు బాగా దగ్గరయిన వ్యక్తి వైయస్సార్. ఆయన జీవితంలోని కొన్ని సంఘటనల ఆధారంగా భారీ నిర్మాణ వ్యయంతో భావోద్వేగభరితంగా చిత్రాన్ని రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మమ్ముట్టిగారు వైయస్సార్ పాత్ర చేయడానికి అంగీకరించడం చాలా సంతోషంగా ఉంది. చాలా సంవత్సరాల తర్వాత ఆయన నటించనున్న తెలుగు చిత్రమిది. త్వరలో మరిన్ని వివరాలు ప్రకటిస్తాం" అన్నారు.

రొమాంటిక్ కామెడీ


అవంతిక, నిరూప్

నిరూప్ భండారి, అవంతిక శెట్టి జంటగా అనూప్ భండారి దర్శకత్వంలో జాలీ హిట్స్ ప్రొడక్షన్స్ నిర్మించిన 'రాజరథం' శుక్రవారం విడుదల కానుంది. అంజు వల్లభనేని, విషు దకప్పగారి, సతీష్ శాస్త్రి, అజయ్‌రెడ్డి గొల్లపల్లి నిర్మాతలు. బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటైన విలేకరుల సమావేశంలో సతీశ్ శాస్త్రి మాట్లాడుతూ "యు.ఎస్‌లో పలు చిత్రాలను డిస్ట్రిబ్యూట్ చేసిన మా జాలీ హిట్స్ సంస్థ నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టి తెరకెక్కించిన తొలి చిత్రమిది. మేకింగ్‌లో ఎక్కడా కాంప్రమైజ్ కాలేదు. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందించాం. అజనీశ్ లోక్‌నాథ్ నేపథ్య సంగీతాన్ని అందించారు" అని అన్నారు. రామ్‌కుమార్ మాట్లాడుతూ "యు.ఎస్‌కు చెందిన నిర్మాతలు రూ.22కోట్ల వ్యయంతో తెరకెక్కించిన చిత్రమిది. ఈ చిత్రాన్ని ఆదరిస్తే మరిన్ని కొత్త కాన్సెప్ట్ సినిమాలు తీస్తాం. పాటలకు మంచి స్పందన వస్తోంది" అని చెప్పారు. నిరూప్ భండారి మాట్లాడుతూ "ఈ సినిమా కోసం తెలుగు నేర్చుకున్నాను. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. అభి అనే మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థిగా నటించాను. అడగ్గానే రానా గారు బస్సుకు వాయిస్ ఓవర్ ఇచ్చారు. ఆర్యగారు ముఖ్యమైన పాత్రలో కనిపిస్తారు" అని అన్నారు.

పదమూడు రోజుల్లో..


అర్చన

వరుణ్ సందేశ్ ప్రత్యేక పాత్రలో, అర్చన ప్రధాన పాత్రలో నటించిన సినిమా 'మర్లపులి'. డి. రామకృష్ణ దర్శకుడు. బి. సుధాకర్‌రెడ్డి, బి. భవానీ శంకర్, 'ఖమ్మం' శ్రీనివాస్ నిర్మాతలు. శుక్రవారం విడుదలవుతోన్న ఈ సినిమా పాటలను హైదరాబాద్‌లో విడుదల చేశారు. "13 రోజుల్లో చిత్రీకరణ పూర్తి చేశాం. వాస్తవ ఘటల ఆధారంగా రూపొందిన సస్పెన్స్ థ్రిల్లర్ ఇది. నిర్మాతలలో ఒకరైన సుధాకర్‌రెడ్డిగారు మంచి సంగీతం అందించారు" అని దర్శకుడు రామకృష్ణ తెలిపారు. ఈ చిత్రంలో పోసాని, 'తాగుబోతు' రమేశ్ తదితరుల ముఖ్య పాత్రల్లో నటించారు.

ఉద్యోగ నైపుణ్య రథం

- బస్సు చక్రాల వెంటే ప్రపంచం.. యువతకు మొబైల్ నైపుణ్యం
- నేడు ప్రారంభించనున్న చంద్రబాబు

అమరావతి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ఇప్పటిదాకా మొబైల్ న్యాయస్థానాలు చూశాం. మొబైల్ ట్రెయిన్‌లు చూశాం. మొబైల్ వైద్య సేవలనూ సద్వినియోగం చేసుకున్నాం. కానీ, యువతలోని ప్రతిభకు పదునుపెట్టి, సృజనాత్మకతను వెలికితీసి కార్పొరేట్ సంస్థలకూ, ప్రభుత్వ ఉద్యోగాలకూ ఉపయోగపడేలా వారిలో నైపుణ్యాన్ని పెంచే మొబైల్ చైతన్య రథానికి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ శ్రీకారం చుట్టింది. 'వరల్డ్ ఆన్ వీల్స్ - ఆంధ్రప్రదేశ్ నైపుణ్య రథం' పేరిట మొబైల్ శిక్షణ కేంద్రాన్ని నిర్వహించేందుకు ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ సిద్ధమైంది. ఈ నైపుణ్య రథాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ప్రారంభించనున్నారు. ఈనెల 26న కృష్ణా జిల్లా పెదపారుపూడి నుంచి ఈ రథం తన బాధ్యతలను ప్రారంభిస్తుంది.

నైపుణ్య రథంలోని విశేషాలు...

- పాఠశాల కార్యక్రమం కింద 6 రోజులపాటు 20 మంది చొప్పున 4 బ్యాచ్‌లుగా డిజిటల్ లిటరసీపై శిక్షణ.
- యువతకు 3 బ్యాచ్‌ల్లో 30 మంది చొప్పున 6 రోజుల పాటు ఎంఎస్ ఆఫీస్, రెజ్యూమ్ ప్రిపరేషన్, ఇంటర్వ్యూ స్కిల్స్‌పై శిక్షణ.
- సీఎస్‌సీ కింద ఆధార్, మీసేవ వంటి సేవలను కూడా ఆరు రోజులపాటు అందిస్తుంది.
- కమ్యూనిటీ కార్యక్రమం కింద ఆరురోజుల పాటు ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తుంది.

ఎర్రచందనం మార్కెటింగ్ కోసం ఏప్రిల్‌లో

చైనాలో ఏపీ అధికారుల రోడ్ షో

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేరుకుపోయిన ఎర్రచందనం నిల్వలకు మెరుగైన మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో భాగంగా ఇద్దరు ఉన్నతాధికారులు వచ్చే నెలలో చైనాలో రోడ్ షో నిర్వహించనున్నారు. ఎర్రచందనం దుంగలకు భారీ డిమాండ్ ఉన్న చైనా నుంచి సైతం కొనుగోలుకు స్వల్ప స్పందనే కనిపిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సీనియర్ ఐఏఎస్ అధికారి జి. అనంతరాము, ఐఎఫ్ఎస్ అధికారి సతీష్‌కుమార్ కౌశిక్ ఏప్రిల్ 2 నుంచి 8వ తేదీ వరకు చైనాలో పర్యటించి రోడ్ షో నిర్వహిస్తారు. దీంతోపాటు బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనాలనే ఆసక్తి ఉన్న వారి కోసం ప్రీ-బిడ్ సమావేశం నిర్వహిస్తారు. ఇదే సమయంలో చైనాలో ఎర్రచందనానికి ఉన్న మార్కెట్‌పై అధ్యయనం చేస్తారు. ఈ పర్యటన ముగించుకుని స్వదేశానికి వచ్చిన వారంలోగా వారు తమ పర్యటనలో గుర్తించిన అంశాలపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తారు.

4 వర్సిటీలకు అటానమీ

- రాష్ట్ర వర్సిటీల్లో.. ఆంధ్రా, ఎస్వీ
- డీమ్డ్ వర్సిటీల్లో.. సాంస్కృతిక విద్యాపీఠ్, గీతం

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఏపీలోని 4 విశ్వవిద్యాలయాలకు యూజీసీ పూర్తి స్వయంప్రతిపత్తి(అటానమీ) కల్పించింది. రాష్ట్ర వర్సిటీల జాబితాలో.. ఆంధ్రా విశ్వవిద్యాలయం(విశాఖ), శ్రీ వెంకటేశ్వర(తిరుపతి), డీమ్డ్ వర్సిటీల జాబితాలో.. రాష్ట్రీయ సాంస్కృతిక విద్యాపీఠ్(తిరుపతి), గీతం వర్సిటీ(విశాఖ)లు ఉన్నాయి. 'నాక్' స్కోర్ ఆంధ్రా వర్సిటీకి 3.60, ఎస్వీయూకి 3.52, రాష్ట్రీయ సాంస్కృతిక విద్యాపీఠ్‌కి 3.71, గీతం వర్సిటీకి 3.53 లభించింది. ఉన్నత విద్యాప్రమాణాలు పాటిస్తున్నందున ఆయా వర్సిటీలకు ఈ హోదా కల్పించినట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ వెల్లడించారు. దేశ వ్యాప్తంగా 62 ఉన్నత విద్యా సంస్థలకు యూజీసీ ఈ హోదా కల్పించిందని చెప్పారు. ఈ జాబితాలో 5 సెంట్రల్, 21 రాష్ట్ర, 26 డీమ్డ్ వర్సిటీలతో పాటు మరో 10 కళాశాలలు ఉన్నాయని తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లాలోని శ్రీవాసవి, తూర్పుగోదావరి జిల్లాలోని బొన్నం వెంకట చలమయ్య ఇంజనీరింగ్ కాలేజీలకు కూడా స్వయంప్రతిపత్తి కల్పించారు.

ఎమ్మెల్యే పెద్దిరెడ్డికి సుప్రీంలో చుక్కెదురు

- ఎన్నికల అఫిడవిట్ అభ్యంతరాలపై పునర్విచారణకు ఆదేశం



న్యూఢిల్లీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సర్వోన్నత న్యాయస్థానంలో చుక్కెదురైంది. చిత్తూరు జిల్లా పుంగనూరు నుంచి గెలిచిన ఆయన ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇచ్చారని, దానిపై హైకోర్టులో వచ్చిన తీర్పును సవాలు చేస్తూ ప్రత్యర్థి అభ్యర్థి వెంకట రమణ రాజు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్‌మిశ్రా నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం ముందుకు బుధవారం ఈ వ్యాజ్యం విచారణకు వచ్చింది. అఫిడవిట్‌లో ప్రతిపేజీలో సంతకాలు చేయలేదని, ఆయన తన భార్యను కొన్నిచోట్ల గృహిణిగా చూపించారని, మరికొన్ని చోట్ల ఒక సంస్థకు డైరెక్టర్‌గా చూపారంటూ పలు అభ్యంతరాలు పిటిషనర్ తరఫు న్యాయవాది అశోక్ లేవనెత్తారు. కేసు పూర్వాపరాలు విచారించిన ధర్మాసనం... ఈ వ్యాజ్యం తీర్పులో హైకోర్టు ఉదహరించిన కేసుల్లోనూ కొన్ని అభ్యంతరాలున్నాయని, తిరిగి విచారణ చేపట్టాలని ఉమ్మడి హైకోర్టును కోరింది. రెండు పార్టీల్లో ఎవరైనా జడ్జిమెంట్ కాపీని సమర్పించిన 3నెలల్లో విచారణ పూర్తి చేయాలని కూడా ధర్మాసనం తుది తీర్పులో స్పష్టం చేసింది.

ఎంపీ అవినాశ్‌రెడ్డి బెయిలుపై ముగిసిన వాదనలు



హైదరాబాద్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కడప ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి, మరికొందరు ముందస్తు బెయిలు కోసం దాఖలు చేసిన వ్యాజ్యాల్లో వాదనలు ముగిసాయి. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సత్యనారాయణమూర్తి శుక్రవారం ఆదేశాలు ఇస్తామని చెప్పారు. పులివెందుల అభివృద్ధిపై వైసీపీ, టీడీపీలు బహిరంగ చర్చకు సిద్ధంకాగా, తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారితీసింది. ఇరు పక్షాలు రాళ్లు రువ్వుకుని దాడులకు పాల్పడ్డాయి. ఈ ఘటనలో కొందరు పోలీసులు కూడా గాయపడ్డారు. ఈ ఘటనలో పలువురిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా ముందస్తు బెయిలు కోరుతూ అవినాశ్‌రెడ్డి మరికొందరు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరుపున సీనియర్ న్యాయవాదులు వాదనలు వినిపిస్తూ.. ఒక గుంపుగా తోపులాట జరిగిందని, ఈ కేసులో పోలీసు కస్టడీ అవసరం లేదన్నారు. పోలీసులే ఫిర్యాదుదారులుగా ఉన్నందున ముందస్తు బెయిలు మంజూరు చేయవచ్చన్నారు. ప్రభుత్వం తరుపున పీపీ పోసాని వెంకటేశ్వర్లు వాదిస్తూ ఈ ఘటనలో రెండు పార్టీల వారిపైనా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితులకు ముందస్తు బెయిలు మంజూరు చేయరాదని, రెగ్యులర్ ఆర్డర్‌లో బెయిలు పొందవచ్చని తెలిపారు. వాదనలు విన్న హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది.

డీడీఆర్‌పీ సూచనలతో

సవ్యంగా పోలవరం పనులు

న్యూఢిల్లీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పోలవరం ప్రాజెక్టుకు అవసరమైన సాంకేతిక, ప్రణాళిక, డిజైన్లకు సంబంధించి సహకారాన్ని అందించడానికి తాము డ్యామ్ డిజైన్ రివ్యూ ప్యానెల్ (డీడీఆర్‌పీ)ను ఏర్పాటు చేశామని, ఈ ప్యానెల్ ఇచ్చిన సూచనలు ప్రాజెక్టు పనులు సవ్యంగా సాగడానికి తోడ్పడ్డాయని పార్లమెంటరీ స్థాయీ సంఘానికి కేంద్ర జల వనరుల శాఖ తెలిపింది. ఈమేరకు పార్లమెంటరీ స్థాయీ సంఘం పార్లమెంటుకు నివేదిక సమర్పించింది. 2017 ఏప్రిల్‌లో నిపుణుల కమిటీని ఏర్పాటు చేశామని, ప్రాజెక్టు పనులు వేగంగా చేయడానికి కమిటీ కొన్ని సిఫారసులు చేసిందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు నాబార్డు ద్వారా నిధులు అందిస్తున్నామని తెలిపింది.

ఏపీలో 'హీరో'.. రేపు భూమిపూజ

- 3200కోట్ల పెట్టుబడి... 15వేల మందికి ఉపాధి

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్రలో మరో ప్రతిష్ఠాత్మక సంస్థ ప్రారంభం కానుంది. దేశంలోనే ద్విచక్ర వాహనాల తయారీలో అగ్రగామిగా ఉన్న అతిపెద్ద సంస్థ హీరో మోటోకార్ప్ లిమిటెడ్ (హెచ్‌ఎంసీఎల్)కు శుక్రవారం చిత్తూరు జిల్లాలో భూమిపూజ జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారు. సత్యవేడు మండలం మాదన్నపాలెం గ్రామంలో 600 ఎకరాల్లో ఏర్పాటవుతున్న ఈ సంస్థ రూ.1,600కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. అదనంగా మరో రూ.1,600కోట్లను సంస్థకు అనుబంధ పరికరాల తయారీ యూనిట్లపై పెట్టుబడి పెడుతుంది. దీనిద్వారా ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ దాదాపు 15,000మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. వాస్తవానికి రాష్ట్ర విభజన జరిగిన కొద్దినెలల్లోనే హీరో సంస్థను రాష్ట్రానికి రప్పించడంలో ప్రభుత్వం విజయం సాధించింది. దీన్ని తమ రాష్ట్రంలో ఏర్పాటు చేయించేందుకు తెలంగాణ ప్రభుత్వం గట్టి ప్రయత్నాలే చేసినా అప్పటి పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జేఎస్‌వీ ప్రసాద్ ఈ సంస్థతో జరిపిన సంప్రదింపులు ఫలప్రదమయ్యాయి. 2014 సెప్టెంబరు 16న హైదరాబాద్‌లోని లేక్‌వ్యూ అతిథి గృహంలో 'హీరో'కూ రాష్ట్ర పరిశ్రమల శాఖకూ మధ్య సీఎం సమక్షంలో అవగాహనా ఒప్పందం కుదిరింది. అయితే ఈ సంస్థకు అప్పగించిన భూమి వివాదాల్లో ఉండటంతో న్యాయస్థానం సమ్మతి మేరకు పూర్తిస్థాయిలో భూమిని ఇచ్చారు. ఈలోపు ఈ సంస్థతో ఇతర రాష్ట్రాలూ సంప్రదింపులు నెరపుతూ వచ్చాయి. అయితే.. రాష్ట్రం నుంచి హీరో సంస్థ బయటకు వెళ్లకుండా పరిశ్రమల శాఖ కార్యదర్శి సాల్మన్ ఆరోకియా రాజ్ నిరంతరం సంప్రదింపులు జరిపారు. కాగా, శుక్రవారం నిర్వహించే భూమిపూజకు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్. అమర్నాథరెడ్డి, ఉన ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

దేవుడికే శఠగోపం!

చేతులు మారిన మాన్యం భూములు.. సొంత ఎస్టేట్లు, 'నగర్'లుగా కొత్తరూపు

- అమ్మినోడే తిరిగి ఆక్రమించడంతో రచ్చ
- గొల్లపల్లిలో వెలుగుచూసిన పెద్దల బాగోతం
- పట్టించుకోని దేవదాయశాఖ





గొల్లపల్లిలో ఆక్రమిత దేవస్థానం భూమిని సొంత ఎస్టేటుగా మార్చుకుని గేటు ఏర్పాటు చేసుకున్న దృశ్యం

నూజివీడు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పాపభీతి పెరిగితే దేవుడంటే భయముంటుందంటారు! కానీ కొందరు.. పెద్దమనుషుల ముసుగులో దేవుడి భూములకే ఎసరుపెట్టారు. నిబంధనలకు విరుద్ధంగా అమ్ముకుని సొమ్ము చేసుకోవడమే కాకుండా, కొనుగోలు చేసినవారి నుంచి తిరిగి లాక్కోవడంతో వివాదం ప్రస్తుతం రచ్చకెక్కింది. నూజివీడు మండలం గొల్లపల్లి గ్రామంలోని రఘునాథస్వామి దేవస్థానానికి ప్రభుత్వ పట్టాతో కూడిన 3,356.28 ఎకరాల భూములున్నాయి. అయితే పలుకుబడి కలిగిన కొందరు పెద్దల ఆధీనంలో చిక్కుకుని అత్యధిక భాగం ఆక్రమణల పాలై చేతులు మారాయి. కౌలుదారులు కూడా సక్రమంగా శిస్తు చెల్లిస్తున్న దాఖలాలు లేవు. దీనిపై 1990లో సుప్రీంకోర్టుకు వరకు వెళ్లగా, తీర్పు దేవస్థానానికి అనుకూలంగా వచ్చింది. ఈ ప్రకారం 2003లో ప్రభుత్వం సర్వేచేసి సదరు భూముల్లో ఎవరున్నారనే విషయం గుర్తించింది. భూమిని అమ్మడంగానీ, లీజుకివ్వడంగానే చేయరాదని, విధిగా కౌలు చెల్లించాలని ఆదేశిస్తూ వారికే కౌలుకిచ్చింది. అయినా 13 ఏళ్ల నుంచి ఈ భూముల క్రయవిక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. బంగారం పండే ఈ భూములు గతంలో ఎకరం రూ.లక్ష, అంతకన్న తక్కువకు అమ్మగా, ప్రస్తుతం రూ.10 లక్షల వరకు పలుకుతోంది.

సొంత ఎస్టేట్లుగా...

కౌలుకు తీసుకున్న ఈ దేవాలయ భూములను కొందరు పెద్దలు వారి పెద్దల పేర్లతో సొంత ఎస్టేట్లుగా మార్చుకుని.. 'నగర్'లుగా బోర్డులు, గేట్లు పెట్టారు. అనుమతులు లేకుండా పక్కవారి భూముల నుంచే రహదారులు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇదేమని అడిగితే అధికారపార్టీ నేతలు, ఉన్నతాధికారుల పేర్లు చెబుతూ బెదిరింపులకు పాల్పడుతున్నారు!.

13 ఏళ్ల క్రితమే విక్రయాలు!

ఈ నేపథ్యంలో.. ఆర్థిక, రాజకీయ అండదండలున్న ఓ పెద్దమనిషి రెండురోజుల నుంచి ఈ దేవాలయ భూములున్న వేంపాడు అగ్రహారం వద్ద సర్వే పేరిట తన పక్కభూమిలో ఫెన్సింగ్ వేయటానికి ప్రయత్నించారు. సదరు వ్యక్తి ప్రయత్నాన్ని ఇవతలి రైతు అడ్డుకుని... 'ఈ భూమిని నువ్వే మాకు అమ్మి 13ఏళ్ల తరువాత సర్వే పేరుతో మళ్లీ కొంత ఆక్రమించటానికి ప్రయత్నించటం సరికాదు' అంటూ.. తాను కొనుగోలు చేసినట్లు ఉన్న పత్రాలను చూపుతూ పెద్దమనుషుల వద్ద పంచాయతీ పెట్టాడు. దీంతో వ్యవహారం రచ్చకెక్కింది. కాగా, సదరు ఈ భూములపై క్రయవిక్రయాలకు ఎవరికీ హక్కులు లేవు. అయినా నిబంధనలకు విరుద్ధంగా రూ.100ల స్టాంపు పేపర్లమీద వీరి మధ్య క్రయవిక్రయాలు జరిగినట్లు ఉండడం కొసమెరుపు!.

నోటీసులిస్తాం: ఈ భూ వివాదంపై ఈవో జయప్రకాష్ బాబును వివరణ కోరగా క్రయవిక్రయాలు నేరమన్నారు.

రీసర్వే చేయాలి



శాస్త్రి



కృష్ణ

దేవస్థానానికి సంబంధించిన.. ఎక్కువ ఎకరాలు కౌలు చేస్తున్న వారి భూములను రీ సర్వే చేసి సరిహద్దులు ఏర్పాటు చేయాలి. తాము పొందిన కౌలు విస్తీర్ణం కన్నా ఎక్కువ విస్తీర్ణంలో సాగుచేసుకుంటూ దేవుడికి చెందాల్సిన సొమ్మును కైంకర్యం చేస్తున్నారు. ఇప్పటికైనా దేవదాయ, రెవెన్యూశాఖలు సంయుక్తంగా సర్వేచేసి దేవుడి భూములను రక్షించాలి.

- గోగినేని లాల్‌బహదూర్‌శాస్త్రి, మరీదు కృష్ణ, దేవాలయ కమిటీ మాజీ సభ్యులు

మన పెద్దలు అపర కుబేరులే!

- సీఎం రమేశ్‌కు 258 కోట్లు... వేమిరెడ్డికి 230 కోట్ల ఆస్తులు

న్యూఢిల్లీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ అవుతున్న మూడు రాజ్యసభ సీట్లకు నామినేషన్లు వేసిన అభ్యర్థులు ముగ్గురూ కోటీశ్వరులే. టీడీపీ అభ్యర్థి సీఎం రమేశ్ అత్యధికంగా తన ఆస్తులు రూ.258 కోట్లు ఉన్నాయని చూపించారు. ఆ తర్వాత వైసీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తన ఆస్తులను రూ.230 కోట్లుగా పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఖాళీ అయినా 58 రాజ్యసభ సీట్లకు మొత్తం 63 మంది బరిలో ఉన్నారు. ఈ 63 మంది తమ అఫిడవిట్లలో పేర్కొన్న ఆస్తులు, అప్పుల వివరాలను క్రోడీకరించి ఏడీఆర్ సంస్థ నివేదిక రూపొందించింది. ఆ నివేదికలో వివరాలు.. ఆస్తుల విషయంలో 63 మందిలో సీఎం రమేశ్ తొలి 5 స్థానాల్లో ఉన్నారు. సీఎం రమేశ్ ఆస్తులు రూ.258 కోట్లు. అందులో రూ.40 విలువైన చరాస్తులు ఉండగా... రూ.218 విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. ఆ తర్వాత వైసీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రూ.230 కోట్ల విలువైన ఆస్తులు కలిగి ఉన్నారు. అందులో రూ.59 విలువైన చరాస్తులు ఉండగా, రూ.170 కోట్ల విలువైన స్థిరాస్తులు ఉన్నాయి. మరో టీడీపీ అభ్యర్థి కనకమేడల రవీంద్ర కుమార్ రూ.4 కోట్ల విలువైన ఆస్తులతో 63 మందిలో 28వ స్థానంలో ఉన్నారు. ఈయన దగ్గర రూ.40 లక్షల విలువైన చరాస్తులు, 3 కోట్ల 98 లక్షల విలువైన స్థిరాస్తులు ఉన్నాయని ఏడీఆర్ తన నివేదికలో పేర్కొంది. కాగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జీవీఎల్ నరసింహారావు బీజేపీ తరపున ఉత్తరప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీ చేస్తున్నారు. ఆయనకు రూ.28 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇక, సీఎం రమేశ్, వేమిరెడ్డి నారాయణ రెడ్డికి అప్పులు కూడా ఉన్నాయని ఏడీఆర్ సంస్థ తెలిపింది. రూ.96 కోట్ల అప్పులతో వైసీపీ అభ్యర్థి వేమిరెడ్డి నాలుగో స్థానంలో ఉన్నారు. ఇక రూ.39 కోట్ల అప్పులతో సీఎం రమేశ్ ఐదో స్థానంలో నిలిచారు. ఇక కనకమేడల రవీంద్ర కుమార్ అప్పుల గురించి ప్రస్తావించలేదు. కాగా, జేడీయూ నుంచి బరిలో ఉన్నా మహేంద్ర ప్రసాద్ అత్యధికంగా రూ.4078 కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయని తన అఫిడవిట్లో పేర్కొన్నారు. ఆ తర్వాత స్థానంలో 1001 కోట్ల ఆస్తులతో జయాబచ్చన్ నిలిచారు.

గిరిజన, కేంద్రీయ వర్సిటీలు..

ఈ ఏడాదే మొదలుపెట్టండి

- కేంద్రమంత్రికి ఉప రాష్ట్రపతి వెంకయ్య సూచన
- విద్యాసంస్థల ఏర్పాటుపై సమీక్ష
- ఎన్‌సీఈఆర్‌టీపై సతీష్‌చంద్రతో మాట్లాడిన వెంకయ్య



ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు సమక్షంలో జరిగిన సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, టీడీపీ నేత సుజనా చౌదరి

న్యూఢిల్లీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): విభజన చట్టంలో ఇచ్చిన హామీల అమలు ప్రగతిపై ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు మరోసారి చొరవ తీసుకున్నారు. కేంద్ర మంత్రులను తన కార్యాలయానికి పిలిపించుకుని మాట్లాడారు. కేంద్రీయ, గిరిజన విశ్వవిద్యాలయాల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ప్రకాశ్ జావడేకర్‌కు వెంకయ్య సూచించారు. పార్లమెంటులోని తన కార్యాలయంలో మానవ వనరుల అభివృద్ధి శాఖకు చెందిన ఏపీ అంశాలపై బుధవారం సమీక్షించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు ప్రకాశ్ జావడేకర్, అనంతకుమార్, కేంద్ర మాజీ మంత్రి సుజనాచౌదరి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు హరిబాబు, కేంద్ర ఉన్నత విద్యా శాఖ కార్యదర్శి రెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. కేంద్రీయ, గిరిజన యూనివర్సిటీల ఏర్పాటుకు కేబినెట్ నోట్ తయారైందని, పరిశీలన కోసం న్యాయశాఖకు పంపించామని, అక్కడి నుంచి రాగానే కేబినెట్ సమావేశంలో నివేదిస్తామని జావడేకర్ వివరించారు. అయితే న్యాయశాఖ, శాసన వ్యవహారాల కార్యదర్శులతో మాట్లాడి త్వరితగతిన పని అయ్యేలా చొరవ తీసుకోవాలని వెంకయ్య సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన తాత్కాలిక భవనాల్లో ఈ యూనివర్సిటీలు ప్రారంభించి.. ఈ ఏడాది నుంచే తరగతులు మొదలుపెట్టడానికి చర్యలు తీసుకోవాలన్నారు. నెల్లూరు సమీపంలోని చవటపాలెంలో ఇప్పటికే శంకుస్థాపన జరిగిన ఎన్‌సీఈఆర్‌టీకి రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించే అంశంపై ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్రతో వెంకయ్య మాట్లాడారు. ఈ సంస్థ వల్ల ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలకు లబ్ధి చేకూరుతుందని ఉపరాష్ట్రపతి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య

సాధికారమిత్రలు వారధులు

సంక్షేమ పథకాల అమలు బాధ్యత మీదే.. ప్రజల్లో చైతన్యం కలిగించండి

- సాధికారమిత్రలతో ముఖాముఖిలో సీఎం చంద్రబాబు



సాధికార మిత్రలతో ముఖాముఖిలో సీఎంను సత్కరిస్తున్న మహిళలు

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): సాధికారమిత్రలు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ అభివృద్ధికి దోహదం చేయాలని, అప్పుడే వారికి సమాజంలో మరింత గౌరవం పెరుగుతుందని, ఆత్మసంతృప్తి కలుగుతుందని సీఎం చంద్రబాబు అన్నారు. గ్రామాల్లో ప్రజలు నిర్దిష్టమైన ఆలోచనలతో ముందుకెళ్లాల్సిన అవసరముందని, అప్పుడే గ్రామాలు అభివృద్ధి వైపు పయనిస్తాయని సీఎం అన్నారు. బుధవారం గ్రీవెన్సె హాలులో సాధికారమిత్రలతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. సీఎం మాట్లాడుతూ, పిల్లలను బాగా చదివించాలన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని సాధికారమిత్రలు అందిపుచ్చుకుని నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరముందన్నారు. సాధికార మిత్రలు సేవలను అభినందించడానికి తాను ఎక్కడున్నా ప్రతి నెలా 21వ తేదీన సమావేశం నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లో నూటికి నూరుశాతం టీకాలు వేయాలని, దానికి సాధికారమిత్రలు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో వైద్య ఆరోగ్య పరిస్థితిపై సాధికారమిత్రలకు వివరించారు. ప్రభుత్వం అందించే పథకాలు, చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి ఆ కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలన్నారు. గ్రామాల్లో సాధికారమిత్రల పనితీరు సత్ఫలితాలనిస్తోందన్న నమ్మకం కలుగుతోందన్నారు. వ్యక్తులుగా చేయగలిగేది పరిమితమేనని, సంఘటిత శక్తిగా ఉంటే అద్భుతాలు సృష్టించవచ్చని సీఎం అన్నారు. చేసే పనిలో నైపుణ్యత పెంచుకోవాలని, 2019 నాటికి రాష్ట్రం నూటికి నూరుశాతం అక్షరాస్యత సాధించాలని, ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అందరికీ అవగాహన కల్పించేందుకు సాధికారమిత్రలు కీలకపాత్ర పోషించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్న వారితో మాట్లాడి, తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత సాధికారమిత్రలు తీసుకోవాలన్నారు. రాష్ట్రాన్ని నూరుశాతం ఓడీఎఫ్‌గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సాధికారమిత్రలదేనన్నారు. రాష్ట్రంలో ని పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా చ రా సు కో వా ల న్నారు. రాష్ట్రంలోని రెండన్నర లక్షల మం దికి 70% సబ్సిడీతో ఆధునిక పనిముట్లు అందిస్తున్నామని, వాటికి లబ్ధి దా రు ల ను ఎంపిక చేసే బాధ్యత సాధికార మిత్రలు తీసుకోవాలన్నారు. తన మనవడు దేవాన్ష్‌ను మంచి పౌరుడిగా తీర్చిదిద్దాలన్న ఉద్దేశంతో ఆయన పుట్టినరోజున వేంకటేశ్వరస్వామి దర్శనానికి తీసుకెళ్లామన్నారు. దేవాన్ష్ సమాజంలో మంచి పౌరుడిగా పెరగాలని దేవుని ప్రార్థించామన్నారు. విద్యను ప్రోత్సహించడానికి 60 లక్షల మందికి స్కాలర్‌షిప్పులు ఇస్తున్నామని, విదేశాల్లో చదువుకునే వారిని ప్రోత్సహించేందుకు రూ.10 లక్షల ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లాకు చెందిన సాధికార మిత్ర విజయలక్ష్మి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి మహిళలను ప్రోత్సహిస్తున్న తీరుకు ధన్యవాదాలు తెలిపారు.

శ్రీలంకలో సార్క్ మెడల్స్ పొందిన 15 మంది పిల్లలను ముఖ్యమంత్రి అభినందించారు.


సస్పెన్షనా.. రిలీవా?

- రిలీవ్ చేస్తామన్న జేడీ.. సస్పెన్షన్ తప్పదంటున్న డీఈవో
- టెన్త్ ఇన్విజిలేటర్ల సమస్యపై గందరగోళం

ఏలూరు ఎడ్యుకేషన్, మార్చి 21: హైకోర్టు ఆదేశాల ప్రకారం పదో తరగతి పరీక్షల నిర్వహణలో అలసత్వం వహించే టీచర్లపై సస్పెన్షన్ వేటు తప్పదని డీఈవో సీవీ రేణుక స్పష్టం చేశారు. మాల్‌ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్‌తో విద్యార్థులు పట్టుబడితే యాక్ట్-25 ప్రకారం సంబంధిత ఇన్విజిలేటర్లను సస్పెండ్ చేస్తామని చెప్పారు. ఇన్విజిలేటర్ల సస్పెన్షన్లపై బుధవారం 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురితమైన కథనానికి డీఈవో వివరణ ఇచ్చారు. పరీక్ష కేంద్రంలో విద్యార్థి స్లిప్పులతో ఉంటే దానిని ఇన్విజిలేటర్ బాధ్యతారాహిత్యంగానే పరిగణిస్తామని చెప్పారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం పరీక్ష విధుల్లో నిర్లక్ష్యంగా ఉండే టీచర్లను సస్పెండ్ చేయడమే ఏకైక చర్య అని, రిలీవ్ చేయడం కాదని వివరణ ఇచ్చారు. కాగా, మంగళవారంనాడు ఉపాధ్యాయ సంఘాల జేఏసీతో జరిపిన చర్చల్లో ఏడాది కాలంలో జరిగిన టెన్త్ పరీక్షల విధుల సందర్భంగా జరిగిన సస్పెన్షన్లన్నింటినీ ఎత్తివేయడానికి తీసుకున్న నిర్ణయంపై యుద్ధప్రాతిపదికన ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ (సర్వీసెస్) పి.రవీంద్రనాథ్‌రెడ్డి చెప్పారు. సస్పెన్షన్లంటినీ ఎత్తివేయడానికి విద్యాశాఖ కమిషనర్ సంధ్యారాణి అంగీకరించారని, ఆమేరకు మంగళవారం రాత్రే ఉత్తర్వులు జారీ అవుతాయని ఆయన హామీ ఇవ్వడంతోనే టీచర్లు ఆందోళనను విరమించారు. అయితే దీనిపై బుధవారం వరకూ ఎటువంటి ఉత్తర్వులు రాలేదు.

టెన్త్ లెక్కల పేపర్ లీక్‌పై వదంతులు!

- పరీక్ష మొదలైన గంటకే వాట్సప్‌లో
- ప్రశ్నలకు సమాధానాలు ప్రత్యక్షం.. అవాస్తవమని తేల్చిన డీఈవో



వాట్సప్‌లో దర్శనమిచ్చిన జవాబుల పత్రం

తాడేపల్లిగూడెం రూరల్/ఏలూరు ఎడ్యుకేషన్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): పదో తరగతి లెక్కల పరీక్షకు సంబంధించిన జవాబులు సోషల్ మీడియాలో దర్శనమివ్వడం అధికారులను పరుగులు పెట్టించింది. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలంలోని ఆరుగొలను సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వాట్సప్ ద్వారా విద్యార్థులకు జవాబులు అందిస్తున్నారంటూ ఆరోపణలు వెల్లువెత్తాయి. ఉదయం 9గంటలకు పరీక్ష ప్రారంభం కాగా 10గంటలకే సోషల్ మీడియాలో పేపర్‌లోని ప్రశ్నలకు జవాబులు వాట్సప్‌లో హల్‌చల్ చేయడం అనుమానాలకు దారితీసింది. ఈ విషయంలో మిలటరీ మాధవరం, ఆరుగొల ను గురుకుల పాఠశాల కేంద్రాలపై డీఈవో కార్యాలయానికి ఫిర్యాదులు వెళ్లాయి. దీంతో డీఈవో సీవీ రేణుక ఆరుగొలను గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. మాస్ కాపీయింగ్ కానీ, లీకేజీ కానీ లేవని నిర్ధారించారు. పాఠశాలలో ఎలాంటి లీకేజీ జరగలేదని, ఇక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగలేదని విజిటర్స్ పుస్తకంలో డీఈవో సంతకం చేసి వెళ్లారని గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సూర్యారావు వివరించారు.

'టెట్' మార్కుల్లో తేడాలు!

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): టెట్ ఫలితాలు పలువురు అభ్యర్థుల్లో సందేహాలకు తెరలేపాయి. ఫైనల్ 'కీ' ప్రకారం సరిపోల్చుకున్నా.. తమకు రావాల్సిన మార్కులు రాలేదని వందలాది మంది అభ్యర్థులు చెబుతున్నారు. గత నెల 24న నిర్వహించిన పేపర్-1లో 5 ప్రశ్నలు కనిపించలేదని, మూల్యాంకనంలో పొరపాట్లు జరిగి ఉంటాయన్న అనుమానిస్తున్నారు. మార్కుల్లో వ్యత్యాసాలున్నాయంటూ రెండు రోజులుగా పెద్ద సంఖ్యలో అభ్యర్థులు ఇబ్రహీంపట్నంలోని పాఠశాల విద్యా కమిషనర్ కార్యాలయానికి వచ్చి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అయితే వారి ఫలితాలను పరిశీలిస్తే తేడాలు లేవని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ విషయమై పాఠశాల విద్యా కమిషనర్ కె.సంధ్యారాణిని వివరణ కోరగా, ప్రశ్నపత్రాలు జంబ్లింగ్ కావడంతో వారు ఫైనల్ కీ ప్రకారం సరిగా జవాబులను చూసుకోలేకపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

టఫేకు మూడు అవార్డులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ట్రాక్టర్స్ అండ్ ఫార్మ్ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ (టఫే)కు 2018 సంవత్సరానికిగాను 'ఫ్రోస్ట్ అండ్ సులివన్ గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ లీడర్‌షిప్ అవార్డు'లో భాగంగా మూడు అవార్డులు లభించాయి. టఫే డిజిటల్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌కుగాను ఎంటర్‌ప్రైజ్ ఇంటిగ్రేషన్ అండ్ టెక్నాలజీ లీడర్‌షిప్ అవార్డు, టఫే సప్లయర్ రిస్క్ మేనేజ్‌మెంట్ మోడల్‌కు సప్లయ్ చెయిన్ లీడర్‌షిప్ అవార్డు, టఫే డిఫరెన్షియల్ ఎంగేజ్‌మెంట్ మోడల్‌కు సప్లయ్ చెయిన్ లీడర్‌షిప్ అవార్డు లభించినట్టు కంపెనీ తెలిపింది. ఎంటర్‌ప్రైజ్ ఇంటిగ్రేషన్ అండ్ టెక్నాలజీ టెక్నాలజీ లీడర్‌షిప్ అవార్డు పొందిన తొలి భారత కంపెనీ టఫేనే అని పేర్కొంది. వచ్చే జూన్‌లో కాలిఫోర్నియాలో జరిగే కార్యక్రమంలో అవార్డులను అందజేయనున్నారు.



శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు పదేళ్లు

శుక్రవారం నాడు వేడుకలు.. విస్తరణ పనులకు శంకుస్థాపన

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): విమానయాన రంగంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ మ్యాప్‌లో నిలిపిన హైదరాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం పదేళ్ల వేడుకలను జరుపుకుంటున్నది. శుక్రవారం నాడు విమానాశ్రయ ప్రాంగణంలోనే ఏర్పాటు చేసిన తొలి దశాబ్ది ఉత్సవాలకు తెలంగాణ ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. కేంద్ర విమానయాన శాఖ సహాయ మంత్రి జయంత్ సిన్హా, విమానయాన శాఖ కార్యదర్శి రాజీవ్ నారాయణ్ చౌబే, తెలంగాణ ఐటి మంత్రి కెటి రామారావు పాల్గొంటున్నారు. ఈ వేడుకల సందర్భంగా విమానాశ్రయం విస్తరణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ సిటీని లాంఛనంగా ప్రారంభించడంతో పాటు ఎగ్జిబిషన్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌కు కూడా శంకుస్థాపన చేస్తారు. పెరుగుతున్న ప్రయాణికుల రద్దీ నేపథ్యంలో హైదరాబాద్‌కు పాతిక కిలోమీటర్ల దూరంలోని శంషాబాద్‌లో పిపిపి మోడల్‌లో ఈ ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించారు. కేవలం 31 నెలల రికార్డు టైమ్‌లో నిర్మాణం పూర్తి చేసుకొని 2008 మార్చి 14న హైదరాబాద్ ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్ ప్రారంభమైంది. దీనికి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంగా నామకరణం చేశారు. గత పదేళ్ల కాలంలో ఈ ఎయిర్‌పోర్ట్ పలు అంతర్జాతీయ అవార్డులను గెల్చుకొని ప్రపంచంలోని అత్యుత్తమ ఎయిర్‌పోర్ట్‌ల్లో ఒకటిగా నిలబడింది. కార్గో రవాణాలోనూ ఈ ఎయిర్‌పోర్ట్ ప్రత్యేకతలను చాటుకుంది. అతిపెద్ద కార్గో టెర్మినల్‌తోపాటు ఏవియేషన్ శిక్షణ కేంద్రం, ఎంఆర్ఒ కేంద్రం, సోలార్ ప్లాంట్ వంటి ప్రత్యేకతలున్న ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి 2017లో 1.7 కోట్ల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారు. ఎయిర్‌పోర్ట్ సంస్థలో జిఎంఆర్ గ్రూప్‌నకు 63 శాతం వాటా ఉండగా, ఎయిర్‌పోర్ట్స్ ఆథార్టీ ఆఫ్ ఇండియాకు 13 శాతం, తెలంగాణ ప్రభుత్వానికి 13 శాతం వాటా ఉంది. మలేషియా ఎయిర్‌పోర్ట్స్ హోల్డింగ్స్‌కు 11 శాతం వాటా ఉంది. ఈ ఎయిర్‌పోర్ట్‌ను ఎ380తో సహా కొత్త భారీ విమానాల (ఎన్ఎల్ఎ) రాకపోకలకు కూడా అనువుగా తీర్చిదిద్దారు. ప్రారంభంలో ఏటా 1.2 కోట్ల మంది ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా ఎయిర్‌పోర్ట్‌ను నిర్మించినప్పటికీ భవిష్యత్ అవసరాలను బట్టి గరిష్ఠ స్థాయిలో 4 కోట్ల మంది ప్రయాణికుల రాకపోకలకు అనువుగా విస్తరించే వెసులుబాటు ఉంది. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి ప్రస్తుతం 15 విదేశీ ఎయిర్‌లైన్స్, 4 దేశీ ఎయిర్‌లైన్స్ సుమారు 20 అంతర్జాతీయ కేంద్రాలకు సర్వీసులను నిర్వహిస్తున్నాయి. మరో 10 దేశీయ ఎయిర్‌లైన్స్ దేశవ్యాప్తంగా ఉన్న చిన్నా, పెద్ద నగరాలను పట్టణాలకు సర్వీసులను నిర్వహిస్తున్నాయి.

ఘజియాబాద్‌లో హెచ్‌సిఇఎం ప్లాంట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బ్రిటన్‌కు చెందిన హెల్త్‌కేర్ ఎక్విప్‌మెంట్ అండ్ మెడికల్ సంస్థ ఘజియాబాద్‌లో ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. బుధవారం హైదరాబాద్‌లో తమ కార్యాలయాన్ని ప్రారంభించిన సందర్భంగా కంపెనీ సిఇఒ రాజ్‌సింగ్ మాట్లాడుతూ... ఇప్పటివరకు బ్రిటన్ నుంచి పరికరాలు దిగుమతి చేసుకుని భారత మార్కెట్‌కు సరఫరా చేస్తున్నామని, దేశీయంగానే తయారీ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించామని చెప్పారు. ఇందుకోసం ఒక వైద్యపరికరాల తయారీ సంస్థతో కాంట్రాక్టు మాన్యుఫాక్చరింగ్ ఒప్పందం కుదుర్చుకున్నామని, ఈ ఏడాదిలోనే ప్లాంట్ ఏర్పాటును పూర్తిచేసి ఉత్పత్తి కార్యకలాపాలు చేపట్టనున్నామని తెలిపారు. ఈ ప్లాంట్‌లో ప్రారంభ దశలో మెడికల్ ఫర్నీచర్ తయారుచేస్తామని అన్నారు. భారత మార్కెట్‌కు అవసరమైన అత్యున్నత నాణ్యత గల వైద్య పరికరాలు సరసమైన ధరలకు అందించడం తమ లక్ష్యమని చెప్పారు. అయితే భారత ప్లాంట్‌పై ఎంత ఇన్వెస్ట్ చేస్తున్నది ఆయన వెల్లడించలేదు. హైదరాబాద్ కార్యాలయం తమ సేల్స్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ కేంద్రంగా పని చేస్తుందని అన్నారు. ప్రస్తుతం ఇక్కడ ఎనిమిది మంది సిబ్బంది పని చేస్తున్నారని, తదుపరి దశలో సంఖ్యను అవసరాన్ని బట్టి పెంచుతామని సింగ్ తెలిపారు. భారత్‌లో తాము భారీగానే పెట్టుబడులు పెట్టాలనుకుంటున్నామని చెప్పారు.

కొరియా కంపెనీతో భెల్ జట్టు

న్యూఢిల్లీ: కొరియాకు చెందిన హెచ్ఎల్‌బి పవర్‌తో భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్) సాంకేతిక భాగస్వామ్య ఒప్పందాన్ని (టిసిఎ) కుదుర్చుకుంది. సాంకేతిక భాగస్వామ్యంలో భాగంగా బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్ల కోసం భారీ సైజు గేట్లు, డాంపర్స్ డిజైన్‌తో పాటు ఉత్పత్తి చేయనున్నాయి.

స్టార్టప్స్‌లో 60 శాతం విఫలం!

జైపూర్: అన్ని స్టార్టప్స్‌కు మంచి భవిష్యత్ ఉందని, కానీ మార్కెట్ లేకపోవడం వల్ల వీటిలో 60 శాతం స్టార్టప్స్ విఫలమయ్యే అవకాశం ఉందని ఇన్ఫోసిస్ మాజీ డైరెక్టర్ టివి మోహన్‌దాస్ పాయ్ అన్నారు. "అన్ని స్టార్టప్‌లకు మంచి భవిష్యత్ ఉంది. బాగా పని చేసే సంస్థలు విజయం సాధిస్తాయి. కానీ స్టార్టప్స్‌లో అంతరించిపోయే వాటి సంఖ్య అధికంగా ఉంటోంది. దాదాపు 60 శాతం స్టార్టప్స్ విఫలం కావొచ్చు. ఇది పరిశ్రమ స్వభావం" అని పాయ్ పేర్కొన్నారు. దేశంలో



దాదాపు 30,000 స్టార్టప్స్ ఉన్నాయని, వీటి ద్వారా 3.5-4 లక్షల మందికి ఉపాధి లభిస్తోందని చెప్పారు. ఏటా ఐదారువేల స్టార్టప్స్ ఆవిర్భవిస్తున్నట్టు ఆయన తెలిపారు. గత ఏడాదిలో స్టార్టప్స్‌లోకి 1,365 కోట్ల డాలర్ల నిధులు వచ్చాయని, ఈ సంస్థలు దాదాపు 9,500 కోట్ల రూపాయల విలువను సృష్టించాయని పాయ్ చెప్పారు. 2025నాటికి దేశంలో లక్ష యాక్టివ్ స్టార్టప్స్ ఉండటానికి అవకాశం ఉందని, వీటి ద్వారా 32 లక్షల మంది ఉపాధిని పొందనున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్టార్టప్ ఇండియా విధానం, వివిధ రాష్ట్రాలు తెచ్చిన విధానాలు, ఐటి చర్యలు, ఫ్లిప్‌కార్ట్ ఇతర కంపెనీల విజయం నేపథ్యంలో చాలా మంది స్టార్టప్‌లను ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నారని పాయ్ చెప్పారు. మొదటిసారి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారిన తర్వాత వ్యాపారాన్ని ఎలా నిర్వహించాలో కొంత మందికి తెలియదన్నారు. వ్యాపారంలో విఫలమైనా తమ సమస్యలను పరిష్కరించుకునే అనుభవాన్ని వారు సంపాదించుకుంటున్నారని పాయ్ పేర్కొన్నారు.

రూ. 1,000 కోట్ల ఘరానా మోసం

14 బ్యాంకులను ముంచిన కనిష్క్ గోల్డ్.. మారిషస్‌కు పరారైన డైరెక్టర్లు.. రికార్డులు మార్చినట్లు ఒప్పుకున్న సంస్థ అధినేత

- **కేసు నమోదు చేసిన సిబిఐ, ప్రమోటర్ల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు**
- **ఖేల్ ఖతం.. దుకాణ్ బంద్**

చెన్నై: బ్యాంకులకు భారీ టోపీ పెట్టిన చెన్నై సంస్థ 'కనిష్క్ గోల్డ్'పై సిబిఐ కేసులు నమోదు చేసింది. ఈ సంస్థ 14 జాతీయ బ్యాంకులకు 825 కోట్ల రూపాయల మేర రుణాలను ఎగవేసింది. ఈ రుణ మొత్తం వడ్డీలతో కలుపుకుంటే 1,000 కోట్ల రూపాయలు దాటే అవకాశం ఉందని అంటున్నారు. కనిష్క్ గోల్డ్‌కు అప్పులిచ్చిన బ్యాంకుల్లో ఒకటైన ఎస్‌బిఐ రుణాల ఎగవేతపై గతంలోనే సిబిఐకి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై స్పందించిన సిబిఐ కేసులు నమోదు చేయడంతో పాటు చెన్నైలోని ప్రమోటర్ల ఇళ్లు, కార్యాలయాలు, షోరూమ్‌లపై దాడులు చేసి సోదాలు నిర్వహించారు. 13,000 కోట్ల రూపాయల పిఎన్‌బి స్కామ్ సృష్టించిన ప్రకంపనలు సద్దుమణగకముందే వరుసగా వెలువడుతున్న బ్యాంకు కుంభకోణాల్లో ఇప్పుడు కనిష్క్ గోల్డ్ కూడా చేరింది. రికార్డులను మాయచేసి బ్యాంకులను ఏమార్చి ఎడాపెడా ఈ సంస్థ రుణాలను దండుకుంది. కనిష్క్ మోసంపై ఎస్‌బిఐ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిబిఐ అధికారులు బుధవారం ప్రమోటర్ల నివాసగృహాలు, కార్యాలయాలు, షోరూమ్‌లపై దాడులు నిర్వహించారు. కనిష్క్ మోసం విషయాన్ని కిందటేడాది నవంబరు 11న రిజర్వ్ బ్యాంకుకు ఎస్‌బిఐ తెలియజేసింది. మిగిలిన బ్యాంకులు జనవరికల్లా ఆర్‌బిఐకి సమాచారాన్ని ఇచ్చాయి.



ఈ కేసుకు సంబంధించిన కీలక అంశాలు

- చెన్నైలోని టి.నగర్‌లో కేంద్ర కార్యాలయం ఉన్న కనిష్క్ గోల్డ్‌కు భూపేష్ కుమార్ జైన్, ఆయన భార్య నీతా జైన్ డైరెక్టర్లు. వారు ప్రస్తుతం పారిపోయి మారిషస్‌లో ఉంటున్నట్లు సమాచారం. వీరిద్దరితోపాటు తేజ్‌రాజ్ అచ్చా, అజయ్‌కుమార్ జైన్, సుమిత్ కేడియాపై కూడా సిబిఐ కేసు నమోదు చేసింది. వాస్తవానికి గతేడాది 20 కోట్ల రూపాయల ఫ్రాడ్ కేసులో భూపేష్ జైన్ అరెస్టయి విడుదలైనట్టు కూడా చెబుతున్నారు.
- తమిళనాడుతోపాటు కొన్ని దక్షిణాది రాష్ట్రాల్లోనూ ఈ సంస్థ కార్యకలాపాలను నిర్వహించేదని తెలిసింది. ఏడాది కాలంగా దుణాలను మూసేశారు. వర్కింగ్ కాపిటల్ రుణాలు, టర్మ్‌లోన్స్‌తోపాటు మెటల్ గోల్డ్ లోన్ (ఎంజిఎల్) రూపంలో బ్యాంకులను ఎడాపెడా కనిష్క్ నొక్కేసింది. తొలుత బంగారు ఆభరణాలను తయారు చేసి "క్రిజ్" బ్రాండ్‌తో డిస్ట్రిబ్యూటర్ల ద్వారా విక్రయించిన కనిష్క్ ఆ తర్వాత బిజినెస్ మోడల్‌ను మార్చి 2015 నుంచి నేరుగా ఇతర బడా జువెలర్స్‌కు విక్రయిస్తూ బి2బిలోకి అడుగుపెట్టింది.
- కనిష్క్‌కు రుణం ఇచ్చిన 14 బ్యాంకుల కన్సార్టియంలో స్టేట్ బ్యాంకుదే సింహభాగం. కనిష్క్‌కు స్టేట్ బ్యాంకు ఇచ్చిన రుణం దాదాపు రూ.215 కోట్లు. యూనియన్ బ్యాంకు, సిండికేట్ బ్యాంకు రూ.50 కోట్ల చొప్పున, బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఐడిబిఐ రూ.45 కోట్ల చొప్పున. యూకో బ్యాంకు రూ.40 కోట్లు, తమిళనాడు మర్కెంటైల్ బ్యాంకు రూ.37 కోట్లు, ఆంధ్రా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా రూ.30 కోట్లు చొప్పున, హెచ్‌డిఎఫ్‌సి, ఐసిఐసిఐ చెరో రూ25 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కార్పొరేషన్ బ్యాంకులు రూ.20 కోట్ల చొప్పున రుణం ఇచ్చాయి.
- 2007 నుంచి కనిష్క్‌కు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రుణం ఇస్తోంది. ఏటికేడూ తన రుణ పరిమితిని, వర్కింగ్ కేపిటల్ లోన్‌నూ పెంచుతూ వచ్చింది. తానే చొరవతీసుకొని కన్సార్షియం నుంచి రుణాలను ఏర్పాటు చేసింది. 2008లో ఐసిఐసిఐ బ్యాంకు పద్దుల్లో ఉన్న వర్కింగ్ క్యాపిటల్ లోన్ 50 కోట్లను, టర్మ్ లోన్ 10 కోట్లనూ కూడా తానే బదిలీచేసుకుంది. 2011లో పంజాబ్ నేషనల్ బ్యాంకుతో కలిసి బహుళ బ్యాంకుల ఒప్పందంగా మార్చి కనిష్క్‌కు రుణాలిస్తూ పోయింది.
- ఎస్‌బిఐ నివేదిక ప్రకారం గతేడాది మార్చిలోనే మొదటిసారి కనిష్క్ డిఫాల్ట్ అయింది. కన్సార్షియంలోని 8 బ్యాంకులకు నిరుడు ఏప్రిల్ నుంచి రుణ వాయిదాలు చెల్లించడం ఆపేసింది. వర్కింగ్ క్యాపిటల్ రుణాలకు సంబంధించి స్టాక్ ఆడిట్ చేసేందుకు గతేడాది మే 25న బ్యాంకు ఆడిటర్లు కనిష్క్ కార్పొరేట్ ఆఫీస్‌కు వెళ్లగా తాళం వేసి ఉంది. ఫ్యాక్టరీ, షోరూమ్‌ల్లోనూ అదే పరిస్థితి ఉండటంతో మోసం జరిగినట్టుగా అనుమానించారు. దాదాపు అప్పటి నుంచే బ్యాంకర్లు కూడా జైన్ దంపతులను కాంటాక్ట్ చేసేందుకు విఫల ప్రయత్నాలు చేస్తున్నారు.
- కనిష్క్ గోల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి ఆ డబ్బు రాబట్టడానికి సిబిఐ సహాయాన్ని ఎస్‌బిఐ ఈ ఏడాది జనవరిలోనే కోరింది. "కనిష్క్ సంస్థ రికార్డులను తారుమారు చేసింది. దొంగలెక్కలు వేసింది. రాత్రికి రాత్రే బిచాణా ఎత్తేసింది" అని జనవరి 25న సిబిఐకి ఇచ్చిన ఫిర్యాదులో స్టేట్ బ్యాంకు ఆరోపించింది. జనవరి నుంచి జైన్ దంపతులను కాంటాక్ట్ చేయడానికి సిబిఐ చేస్తున్న ప్రయత్నాలూ ఫలించలేదు. అయితే సిబిఐ వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు.

రికార్డుల తారుమారు నిజమే

లేఖలో జైన్ అంగీకారం

మోసం చేయడమే కాదు చేసిన విషయాన్ని భూపేష్ జైన్ అంగీకరించారు కూడా. బ్యాంకర్లు గతేడాది స్టాక్ ఆడిటింగ్ కోసం కనిష్క్ కార్పొరేట్ కార్యాలయానికి వెళ్లి భంగపడిన రోజే ఆయన ఎస్‌బిఐకి ఒక లేఖ రాశారు. పద్దు పుస్తకాలు, రికార్డులను తారుమారు చేసినట్టుగా అంగీకరించారు. రుణ సంస్థలకు పూచీగా ఉంచిన స్టాక్‌ను కూడా లేపేసినట్టు తెలిపారు. కనిష్క్ సంస్థ పూర్తిగా నష్టాల్లో పడిందని, దాంతో నిరుడు మే నెలలోనే తమ వ్యాపారాల్ని ఆపేసి దుకాణం బంద్ చేసిందని మద్రాస్ జ్యూయలర్స్ అండ్ డైమండ్ మర్చంట్స్ అసోసియేషన్ తెలిపింది. కనిష్క్ సంస్థ మోసం తమకు తెలుసనని అయితే అందరి కంటే ఎక్కువగా అప్పిచ్చిన స్టేట్ బ్యాంకు దీనిని ఫాలో అప్ చేస్తోందని, తాము నష్టపోయినది కాస్త తక్కువ (రూ.20 కోట్లు) మాత్రమేనని కార్పొరేషన్ బ్యాంకు ఎజిఎం ఆర్ సౌందర్‌రాజన్ తెలిపారు.



ట్రయంఫ్ నుంచి సరికొత్త
టైగర్ 800 బైకులు

బ్రిటన్‌కు చెందిన సూపర్ బైక్‌ల తయారీ కంపెనీ ట్రయంఫ్ మోటార్‌సైకిల్స్.. భారత మార్కెట్లోకి సరికొత్త టైగర్ 800 ఎక్స్‌సిఎక్స్, ఎక్స్‌ఆర్ శ్రేణి బైక్‌లను విడుదల చేసింది. వీటి ధర 11.76 లక్షల రూపాయల నుంచి 13.76 లక్షల రూపాయల మధ్య ఉంది. ఈ బైక్‌లకు సంబంధించిన చాసిస్, ఇంజన్‌లో 200కు పైగా మార్పులు చేర్పులు చేసినట్టు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ విమల్ సంబ్లి తెలిపారు. ఈ బైకుల్లోని ఆధునిక ఫీచర్ల ద్వారా రైడర్లకు మరింత మెరుగైన అనుభూతి లభిస్తుందని ఆయన చెప్పారు.

ఏప్రిల్ 2 నుంచి హెచ్1బి వీసా దరఖాస్తులు

ప్రీమియం ప్రాసెసింగ్ తాత్కాలికంగా రద్దు

వాషింగ్టన్ : దేశీ టెకీలు అత్యధికంగా మోజుపడే, దక్కించుకోవడానికి వెంపర్లాడే హెచ్1బి వీసా దరఖాస్తులను ఏప్రిల్ 2 నుంచి స్వీకరించనున్నట్టు అమెరికా ప్రకటించింది. ఈ విషయాన్ని యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వెల్లడించింది. అయితే వార్షిక గరిష్ఠ పరిమితికి లోబడి జారీ చేసే హెచ్1బి వీసాల ప్రీమియం ప్రాసెసింగ్‌ను మాత్రం తాత్కాలికంగా రద్దు చేసినట్టు ఇమిగ్రేషన్ సర్వీసెస్ సంస్థ తెలిపింది. అమెరికా కంపెనీలు విదేశీ నిపుణులను తమ దేశానికి రప్పించుకొని ఉద్యోగాల్లో నియమించుకోవడానికి హెచ్1బి వీసా వెసులుబాటు కల్పిస్తుంది. ఇది నాన్ ఇమిగ్రెంట్ వీసా. భారత్, చైనా వంటి దేశాల నుంచి ఏటా కొన్ని వేల మంది హెచ్1బి వీసాలపై అమెరికా వెళ్తుంటారు. టెకీల డాలర్ డ్రీమ్స్‌కు ఇదే ఆయువు పట్టు. ప్రీమియం ప్రాసెసింగ్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేయడం వల్ల మొత్తంగా హెచ్1బి వీసాల ప్రాసెసింగ్ సమయం తగ్గుతుందని అమెరికా ప్రభుత్వవర్గాలు చెబుతున్నాయి. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను కూడా ప్రాసెస్ చేసేందుకు అవకాశం లభిస్తుందని అంటున్నాయి. ప్రీమియం ప్రాసెసింగ్ రద్దు భారత ఐటి పరిశ్రమకు పెద్ద దెబ్బ. సాధారణంగా హెచ్1బి వీసాల ప్రాసెసింగ్‌కు కనీసం మూడు నుంచి ఆరునెలలు పడుతుంది. ప్రీమియం ప్రాసెసింగ్‌లో అదనంగా 1,225 డాలర్ల సుంకం తీసుకొని 15 రోజుల్లోనే ప్రాసెస్ చేస్తారు.

చమురు డిమాండ్‌లో ఏటా 5 శాతం వృద్ధి

వినియోగంలో దిగుమతుల వాటా 70 శాతం.. 2022నాటికి 10 శాతం తగ్గింపు లక్ష్యం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): దేశీయంగా పెట్రో ఉత్పత్తుల వినియోగం వార్షికంగా 4.5-5 శాతం చొప్పున పెరుగుతోందని, రానున్న కాలంలోనూ ఇదే పరిస్థితి కొనసాగనుందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ హైడ్రోకార్బన్స్ (డిజిహెచ్) డైరెక్టర్ జనరల్ అతను చక్రవర్తి తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని దేశంలో ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. దేశీయ ఇంధన అవసరాల్లో 70 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయన్నారు. ప్రస్తుతం 3.7 కోట్ల టన్ను ముడిచమురు ఉత్పత్తి అవుతుంటే.. డిమాండ్ మాత్రం 10-12 కోట్ల టన్నులుందని చెప్పారు. గ్యాస్ ఉత్పత్తి రోజుకు 8 మిలియన్ మెట్రిక్ ఘనపుటడుగులు (ఎంఎంసిడి) ఉండగా.. డిమాండ్ మాత్రం 14 ఎంఎంసిడిలుగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా చమురు డిమాండ్ వృద్ధి 1.5-2 శాతం ఉంటే.. భారత్‌లో మాత్రం 5 శాతం వరకు ఉందన్నారు. 2022నాటికి చమురు దిగుమతులను 10 శాతం తగ్గించే లక్ష్యంతో పని చేస్తున్నట్టు తెలిపారు.

ఓపెన్ ఎకరేజ్ లైసెన్సింగ్ పాలసీ కింద 55 క్షేత్రాలకు బిడ్డింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్‌లో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అతను చక్రవర్తి విలేకరులతో మాట్లాడారు. దేశంలోని 11 రాష్ట్రాల్లో ఉన్న 55 ఆయిల్, గ్యాస్ క్షేత్రాల కేటాయింపులకు సంబంధించిన బిడ్డింగ్‌కు దేశ, విదేశీ ఇన్వెస్టర్ల నుంచి మంచి స్పందన లభిస్తోందని అతను చక్రవర్తి తెలిపారు. ఈ క్షేత్రాలకు సంబంధించిన బిడ్డింగ్ ప్రక్రియ ఏప్రిల్3తో ముగియనుందని, అయితే మరో పక్షం రోజులు గడువు పొడిగించే అవకాశం ఉందన్నారు. 55 క్షేత్రాలు దాదాపు 60 వేల చదరపు కిలో మీటర్లు విస్తరించి ఉన్నాయని చెప్పారు. వీటిలో ఐదు కృష్ణా గోదావరి బేసిన్‌లో ఉన్నాయని చెప్పారు. ఓపెన్ ఎకరేజ్ లైసెన్సింగ్ పాలసీ (ఒఎఎల్‌పి) కింద వీటి బిడ్డింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

కేజీ బేసిన్‌లో 1,400 కోట్ల డాలర్ల పెట్టుబడులు!

కృష్ణా గోదావరి (కేజీ) బేసిన్ చమురు, గ్యాస్ ఉత్పత్తి కంపెనీలు 2021-23నాటికి 1,400 కోట్ల డాలర్ల పెట్టుబడులు పెట్టే అవకాశం ఉందని అతను చక్రవర్తి తెలిపారు. కేజీ బేసిన్‌లో ఒఎన్‌జిసి ఫీల్డ్ డెవలప్‌మెంట్ ప్రణాళికా ప్రకారం.. రోజుకు 15-18 మిలియన్ మెట్రిక్ స్టాండర్డ్ క్యూబిక్ మీటర్ల (ఎంఎంఎస్‌సిఎండి) గ్యాస్‌ను ఉత్పత్తి చేసే అవకాశం ఉందని, రిలయన్స్ ఇండస్ట్రీస్ 25-30 ఎంఎంఎస్‌సిఎండి గ్యాస్‌ను ఉత్పత్తి చేయవచ్చని చెప్పారు.

కేజీ బేసిన్‌లో ఈ రెండు సంస్థలు 40-43 మిలియన్ టన్నుల ఆయిల్ చమురును ఉత్పత్తి చేయాలన్న ప్రణాళికతో ఉన్నాయన్నారు. కేజీ బేసిన్‌లో గ్యాస్ ఉత్పత్తి 65 ఎంఎంఎస్‌సిఎండిలకు చేరిందని అయితే అధిక ఒత్తిడి, కార్బన్ డై ఆక్సైడ్, ఉష్ణోగ్రత వల్ల ఉత్పత్తిపై ప్రభావం పడిందన్నారు. కేజీ బేసిన్‌లో అపార చమురు, సహజవాయువు నిల్వలున్నాయని, ఇక్కడ పెట్టుబడులకు ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు.

వడ్డీ రేట్లు తగ్గుతాయా..?

ఏప్రిల్ 4, 5 తేదీల్లో ఎంపిసి సమావేశం

ముంబై : దేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం అదుపులోకి వచ్చిన నేపథ్యంలో ఈసారి ఆర్‌బిఐ కీలక పాలసీ రేటును తగ్గించే ఆస్కారం ఉన్నదని ఊహాగానాలు సాగుతున్నాయి. ఆర్‌బిఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ సారథ్యంలోని మానిటరీ పాలసీ కమిటీ వడ్డీరేట్లపై నిర్ణయం తీసుకునేందుకు వచ్చే నెల 4,5 తేదీల్లో ముంబైలో సమావేశం కానుంది. కొత్త ఆర్థిక సంవత్సరానికి ఎంపిసి ప్రకటించనున్న తొలి ద్వైమాసిక ద్రవ్యవిధానం అది. పాలసీ రేట్ల నిర్ణయం విషయంలో ఆర్‌బిఐ వినియోగదారుల ధరల సూచినే ప్రామాణికంగా తీసుకుంటుంది. కాగా ఫిబ్రవరిలో ఆహార పదార్థాల ధరలు అదుపులోకి రావడంతో ద్రవ్యోల్బణం 4.44 శాతానికి దిగి వచ్చింది. పారిశ్రామికోత్పత్తికి ఊతం ఇవ్వడానికి ఆర్‌బిఐ పాలసీ రేట్లను తగ్గించాలని పారిశ్రామిక, వాణిజ్య మండలులు చాలా కాలం నుంచి గగ్గోలు పెడుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం వత్తిడులున్నాయన్న సాకుతో గత కొన్ని ద్వైమాసిక పాలసీల్లోను ఆర్‌బిఐ వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయకుండా తటస్థ విధానం అనుసరించింది. కాగా 2018-19 ఆర్థిక సంవత్సరానికి ఎంపిసి సమావేశాల షెడ్యూల్‌ను ఆర్‌బిఐ ఖరారు చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం తొలి ద్వైమాసిక సమీక్ష ఏప్రిల్ 4,5 తేదీల్లో జరుగనుండగా చివరి ద్వైమాసిక సమీక్ష వచ్చే ఏడాది ఫిబ్రవరి 5,6 తేదీల్లో జరుగనుంది.

వివిఎన్‌ఆర్ ఇన్‌ఫ్రా కేసులో ఐఎఫ్‌సిఐ అధికారిపై సిబిఐ చార్జ్‌షీట్

న్యూఢిల్లీ : విఎన్‌ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ నుంచి 5.7 కోట్ల రూపాయల లంచం తీసుకున్న కేసులో ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఐఎఫ్‌సిఐ) మాజీ డిప్యూటీ జనరల్ మేనేజర్ విసి రామ్ మోహన్‌పై కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) చార్జ్‌షీట్ దాఖలు చేసింది. విఎన్‌ఆర్ సంస్థకు 190 కోట్ల రూపాయల రుణాన్ని క్లియరింగ్ చేయటంలో మోహన్ కీలక పాత్ర పోషించారని సిబిఐ చార్జ్‌షీట్‌లో పేర్కొంది. మోహన్‌తో పాటు విఎన్‌ఆర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్, రాజకీయ నాయకుడు అయిన వి నారాయణ రెడ్డి, సంస్థ సీనియర్ ఉద్యోగి జి ప్రవీణ్ కుమార్‌పై కూడా సిబిఐ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఐఎఫ్‌సిఐ జారీ చేసిన రుణాన్ని క్లియర్ చేసేందుకు గాను మోహన్ మూడు శాతాన్ని (రూ.5.7 కోట్లు) లంచం రూపంలో అందుకున్నాడని బెంగళూరు స్పెషల్ కోర్టులో దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో సిబిఐ పేర్కొంది. వ్యాపార అవసరాల నిమిత్తం తీసుకున్న రుణాన్ని నారాయణ రెడ్డి తన సొంత ఖాతాలోకి బదలాయించుకోవటమే కాకుండా అక్రమంగా ఇతర వ్యాపారాలకు సంబంధించిన బకాయిలను చెల్లించేందుకు వినియోగించారని సిబిఐ తెలిపింది. మరోవైపు విఎన్‌ఆర్ ఇన్‌ఫ్రా.. తీసుకున్న రుణాలను చెల్లించకపోవటంతో ఐఎఫ్‌సిఐ 205 కోట్ల రూపాయలు (వడ్డీతో కలుపుకుని) నష్టపోయిందని సిబిఐ అధికారి ఒకరు తెలిపారు. అంతేకాకుండా విఎన్‌ఆర్ ఇన్‌ఫ్రా రుణాన్ని పొందేందుకు తనఖా పెట్టిన ఆస్తుల విలువను ఎక్కువ చేసి చూపించటం, తప్పుడు వాల్యుయేషన్, ఫైనాన్షియల్ నివేదికలను సమర్పించిందని తెలిపారు.

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
33136.18	10155.25	30450	38000	65.21	68.13
▲ 139.42	▲ 30.90	▲ 50	▼ 20	▼	▲

బంగారం: ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)

ఎయిరిండియా బరిలో
ఇండిగో, ఖతార్ కన్సార్షియం



న్యూఢిల్లీ: చౌక ధరల విమానయాన సంస్థ ఇండిగో, ఖతార్ ఎయిర్‌వేస్ కలిసి ఏర్పాటు చేయనున్న కన్సార్షియం.. ఎయిరిండియా కొనుగోలుకు బిడ్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఎయిరిండియా కొనుగోలుకు బిడ్డింగ్ దాఖలు చేయాలంటే బిడ్డర్ నికర విలువను వెయ్యి కోట్లుగా నిర్దేశించవచ్చునంటున్నారు. అందుకు అనుగుణంగా ఈ రెండు విమానయాన సంస్థలు చేతులు కలిపి ఒక ప్రైవేటు ఈక్విటీ భాగస్వామి లేదా వెల్త్‌ఫండ్ భాగస్వామ్యంలో కన్సార్షియం ఏర్పాటు చేయవచ్చని తెలుస్తోంది. ఎయిరిండియా వాటాల విక్రయం ప్రక్రియను ప్రభుత్వం ఇంకా ఖరారు చేయవలసి ఉండగా ఇండిగో, ఒక విదేశీ ఎయిర్‌లైన్స్ సంస్థ నుంచి అధికారికంగా ఆసక్తి వ్యక్తీకరణ (ఇఒఐ) దాఖలయ్యే దని పౌర విమానయాన శాఖ వర్గాలు తెలిపాయి. ఎయిరిండియాలో ప్రభుత్వం 24 శాతం వాటాను తన వద్దనే ఉంచుకోవచ్చని కూడా అంటున్నారు. ఇటీవల ఇండిగో ఎయిరిండియా విక్రయానికి సంబంధించిన విధివిధానాలతో ప్రభుత్వం త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేసే అవకాశం ఉంది. జెట్ ఎయిర్‌వేస్, ఎయిర్ ఫ్రాన్స్‌కెఎల్ఎం, డెల్టా ఎయిర్‌లైన్స్ కన్సార్షియం ఎయిరిండియా కొనుగోలు పట్ల గట్టి ఆసక్తి కలిగి ఉన్నదని చెబుతున్నారు. త్వరలోనే ఈ కన్సార్షియం కూడా బిడ్ దాఖలు చేయవచ్చు. అదే నిజమైతే ఎయిరిండియా కొనుగోలు కోసం జెట్ ఎయిర్‌వేస్, ఇండిగో సారథ్యం వహిస్తున్న రెండు కన్సార్షియాల మధ్య గట్టి పోటీ ఉంటుందన్నది పరిశీలకుల అభిప్రాయం. ఎయిర్‌ఫ్రాన్స్ కెఎల్ఎంతో నరేశ్ గోయెల్ సారథ్యంలోని జెట్ ఎయిర్‌వేస్ సహకార భాగస్వామ్యాన్ని విస్తరించుకోవడంతో నాలుగు నెలల వ్యవధిలోనే ఈ తాజా పరిణామం చోటు చేసుకుంది. ఎయిరిండియా భారీ రుణాల ఊబిలో కూరుకుపోయిన మాట వాస్తవమే అయినప్పటికీ ఆ సంస్థను దక్కించుకున్న వారికి ప్రపంచంలో త్వరితగతిన విస్తరిస్తున్న భారత మార్కెట్‌లో బలంగా అడుగుపెట్టే అవకాశం ఏర్పడుతుంది. కొనుగోలుదారుకు ద్వైపాక్షిక హక్కులు కూడా అందుబాటులోకి వస్తాయి.

ప్రభుత్వ ప్రణాళిక ఇదీ...

ఎయిరిండియాను నాలుగు వేర్వేరు విభాగాలుగా విడదీసి ఒక్కో విభాగాన్ని వేర్వేరుగా విక్రయించాలన్నది ప్రభుత్వ ప్రణాళిక. ఎయిరిండియాకు చెందిన చౌక ధరల విమానయాన విభాగం ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్, దాని అనుబంధ సంస్థ ఎఐఎస్ఎటిఎస్ ఒక విభాగంగా ఆఫర్ చేయవచ్చు. ఇందులో ఎఐఎస్ఎటిఎస్ ఎయిరిండియా, సింగపూర్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ సర్వీసెస్ (ఎస్ఎటిఎస్) మధ్య సమాన వాటాలు గల జాయింట్ వెంచర్‌గా ఉంది. కాగా ఎయిరిండియా ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ సర్వీసెస్ లిమిటెడ్, ఎయిరిండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ వేర్వేరు సంస్థలుగా విక్రయించే అవకాశం ఉంది. ఎయిరిండియా, అనుబంధ సంస్థల కొనుగోలుకు ఆసక్తి గల పలు వర్గాలతో తాము చర్చలు జరుపుతున్నామని పౌర విమానయాన శాఖ మంత్రి జయంత్ సిన్హా గత నెలలోనే ప్రకటించారు. ఈ వ్యూహాత్మక విక్రయాన్ని మరింత వేగవంతం చేసే దిశలో భాగంగా జాతీయ విమానయాన సంస్థలో విదేశీ సంస్థల పెట్టుబడికి ఎఫ్‌డిఐ పరిమితిని కేంద్ర కేబినెట్ ఈ ఏడాది జనవరిలో 49 శాతానికి పెంచింది.

ఎయిరిండియా గ్రౌండ్ హ్యాండ్లింగ్ విభాగం ఎఐఎటిఎస్ఎల్ కొనుగోలు పట్ల గత ఏడాదిలోనే బర్డ్ గ్రూప్ ఆసక్తి వ్యక్తం చేసింది.

మళ్లీ 33 వేల ఎగువకు సెన్సెక్స్

139 పాయింట్లు పెరుగుదల

ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు లాభాలను నమోదు చేసుకున్నాయి. యుఎస్ ఫెడరల్ రిజర్వు విధాన సమావేశం నేపథ్యంలో మార్కెట్లు ముందు జాగ్రత్త వహించాయి. బుధవారం ట్రేడింగ్‌లో సెన్సెక్స్ 33000 పాయింట్ల మార్క్‌ను అధిగమించింది. విదేశీ ఫండ్స్ పెట్టుబడుల ప్రవాహం, సెక్యులర్ల షార్ట్ పొజిషన్ల సడలింపుతో సెన్సెక్స్ చివరకు సెన్సెక్స్ 139 పాయింట్ల లాభంతో 33136.18 పాయింట్ల వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 30 పాయింట్ల లాభంతో 10155.25 పాయింట్ల వద్ద క్లోజైంది. టెలికాం షేర్లు పాజిటివ్‌గా అమ్ముడయ్యాయి. సెన్సెక్స్ షేర్లలో భారతి ఎయిర్‌టెల్ ఎక్కువగా లాభపడింది. బుధవారంనాటి ట్రేడింగ్ లో సెన్సెక్స్ ఇంట్రాడేలో ఒక దశలో 33354.93 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకింది. కానీ చివరకు 139.42 పాయింట్ల లాభంతో ముగిసింది. నిఫ్టీ ఇంట్రాడేలో 10227.30 పాయింట్ల గరిష్ఠ స్థాయికి చేరినప్పటికీ లాభాల స్వీకరణతో 10155.25 పాయింట్ల వద్ద ముగిసింది. మంగళవారంనాటి గణాంకాల ప్రకారం.. ఫారిన్ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పిఐ) రూ.344.16 కోట్ల విలువైన షేర్లను, దేశీయ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు (డిఐఐ) రూ.731.17 కోట్ల షేర్లను కొనుగోలు చేశారు. "యుఎస్ ఫెడ్ వడ్డీ రేట్ల పెంపునకు సంబంధించిన సంకేతాల కోసం ఇన్వెస్టర్లు వేచిచూశారు. ఒకవేళ కఠిన చర్యలు తీసుకుంటే మార్కెట్లో హెచ్చుతగ్గులకు అవకాశం ఉంది. అంచనాలకు అనుగుణంగా యుఎస్ ఫెడ్ నిర్ణయాలు ఉంటే.. స్వల్పకాలంలో రిలీఫ్ ర్యాలీకి అవకాశం ఉంటుంది" అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

● ముడి చక్కెర ఎగుమతులపై ఎగుమతి సుంకాన్ని 20 శాతం మేర ప్రభుత్వం తగ్గించిన నేపథ్యంలో చక్కెర కంపెనీల షేర్లకు ఇన్వెస్టర్ల నుంచి కొనుగోలు మద్దతు లభించింది. బల్రాంపూర్ చిని 8.90 శాతం, ధామ్‌పూర్ షుగర్ 0.90 శాతం, కెసిపి షుగర్ 5.28 శాతం, గాయత్రి షుగర్ 2.54 శాతం మేర పెరిగాయి.

● బ్యాంకింగ్ షేర్లలో వాల్యూ బయ్యింగ్‌కు అవకాశం కలిగింది. దీంతో హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, కోటక్ బ్యాంక్ షేర్లు 1.24 శాతం వరకు పెరిగాయి.

● సెన్సెక్స్ సూచీలో భారతి ఎయిర్‌టెల్ 4.39 శాతం, ఎన్‌టిపిసి 2.11 శాతం పెరిగాయి.

సంధార్ టెక్నాలజీస్ ఐపిఒకు మంచి స్పందన

ఆటో విడిభాగాల తయారీ సంస్థ సంధార్ టెక్నాలజీస్ తొలి పబ్లిక్ ఇష్యూ (ఐపిఒ) చివరిరోజైన బుధవారంనాటికి 3.31 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇష్యూలో భాగంగా 1,55,74,311 షేర్లను ఆఫర్ చేయగా 5,15,34,900 షేర్లకు బిడ్స్ వచ్చాయి. ఈ ఇష్యూ ద్వారా 512 కోట్ల రూపాయలు సమీకరించాలని కంపెనీ యోచిస్తోంది.

రూ.5,000 కోట్లు సమీకరించనున్న మాక్స్‌ఫిన్

అనుబంధ సంస్థ మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ వృద్ధి కోసం మాక్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ 5,000 కోట్ల రూపాయలు సమీకరించడానికి కంపెనీ బోర్డు ఆమోదం తెలిపింది.

ఆర్‌కామ్ ఆస్తుల విక్రయానికి
వాటాదారుల ఆమోదం

న్యూఢిల్లీ: రుణాల ఊబిలో కూరుకుపోయిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్)కు చెందిన కొన్ని ఆస్తులను రిలయన్స్ జియో ఇన్ఫోకామ్‌కు విక్రయించడానికి, కంపెనీ చేతిలోని రియల్ ఎస్టేట్ ఆస్తులను విక్రయించి సొమ్ము చేసుకోవడానికి బాండ్ హోల్డర్లు అత్యధిక మెజారిటీతో ఆమోదం తెలిపినట్టు ఆర్‌కామ్ తెలిపింది. మంగళవారం ఆర్‌బిఐ బాండ్‌హోల్డర్లు లండన్‌లో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వారు ఆస్తుల విక్రయానికి ఆమోదం తెలిపారు. ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ జియో గత డిసెంబరులో ముకేశ్ సోదరుడు అనిల్ అంబానీ సారథ్యంలోని ఆర్‌కామ్‌కు చెందిన స్పెక్ట్రమ్, మొబైల్ టవర్లు, ఆప్టిక్ ఫైబర్ నెట్‌వర్క్‌ను కొనుగోలు చేసేందుకు మెగా డీల్ కుదిరినట్టు ప్రకటించింది. ఈ డీల్‌లో ఆర్‌కామ్ అప్పుల భారం తగ్గనుంది.

ఎస్సార్ స్టీల్ బిడ్‌పై
మిట్టల్‌కు చుక్కెదురు

ముంబై: ఎస్సార్ స్టీల్ కొనుగోలుకు న్యూ మెటల్, ఆర్సెలార్ మిట్టల్ దాఖలు చేసిన బిడ్లను ఎస్‌బిఐ సారథ్యంలోని బ్యాంకర్ల కన్సార్షియం తిరస్కరించింది. కంపెనీతో సంబంధం ఉన్న వర్గాలు బిడ్డింగ్‌లో పాల్గొనరాదన్న ఇన్‌సాల్వెన్సీ, దివాలా కోడ్ 29ఎ సెక్షన్ కింద బిడ్డింగ్ చేయడానికి ఆ సంస్థలకు అర్హత లేదని కన్సార్షియం ప్రకటించింది. బుధవారం ఎస్సార్ స్టీల్‌కు రుణాలిచ్చిన సంస్థల సమావేశం ఈ నిర్ణయం తీసుకుంది. ఉత్తమ్ గాల్వాతో ఆర్సెలార్ మిట్టల్‌కు జాయింట్ వెంచర్ ఉండగా.. ఆ బిడ్డింగ్ కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కంపెనీ ప్రమోటర్లలో రేవంత్ రుయా ఎస్సార్ గ్రూప్ ప్రమోటర్లలో ఒకరైన రవి రూయా కుమారుడు కావడం వల్ల న్యూ మెటల్‌కు అర్హత లేదని తేల్చి చెప్పింది. ఎస్సార్ స్టీల్ దేశంలోని 30 బ్యాంకులకు 45 వేల కోట్ల రూపాయల మేరకు బకాయిలు పడిన కేసులో రెండో రౌండ్ బిడ్డింగ్‌కు ఏప్రిల్ రెండో తేదీ తుది గడువుగా బ్యాంకర్ల సంఘం ప్రకటించింది. అయితే న్యూ మెటల్, ఆర్సెలార్ మిట్టల్ రెండూ ప్రమోటర్లతో తమ బంధాన్ని తెగతెంపులు చేసుకుంటే అప్పుడు మరోసారి బిడ్ చేసుకునే అవకాశం కల్పించనున్నట్టు బ్యాంకర్ల కమిటీ తెలిపింది.

బేయర్-మోన్‌శాంటో డీల్‌కు
ఇయు గ్రీన్ సిగ్నల్

బ్రసెల్స్: బేయర్-మోన్‌శాంటో డీల్‌కు యూరోపియన్ యూనియన్ పచ్చజెండా ఊపింది. జర్మనీకి చెందిన బేయర్ కెమికల్‌ను 660 కోట్ల డాలర్లకు కొనుగోలు చేసేందుకు అమెరికా కంపెనీ మోన్‌శాంటో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి తెలిసిందే. పోటీకి సంబంధించి అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత 740 కోట్ల డాలర్లకు బేయర్‌ను మోన్‌శాంటో కొనుగోలు చేసేందుకు ఆమోదం తెలిపినట్లు ఇయు యాంటీ ట్రస్ట్ చీఫ్ కమిషనర్ మార్గరెట్ వెస్టాగెర్ తెలిపారు. బేయర్ కొనుగోలుకు సంబంధించి మోన్‌శాంటో కుదుర్చుకున్న డీల్‌ను గత ఏడాది ఆగస్టులో బ్రసెల్స్‌లోని ఇయు యాంటీ ట్రస్ట్ ఆఫీస్ లోతుగా విచారణ చేపట్టింది. బేయర్ కొనుగోలుతో మోన్‌శాంటో ప్రపంచంలోనే అతిపెద్ద సమీకృత పెస్టిసైడ్స్, సీడ్స్ కంపెనీగా అవతరించనుండటంతో పలువురు అభ్యంతరాలు లేవనెత్తారు. దీంతో 28 దేశాలకు సారథ్యం వహిస్తున్న యూరోపియన్ యూనియన్.. యాంటీ ట్రస్ట్ ఆఫీస్ యూరోపియన్ కమిషన్ దీనిపై విచారణ చేపట్టింది. ఈ డీల్‌తో విత్తన మార్కెట్లో మోన్‌శాంటో గుత్తాధిపత్యం వహించవచ్చన్న ఆందోళనలపై ఈ కమిషన్ ప్రధానంగా దృష్టిసారించింది. చివరకు డీల్‌కు సంబంధించి కొన్ని మార్పులతో యూరోపియన్ కమిషన్ ఆమోదం తెలిపింది. కాగా బేయర్- మోన్‌శాంటో డీల్‌కు చైనా ఆమోదం తెలపగా యుఎస్ నియంత్రణా సంస్థలు ఇంకా అనుమతి ఇవ్వాల్సి ఉంది. మరోవైపు బేయర్‌కు చెందిన వెజిటబుల్ సీడ్ వ్యాపారాన్ని జర్మనీకి చెందిన బిఎఎస్ఎఫ్ ఈ నెలారంభంలోనే కొనుగోలు చేసేందుకు రెడీ అయ్యింది. అయితే చివరి నిమిషంలో కొన్ని రాయితీలను కోరటంతో డీల్ ఇంకా కొలిక్కి రాలేదు. కాగా యూరోపియన్ కమిషన్ డీల్‌కు అనుమతిస్తే ఈ ఏడాది ద్వితీయార్థంలో డీల్‌ను పూర్తి చేయాలని చూస్తున్నట్లు బేయర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెర్నర్ బౌమన్ తెలిపారు.

ప్రారంభమైన మిధాని పబ్లిక్ ఇష్యూ

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్ (మిధాని) పబ్లిక్ ఇష్యూ బుధవారం ప్రారంభమైంది. రక్షణ రంగానికి చెందిన ఈ సంస్థలో కేంద్ర ప్రభుత్వం 26 శాతం వాటాను విక్రయిస్తోంది. వాటాల విక్రయం ద్వారా ప్రభుత్వం రూ.438 కోట్లు సమీకరించనుంది. ఇటీవలికాలంలో పబ్లిక్ ఇష్యూకు వచ్చిన డిఫెన్స్ పిఎస్‌యుల్లో మిధానీ మూడోది. గత వారంరోజుల్లోనే బిడిఎల్, హెచ్ఎఎల్ కూడా ఇష్యూకు వచ్చిన విషయం తెలిసిందే. బిడిఎల్ ఇష్యూ అతికష్టమ్మీద గట్టెక్కింది. హెచ్ఎఎల్‌కు బొటాబొటి సబ్‌స్క్రిప్షన్ వచ్చింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ఇన్వెస్టర్లు, ఎనలిస్టులు మిధాని ఇష్యూకు మార్కెట్ స్పందన ఎలా ఉంటుందా అని చూస్తున్నారు. తొలి రోజు మాత్రం ఇష్యూ 26 శాతం సబ్‌స్క్రయిబ్ అయింది.

● మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్ వ్యూహాత్మకంగా కీలకమైన సంస్థ. ప్రత్యేక లోహాలు, సూపర్ అలాయిస్‌ను ఈ సంస్థ ఉత్పత్తి చేస్తున్నది.

● ఈ ఇష్యూ మార్చి21న ప్రారంభమై మార్చి23న ముగుస్తుంది. ఆఫర్ ధర 87-90 రూపాయలు. ఇన్వెస్టర్లు కనీసం 150 షేర్లకు దరఖాస్తు చేయాల్సి ఉంటుంది.

● రిటైల్ ఇన్వెస్టర్లకు ఆఫర్ ధరలో షేరుకు 3 రూపాయల చొప్పున డిస్కౌంట్ ఇస్తున్నారు.

మైనర్ రికవరీ

టెక్ వ్యూ

నిఫ్టీ 10200 పాయింట్ల పైన పాజిటివ్‌గా ప్రారంభమై ఇంట్రాడే బలహీనత ప్రదర్శించినా రోజంతా కన్సాలిడేట్ అయిన అనంతరం 30 పాయింట్ల లాభంతో డే కనిష్ఠ స్థాయిలో ముగిసింది. మద్దతు స్థాయి 10100 పైనే ముగిసింది. టెక్నికల్‌గా మార్కెట్ మైనర్ రికవరీలో ఉంది. ట్రెండ్‌లో సానుకూలత కోసం ప్రస్తుత స్థాయిలో మరింత బలాన్ని ప్రదర్శించాల్సి ఉంది. 200 డిఎంఎ వద్ద రికవరీ ఏర్పడినా 20 డిఎంఎకన్నా ఇంకా దిగువనే ఉంది.

గురువారం స్థాయిలివే...

నిరోధం : 10240 **మద్దతు :** 10100

● మైనర్ అప్‌ట్రెండ్‌కోసం ఇంట్రాడే మైనర్ నిరోధం 10240కన్నా పైన నిలదొక్కుకోవాలి. ప్రధాన నిరోధం 10300. ఆ పైన బలంగా క్లోజయినప్పుడే స్వల్పకాలిక అప్‌ట్రెండ్ మరింతగా కొనసాగుతుంది.

● ప్రధాన మద్దతు స్థాయి 10100 పాయింట్లకన్నా దిగజారితే స్వల్పకాలిక బలహీనతను ప్రదర్శిస్తుంది. మరో ప్రధాన మద్దతు స్థాయి 9950.

● బ్యాంక్ నిఫ్టీ 24500 వద్ద గట్టి నిరోధం ఎదుర్కొంటోంది.

■ వి.సుందర్ రాజా

ప్రథమార్ధం మెరుగు

ఆస్ట్రో వ్యూ

తిథి : చైత్ర శుద్ధ షష్ఠి **నక్షత్రం :** కృత్తిక

ఆర్ద్ర, స్వాతి, శతభిషం నక్షత్ర జాతకులు, మిథున, తుల రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి. తిథి, వారం కలయిక శుభదాయకం

నిఫ్టీ : 10155.25 (+30.90)

ట్రెండ్ మార్పు వేళలు : మధ్యాహ్నం 12.40 గంటలు

ధోరణి : గ్రహగతులను బట్టి మెరుగ్గా ప్రారంభమై మధ్యాహ్నం 1.15 గంటల వరకు అదే ధోరణిలో ఉండి ఆ తర్వాత చివరి వరకు నిలకడగా ట్రేడయ్యే ఆస్కారం ఉంది.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 9.30 గంటల సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి)కన్నా పైన ట్రేడవుతుంటే తగు స్టాప్‌లాస్‌తో లాంగ్ పొజిషన్లు తీసుకుని 1.15 గంటల సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

నిరోధం: 10195, 10230 **మద్దతు స్థాయిలు:** 10115, 10080

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.


■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి www.thefinanciala strologer.blogspot.in

బులియన్



బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,310	---	31,440	31,160	30,440
క్రితం ముగింపు	31,340	31,300	31,210	31,250	30,430
22 క్యారెట్లు	28,990	---	28,920	28,940	28,990
క్రితం ముగింపు	29,020	29,000	28,710	28,980	28,980
వెండి (కిలో)	39,000	---	39,400	39,100	41,100
క్రితం ముగింపు	39,200	39,500	38,800	39,200	41,200

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.90 నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	330.00	చిత్తూరు	363.00
వరంగల్	332.00	చెన్నై	370.00
విజయవాడ	317.00	నమక్కల్	360.00
గోదావరి	317.00	బెంగళూరు	365.00
విశాఖపట్నం	325.00	ముంబై	370.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	62.00	విజయవాడ	63.00
కరీంనగర్	63.00	గుంటూరు	63.00
వరంగల్	62.00	ఒంగోలు	65.00
మహబూబ్‌నగర్	62.00	చిత్తూరు	71.00
కర్నూలు	62.00	నెల్లూరు	71.00
విశాఖపట్నం	67.00	అనంతపురం	66.00
గోదావరి	63.00		

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	59.33	68.79
పౌండ్	83.14	96.41
యూరో	72.75	84.37
ఆస్ట్రేలియా డాలర్	45.62	52.78
బహ్రెయిన్ దినార్	160.67	184.12
కువైట్ దినార్	179.70	223.71
ఒమని రియాల్	157.34	180.00
సౌదీ రియాల్	15.77	18.69
సింగపూర్ డాలర్	45.00	53.32
యుఎఇ దిరమ్	16.15	18.87


బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు BSE

ACI INFOCOM 3.57(3.75)10
ADITYA SPIN. 8.7(8.6)1590
AGRO TECH FO 654.9(653.8)773
AISHWARYA TE 5.51(5.8)20896
ALPHAGEO (I) 743.7(747.05)3113
ALU FLUORIDE 105.5(106.4)10480
AMAR RAJA BA 790.95(783.05)15099
ANDHRA BANK 43.05(42.85)432124
ANDHRA CEMEN 10(9.9)36956
ANDHRA PETRO 56.8(54.15)138781
ANJANI PORTL 182.45(175.4)305
ASTRA MICRO 81.65(82)54853
AUROB.PHARMA 562.65(571.05)100287
AVANTEL LTD 539.95(517.65)7659
AVANTI FEEDS 2269.85(2290.8)10471
B.N.RATHI SE 39.5(39)24055
BALAJI AMINE 584.45(583.85)3890
BAMBINO AGRO 227.9(224.95)1035
BARTRONICSIN 11.11(11.16)17809
BHAGIRA.CHEM 286.4(284)244
BHAGYA INL 45.6(44.85)39849
BHARATFIN 1078.85(1063.5)31900
BNR UDYOG 25.75(28)1734
CAMBRIDGE 67.45(68.8)3034
CCHHL 12.15(12.78)63867
CCL PRODUCTS 287.95(287.8)3846
CELESTIAL 14.9(14.9)2761
CIL SECURITS 27.85(28.05)1250
COROM INTER 524.3(518.65)7632
CUBEX TUBING 21(22.1)1480
CYBERMATE 2.88(2.91)28125
CYIENT 651.8(642.75)27954
DANLAW TECH. 71.55(70.35)2397
DECAN CEMENT 532(524.65)75
DHAN ROTO SP 46.8(45)4546
DIAMONPOWER 10.23(10.8)62347
DIVI'S LAB. 1086.8(1092.2)24626
DIVYA.GRANIT 95.15(98.2)2755
DQ ENT 12.77(12.58)7665
DR.REDDY'S 2141.9(2157.4)25758
EMPEE SUGARS 2.89(2.85)4195
EVEREST ORG. 122.6(123.6)1057
FACOR ALLOYS 2.42(2.4)254415
FIRSTOBJ 15.2(15.15)3227
GATI LTD. 101.1(100.2)70534
GAYATRI BIO 6.32(6.65)3084
GAYATRI PROJ 189.3(186.8)12466
GENNEX LAB 3.82(3.9)279686
GMR INFRASTR 17.9(17.85)1396879
GODAVARI DRU 33.85(31.95)8811
GOLDST INFRA 183.05(189.85)41770
GOLDSTONE EN 13.15(13.84)24459
GRANULES (I) 107.3(108.45)59487
GVK POWERINF 14.7(14.05)1260062
HBL P SYS 47.75(47.95)75117
HERITGFOOD 725.75(719.55)2996
HIND.FLUROCA 9.16(9.61)750
I.C.S.A. IND 2.95(3.1)162075
IKF TECHNO .58(.59)47680
INCAP LTD. 87.15(83)870
IPAPPM 294.9(291.65)57374
IVRCL LTD 3.57(3.62)5621445
KAKATIYA CEM 250.5(257.2)3770
KALLAM SPG. 31.5(30.9)189929
KAVERI SEED 475.3(484)19248
KCP LTD 114.5(115.7)9200
KERNEX MICRO 41.5(40.15)6377
KNR CONST 296.35(290.1)71246
KREBS BIOCHM 167.45(170.1)1435
LANCO INFRA 1.17(1.23)275186
LOKESH MACH 55.55(54.15)27421
LOTUS CHOC 49.5(50.95)806
MADHUCON PRJ 22.25(23)62655
MOLD-TEK TEC 52.05(53.15)52257
MOSCHIP SEMI 34(35.25)71562
MSR INDIA 41.55(43.05)5602
N C L IND. 222.8(224.05)6466
NACLIND 41.65(40.1)16906
NATCO PHARM 781.4(778.25)6116
NCC 121.05(121)186636
NEHA INTER. 6.5(6.25)12718
NETTLINX LTD 71.75(72.8)6046
NEULAND LAB. 717.3(715.3)4075
NIHAR INFO 14.1(14.8)575
NILE LTD. 710.85(700.35)10082
NTL 3.6(3.63)3490
OIL COUNTRY 36.3(34.25)247929
PADMALAYA TE 3.27(3.18)4138
PALRED 71.4(70.05)3003
PANYAM CEMEN 41.65(41.95)27710
PENNAR STEEL 53.85(52.9)35838
PFL INFOTECH 8.13(7.76)1145
PHYTOCHEM I. 63.55(64.15)4576
PITTI LAMIN. 84.85(85)7494
POKARNA LTD 194.05(192)5135
PRAJAY ENGS. 12.16(12.21)12093
PREMIER EXPL 344.75(346.05)708
PRISM CEMENT 115.4(114.6)2511537
RAIN 387.95(383.45)238462
RAJ PACKAGIN 37.25(38.75)17750
REG.CERAMIC 5.05(4.83)3
RESTILE CER. 7.15(6.76)20974
SAGAR CEM. 896(896.15)473
SAMKRG PIST. 282.7(283.4)7583
SAMPRE NUTRI 48.6(51)820
SANGHI IND. 113.85(115.3)38028
SATVAH.ISPAT 19.65(19.9)8153
SMPL 1.1(1.15)39443
SMS PHARMACE 76.15(75.7)10226
SREE RAYALA 153.1(154.25)83
STEEL EXCH 26.15(25.65)35355
SUJANA INDUS .77(.74)634563
SURANATP 4.85(4.9)8434
SURYACHAKRA .89(.9)41247
SURYAMBA SP 68.2(72.5)1242
SURYAVA SPIN 6.58(6.92)119
SURYLAK.COTT 69.6(69.05)4551
SUVEN LIFE S 169.2(167.65)39733
TAJ GVK HOTL 160.4(155.6)2539
TANLA 33.2(33.35)68023
TRANSCORP IN 32(33)10611
TRANSGENE BI 2.1(2.2)9309
TRANSPORT CO 262.35(258.85)5124
USHER AGRO 4.53(4.76)19516
VICEROY HOTE 14.95(14.95)35823
VIJAY TEXTIL 42(42.7)2791
VIMTA LABS 191.95(195.6)2634
VIRAT CRANE 56.25(55.9)1375
VIRINCHI 104.4(105.6)20074
VISAKA IND. 674.75(671.6)5034
VISTA PHARMA 39.95(39.6)108346
VIVIMED LABS 76.6(75.8)158594
VST INDUS. 2926.3(2900.5)109
WATERBASE 271.4(282.3)225772
XLENERGY 2.23(2.23)6417
YBRANTDIGI 4.82(4.93)290605
ZEN TECH 118.85(120)32602
ZENOTECH 40.5(41.95)34001

ఎన్ఎస్ఇ-500 షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా NSE

AARTIDRUGS 527.4(528.55)5606
AARTIIND 1106(1112.3)40539
ABAN 161.25(157.7)961955
ABB 1297(1304.7)49317
ABFRL 141.6(139.65)253825
ABGSHIP 9(9)34584
ACC 1558.4(1554.8)216483
ADANIENT 162.2(160.95)7748642
ADANIPORTS 363.7(370)2296120
ADANIPOWER 25.65(25.8)7578090
ADANITRANS 198.8(194.5)1127234
AEGISCHEM 251.95(246.8)174850
AHLUCONT 386.1(387.4)25600
AIAENG 1401.6(1393.6)30721
AJANTPHARM 1377.05(1384.15)107899
AKZOINDIA 1763.3(1762.4)8604
ALBK 49.5(49.35)4653524
ALLCARGO 150.8(151)264501
ALOKTEXT 2.95(3)3385565
AMARAJABAT 791.15(784.3)429283
AMBUJACEM 229.85(230.4)2202091
AMTEKAUTO 23.6(23.7)484537
ANANTRAJ 50.85(50.95)689547
ANDHRABANK 43(42.55)7757194
APARINDS 748.15(748.35)4772
APLLTD 542.35(535.25)309618
APOLLOHOSP 1028.45(1042.8)261715
APOLLOTYRE 263.05(263.25)1030507
ARVIND 390.4(388.3)989528
ASHIANA 160.85(158.8)34602
ASHOKA 246.65(232.4)2302703
ASHOKLEY 147.5(146)14925709
ASIANPAINT 1103.55(1106.5)612237
ASTRAL 834(839.8)41742
ASTRAZEN 947.4(939.5)3463
ATUL 2631.45(2644.2)3307
AUROPHARMA 564.2(571.6)1924040
AVANTIFEED 2269.2(2295.05)81622
AXISBANK 526.3(521.1)5518826
BAJAJ-AUTO 2851.8(2873)231405
BAJAJCORP 455.15(459.85)66047
BAJAJELEC 550.7(553.35)443164
BAJAJFINSV 5131.5(5080.85)99953
BAJAJHIND 10(10.1)3704465
BAJAJHLDNG 2533.7(2543.75)9441
BALKRISIND 1084.05(1085.1)170266
BALLARPUR 13.35(13.15)1077817
BALMLAWRIE 219.1(219.8)63793
BALRAMCHIN 93.55(85.75)21549636
BANKBARODA 135.6(135.85)14924805
BANKINDIA 103.6(100.7)12944669
BASF 1985.4(1982.7)12644
BATAINDIA 706.8(693)526853
BBTC 1189.5(1202.85)169497
BEML 1100.15(1049.25)2552607
BERGEPAINT 242.95(245.2)625526
BFUTILITIE 392.95(393.15)360564
BGRENERGY 107.05(105.75)132566
BHARATFIN 1078.45(1062.1)554286
BHARATFORG 703.55(707.75)788133
BHARTIARTL 418.2(400.4)8351422
BHEL 83.05(84.1)6618739
BHUSANSTL 40.5(41.75)2728422
BIOCON 580.15(576.3)1629463
BIRLACORPN 754.05(749.4)96578
BLISSGVS 196.2(197.3)357666
BLUEDART 3997.4(3980.65)8484
BLUESTARCO 769.85(767.95)27087
BOMDYEING 258.65(264.5)1814359
BOSCHLTD 17585.65(17876.75)13341
BPCL 430.65(424.9)2900337
BRFL 48.05(45.8)95936
BRIGADE 255.9(255.25)98916
BRITANNIA 4834.45(4825.05)202332
CADILAHC 379.75(385.45)455866
CANBK 257.7(254.2)9154211
CAPF 635.7(636.25)367311
CARERATING 1267.1(1272.95)30330
CASTEXTECH 4.2(4.15)1541009
CASTROLIND 203.3(202.25)2277823
CCL 289.35(288.15)225362
CEATLTD 1515.75(1524.6)390548
CENTRALBK 74.15(74.3)2653685
CENTURYPLY 321.4(319.45)207691
CENTURYTEX 1154.5(1155)372541
CERA 3285.85(3290.35)16350
CESC 880.2(900.65)712044
CHAMBLFERT 169.6(167.2)445076
CHENNPETRO 341(340.5)366348
CHOLAFIN 1447.4(1444.85)140902
CIPLA 551.05(552.9)3091963
CLNINDIA 543.15(543.85)10856
COALINDIA 270.9(270.25)2739537
COLPAL 1042.9(1040.65)204119
CONCOR 1184.65(1185.15)222257
COROMANDEL 524.2(520.5)73807
CORPBANK 31.35(30.15)1657004
COX&KINGS 243.8(236.3)139198
CRISIL 1952.35(1961.25)26578
CUB 176.8(174.95)277184
CUMMINSIND 742.8(744.7)205736
CYIENT 651.2(643.55)409555
DABUR 322.45(319.35)1446774
DALMIABHA 2875.8(2893.6)203763
DALMIABHA 2920(257.75)130000
DBCORP 308.65(311.35)26836
DBREALTY 48.7(51.25)843636
DCBBANK 163.15(162.95)610360
DCMSHRIRAM 431.65(443.65)91074
DEEPAKFERT 315.3(316.25)89856
DELTACORP 299.7(289.45)2199231
DEN 92.3(89.05)196068
DENABANK 19.5(19.5)1544547
DHANUKA 568.2(579.95)8769
DHFL 520.2(503.4)7168658
DISHTV 66(66.4)2212734
DIVISLAB 1085.95(1094.4)498066
DLF 216.05(215.4)3574529
DREDGECORP 645.4(645.1)159868
DRREDDY 2141.7(2157.15)369060
DYNAMATECH 1686.65(1700.7)1911
ECLERX 1200.65(1215.55)30972
EDELWEISS 245.65(251.7)2124590
EICHERMOT 27980.85(28360.45)34171
EIDPARRY 276.55(276.55)153354
EIHOTEL 165(167.2)2461301
ELECTCAST 26.95(26.95)222827
ELGIEQUIP 262.6(271.4)33723
EMAMILTD 1056.1(1031.65)212483
ENGINERSIN 155.25(154.65)1275867
EROSMEDIA 175.7(173.5)514180
ESCORTS 826.2(826.6)954676
ESSDEE 44.95(47.2)41857
ESSELPACK 252.8(254.95)50860
EVEREADY 385.9(384.15)45111
EXIDEIND 216.9(212.3)2185821
FCONSUMER 54.8(55.65)5411700
FDC 266.05(267.75)33244
FEDERALBNK 90.95(91.25)5242669
FINCABLES 641.95(647.85)74238
FINPIPE 673.1(668.2)46424
FLFL 416.2(415)284941
FORTIS 155.95(156.65)5946386
FSL 50.05(49.45)4909866
GAIL 435.05(438.5)3550371
GATI 101.25(100.4)348406
GDL 187.35(188.95)65716
GEPIL 828.2(845.55)17192
GESHIP 345.05(347.85)105385
GET&D 380.45(384)26313
GILLETTE 6464.25(6458.95)3161
GLAXO 2224.5(2226.05)10632
GLENMARK 545.1(546.4)316384
GLOBOFFS 24.55(24.95)86150
GMDCLTD 125.95(127.65)97581
GMRINFRA 17.95(17.8)19977742
GODFRYPHLP 835.2(833.85)40634
GODREJCP 1076.55(1068.45)295646
GODREJIND 525.55(539.7)489138
GODREJPROP 739.7(732.3)143205
GPPL 132.05(131.5)544894
GRANULES 107.05(108.55)1276603
GREAVESCOT 117.45(116.75)260678
GREENPLY 334.45(329.1)195038
GRINDWELL 493.35(492.4)5634
GRUH 550.2(537.75)229526
GSFC 121.75(122.9)824056
GSKCONS 6492.8(6612.9)4422
GSPL 178.05(177.7)2751411
GUJFLUORO 784.5(782.3)81399
GUJGASLTD 826.55(835.15)20827
GULFOILLUB 924.55(929.85)30055
GVKPIL 14.7(14.1)4868258
HATHWAY 34.85(34.1)1890905
HAVELLS 498.8(499)878704
HCC 28.8(30.5)23050149
HCL-INSYS 53.65(52.8)1591308
HCLTECH 937.35(937.2)1909490
HDFC 1817.85(1800.05)3574861
HDFCBANK 1858.9(1839.5)1480285
HDIL 41.75(42.2)8542773
HEIDELBERG 147.75(149.25)61817
HEROMOTOCO 3463.6(3513.8)667122
HEXAWARE 374.1(374.45)1157888
HFCL 26.95(26.8)5877481
HIMATSEIDE 338.65(340)45132
HINDALCO 214.7(217.3)8817896
HINDCOPPER 67(67.1)1425148
HINDPETRO 353.3(354.85)1806597
HINDUNILVR 1315.6(1313.25)1698614
HINDZINC 311.4(313)2405096
HMT 30.1(30.85)7309
HMVL 224.15(225.85)13467
HONAUT 15185.65(15241.3)632
HOTELEELA 17.45(17.5)353036
HSIL 389.5(388.95)41070
HTMEDIA 85.85(86.8)205249
IBREALEST 204.3(199.45)9102868
IBULHSGFIN 1216.4(1198.3)1669886
ICICIBANK 289.2(292)13618228
ICRA 3601.1(3603.75)12365
IDBI 75.9(73.7)51883971
IDEA 79.15(77.15)7205581
IDFC 49.9(49.95)5313515
IFBIND 1276.8(1297.8)16801
IFCI 20.35(20.55)6833865
IGARASHI 803.25(802.55)25105
IIFL 691.85(725.35)519407
IL&FSTRANS 65.6(66)250928
INDHOTEL 128.65(129)1203796
INDIACEM 144.65(142.95)2525478
INDIANB 290.75(288.75)1461402
INDOCO 250.9(247.45)21245
INDUSINDBK 1731.45(1716.65)1456002
INEOSSTYRO 851.8(859.65)3736
INFRATEL 337.15(341.9)2825185
INFY 1167.5(1164.55)3846497
INGERRAND 689.45(688.15)10304
INOXLEISUR 258.95(257.9)41485
INOXWIND 114.9(115.25)557801
INTELLECT 170.8(172.05)481543
IOB 18.2(18.25)516373
IOC 172.45(173.85)11840058
IPAPPM 293.8(292.5)49319
IPCALAB 664.85(661.2)70011
IRB 218(217.6)924878
ITC 259.05(259.2)12920867
J&KBANK 58.4(58.65)280248
JAGRAN 166.35(164.9)159271
JAICORPLTD 141.45(139.05)1343387
JBCHEPHARM 292.95(285.3)34459
JBFIND 106.95(108.85)539150
JCHAC 2469.9(2461.65)9355
JETAIRWAYS 668.35(669.25)2218052
JINDALPOLY 337.9(341.75)44331
JINDALSTEL 230.6(233.55)10401329
JISLJALEQS 106.95(106.6)3880058
JKCEMENT 1014.1(1014.9)27641
JKIL 297.95(299.2)36246
JKLAKSHMI 435.35(419.9)214594
JKTYRE 149.05(150.1)535450
JMFINANCIL 125.5(123.15)2314369
JPASSOCIAT 19.5(20)96986432
JPINFRATEC 9.7(9.95)9191223
JPPOWER 5.1(5.2)9156808
JSWENERGY 75.75(75.35)2073480
JSWHL 1705.7(1669.4)2707
JUBILANT 800.1(799.2)510128
JUBLFOOD 2207.35(2121.8)1619899
JUSTDIAL 441.95(433.9)1468130
JYOTHYLAB 364.6(360.2)40455
KALPATPOWR 454.1(450.4)71908
KANSAINER 479.65(486.25)75581
KEC 393.35(388.55)314083
KESORAMIND 113.8(114.05)373841
KIRLOSENG 342.25(348.25)13010
KITEX 234.1(233.15)36280
KOLTEPATIL 313.6(313.7)273096
KOTAKBANK 1051.1(1045.3)1741161
KPIT 228.85(230.8)2938208
KRBL 449.15(440)249105
KSCL 474.9(484.2)342907
KSK 9.5(10)470135
KTKBANK 120.1(118.75)2654647
KWALITY 83.95(85.5)3856748
L&TFH 156.3(153.6)3411303
LAKSHVILAS 101.5(99.85)3759543
LAOPALA 649.6(649.75)116034
LAXMIMACH 6613.45(6595.3)6217
LICHSGFIN 521.55(518.05)2120541
LITL 1.15(1.2)1007377
LT 1309.35(1293.5)2835466
LUPIN 767.85(771.75)758910
M&M 745.35(740.95)2788242
M&MFIN 447(435.8)3024257
MAGMA 148.05(147.55)41938
MAHINDCIE 210.8(214.95)161318
MAHLIFE 430.5(431.5)11543
MANAPPURAM 104.2(104.35)1710550
MANPASAND 361.05(359)535545
MARICO 325.8(318.95)3191086
MARKSANS 34.3(34.1)1933764
MARUTI 8874.65(8802.4)516020
MAYURUNIQ 465.15(472.65)15642
MCDOWELL-N 3072.85(3043.9)321633
MCLEODRUSS 145.15(145.15)142374
MERCK 1510.1(1508.3)11516
MHRIL 280.05(279.7)58589
MINDACORP 182.2(180.2)282613
MINDTREE 790.9(772.95)3525369
MMTC 61.85(64.05)2487093
MOIL 195.1(194.2)253058
MONSANTO 2546.3(2561.45)7314
MOTHERSUMI 308.85(304.9)2214396
MOTILALOFS 1071.3(1107.45)169486
MPHASIS 856.9(841.8)194027
MRF 69966.45(69593.05)4761
MRPL 112.7(113.85)1376168
MTNL 19.75(19.4)1767576
MUTHOOTFIN 394.45(389.45)497807
NATCOPHARM 782.05(780.35)158222
NATIONALUM 64.85(65.95)3306034
NAUKRI 1267.35(1272.65)173186
NAVKARCORP 155.5(152.35)148658
NCC 121.3(121)2177744
NETWORK18 56.35(56.05)616863
NHPC 26.4(26.35)5611048
NIITTECH 949.65(918.05)3004754
NITINFIRE 4(4.2)1016664
NLCINDIA 94.5(94)256051
NMDC 120.95(118.4)9434073
NTPC 170.35(166.4)5721685
OBEROIRLTY 502.5(482.6)1140729
OFSS 3828.75(3797.85)24038
OIL 332.25(327.1)377984
OMAXE 226.75(227.95)591646
ONGC 175.55(174.1)4055822
ORIENTBANK 95.65(95.25)4512992
ORIENTCEM 139.65(139.5)64686
ORISSAMINE 1627.25(1637.75)4389
PAGEIND 20811.05(20889)12046
PARSVNATH 15.55(15.55)1149879
PCJEWELLER 344.2(361.05)5282710
PEL 2477.75(2469.8)194075
PERSISTENT 799.8(811.2)83364
PETRONET 235.5(235.65)1071337
PFC 89(88.95)8462253
PFIZER 2109.95(2130.35)12231
PFS 26.6(26.8)879173
PGHH 9200.9(9237.15)1064
PHOENIXLTD 607.45(608.45)40020
PIDILITIND 902.35(902.7)535727
PIIND 822.55(832.25)73564
PNB 97.6(96.85)23276651
POLARIS 473.3(473)19182
POWERGRID 194.2(194.9)5442271
PRAJIND 83.55(82.9)453127
PRESTIGE 289.35(293.45)186775
PRISMCEM 116.3(114.45)944606
PTC 90.4(90.15)1587593
PUNJLLOYD 17.45(17.6)694243
PURVA 142.25(138.35)350288
PVR 1232.25(1262.6)615089
RADICO 343.05(321.2)2499609
RAIN 388.85(383.85)2154624
RAJESHEXPO 726.6(742.45)113092
RALLIS 218.75(222.6)620413
RAMCOCEM 734.3(744.95)340972
RAMCOSYS 388.8(391.1)25473
RATNAMANI 906.2(893.75)12067
RAYMOND 933.4(913.8)459298
RCF 75.4(73.9)2059540
RCOM 25.3(23.1)135184902
RECLTD 130.1(127.1)4069037
REDINGTON 136.1(136.9)174204
RELAXO 605.2(610.65)22058
RELCAPITAL 427.85(424.2)5031944
RELIANCE 896.9(889.8)6727261
RELINFRA 449.55(453.05)4200817
RENUKA 15.4(15.5)2272865
REPCOHOME 558(565.25)793894
RIIL 447.45(443.3)344794
RKFORGE 754.6(734.95)25894
RNAVAL 32.35(33.2)8542171
ROLTA 61(60.75)609343
RPOWER 39.45(39)6576848
RTNPOWER 5.5(5.5)2970825
RUCHISOYA 18.05(17.65)1096232
SADBHAV 377.4(378.15)33335
SADBHIN 126.75(125.6)826341
SAIL 72.15(72.25)15705185
SANOFI 5074.85(5026.15)26114
SBIN 248(249.1)19533972
SCHAEFFLER 5289.55(5280.35)6018
SCHNEIDER 117.05(116.3)151163
SCI 67.45(64.95)1097911
SHARDACROP 377(372.5)8810
SHILPAMED 495.35(487.4)117065
SHK 247.75(247.95)35846
SHOPERSTOP 551.4(538.55)43374
SHREECEM 16117.55(16423.75)58927
SHRIRAMCIT 2117.3(2126.55)9885
SIEMENS 1104.55(1108.5)200566
SIMPLEXINF 477.75(482.5)35133
SINTEX 19.8(19.6)4182061
SITINET 15.6(14.8)201537
SJVN 33.6(33.55)684386
SKFINDIA 1715.95(1731.95)2397
SMLISUZU 759.9(754.4)31757
SNOWMAN 47.4(47)312966
SOBHA 481.55(490.7)236541
SOMANYCERA 658.05(655.4)20502
SONATSOFTW 315.9(307.15)329604
SOUTHBANK 23.9(24.05)7376058
SPARC 389.7(391.3)107055
SREINFRA 80.5(78.2)1413193
SRF 1946.7(1914.45)350041
SRTRANSFIN 1396.95(1377.85)627373
STAR 696.15(701.9)361409
STCINDIA 146.45(144.35)122336
SUNDARMFIN 1601.15(1612.8)15922
SUNDRMFAST 563.1(562.2)148222
SUNPHARMA 504.5(508.75)3986735
SUNTV 872.85(892.2)1666802
SUPREMEIND 1183.2(1203.25)18316
SUVEN 169.75(167.35)231469
SUZLON 11.3(11.3)21301439
SWANENERGY 181.05(181.65)262612
SYMPHONY 1736.95(1740.1)10773
SYNDIBANK 59.55(60.3)5551293
SYNGENE 565.4(562.65)247427
TAKE 157.4(160.15)163400
TATACHEM 669.1(671.7)307362
TATACOFFEE 118(118.4)346897
TATACOMM 638.3(637.5)538401
TATAELXSI 993.95(985.25)431897
TATAGLOBAL 263.2(262.05)1477158
TATAMOTORS 333.85(338.8)6812442
TATAMTRDVR 188.45(190)1032239
TATAPOWER 79.95(80.35)5279874
TATASPONGE 970.7(961.4)80921
TATASTEEL 582.25(593)11939451
TBZ 90.15(92.85)213718
TCS 2856.75(2864.85)1953839
TECHM 625.85(633.4)2428150
TECHNO 377.7(372.8)70616
TEXRAIL 85.8(85.8)443445
THERMAX 1153.95(1176.8)66056
THOMASCOOK 270.55(267.9)410656
TIDEWATER 6155.35(6192.55)1073
TIMKEN 724(731.55)10743
TITAN 872.25(871.75)1859947
TNPL 355(355)175359
TORNTPHARM 1238.7(1254.8)208408
TORNTPOWER 237.05(238.35)877119
TREEHOUSE 9.8(10.2)30560
TRIDENT 66.4(65.65)288572
TRITURBINE 107.2(107.6)17679
TTKPRESTIG 6287.65(6327.9)2744
TTML 6(6.25)1342568
TV18BRDCST 65.1(64.5)11712609
TVSMOTOR 615.6(622.75)550930
TVSSRICHAK 3167.25(3186.6)8444
TVTODAY 542.35(469.25)3166757
UBL 959.25(1003.4)866841
UCOBANK 23.1(23.05)382101
UFLEX 344.3(352.8)183256
ULTRACEMCO 3999.2(3936.8)205143
UNICHEMLAB 340.1(337.7)54010
UNIONBANK 95.85(96.45)6353115
UNITECH 6.05(6.05)7405993
UPL 714.9(712.3)1419662
VAIBHAVGBL 706.75(706.55)7986
VAKRANGEE 286(272.95)14114273
VEDL 285.75(287.1)11337441
VIDEOIND 13.55(13.95)2068346
VIJAYABANK 53.95(54.55)899842
VINATIORGA 792.6(795.15)5995
VIPIND 314.75(302.05)414233
VOLTAS 613.35(620.7)1031312
VRLLOG 388.65(387.5)106070
VSTIND 2906.6(2920.85)429
VTL 1249.8(1240.45)8229
WABAG 482.7(484.6)137826
WABCOINDIA 7389.35(7332.1)1781
WELCORP 139.8(146.65)462886
WELSPUNIND 60(58.55)1070555
WHIRLPOOL 1530.3(1527.1)32521
WIPRO 295.25(293.6)3143562
WOCKPHARMA 741.85(748.8)871988
WONDERLA 341(343.5)28627
ZEEL 566.85(575.1)1232152
ZEELEARN 36.7(36.65)217747
ZENSARTECH 921.7(901.7)13617
ZYDUSWELL 1184(1203.7)14950

మార్పులకు అనుగుణంగా సెట్ అవుదాం



డిగ్రీ కళాశాలలు, యూనివర్సిటీల్లో లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ వృత్తిని చేపట్టే ప్రతి అభ్యర్థి అకడమిక్ అర్హతలతోపాటు నిర్దేశించిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించాలి. ఈ నేపథ్యంలోనే జాతీయ స్థాయిలో నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (నెట్), రాష్ట్ర స్థాయిలో స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్) ప్రాచుర్యంలోకి వచ్చాయి. గతంతో పోల్చితే భిన్నమైన మార్పులతో ఈసారి తెలుగు రాష్ట్రాల్లో సెట్ నిర్వహణకు రంగం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్స్ కూడా విడుదలయ్యాయి. ఈ నేపథ్యంలో సంబంధిత వివరాలను చూద్దాం..

గతంలో ఆంధ్రప్రదేశ్ కాలేజ్ సర్వీస్ కమిషన్ ఏపీ స్టేట్ లెవల్ ఎలిజిబిలిటీ టెస్ట్‌ను నిర్వహించేది. అయితే ఆ తరవాత రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థను తొలగించింది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కూడా ఆ సంస్థ అక్రిడిటేషన్‌ను రద్దు చేసింది. దీంతో తెలుగు విద్యార్థులు యూజీసీ నెట్, సీఐఎస్ఆర్ నెట్ పరీక్షలు రాయాల్సి వచ్చేది. ఇవి ఇంగ్లీష్ / హిందీ మాధ్య మంలో ఉండేవి. దాంతో విద్యార్థులకు కొన్ని ఇబ్బందులు ఎదురయ్యేవి. దీన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం 2012, 2013లో యూజీసీ అనుమతితో స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సెట్)ను నిర్వహించింది. ఈ బాధ్యతలను ఉస్మానియా యూనివర్సిటీ పర్యవేక్షించింది. ఆంధ్రప్రదేశ్ విడిపోయిన తరవాత కూడా 2014లోనూ తెలుగు రాష్ట్రాలకు ఉమ్మడిగా స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఫర్ తెలంగాణ అండ్ ఆంధ్రప్రదేశ్‌ను ఉస్మానియా యూనివర్సిటీ చేపట్టింది.

భాష సమస్య లేదు...

రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న సెట్ వల్ల కలుగుతున్న ప్రయోజనాల్లో అన్నిటి కంటే ప్రధానమైంది.. పరీక్షను నిర్వహించే మాధ్యమం. జాతీయ స్థాయిలో నిర్వహించే యూజీసీ - నెట్, సీఎస్ఐఆర్ - నెట్ పరీక్షలు ఆంగ్లం లేదా హిందీ మాధ్యమాల్లో ఉండేవి. దీంతో తెలుగు విద్యార్థులు భాషా పరంగా సమస్యలు ఎదుర్కొనే వారు. ఈ సమస్యకు చక్కటి పరిష్కారం సెట్ ద్వారా కలుగుతోంది. ఎందుకంటే సెట్‌లో కొన్ని పేపర్లు ఆంగ్ల మాధ్యమంతోపాటు తెలుగు మాధ్యమంలోనూ ప్రశ్నపత్రాలుంటాయి. అందువల్ల సీఎస్ఐఆర్ - నెట్, యూజీసీ - నెట్ పరీక్షల్లో భాషను ఇబ్బందిగా భావించే వారు సెట్‌కు సన్నద్ధం కావచ్చు.

అర్హతలు - వయోపరిమితి

55 శాతం మార్కులతో (ఎస్సీ, ఎస్టీ, బీసీ, దివ్యాంగులకు 50 శాతం మార్కులు ఉంటే చాలు) సంబంధిత సబ్జెక్టులో పోస్టుగ్రాడ్యుయేషన్ లేదా తత్సమాన డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ప్రస్తుతం చివరి సంవత్సరం పీజీ పరీక్షలు రాసే వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే పరీక్ష ఫలితాల అనంతరం పీజీ ఉత్తీర్ణత సర్టిఫికెట్‌ను సెట్ కార్యాలయంలో సమర్పించి, ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వయసుపరంగా ఎలాంటి పరిమితి లేదు.

ప్రయోజనాలు

సెట్‌లో అర్హత సాధిస్తే తెలుగు రాష్ట్రాల్లోని అన్ని డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీ / తత్సమాన హోదా ఉన్న సంస్థల్లో లెక్చరర్ / అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కెరీర్ ప్రారంభించవచ్చు (యూజీసీ / సీఎస్ఐఆర్ - నెట్‌లో అర్హత సాధిస్తే దేశంలోని అన్ని డిగ్రీ కాలేజీలు, యూనివర్సిటీ / తత్సమాన హోదా ఉన్న సంస్థల్లో లెక్చరర్ / అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా కెరీర్ ప్రారంభించవచ్చు). అంతేకాకుండా తెలుగు రాష్ట్రాల్లో పబ్లిక్ సర్వీస్ కమిషన్లు భర్తీ చేసే డిగ్రీ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలంటే నెట్ / సెట్ లో అర్హత తప్పనిసరి. పీహెచ్‌డీ ప్రవేశాలు, ఫెలోషిప్ పొందే విషయంలో సెట్ అర్హత అదనపు ప్రయోజనంగా ఉంటుంది.

రెండు పేపర్లే..

అన్నిటి కంటే ప్రధానమైన మార్పు పేపర్ల కుదింపు. గతంలో మూడు పేపర్లు (పేపర్-1 (100 మార్కులు), పేపర్-2 (100 మార్కులు), పేపర్-3 (150 మార్కులు) 350 మార్కులకు ఉండేవి. కానీ నూతన విధానంలో ఈ మూడు పేపర్లను రెంటికి కుదించారు. మార్కులను 300కు తగ్గించారు. ఎటువంటి నెగిటివ్ మార్కులు లేవు. ఈ రెండు పేపర్లను ఒకే రోజున వేర్వేరు సెషన్లలో నిర్వహిస్తారు. వివరాలు..

కామన్.. పేపర్-1

ఇందులో 50 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున దీనికి 100 మార్కులు కేటాయించారు. గతంలో 60 ప్రశ్నలు ఇచ్చేవారు. వాటిల్లోంచి ఏవైనా 50 ప్రశ్నలకు సమాధానాలను గుర్తించే వెసులుబాటు ఉండేది. ఇప్పుడు అన్ని ప్రశ్నలను ప్రయత్నించడం తప్పనిసరిగా మారింది. గతంలో సమాధానాలను గుర్తించడానికి 75 నిమిషాల సమయం ఇచ్చేవారు. ఇపుడు దాన్ని 60 నిమిషాలకు పరిమితం చేశారు. ఈ పేపర్ అందరికీ కామన్. దీన్ని తెలుగు / ఇంగ్లీష్ మాధ్యమంలో నిర్వహిస్తారు. ఇందులో బోధన, పరిశోధన పట్ల అభ్యర్థి ఆసక్తిని తెలుసుకునేందుకు ఉద్దేశించిన ప్రశ్నలు ఇస్తారు.

- ★ అభ్యర్థి తార్కిక సామర్థ్యం, గ్రహణ శక్తి, విశ్లేషణ, ఆలోచన విధానాన్ని పరీక్షించేలా ప్రశ్నలు అడుగుతారు. ఇందులో 10 విభాగాలు ఉంటాయి. అవి.. 1. టీచింగ్ ఆప్టిట్యూడ్, 2. రీసెర్చ్ ఆప్టిట్యూడ్, 3. కాంప్రెహెన్షన్, 4. కమ్యూనికేషన్, 5. రీజనింగ్, 6. లాజికల్ రీజనింగ్, 7. డేటా ఇంటర్‌ప్రిటేషన్, 8. ఐసీటీ (ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ), 9. పీపుల్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్, 10. ఉన్నత విద్య, గవర్నెన్స్, పాలిటీ, అడ్మినిస్ట్రేషన్. ఇందులో ప్రతి విభాగం నుంచి ఐదు ప్రశ్నల చొప్పున వస్తాయి.

సబ్జెక్టివ్.. పేపర్-2

ఇందులో 100 ప్రశ్నలు ఉంటాయి. ప్రతి ప్రశ్నకు రెండు మార్కుల చొప్పున దీనికి 200 మార్కులు కేటాయిం చారు. సమాధానాలను గుర్తించడానికి రెండు గంటల సమయం ఉంటుంది. అభ్యర్థి ఎంచుకున్న సబ్జెక్ట్‌లో లోతైన అవగాహనను పరీక్షించే విధంగా ప్రశ్నలు ఇస్తారు. ముఖ్యంగా ఆ సబ్జెక్ట్‌లోని స్పెషలైజేషన్స్ కవర్ అయ్యే విధంగా ప్రశ్నలు అడుగుతారు. ఇందులో కొన్ని పేపర్లను మాత్రమే తెలుగు / ఇంగ్లీష్ మాధ్యమంలో నిర్వహిస్తారు. అవి.. కామర్స్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, హిస్టరీ, ఫిలాసఫీ, పొలిటికల్ సైన్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, సోషల్ వర్క్. మిగతా పేపర్లు ఇంగ్లీష్ మాధ్యమంలోనే ఉంటాయి.

సెట్ పరీక్షకు ప్రయత్నాల విషయంలో కూడా ఎటువంటి పరిమితులు లేవు. ప్రస్తుతం సెట్‌తోపాటు యూజీసీ-నెట్, సీఎస్ఐఆర్-నెట్ నోటిఫికేషన్లు వెలువడ్డాయి. ఈ మూడు పరీక్షలు సిలబస్, విధానం పరంగా ఒకటే. కాబట్టి యూజీసీ - నెట్, సీఎస్ఐఆర్ - నెట్ ప్రిపరేషన్ సెట్‌కు కూడా ఉపయోగపడుతుంది.

తెలంగాణ

తెలంగాణ సెట్ నిర్వహణ బాధ్యతలను హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ పర్యవేక్షిస్తుంది. సైన్స్, సోషల్ సైన్సెస్‌తోపాటు భాషా అంశాలతో కలిపి మొత్తం 29 సబ్జెక్టులలో సెట్ పరీక్షను నిర్వహిస్తారు. అవి.. జాగ్రఫీ, కెమికల్ సైన్స్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్స్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లీష్, ఎర్త్ సైన్స్, లైఫ్ సైన్స్, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, మేనేజ్‌మెంట్, హిందీ, హిస్టరీ, లా, ఫిజికల్ సైన్సెస్, మ్యాథమెటికల్ సైన్సెస్, తెలుగు, ఉర్దూ, సోషియాలజీ, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, సంస్కృతం, సోషల్ వర్క్, ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్, లింగ్విస్టిక్స్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సైకాలజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిలాసఫీ. ఈ సబ్జెక్ట్‌ల సిలబస్‌ను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సారి సెట్‌లో గతంలో మాదిరి కాకుండా బీసీలకు రాష్ట్ర రిజర్వేషన్ విధానాన్ని వర్తింపజేయనున్నారు. బీసీల్లో ఏ, బీ, సీ, డీ, ఈ గ్రూపులుగా వర్గీకరించి రిజర్వేషన్లు అమలు చేయనున్నారు.

- ★ దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- ★ దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 14, 2018.
- ★ దరఖాస్తు ఫీజు: ఎస్సీ, ఎస్టీ, పీహెచ్, ట్రాన్స్‌జెండర్లకు రూ.500, బీసీలు రూ.800, ఓసీలు రూ.1,000.
- ★ రాత పరీక్ష తేది: జూలై 15, 2018.
- ★ పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, వరంగల్, నల్లగొండ, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మహబూబ్‌నగర్. (గమనిక: అపరాధ రుసుముతో మే 15లోపు దరఖాస్తు చేసుకోవచ్చు).
- ★ వెబ్‌సైట్: http://telanganaset.org/

ఆంధ్రప్రదేశ్

ఆంధ్రప్రదేశ్‌లో.. ఆంధ్రా యూనివర్సిటీ - విశాఖపట్నం సెట్ నిర్వహణ బాధ్యతలను పర్యవేక్షిస్తుంది. సైన్స్, సోషల్ సైన్సెస్‌తోపాటు భాషా అంశాలతో కలిపి మొత్తం 31 సబ్జెక్టులలో సెట్ పరీక్షను నిర్వహిస్తారు. అవి..

- ★ ఆర్కియాలజీ, ఆంత్రోపాలజీ, కెమికల్ సైన్సెస్, కామర్స్, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్, ఎకనామిక్స్, ఎడ్యుకేషన్, ఇంగ్లీష్, ఎర్త్ అట్మాస్ఫిరిక్, ఓషన్, ప్లానెటరీ సైన్సెస్, ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, జాగ్రఫీ, హిందీ, హిస్టరీ, జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్, లా, లింగ్విస్టిక్స్, లైఫ్ సైన్సెస్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, మేనేజ్‌మెంట్, మ్యాథమెటిక్స్, ఫిలాసఫి, ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ సైన్సెస్, పొలిటికల్ సైన్స్, సైకాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, సోషియాలజీ, సంస్కృతం, సోషల్ వర్క్, తెలుగు, ఉర్దూ.
- ★ దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
- ★ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: మార్చి 26, 2018.
- ★ దరఖాస్తుకు చివరి తేదీ: మే 2, 2018.
- ★ దరఖాస్తు ఫీజు: ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌లకు రూ.500, బీసీలు రూ.800, ఓసీలు రూ.1,000.
- ★ రూ. 1000 అపరాధ రుసుంతో (రిజిస్ట్రేషన్ ఫీజు అదనం) దరఖాస్తుకు చివరి తేదీ: మే 10, 2108.
- ★ రూ. 2000 అపరాధ రుసుంతో (రిజిస్ట్రేషన్ ఫీజు అదనం) దరఖాస్తుకు చివరి తేదీ: మే 21, 2108.
- ★ రూ. 5000 అపరాధ రుసుంతో (రిజిస్ట్రేషన్ ఫీజు అదనం) దరఖాస్తుకు చివరి తేదీ: జూన్ 6, 2108.
- ★ రాత పరీక్ష తేది: జూలై 1, 2018.
- ★ పరీక్ష కేంద్రాలు: విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, తిరుపతి. (గమనిక: రూ.5000 ఆలస్య రుసుముతో దరఖాస్తు చేసుకొనేవారు విశాఖపట్నం కేంద్రాల్లో మాత్రమే పరీక్ష రాయాల్సి ఉంటుంది).
- ★ వెబ్‌సైట్: https://apset.net.in

ఇలా సిద్ధమవ్వాలి...

- ★ సీఎస్ఐఆర్ - నెట్, యూజీసీ - నెట్ పరీక్షల కోసం నిర్దేశించిన సిలబస్ ఆధారంగానే పేపర్ - 1, పేపర్ - 2 నిర్వహిస్తారు.
- ★ ముందుగా సిలబస్‌పై ఒక అవగాహనకు రావాలి.
- ★ ఆబ్జెక్టివ్ విధానంలో ప్రతి అంశం నుంచి ప్రశ్నలు అడగొచ్చు. కాబట్టి ఏ ఒక్క అంశాన్నీ విస్మరించకుండా ప్రిపరేషన్ సాగించాలి.
- ★ పరీక్షను ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తున్నప్పటికీ డిస్క్రిప్టివ్ ఓరియెంటేషన్‌తో ప్రిపరేషన్ సాగించాలి. అప్పుడే ఎంత లోతైన ప్రశ్న అడిగినా సమాధానం గుర్తించడం సాధ్యం.
- ★ సిలబస్‌ను అనుసరిస్తూ పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కంటే కొంచెం పైస్థాయిలో సబ్జెక్ట్‌లో పట్టు సాధించాలి.
- ★ ప్రతి యూనివర్సిటీలో నెట్ కోచింగ్ సెంటర్లున్నాయి. వాటిని వినియోగించుకోవాలి.
- ★ సాధ్యమైనన్ని మాక్ టెస్ట్‌లు రాయాలి.
- ★ గత ప్రశ్నపత్రాలను పరిశీలించడం ద్వారా ప్రశ్నల సరళిపై ఒక అవగాహన ఏర్పడుతుంది.
- ★ నిర్దేశించిన అర్హత మార్కుల కంటే ఎక్కువ సాధించే విధంగా ప్రిపరేషన్ సాగించాలి.

మీకు ఏ జాబ్ సరిపోతుంది?

ఆన్‌లైన్ కౌన్సెలింగ్

ప్రస్తుత డిజిటల్ ఎకానమీలో ఏ ఉద్యోగానికి ఎలాంటి సామర్థ్యాలు అవసరమో తెలుసుకోవడం ఉద్యోగార్థులకు పెద్ద సవాలుగా మారింది. నిత్యం కొత్తరకం సేవలు, వాటితోపాటే నూతన స్వభావం ఉన్న ఉద్యోగాలు అందుబాటులోకి వస్తున్నాయి. వీటిలో ప్రవేశించడానికి అవసరమైన గైడెన్స్, పెంపొందించుకోవాల్సిన సామర్థ్యాలు, శిక్షణ సమాచారం ఉద్యోగార్థులకు తక్షణ అవసరం. దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రముఖ టెలికాం ఆపరేటర్ వొడాఫోన్ ఉద్యోగార్థుల కోసం సరికొత్త సర్వీస్‌ను ప్రారంభించింది. 'ఫ్యూచర్ జాబ్స్ ఫైండర్' పేరుతో ఆన్‌లైన్ కెరీర్ గైడెన్స్, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించింది.



- ➡ వొడాఫోన్ సంస్థ తన వెబ్‌సైట్ ద్వారా ఇంటర్నేషనల్ ఆన్‌లైన్ కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభించింది. దీని ద్వారా మనదేశంలో 50 లక్షల మంది అభ్యర్థులకు కెరీర్ గైడెన్స్, శిక్షణ అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 'వాట్ విల్ యు బీ' పేరుతో శిక్షణను అందించనుంది. 2022 నాటికి 18 దేశాల్లో ఈ ప్రోగ్రామ్‌ను అందించాలని యోచిస్తోంది. సామర్థ్యాల శిక్షణలో ఇది ప్రపంచంలోనే అతిపెద్ద కార్యక్రమం కానుంది. వొడాఫోన్ వెబ్‌సైట్ https://futurejobsfinder.vodafone.com/ ద్వారా అభ్యర్థులు ఈ సేవలను పొందవచ్చు.

ఎలా పని చేస్తుంది?

- ➡ మొదటగా ఫ్యూచర్ జాబ్స్ ఫైండర్ వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వాలి. ఇందులో అభ్యర్థి ఆప్టిట్యూడ్, ఆసక్తులు తెలుసుకోవడానికి కొన్ని సైకోమెట్రిక్ టెస్ట్‌లు ఉంటాయి. ఇందులో మీ పని విధానం, మనస్తత్వం, ఇష్టపడే పనులు, ఉద్యోగాలు, సామాజిక ఆసక్తులు, ఆన్‌లైన్‌లో మీకు ఇష్టమైన కార్యకలాపాలు, ఇంటర్నెట్‌పై మీకున్న అవగాహన, సోషల్ మీడియా, తదితర అంశాలపై క్విజ్ ఉంటుంది. సాంకేతిక సామర్థ్యాలను కూడా క్విజ్ ప్రశ్నల ఆధారంగా అంచనా వేస్తారు. వీటికి ఇచ్చే సమాధానాల ఆధారంగా మీకు ఎలాంటి ఉద్యోగాలు సరిపోతాయో విశ్లేషిస్తుంది.
- ➡ అభ్యర్థులు తాము ఎంచుకున్న ప్రదేశంలో వారి ఆప్టిట్యూడ్‌ను బట్టి అందుబాటులో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలుసుకోవచ్చు. ఇదే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ డిజిటల్ స్కిల్ ప్రోగ్రామ్ ద్వారా సామర్థ్యాల్లో శిక్షణ పొందవచ్చు. అన్ని రకాల సామర్థ్యాలను ఉచితంగానే అందిస్తారు.
- ➡ ఆన్‌లైన్‌లో పరీక్షలు అన్నీ పూర్తయ్యాక అభ్యర్థుల సామర్థ్యాలను సంబంధించి సంక్షిప్తంగా విశ్లేషణ ఇస్తారు. అభ్యర్థులు ఈ సమాచారాన్ని తమ సీవీలో లేదా ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొనేటప్పుడు ప్రస్తావించవచ్చు. క్విజ్ పూర్తయ్యాక మీ విద్యార్హతలు, అనుభవం, పని చేయాలనుకుంటున్న ప్రదేశం, వయసు తదితర వివరాలు పొందుపరచాలి.

డిజిటల్ స్కిల్స్



- ➡ మీ సామర్థ్యాలు, ఆసక్తులు, ప్రవర్తనా ధోరణులు, వ్యక్తిగత సమాచారం ఆధారంగా మీకు సరిపోయే ఉద్యోగాలను వెంటనే సూచిస్తారు. వాటిలో మీకు ఇష్టమైన వాటికి ఆన్‌లైన్‌లో వెంటనే దరఖాస్తు చేసుకోవచ్చు. ఒకవేళ మీకు సామర్థ్యాలు పెంపొందించుకోవాలని ఉంటే, సంబంధిత ఆన్‌లైన్ కోర్సులను కూడా సూచిస్తారు. వీటిలో ప్రముఖ ఆన్‌లైన్ లెర్నింగ్ సంస్థలు ఉడాసిటీ, కోర్స్‌ఎరా, యుడెమీ, ఎడెక్స్, కాగ్నిటివ్ క్లాస్ తదితర సంస్థలు అందించే ఉచిత కోర్సులు ఉంటాయి. వీటిని నేర్చుకోవచ్చు. ఫ్యూచర్ జాబ్ ఫైండర్ సర్వీస్‌ను స్మార్ట్‌ఫోన్‌లలో కూడా ఉపయోగించవచ్చు.

జాబ్ కార్నర్

ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) - వివిధ కేటగిరీల్లో మేనేజర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ❑ ఉద్యోగాలు: డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్, మేనేజర్
- ❑ విభాగాలు: టెక్నికల్ కాలేజెస్, నాన్ టెక్నికల్ కాలేజెస్, ఎంట్రప్రెన్యూర్ & ఇన్నోవేషన్, డైరెక్ట్ ప్లేస్‌మెంట్స్, నాన్ అకడమిక్ ఆపరేషన్స్.
- ❑ అర్హత: ప్రాజెక్ట్ మేనేజర్లకు పీజీ ఉత్తీర్ణతతోపాటు మూడేళ్ల అనుభవం లేదా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు అయిదేళ్ల అనుభవం ఉండాలి. మేనేజర్లకు డిగ్రీతోపాటు మూడేళ్ల అనుభవం ఉండాలి.
- ❑ ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ❑ ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 3
- ❑ ఈ మెయిల్: Careers2018@apssdc.in
- ❑ వెబ్‌సైట్: www.apssdc.in

ఎన్ఎండీసీ లిమిటెడ్

ఎన్ఎండీసీ లిమిటెడ్ - దివ్యాంగులకోసం స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. దీని ద్వారా కింది విభాగాల్లో జూనియర్ మేనేజర్ ఉద్యోగాలను భర్తీ చేస్తారు.

- ❑ మొత్తం ఖాళీలు: 11
- ❑ విభాగాలవారీ ఖాళీలు: జూనియర్ మేనేజర్ (సేఫ్టీ 1, టౌన్ అడ్మినిస్ట్రేషన్ 2, పర్సనల్ 2, ఫైనాన్స్ 5), డిప్యూటీ మేనేజర్ (హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ 1)
- ❑ అర్హత: ఇంజనీరింగ్ డిగ్రీ (మెకానికల్ / ఫైర్ అండ్ సేఫ్టీ / సివిల్) ఉత్తీర్ణతతోపాటు పీజీ / డిప్లొమా (ఇండస్ట్రియల్ సేఫ్టీ / సోషియాలజీ / సోషల్ వర్క్ / లేబర్ వెల్ఫేర్ / పర్సనల్ మేనేజ్‌మెంట్) లేదా ఎంబిఏ (హెచ్ఆర్ / పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్) పూర్తిచేసి ఉండాలి. లేదా డిగ్రీతోపాటు రెండేళ్ల పీజీ / పీజీ డిప్లొమా (సోషియాలజీ / సోషల్ వర్క్ / లేబర్ వెల్ఫేర్ / పర్సనల్ మేనేజ్‌మెంట్ / ఐఆర్) / ఎంబిఏ (హెచ్ఆర్ / ఫైనాన్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
- ❑ వయసు: దరఖాస్తు నాటికి 55 ఏళ్ల మించకూడదు.
- ❑ దరఖాస్తుకు ఆఖరు తేదీ: మే 14
- ❑ వెబ్‌సైట్: www.nmdc.co.in

ఎన్‌పీసీఐఎల్ మెడికల్ ఆఫీసర్లు

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్) - మెడికల్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది

- ❑ మొత్తం ఖాళీలు: 16
- ❑ విభాగాలవారీ ఖాళీలు: డీ గ్రేడ్ స్పెషలిస్టులు 7 (ఫిజీషియన్ 3, ఆప్తల్మాలజిస్ట్ 1, జనరల్ సర్జన్ 2, రేడియాలజిస్ట్ 1), సీ గ్రేడ్ జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్స్ 9
- ❑ వయసు: దరఖాస్తు నాటికి డీ గ్రేడ్ పోస్టులకు 40 నుంచి 45 ఏళ్లమధ్య ఉండాలి. సీ గ్రేడ్ పోస్టులకు 35 ఏళ్లు మించకూడదు.
- ❑ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: మార్చి 21 నుంచి
- ❑ ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 19
- ❑ వెబ్‌సైట్: www.npcilcareers.co.in

ఓఎన్‌జీసీలో ఎగ్జిక్యూటివ్‌లు

డెహ్రాడూన్‌లోని ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసీ)- యూజీసీ నెట్ స్కోరు ద్వారా E1 లెవెల్ ఎగ్జిక్యూటివ్‌ల నియామకానికి ప్రకటన విడుదల చేసింది. ఖాళీల వివరాలను దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం నాటికి తెలియజేస్తారు.

- ❑ ఉద్యోగాలు: హెచ్ఆర్ ఎగ్జిక్యూటివ్, ఎఫ్& ఏ ఆఫీసర్, అఫీషియల్ లాంగ్వేజ్ ఆఫీసర్
- ❑ అర్హత: 60 శాతం మార్కులతో ఎంబీఏ(పర్సనల్ మేనేజ్‌మెంట్ / హెచ్ఆర్‌డీ / హెచ్ఆర్ఎం / ఫైనాన్స్) / (పీజీ / పీజీ డిప్లొమా) (పర్సనల్ మేనేజ్‌మెంట్ / ఐఆర్ / లేబర్ వెల్ఫేర్) / పీజీ (హిందీ) ఉత్తీర్ణులై ఉండాలి.
- ❑ వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించకూడదు.
- ❑ ఎంపిక: యూజీసీ నెట్ 2018 స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూలో అర్హత పొందాలంటే జనరల్, ఓబీసీ అభ్యర్థులు 60 శాతం ఎస్సీ / ఎస్టీ / దివ్యాంగులు 40 శాతం మార్కులు తెచ్చుకోవాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూలను సెప్టెంబరు నెలలో నిర్వహిస్తారు.
- ❑ వెయిటేజీ వివరాలు: నెట్ స్కోరుకు 60 మార్కులు, ఇంటర్వ్యూకు 15 మార్కులు, అర్హతకు 25 మార్కులు ఇస్తారు.
- ❑ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఏప్రిల్ 6
- ❑ ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఏప్రిల్ 27

అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్

ఓఎన్‌జీసీ - క్లాట్ 2018 స్కోరు ద్వారా E1 లెవెల్ అసిస్టెంట్ లీగల్ అడ్వైజర్ ఉద్యోగాల భర్తీకి విడిగా ప్రకటన విడుదల చేసింది.

- ❑ ఖాళీలు: 15 (జనరల్ వర్గానికి 8, ఓబీసీలకు 4, ఎస్సీలకు 2, ఎస్టీలకు 1 ఖాళీలను కేటాయించారు)
- ❑ వయసు: జనవరి 1 నాటికి 30 ఏళ్లు మించకూడదు
- ❑ అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి 60 శాతం మార్కులతో ప్రొఫెషనల్ లా డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలి.
- ❑ ఎంపిక: క్లాట్ 2018 స్కోరు, ఇంటర్వ్యూ ద్వారా
- ❑ ఇంటర్వ్యూ: ఆగస్టు మొదటి వారంలో
- ❑ ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: మే 23
- ❑ ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూన్ 21
- ❑ వెబ్‌సైట్: www.ongcindia.com

జలమే జీవం

నానాటికీ పెరుగుతున్న సంక్షోభం

నీటిని జాగ్రత్తగా వాడుకోకుంటే పెను ముప్పు

మంచినీరే దొరకని దుస్థితి : ఐక్యరాజ్యసమితి

దేవతలకు శాశ్వతత్వమిచ్చేది.. అమృతం. మనిషి ప్రాణాలు నిలిపేది గుక్కెడు మంచి నీళ్లు. అమృతం నిజంగా ఉందో లేదో తెలియదుగానీ.. మన పాలిట అమృతంలాంటి మంచినీరు మాత్రం నానాటికీ మృగ్యమైపోతోంది. ఈ సంక్షోభం మరింత ముదిరి మున్ముందు మనకు మంచినీరే దొరకని దుస్థితి దాపురిస్తుందని ఐక్యరాజ్యసమితి హెచ్చరిస్తోంది. గురువారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా.. మంచినీటికి సంబంధించి ఐక్యరాజ్యసమితి వెల్లడించిన కొన్ని ఆందోళనకర వాస్తవాలు..


- ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా 210 కోట్ల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులో లేదు. వారిలో 84.4 కోట్ల మందికి తాగునీరు దొరకడం లేదు. 26.3 కోట్ల మంది.. రోజూ అరగంటకు పైగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. 15.9 కోట్ల మంది శుద్ధిచేయని నీరే తాగుతున్నారు.
- భూమ్మీద 71 శాతం నీరే ఉన్నప్పటికీ.. అందులో 97 శాతం సముద్ర జలాలే. మిగిలిన 3 శాతం మాత్రమే తాగడానికి అనువైనది. అందులోనూ శుద్ధిచేయాల్సిన నీరే ఎక్కువ. సురక్షిత జలాలు తక్కువ.
- తాగడానికి అనువైన 3 శాతం నీటిలోనూ.. 69 శాతం మేర మంచు, హిమనీనదుల రూపంలో గడ్డకట్టిన స్థితిలోనే ఉన్నాయి. కేవలం 30 శాతం నీరే భూగర్భంలో ఉంది.



నేడు ప్రపంచ జల దినోత్సవం

- చెరువుల్లో ఉన్న నీరు మొత్తం మంచినీటిలో కేవలం 0.26 శాతమే.
- ఒక్క నిమిషం షవర్ కింద స్నానం చేస్తే.. 19 లీటర్లు ఖర్చవుతాయి. చాలా ఆఫ్రికాదేశాల్లో ఒక కుటుంబం మొత్తం రోజంతా వాడుకునే నీటితో సమానం అది. కాబట్టి నీటిని పొదుపుగా వాడుకోవాలని.. మంచినీటి వనరులను కలుషితం చేయకుండా తదుపరి తరాలను కాపాడుకోవాలని పర్యావరణ నిపుణులు సూచిస్తున్నారు.

మబ్బులు కావివి.. కాలుష్య నురగలు! ఢిల్లీ కాళింది కుంజ్ వద్ద యమునా నది పరిస్థితి ఇదీ. ఆ కాలుష్య జలాల్లోనే ఓ మహిళ పుణ్యస్నానమాచరిస్తున్న దృశ్యం



వెండి తెర అంగడి బొమ్మ

'కమిట్‌మెంట్', 'కాంప్రమైజ్', 'అడ్జెస్ట్‌మెంట్'..టాలీవుడ్‌లో ఈ పదాలన్నిటికీ అర్థం ఒక్కటే 'పడుకోవడం'! అంటూ శ్రీరెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. 'అవకాశాల కోసం వచ్చే అమ్మాయిలను దర్శక, నిర్మాతలు అంగడి బొమ్మల్లా చూస్తున్నారు.. వేధింపులకు తెగబడుతున్నారని' ఆమె చేసిన ఆరోపణలు చర్చనీయాంశమయ్యాయి. మరోవైపు అవకాశాల కోసం హీరోయిన్లే వెంటపడుతున్నారనీ..కాపురాలు కూలుస్తున్నారని తమిళ నిర్మాత జ్ఞానవేల్ రాజా భార్య నేహా చేసిన ట్వీట్లు కోలీవుడ్‌ను షాక్‌కు గురిచేశాయి. హీరోయిన్లను ఆమె సెక్స్ వర్కర్లతో పోల్చడం వివాదాస్పదమయింది. అటు బాలీవుడ్‌లో వివాహేతర సంబంధాల అంశం హాట్ టాపిక్ అయింది.

'కమిట్‌మెంట్' ఇస్తేనే అవకాశాలు.. వేధింపులకు వ్యతిరేకంగా నటి శ్రీరెడ్డి పోరాటం

హీరోయిన్లే అన్నిటికీ రెడీ అంటున్నారు.. నిర్మాత జ్ఞానవేల్ రాజా భార్య ఆరోపణ



తెలుగు చిత్ర పరిశ్రమలో క్యాస్టింగ్ కౌచ్‌పై నటి శ్రీరెడ్డి ఇస్తున్న వరుస ఇంటర్వ్యూలు టీవీల్లో, సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో నిలిచాయి. 'సెక్స్ ఫర్ వర్క్ టాలీవుడ్‌లో సాధారణంగా మారింది. ఈ దుర్మార్గాలు ఇంకెంత కాలం? మాకు అందం లేదా? నటించడం రాదా? మాకెందుకు చాన్స్‌లు ఇవ్వరు? కమిట్‌మెంట్ ఇస్తేనే చాన్స్‌లు ఇస్తారా? టాలీవుడ్‌లో ఎంతమంది అమ్మాయిలు అవకాశాల కోసం ఆకలితో ఎదురుచూస్తున్నారో తెలుసా? తెలుగు సినిమాల్లో తెలుగు హీరోయిన్లకు ఎందుకు అవకాశం ఇవ్వరు? ముఖ్యమంత్రి కేసీఆర్ కలుగజేసుకుని చిత్ర సీమలో మహిళలపై లైంగిక వేధింపులను అడ్డుకోవాలి. అంతవరకూ నా పోరాటం ఆగదు' అంటూ శ్రీరెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. హాలీవుడ్‌లో హార్వే వీన్‌స్టీన్ వంటి నిర్మాతల అకృత్యాలకు వ్యతిరేకంగా మొదలైన 'మీ టూ' ఉద్యమం ప్రపంచ వ్యాప్తమైంది. వందలాది నటీమణులు తమపై జరిగిన లైంగిక వేధింపుల సంఘటనలను సోషల్ మీడియాలో బయటపెట్టారు. సరిగ్గా తెలుగు తారలకు కూడా అలాంటి ధైర్యం, తెగువ కావాలంటున్నారు శ్రీరెడ్డి! హీరోయిన్ కావాలని ఎన్నో ఆశలతో ఎన్నో కష్టాలకోర్చి ఎదురుచూస్తున్న యువతులను కోఆర్డినేటర్లు, కెమెరామెన్లు, దర్శకులు, నిర్మాతలు, హీరోలు తమ ప్రయోజనాల కోసం ఎవరెవరి దగ్గరికో పంపిస్తున్నారని ఆమె చేసిన ఆరోపణలు కలకలం సృష్టించాయి. 'మీ ఇంట్లో అమ్మ, భార్య, చెల్లి ఉన్నారు. మేమూ మరొకరికి కూతుళ్లం. చెల్లెళ్లం!. అవకాశం కోసం వచ్చామని ఎందుకు వస్తువులా చూస్తారు? ఒంటరిగా ఉన్నామని ఎఫైర్ నడపాలని ఎందుకు ప్రయత్నిస్తారు? మమ్మల్ని మనుషుల్లా చూడండి.. ప్లీజ్ అంటూ శ్రీరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆలోచింపజేస్తున్నాయి. 'ఇది నా సమస్య మాత్రమే కాదు. పనికోసం ఏ అమ్మాయి ఇండస్ట్రీకి వచ్చినా నిర్మాత, దర్శకుడితో క్లోజ్‌గా ఉంటావా? అని ఓపెన్‌గా అడుగుతున్నారు. ఇందుకు ఒప్పుకోరు కాబట్టే టాలీవుడ్‌లో ఎక్కువ మంది తెలుగు అమ్మాయిలు కనిపించరు. టాలీవుడ్ లో క్యాస్టింగ్ కౌచ్‌కి వ్యతిరేకంగా నా పోరాటం కొనసాగుతుంది' అంటున్న శ్రీరెడ్డి టాక్ ఆఫ్‌ద ఇండస్ట్రీగా మారాయి.



కాపురాల్లో హీరోయిన్లు చిచ్చు పెడుతున్నారు : నేహా జ్ఞానవేల్



టాలీవుడ్‌లో పని కోసం వచ్చిన తారలను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారని శ్రీరెడ్డి ఆరోపిస్తుంటే.. కోలీవుడ్‌లో నిర్మాత జ్ఞానవేల్ రాజా భార్య నేహా ఇందులో మరో కోణం ఉందంటున్నారు. 'ఇండస్ట్రీలో హీరోయిన్లు వేశ్యల్లా ప్రవర్తిస్తున్నారు. వాళ్లను కుక్కలను కొట్టినట్లు తరిమికొట్టాలి. మగాళ్లు అడిగినా అడగక పోయినా.. వాళ్లు పడుకోవడానికి కూడా రెడీ అంటున్నారు' అన్న జ్ఞానవేల్ నేహా ట్వీట్లు తమిళ పరిశ్రమలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అంతేకాదు కోలీవుడ్‌లో హీరోయిన్లు పచ్చని కాపురాలను కూలుస్తున్నారని, వివాహేతర సంబంధాలకు వాళ్లే కారణమని నేహా ఆరోపించారు. 'ఈ తారల కంటే సెక్స్‌వర్కర్లు నయం. వీళ్లు కాపురాలు కూలుస్తున్నారు. వివాహేతర సంబంధాలకు వాళ్లే కారణం. వాళ్లను వదిలిపెట్టకూడదు. వాళ్ల నిజస్వరూపం బయటపెట్టాలి' అని నేహా ట్వీట్ చేశారు. సింగమ్ 3 వంటి హిట్ సినిమాలను జ్ఞానవేల్ రాజా నిర్మించారు. కాస్ట్యూమ్ డిజైనర్‌గా నేహా జ్ఞానవేల్‌కు పరిశ్రమలో పేరుంది. అయితే కాసేపటికే తన ట్వీట్లను ఆమె డిలీట్ చేశారు. 'ఇది నా కుటుంబ సమస్య కాదు. నా భర్తతో నాకు ఎలాంటి సమస్యలు లేవు. నా చుట్టూ ఉన్న మహిళలు అనుభవిస్తున్న బాధలపై అలా స్పందించాను. అందరు హీరోయిన్లు అలాంటివాళ్లు కాకపోవచ్చు. ఈ సున్నితమైన అంశాన్ని అర్థం చేసుకోండి. ఈ ట్వీట్లతో ఎవ్వరికీ ప్రయోజనం లేదు. అందుకే డిలీట్ చేస్తున్నాను' అని వివరించారు.

బాలీవుడ్ బాగోతాలు





కాల్ డేటా రికార్డ్ (సీడీఆర్) స్కామ్ నేపథ్యంలో హృతిక్ రోషన్-కంగనా రనౌత్ వ్యవహారం బాలీవుడ్‌లో మళ్లీ హాట్ టాపిక్ అయింది. ఈ కేసులో నిందితుడైన సెలబ్రిటీ లాయర్ న్యాయవాది రిజ్వాన్ సిద్దిఖీని థానే క్రైంబ్రాంచ్ పోలీసులు ప్రశ్నించారు. విచారణలో నటి కంగనా, నటుడు జాకీష్రాఫ్ భార్య అయేషా పేర్లు బయటకు వచ్చాయి. ఈ నేపథ్యంలో కంగనా, అయేషాలకు థానే పోలీసులు నోటీసులు జారీచేశారు. కంగనా-హృతిక్ మధ్య అఫైర్ నడిచిందని గతంలో బాలీవుడ్‌లో వార్తలు గుప్పుమన్నాయి. తర్వాత కొంత కాలంగా వీరి మధ్య మాటల యుద్ధం నడిచింది. గతేడాది హృతిక్ వ్యక్తిగత విషయాలను కంగన బయటపెట్టడం సంచలనం సృష్టించింది. హృతిక్ నంబరును రిజ్వాన్‌కి ఇచ్చి.. కాల్ డేటా రికార్డులు కోరినట్లు కంగనా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అయితే నోటీసులు అందుకున్నంత మాత్రాన తాను తప్పు చేసినట్లు కాదనీ, తన పరువు తీయవద్దని కంగన మీడియాను కోరారు. మరో బాలీవుడ్ నటుడు నవాజుద్దీన్ సిద్దిఖీ తన భార్యపై అనుమానంతో రిజ్వాన్ సిద్దిఖీ సాయంతో కాల్ డేటా రికార్డులు సంపాదించాడని ఆరోపణలున్నాయి. సీడీఆర్ స్కాం నేపథ్యంలో జాకీష్రాఫ్ భార్య అయేషా, నటుడు సాహిల్‌ఖాన్ మధ్య సంబంధం కూడా బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది.



అన్న సీఎం.. చెల్లి టీ అమ్మకం

లఖ్‌నవ్, మార్చి 21: దూరపు బంధువులెవరైనా మంచి హోదాలో ఉన్నారంటేనే హడావిడి చేస్తుంటారు. 'మా మామ ఎమ్మెల్యే.. మా బంధువు కలెక్టర్ అంటూ' దర్పం ప్రదర్శిస్తారు. అలాంటిది దేశంలోని అతి పెద్ద రాష్ట్రానికి అన్న ముఖ్యమంత్రి అయినా ఆయన చెల్లి మాత్రం ఇప్పటికీ టీ అమ్ముతూ సాధారణ జీవనం సాగిస్తోంది. ఆ అన్నాచెల్లెళ్లు ఎవరో కాదు.. యూపీ సీఎం యోగి ఆదిత్యానాథ్.. ఆయన చెల్లి శశిపాయల్. యోగి ముఖ్యమంత్రి పదవి చేపట్టి ఏడాది గడిచిపోయింది. గతంలోనూ ఎంపీగా చాలా ఏళ్లపాటు పనిచేశారు. కానీ ఆయన చెల్లెలు శశిపాయల్.. మాత్రం గత 23 ఏళ్లుగా ఉత్తరాఖండ్‌లోని కోఠార్ గ్రామంలో చిన్న టీ కొట్టు నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఆమె భర్త కూడా అక్కడే ఓ చిన్న పూజా సామగ్రి దుకాణం నిర్వహిస్తున్నారు. అన్న ముఖ్యమంత్రి అయినా దర్పం ప్రదర్శించకుండా అత్యంత సాధారణ జీవితం గడుపుతున్న శశిపాయల్‌ను చూసి ప్రతిఒక్కరూ ఆశ్చర్యపోతున్నారు.



నా పేరును ఆర్‌వీ 155677820గా మార్చండి

▸▸ గుజరాత్ హైకోర్టును ఆశ్రయించనున్న ఆటోడ్రైవర్

'నేను హేతువాదిని, నాకు మతంతో సంబంధం లేదు. దయచేసి నా పేరు మార్చండి' అంటున్నాడు గుజరాత్‌కు చెందిన రాజ్‌వీర్ ఉపాధ్యాయ్ అనే ఆటోడ్రైవర్. పేర్ల ద్వారా ప్రజలు కుల, మతాలను గుర్తిస్తారని.. తాను నాస్తికుడిని కాబట్టి పేరును ఆర్‌వీ155677820గా మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. తనకు సంబంధించిన అన్ని పత్రాల్లో పేరు, మతం తొలగించి దాని స్థానంలో ఆర్‌వీ155677820ను చేర్చాలని కోరాడు. అయితే.. అతడి విజ్ఞప్తిని అధికారులు తిరస్కరించారు. ఎప్పుడంటే అప్పుడు పేరు మార్చుకునే అవకాశం లేదని తెల్చిచెప్పారు. 2015 నుంచి పేరు మార్చుకునేందుకు ప్రయత్నిస్తున్నా.. కారణం లేకుండా తన విజ్ఞప్తిని తిరస్కరించారని ఆరోపించాడు. పేరు మార్పు కోసం తాను హైకోర్టుకు ఆశ్రయించనున్నట్లు ప్రకటించాడు.

శాస్త్రవేత్త ఇవాంకా!

తెల్లటికోటు.. చేతిమేజోళ్లు.. రక్షణ కళ్లద్దాలతో తీక్షణంగా పరిశోధనల్లో మునిగిపోయిన 'శాస్త్రవేత్త' ఎవరో కాదు.. ఇవాంకా ట్రంప్! అయోవా రాష్ట్రంలో పర్యటన సందర్భంగా ఇటీవల ఆమె వాకీ ఆస్పైరింగ్ ప్రొఫెషన్ ఎక్స్‌పీరియెన్స్(అపెక్స్) ఇన్నొవేషన్ అండ్ లెర్నింగ్ సెంటర్‌ను సందర్శించారు. అప్పుడు కొంతసేపు ఇలా శాస్త్రవేత్త అవతారం ఎత్తారు. ఎలక్ట్రానిక్ సిగరెట్లలో వాడే పదార్థంలో నికొటిన్ శాతాన్ని పరీక్షిస్తుండగా తీసిన ఈ ఫొటోను ఇవాంకా షేర్ చేశారు.





కిరాణా సామాను నుంచి గృహోపకరణాల వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేస్తే ఇంటికే వచ్చేస్తున్నాయి. ఇప్పుడు ఇదే బాటలో డీజిల్‌ను కూడా డోర్ డెలివరీ చేయాలని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ) నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా పుణెలో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. త్వరలోనే దేశమంతటా సేవలను విస్తరించనున్నట్లు తెలిపింది. అయితే డీజిల్ కావాల్సిన వారు ముందుగానే బుక్ చేసుకోవాలని ఐఓసీ చైర్మన్ సంజీవ్ సింగ్ తెలిపారు.



లా-లోచనం

Law lochanam



నిర్లక్ష్య వైద్యం.. తప్పదు భారీ మూల్యం

ప్రతి 300 చికిత్సల్లో ఒకటి నిర్లక్ష్య వైద్యంతో మరణంగా వికటిస్తోందని, ఏటా రమారమి 5.2 మిలియన్ల రోగులు 'వైద్య ప్రమాదాల' బారినపడుతున్నారని సాక్షాత్తూ ప్రపంచ ఆరోగ్య సంస్థే లెక్క తీసింది. వికటించిన ఔషధాలూ, శస్త్రచికిత్సానంతరం పర్యవేక్షణ లోపం, చికిత్స పూర్తికాకుండానే బలవంతంగా డిశ్చార్జి చేసి చేతులు దులిపేసుకోవటం, అనుభవలేమితో చేసే 'తూతూ వైద్యం' వంటి అరిష్టాలతో వైద్యరంగం కునారిల్లుతోంది. వెతలబారినపడ్డ వ్యాధిగ్రస్తులు పరిహారం కోసం సివిల్ కోర్టులు, వినియోగదారుల ఫోరాలను ఆశ్రయించటం, ఏళ్లు సాగే విచారణ ప్రక్రియలో విసిగివేసారటం సర్వసాధారణంగా మారింది. పూర్తి నిర్లక్ష్యంతో వైద్యం చేసే వైద్యులను ప్రాసిక్యూషన్ చేయవచ్చు. కేవలం మానవ తప్పిదంగా మాత్రమే గుర్తించిన సందర్భాల్లో ఫాటల్ యాక్సిడెంట్ల చట్టం ప్రకారం నష్టపరిహారం పొందవచ్చు.

అయితే నష్టపరిహారం లెక్కగట్టటానికీ, వైద్యులకు నిర్లక్ష్యకారక ప్రమాద నేరాలకు శిక్ష విధించేందుకూ సమగ్రమైన పాలసీ కానీ, స్పష్టమైన విధివిధానాలు కానీ చట్టంలో లోపించాయి. దీంతో వివిధ కోర్టులు విభిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నాయి. ప్రతి చిన్న లోపాన్నీ ఎత్తిచూపి, వైద్యులపై భౌతికదాడులు చేయటం, క్రిమినల్ కేసులు బనాయించి వైద్యుల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయడం వంటి ఉదంతాలు కోకొల్లలు. దీంతో మొత్తం వైద్య రంగమే భద్రతా లేమితో కొట్టుమిట్టాడుతోంది. ఈ అంశాలపై కోర్టులు వెలువరించిన తీర్పులు అటు వైద్య పీడితులకూ ఇటు వైద్యులకు కూడా వెన్నుదన్నవటం విశేషం. వైద్యుడు చికిత్స చేసేందుకు సిద్ధమయ్యాడంటే తన వృత్తి సామర్థ్యంపై పేషెంటుకు హామీ ఇచ్చినట్టే. తన అనుభవం చాలని పక్షంలో వేరే నిపుణుడిని సంప్రదించాలని, లేకుంటే అది నిర్లక్ష్య వైద్యమేనని శ్రీమతి సాంత్రా కేసు (2000)లో సుప్రీంకోర్టు వక్కాణించింది. వైద్యుడు తన శక్తికి మించి వైద్య ప్రయోగాలు చేయటం తగదని హితవు చెప్పింది. తన విచక్షణ, అనుభవం, వినియోగించి చికిత్సనందించినప్పటికీ, వికటించి రోగి ఇక్కట్ల పాలయితే వైద్యుడు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు కాదని, పర్యవసానాలకు బాధ్యుణ్ణి చేసి దండించడం తగదని డాక్టర్ త్రియంబక్ కేసులో కోర్టు అభిప్రాయపడింది. వైద్యుడిని శిక్షించేందుకుగాను ఆయన నిర్లక్ష్య నిర్వాకమే వైద్య ప్రమాదానికి పూర్తి కారణమని కోర్టు విశ్వసించాలి. సివిల్ వ్యవహారాల్లో నష్టపరిహారం మదింపు కోసం రోగికి సంభవించిన దైహిక, మానసిక నష్టాన్ని అంచనా వేయాలని శాంత కేసులో మార్గదర్శకాలు జారీ చేసిన సుప్రీంకోర్టు, తర్వాతి కాలంలో స్పష్టమైన మార్గదర్శకాలను వెలువరించి, వైద్యులను అనవసర వివాదాలకు గురి చేయకుండా కట్టడి చేసింది. వైద్యుడి నిర్లక్ష్య పాత్ర పోషణను లెక్కించేందుకు విచారణలో మరో వైద్యనిపుణుడి అభిప్రాయాన్ని కోర్టు సేకరించాలని మోహనన్ కేసు (2004)లోనూ, కేవలం నిర్లక్ష్య ధోరణి కాక పూర్తిస్థాయి నిర్లక్ష్యం, లెక్కలేనితనాన్ని రుజువు చేయనిదే వైద్యుణ్ణి శిక్ష, జరిమానాలకు గురిచేయడం సబబు కాదని సురేష్ గుప్తా కేసు (2004)లోనూ స్పష్టం చేసింది.

అదే సమయంలో కోర్టు తప్పుడు నిర్ణయానికీ, మానవ తప్పిదానికీ నేరపూరిత నిర్లక్ష్య ధోరణికీ మధ్య తేడాలను విశదీకరించింది. అనవసర వేధింపులతో వైద్యులను నిస్పృహకు గురిచేస్తే మొత్తం వైద్యరంగమే గందరగోళంలో పడే ప్రమాదముందని, ఒక్క వైద్యుడి నిర్లక్ష్య నిర్వాకంతో మొత్తం ఆరోగ్యరంగ శీలతను బలి చేయరాదని ప్రకటించింది. కాగా జాకబ్‌మాథ్యూ కేసులో విస్తృత ధర్మాసనం నిర్లక్ష్య వైద్యం వికటిస్తే ఇండియన్ పీనల్ కోడ్‌లోని 304-ఏ సెక్షన్ ప్రకారం వైద్యుడు శిక్షాపాత్రుడవుతాడని, అయితే వైద్యుల రక్షణ ప్రాధాన్యంగా ఈ దిశలో స్పష్టమైన మార్గదర్శకాలను కేంద్రం సిద్ధం చేయాల్సి ఉందని ఆదేశించింది. అయితే నేటికీ కేంద్రం చేసే కసరత్తులు ఓ కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో కేవలం వ్యాధిని నయం చేస్తానని వాగ్దానం చేసి, విఫలమైన వైద్యుడిని నిర్లక్ష్యం నెపంతో శిక్షించరాదని అలహాబాద్ హైకోర్టు డాక్టరు మీరా మాలిక్ (మే, 2017) కేసులోనూ, నిందిత వైద్యుడిని శిక్షించేందుకు కోర్టులు మెడికల్ బోర్డు అభిప్రాయాన్ని పొందాల్సి ఉంటుందని గుజరాత్ హైకోర్టు గత ఫిబ్రవరిలో డాక్టర్ బీపీ జైన్ కేసులోనూ తీర్పులు చెప్పాయి. ప్రతిభావంతులు, వృత్తి నిబద్ధులైన వైద్యులను కాపుగాస్తూనే, మొత్తం వ్యవస్థను రోగగ్రస్తం చేస్తున్న వైద్యశిఖామణులపై ఓ కన్నేసి వుంచడం తప్పనిసరి.

- వేదాంతం సీతారామావధాని, భారత సుప్రీంకోర్టు మాజీ సెక్రటరీ జనరల్, సెల్: 70421 40099

కోట్ల ఆస్తి వదులుకుని సన్యాసం!!

వారసత్వంగా వచ్చే ఆస్తి కోసం బంధాలు, బంధుత్వాలను తెంచుకుంటున్న ప్రస్తుత సమాజంలో వందల కోట్ల ఆస్తిని వదులుకొని జైన భిక్షువుగా మారేందుకు నిర్ణయించుకున్నాడు 24 ఏళ్ల కుర్రాడు. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో మోక్షేష్ షాహ్ కుటుంబానికి వందల కోట్ల రూపాయల అల్యూమినియం వ్యాపారం ఉంది. అయినా ఆ కుర్రాడు ఆస్తి కోసం ఆరాటపడటం లేదు. రెండేళ్ల క్రితమే సీఏ పూర్తి చేసిన మోక్షేష్.. సంపద కన్నా మోక్షమే ప్రధానమని గుర్తించి ఆధ్యాత్మిక మార్గంలో పయనించాలని నిర్ణయించుకున్నాడు. 'ధనంతో అన్నింటినీ కొనవచ్చు. అన్ని ఆనందాలు సమకూరుతాయి కానీ ఆత్మానందం మాత్రం లభ్యం కాదు. అందుకే దీక్ష తీసుకుని జైన భిక్షువుగా జీవించాలని నిర్ణయించుకున్నా' అంటున్నాడు. వచ్చే నెల 20న అహ్మదాబాద్‌లోని అమియాపురలో మోక్షేష్ దీక్ష తీసుకోబోతున్నాడు.



విశాఖలో సీపీఎం పాదయాత్ర



రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వడంతోపాటు విభజన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సీపీఎం బుధవారం విశాఖపట్టణంలో మహా పాదయాత్ర నిర్వహించింది. ఈ పాదయాత్రకు వైసీపీ, కాంగ్రెస్, లోక్‌సత్తా, సీపీఐలు మద్దతు తెలిపాయి. మాజీ మంత్రి, ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ పాదయాత్రలో పాల్గొన్నారు. - మద్దిలపాలెం

హైదరాబాద్‌లో న్యాయవాదుల నిరసన



ఏపీకి ప్రత్యేక హోదా కల్పించాలని డిమాండ్ చేస్తే ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం భోజన విరామ సమయంలో హైకోర్టు గేటు ఎదుట నిరసన తెలిపారు. హైకోర్టు 4వ గేటు నుంచి సిటీ కాలేజీ వరకు ప్లకార్డులు చేపట్టి మౌన ప్రదర్శన చేశారు. - ఆంధ్రజ్యోతి, హైదరాబాద్

తిరుపతి నుంచి ఢిల్లీకి సైకిల్ యాత్ర



ఏపీకి ప్రత్యేక హోదా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ పశ్చిమ గోదావరి జిల్లా మెంటెపూడికి చెందిన కొల్లా వెంకట్ ఢిల్లీకి సైకిల్‌పై వచ్చారు. ఫిబ్రవరి 14న తిరుపతిలో ఈ యాత్ర ప్రారంభించి బుధవారం ఢిల్లీకి చేరుకున్నారు. ప్రత్యేక హోదా ఏపీ ప్రజల ఆత్మగౌరవ నినాదమని వెంకట్ పేర్కొన్నారు.

నేడే రహదారుల దిగ్బంధం

ఉదయం 10-12 గంటల వరకు.. లెఫ్ట్, వైసీపీ, జనసేన మద్దతు.. శాంతియుతంగా టీడీపీ నిరసన

సైంధవుడిలా కేసీఆర్: రామకృష్ణ

విజయవాడ, సత్తెనపల్లి, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదా సాధన ఉద్యమంలో భాగంగా ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా జాతీయ రహదారుల దిగ్బంధం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ వెల్లడించారు. సీపీఎం నాయకుడు వై.వెంకటేశ్వరరావు, సీపీఐ నాయకుడు సత్యనారాయణమూర్తిలతో కలిసి బుధవారం ఆయన విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్న టీడీపీ కూడా కార్యక్రమానికి కలిసి రావాలని కోరారు. కేంద్రం పై టీడీపీ, వైసీపీలు అవిశ్వాస తీర్మానం పెడితే చర్చ కు రాకుండా తెలంగాణ సీఎం కేసీఆర్ సైంధవుడిలా అడ్డుపడుతున్నారని రామకృష్ణ మండిపడ్డారు. హోదా విషయంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారన్నారు. కాగా, 22న రోడ్ల దిగ్బంధనం, 23న రాష్ట్రంలోని అన్ని విద్యార్థి, యువజన సంఘాలతో సమావేశమై హోదాపై మరింత ముందుకెళతామన్నారు. భవిష్యత్తులో సీపీఐ, సీపీఎం, లోక్‌సత్తా, జనసేన పార్టీలు ప్రజా సమస్యలు, ప్రత్యేక హోదాపైనా కలిసి పయనిస్తాయని చెప్పారు.

అమరావతి, విశాఖపట్నం, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదా కోసం చేపట్టిన పోరు ఉద్యమ పంథాలోకి మారుతోంది. ఢిల్లీలో హోదా కోసం ఎంపీలు పోరాడుతుంటే.. క్షేత్రస్థాయిలో యువతను, సామాన్య ప్రజలను కదిలించే దిశగా రాజకీయపార్టీలు సమాయత్తం అవుతున్నాయి. 13 జిల్లాల్లోనూ గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల దాకా జాతీయ రహదారులను దిగ్బంధించాలని ప్రధాన రాజకీయపక్షాలన్నీ నిర్ణయించాయి. టీడీపీ కూడా శాంతియుతంగా నిరసనలు తెలియజేయనుంది. ప్రత్యేక హోదా సాధన సమితి ఆధ్వర్యంలో ఇటీవల సీపీఎం, సీపీఐలు ప్రజాసంఘాల ఐక్యవేదిక పేరిట నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో జాతీయ రహదారుల దిగ్బంధనానికి పిలుపిచ్చాయి. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిర్వహించే కార్యక్రమమైనందున నిరసనకు నైతిక మద్దతును తెలియజేస్తున్నామని టీడీపీ వివరించింది. అధికారంలో ఉన్నందున బంద్‌లూ, రాస్తారోకోలలో పాల్గొనే అవకాశం లేదని పేర్కొంది. ఈ ఆందోళనకు వైసీపీ సంఘీభావం తెలిపింది. రహదారుల దిగ్బంధంలో పాల్గొనాలని పార్టీ శ్రేణులను జగన్ ఆదేశించారు. కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతును ఇచ్చింది. విజయవాడ కనకదుర్గమ్మ వారధి దగ్గర జరిగే కార్యక్రమంలో కాంగ్రెస్ పాల్గొంటుందని ఏపీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి తెలిపారు. జనసేన కూడా హోదా కోసం చేసే పోరాటంలో పాల్గొంటామని స్పష్టం చేసింది. విద్యార్థులకు ఇబ్బంది కలుగకుండా నిరసన తెలపాలని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సూచించారు. అన్ని పక్షాలూ రహదారుల దిగ్బంధనానికి సిద్ధం కావడంతో కార్యక్రమం విజయవంతం అవుతుందని, హోదా డిమాండ్ మరింతగా జనంలోకి వెళ్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



అనకాపల్లి సదస్సులో మాట్లాడుతున్న చలసాని శ్రీనివాస్

వైసీపీతో కలిసి వద్దు: కళా వెంకట్రావు

నిరసనలపై టీడీపీ ఏపీ అధ్యక్షుడు కళా వెంకట్రావు పార్టీ నేతలతో బుధవారం రాత్రి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రహదారుల పక్కన టెంటులు వేసి నిరసన సభలు నిర్వహించాలని ఆయన సూచించారు. వైసీపీతో కలిసి నిరసన కార్యక్రమాల్లో పాల్గొనవద్దని స్పష్టంగా ఆదేశించారు. ఆందోళన ముసుగులో వైసీపీ ఉద్రిక్తతలు రెచ్చగొట్టి విధ్వంసం సృష్టించే అవకాశం ఉందని..అలాంటి వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని కళా వెంకట్రావు సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. రాష్ట్ర బంద్ ఎంత శాంతియుతంగా నిర్వహించామో గురువారం నిరసనలు కూడా అలా హుందాగా ఉండాలన్నారు. చంద్రబాబు కూడా బుధవారం రాత్రి కొందరు పార్టీ ముఖ్యనేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

అన్ని పార్టీలు కలిసి రావాలి: చలసాని

అన్ని పార్టీలు కలిసి పోరాడితేనే హోదా సాధ్యమని ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు చలసాని శ్రీనివాస్ అన్నారు. విశాఖ జిల్లా అనకాపల్లిలోని ఉప్పల చంద్రశేఖర్ కల్యాణ మండపంలో బుధవారం విద్యార్థి ఐక్య కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో 'ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన కోసం ఆంధ్రుల ఆత్మ గౌరవ పోరాటం' అంశంపై ఏర్పాటైన సదస్సులో ఆయన మాట్లాడారు. కాగా, నిరసనల నేపథ్యంలో విశాఖలో పరీక్షలు రాసేందుకు వెళ్లే విద్యార్థులతోపాటు ఉద్యోగులు ఇతర పనులపై వెళ్లేవారంతా ఉదయం పది గంటల కంటే ముందే గమ్యానికి చేరుకోవాలని ట్రాఫిక్ ఏడీసీపీ రమేశ్‌కుమార్ సూచించారు.



టీడీపీ, వైసీపీ రాజకీయం!

- వారు ఏమైనా చేసుకోనివ్వండి
- మేం ఏపీకి న్యాయం చేస్తాం
- కొత్తపల్లి గీతతో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): "ఆంధ్రప్రదేశ్‌కు మేం మేలు చేయాలనే ఉన్నాం. కానీ... టీడీపీ, వైసీపీ రాజకీయ లబ్ధి కోసం ఇదంతా చేస్తున్నాయి. చేసుకోనివ్వండి. ఎవరు ఎలా వ్యవహరించినా మేము మాత్రం ఏపీకి న్యాయం చేస్తాం. రైల్వే జోన్ ఏర్పాటు కూడా పరిశీలిస్తున్నాం" అని ప్రధాని మోదీ తనతో చెప్పినట్లు అరకు ఎంపీ కొత్తపల్లి గీత వెల్లడించారు. బుధవారం ఆమె పార్లమెంటు భవనంలో మోదీని కలిశారు. ఆ తర్వాత మీడియాతో మాట్లాడారు. విభజన గాయాల నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్న రాష్ట్రానికి పూర్తిస్థాయిలో చేయూతనివ్వాలని ప్రధానికి విన్నవించానని తెలిపారు. రాష్ట్రానికి పూర్తిగా న్యాయం చేస్తానని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలను నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నానని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఈ విషయంలో వెనుకడుగువేసేది లేదని ప్రధాని మోదీ స్పష్టం చేశారని కొత్తపల్లి గీత తెలిపారు.

గీతకు వైసీపీ షోకాజ్ నోటీసులు

అరకు ఎంపీ కొత్తపల్లి గీతకు వైసీపీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. లోక్‌సభలో తాము జారీ చేసిన విప్‌కు విరుద్ధంగా వ్యవహరించారని, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని ఎందుకు అనర్హత వేటు వేయరాదో ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని చీఫ్ విప్ వైవీ సుబ్బారెడ్డి నోటీసుల్లో పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టిన నేపథ్యంలో 19న విప్ జారీ చేశామని నోటీసుల్లో పేర్కొన్నారు. 20వ తేదీన అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇస్తున్న వారిని నిలబడమని స్పీకర్ రూలింగ్ ఇచ్చినప్పుడు వైసీపీ ఎంపీలంతా నిల్చున్నా గీత నిలబడలేదని తాము గుర్తించామని అన్నారు. నోటీసుకు ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. సుబ్బారెడ్డి జారీ చేసిన షోకాజ్ నోటీసులకు కొత్తపల్లి గీత స్పందించారు. అవిశ్వాస తీర్మానం చర్చకు వచ్చినప్పుడే విప్ పనిచేస్తుందని, నిలబడకపోవడానికి విప్ చెల్లదని ఆమె వివరణ ఇచ్చారు. "ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి సీరియస్ అంశంపై చర్చించడానికి కాకుండా నాపై వ్యక్తిగత కక్ష తీర్చుకోడానికే అవిశ్వాస తీర్మానం పెట్టారు" అని ఆమె ఆరోపించారు. పరిస్థితులనుబట్టి తాను విప్‌కు లోబడి ఉంటానని తెలిపారు. తనకు ఇలాంటి నోటీసులు ఇస్తూ మానసిక క్షోభను కలిగిస్తున్నందుకు కోర్టుకు వెళ్లే హక్కు తనకు ఉందని పరోక్షంగా హెచ్చరించారు.

రాజీనామాలే ఉత్తమం

- బీజేపీ నేతలకు కొణతాల సూచన



గజపతినగరం రూరల్, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి ప్రత్యేక హోదాతో పాటు విశాఖకు రైల్వే జోన్, పరిశ్రమలు, నిధులు, రాయితీలు తీసుకురాలేని స్థితిలో ఉన్న బీజేపీ రాష్ట్ర నాయకులు తక్షణమే తమ పదవులకు రాజీనామా చేస్తే ఉత్తమమని మాజీ మంత్రి ఉత్తరాంధ్ర చర్చా వేదిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ అన్నారు. విజయనగరం జిల్లా గజపతినగరం నాలుగురోడ్ల జంక్షన్ వద్ద ప్రత్యేక హోదా కోరుతూ తాడి జశ్వంత్ నాయుడు చేస్తున్న నిరవధిక నిరాహార దీక్షకు ఆయన బుధవారం సంఘీభావం ప్రకటించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రధాని మోదీ నియంతృత్వ వైఖరితో రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోదీ దేశ ప్రధానిలా కాకుండా గుజరాత్ ముఖ్యమంత్రిలా వ్యవహరిస్తున్నారని ఎద్దేవా చేశారు. గతంలో టీడీపీ ప్రత్యేక ప్యాకేజీకి ఒప్పుకోవడం దురదృష్టకరమన్నారు. ఆ రోజే వైసీపీ ఎంపీలు కూడా రాజీనామాలు చేస్తే పరిస్థితి ఇంతవరకూ వచ్చేది కాదని, ఇప్పుడు ఎవరు రాజీనామాలు చేసినా ప్రయోజనం లేదని అన్నారు. రాష్ట్ర విభజన చేసిన కాంగ్రెస్‌కు పట్టిన గతే బీజేపీకీ పడుతుందని కొణతాల హెచ్చరించారు.

హోదా ఆంధ్రుల కోరిక

- ఇందుకు భిన్నంగా ప్రవర్తించేవారు చరిత్ర హీనులే!
- జగన్, పవన్‌లకు హోదా తెచ్చే ఉద్దేశమే లేదు
- మోసానికి మోదీ.. అవిశ్వాసానికి అమిత్ షా చిరునామా
- కేంద్రం దిగొచ్చేవరకూ పోరాటం చేస్తాం: టీడీపీ ఎమ్మెల్యేలు

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కేసుల మాఫీ కోసం, అక్రమ ఆస్తుల రక్షణ కోసం ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రధాని మోదీ ముందు మోకరిల్లారని ప్రభుత్వ చీఫ్‌విప్ పల్లె రఘునాథరెడ్డి ఆరోపించారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. జగన్, పవన్‌లకు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురావాలనే ఉద్దేశం లేదని ఆరోపించారు. రాష్ట్రం కోసం పోరాటం చేస్తున్న చంద్రబాబును విమర్శించే జగన్, పవన్‌లు కేంద్రాన్ని ఒక్క మాటా అనటం లేదన్నారు. 5 కోట్ల మంది ఆంధ్రుల కోరిక ప్రత్యేక హోదా అని, ఇందుకు భిన్నంగా ఎవరు ప్రవర్తించినా చరిత్రహీనులు అవుతారని హెచ్చరించారు. హోదా ఇవ్వాలని, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చాలని కేంద్రాన్ని అడిగితే.. తమపై అనవసర నిందలు మోపుతున్నారని జీవీ ఆంజనేయులు విమర్శించారు. ఏపీకి రావలసిన హక్కుల కోసం మోదీ దిగొచ్చే వరకు పోరాటం చేస్తామన్నారు. మోసానికి చిరునామా మోదీ అని.. అవిశ్వాసానికి అర్థం అమిత్ షా అని అయితా బత్తుల ఆనందరావు వ్యాఖ్యానించారు. ప్రాంతీయ పార్టీలు ఉండకూడదని మోదీ, అమిత్‌షా కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. తమిళనాడులో పళనిస్వామి, పన్నీరు సెల్వం బీజేపీ తొత్తులుగా వ్యవహరిస్తూ.. ఏపీకి జరిగిన అన్యాయంపై పార్లమెంటులో చర్చకు రాకుండా చేస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ కూడా టీడీపి చేస్తున్న పోరాటానికి సహకరించాలని కోరారు.

సెలవుల్లోనే బదిలీలు: కత్తి నరసింహారెడ్డి

ఉపాధ్యాయ బదిలీలు వేసవి సెలవుల్లోనే చేపట్టాలని పీడీఎఫ్ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి కోరారు. రాష్ట్రంలో 8400 పాఠశాలల్లో భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని.. వాటికి మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. విభజన హామీలను అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. పార్టీలతో సంబంధం లేకుండా అందరూ ఒకే మాట మీద నిలబడి కేంద్రంపై పోరాటం చేయాలని అన్నారు.

పవన్‌ను నడిపిస్తోంది బీజేపీనే: కేఈ, అచ్చెన్న

అమరావతి/చిలకలూరిపేట, మార్చి 21(ఆంధ్రజ్యోతి): జనసేన అధిపతి పవన్ కల్యాణ్ వెనుక ముమ్మాటికీ బీజేపీ కేంద్ర నాయకత్వం ఉందని ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి, మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీ లాబీల్లో వారు మాట్లాడుతూ ప్రత్యేక హోదా లాంటి ప్రధాన అంశాన్ని వదిలేసి ఆయన టీడీపీని లక్ష్యంగా చేసుకోవడం ఇందులో భాగమేనని, ప్రజలు పవన్ అడుగుల్ని సులభంగానే అర్థం చేసుకుంటున్నారని వివరించారు. అలాగే ఢిల్లీలో ఎంపీ విజయసాయిరెడ్డి చర్యలు వైసీపీ, బీజేపీల కుమ్మక్కుకు నిదర్శనమని చెప్పారు. అవిశ్వాసం విషయలో తాము స్పష్టతతో ఉన్నామని, చంద్రబాబు నిర్ణయానికి జాతీయ స్థాయిలో మద్దతు లభిస్తోందని పేర్కొన్నారు. కాగా, మోదీతో లాలూచీ పడిన ప్రతిపక్షాలు ప్రజలకు ద్రోహం చేస్తున్నాయని మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు.దేశం అంతా మోదీ దురాలోచనలు, కక్షసాధింపు చర్యలు చూస్తుంటే ఇక్కడి ప్రతిపక్ష నాయకులు చంద్రబాబుపై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారన్నారు.

ఎన్నికల కోసమే టీడీపీ రాజకీయ క్రీడ: మాధవ్

అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): బీజేపీపై టీడీపీ చేస్తున్న దాడిని తిప్పికొట్టాలని తమ అధ్యక్షుడు అమిత్‌షా చెప్పారని.. ఆయన చెప్పిందే చేస్తున్నామని బీజేపీ ఎమ్మెల్సీ మాధవ్ తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం ఏమీ చేయలేదంటూ సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్న తీరు, ఆయన భావోద్వేగం అన్నీ ప్రజలను పక్కదారి పట్టించడానికి.. సానుభూతి కోసమేనని విమర్శించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి కేంద్రం అన్యాయం చేసిందనే భావన ప్రజల్లో బలంగా నాటుకునేవిధంగా చేయాలనే సీఎం అలా చేస్తున్నారని విమర్శించారు. టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు అంతా ఇదే పంథాను అనుసరిస్తున్నారన్నారు. 2019 ఎన్నికల కోసం టీడీపీ రాజకీయ క్రీడ ఆడుతోందని విమర్శించారు. కేంద్రం రాష్ట్రానికి ఏమిచ్చిందో పవన్ అర్థం చేసుకున్నారని.. అందుకే మాట్లాడుతున్నారన్నారు. నాలుగేళ్లలో లేని వ్యతిరేకత పది రోజుల్లోనే ఎలా వచ్చిందని ప్రశ్నించారు. 'అడిగినంత ఇవ్వాలి. లేకపోతే ఇలాగే చేస్తాం' అన్నవిధంగా సీఎం ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ప్రజల్లో ప్రాంతీయభావం తీసుకొచ్చే ప్రయత్నాన్ని టీడీపీ చేస్తోందన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజెప్పే ప్రయత్నం బీజేపీ చేస్తుందని చెప్పారు. ఎంపీ శివప్రసాద్ పార్లమెంటు వద్ద మనల్ని నవ్వులపాలు చేసేవిధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు.

నాలుగో రోజూ అదే తీరు

- సభ ఆర్డర్‌లో లేదన్న స్పీకర్ మహాజన్
- మళ్లీ పరిగణనకు నోచని 'అవిశ్వాసం'
- టీడీపీకి అండగా నిలిచిన విపక్షాలు
- వెల్‌లో టీఆర్ఎస్, అన్నాడీఎంకే నిరసన
- మళ్లీ నోటీసులు ఇచ్చిన టీడీపీ, వైసీపీ

న్యూఢిల్లీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): లోక్‌సభలో వరుసగా నాలుగో రోజూ అవిశ్వాసం తీర్మానానికి ఆటంకాలు తప్పలేదు. బుధవారం సైతం గత మూడు రోజుల సన్నివేశమే పునరావృతమైంది. వెల్‌లో ఎంపీలు నిరసన చేస్తుండటంతో అవిశ్వాసానికి ఎవరు మద్దతు తెలుపుతున్నారో గుర్తించలేకపోతున్నానని స్పీకర్ సుమిత్రా మహాజన్ పేర్కొన్నారు. సభ ఆర్డర్‌లో ఉంటేనే మద్దతు తెలిపేది ఎవరు, నిరసన చేస్తున్నది ఎవరో తెలుస్తుందంటూ అవిశ్వాస తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోలేదు. కేంద్ర మంత్రి మండలిపై తమకు విశ్వాసం లేదని టీడీపీ లోక్‌సభాపక్ష నేత తోట నర్సింహం, వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి ఇచ్చిన నోటీసులను స్పీకర్ బుట్టదాఖలు చేశారు. కేంద్ర ప్రభుత్వంపై వరుసగా అవిశ్వాస బాణం ఎక్కుపెడుతున్న టీడీపీ... ప్రతిపక్ష పార్టీల నుంచి పూర్తిస్థాయి మద్దతు సాధించగలిగలిగింది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఎస్పీ, ఆర్జేడీ, ఆప్, ఎంఐఎం, ఆర్జేడీ, ఎన్సీపీ, జేడీఎస్, బీజేడీ, వామపక్షాల సభ్యులు ఏపీకి అండగా నిలిచారు.

సీట్ల దగ్గరే నిల్చుని నిరసన

బుధవారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే టీఆర్ఎస్, అన్నాడీఎంకే ఎంపీలు వెల్‌లోకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు. తెలుగుదేశం, వైసీపీ సభ్యులు వారి స్థానాల్లోనే నిలబడి ఏపీకి జరిగిన అన్యాయంపై నిరసన తెలియజేశారు. మరోవైపు ఏక్ దేశ్ ఏక్ నీతి అంటూ టీఆర్ఎస్ ఎంపీలు నినాదాలు చేశారు. కావేరీ నీటి యాజమాన్య బోర్డు ఏర్పాటు చేయాలని అన్నాడీఎంకే ఎంపీలు ఆందోళన కొనసాగించారు. స్పీకర్ ప్రశ్నోత్తరాలు ప్రారంభించినా వెల్‌లో ఉన్న ఎంపీలు పెద్దగా అరుస్తూ ఆందోళన చేయడంతో రెండు నిమిషాల్లోనే సభను వాయిదా వేశారు. తిరిగి మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన తరువాత కూడా టీఆర్ఎస్, అన్నాడీఎంకే ఎంపీలు వెల్‌లోకి వచ్చి ఆందోళన కొనసాగించారు. కొత్తగా ఆర్జేడీ ఎంపీ పప్పూయాదవ్ కూడా వెల్‌లోకి వచ్చారు. సభ్యులు పత్రాలు సమర్పించడం పూర్తయిన వెంటనే అవిశ్వాస తీర్మానంపై స్పీకర్ ప్రకటన చేశారు. అదే సమయంలో టీడీపీ, వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, ఎస్పీ, ఆర్జేడీ, ఆప్, ఎంఐఎం, ఆర్జేడీ, ఎన్సీపీ, జేడీఎస్, బీజేడీ, వామపక్షాల ఎంపీలు తాము మద్దతిస్తున్నామంటూ చేతులెత్తి తెలిపారు. అయితే ఎంపీల ఆందోళన మధ్య ఎవరు మద్దతు ఇస్తున్నారో తనకు అర్థం కావడంలేదని స్పీకర్ పేర్కొన్నారు. వెంటనే సభ ను గురువారానికి వాయిదా వేశారు. అయితే.. టీడీపీ, వైసీపీ మళ్లీ అవిశ్వాస తీర్మానానికి నోటీసులు ఇచ్చాయి.

మ్యాచ్ ఫిక్సింగ్ అని గల్లా నినాదాలు

స్పీకర్ అవిశ్వాస తీర్మానం పరిగణనలోకి తీసుకోకుండా వాయిదా వేసిన వెంటనే టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్ మ్యాచ్ ఫిక్సింగ్ అంటూ పెద్దగా అరిచారు. బిహార్‌కు ప్రత్యేక హోదా ఇవ్వాలని రాసిన ప్లకార్డులు పట్టుకుని ఆర్జేడీ ఎంపీ పప్పూ యాదవ్ వెల్‌లోకి వచ్చి ఆందోళన చేశారు.



ఆందోళన చేస్తున్న టీడీపీ ఎంపీలతో కేంద్రమంత్రి ముక్తార్ అబ్బాస్ నఖ్వీ కరచాలనం

13వ రోజూ స్తంభించిన రాజ్యసభ

వరుసగా 13వ రోజూ రాజ్యసభ స్తంభించడంపై చైర్మన్ ఎం.వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. 'మనం నిస్సహాయులమా?' అని ప్రశ్నించారు. అయినా ఎంపీలు తమ నిరసనలు ఆపలేదు. దాంతో సభ మొదలైన 5 నిమిషాల్లోనే గురువారానికి వాయిదా పడింది. బుధవారం సభ ప్రారంభమైన వెంటనే ఆంధ్రప్రదేశ్‌కు న్యాయం చేయాలంటూ టీడీపీ ఎంపీలు సీఎం రమేశ్, తోట సీతారామలక్ష్మి, గరికపాటి మోహన్‌రావు, కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు వెల్‌లోకి వెళ్లారు. అదే సమయలో అన్నాడీఎంకే, డీఎంకే ఎంపీలు వెల్‌లోకి దూసుకొచ్చారు. పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి విజయ్ గోయల్ ప్రతి అంశంపై చర్చకు సిద్ధంగా ఉన్నామని, కానీ విపక్షాలు సహకరించడం లేదని అన్నారు. దాంతో కాంగ్రెస్ సభ్యులు ఒక్కసారిగా వెల్‌లోకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చైర్మన్ వెంకయ్యనాయుడు జోక్యం చేసుకొని ఎంపీల తీరును తప్పుబట్టారు. 'ఇక్కడ ఏం జరుగుతోంది? ఇది పార్లమెంటా... వేరే ఏదైనానా? ఈ రకంగా అయితే నేను సభను నడపలేను' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సభను గురువారానికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డి సభలోనే ఉన్నా వెల్‌లోకి వెళ్లలేదు. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై చర్చ జరగాలని కోరుకుంటున్నందున తాను వెల్‌లోకి వెళ్లలేదని ఆయన చెప్పారు.



సత్య హరిశ్చంద్ర వేషధారణలో ఎంపీ శివప్రసాద్

హామీ ఇస్తేనే విరమిస్తాం: టీఆర్ఎస్

న్యూఢిల్లీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి): రిజర్వేషన్ల అంశంపై స్పష్టమైన హామీ ఇస్తేనే సభలో నిరసన విరమిస్తామని టీఆర్ఎస్ ఎంపీలు లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు స్పష్టం చేశారు. బుధవారం సభ తొలిసారి వాయిదా పడిన అనంతరం వారు స్పీకర్ చాంబర్‌లో ఆమెతో భేటీ అయ్యారు. పార్టీ లోకసభా పక్షనేత జితేందర్‌రెడ్డి తదితరులు స్పీకర్‌తో చర్చించారు. ఇప్పటికే తమిళనాడు, మహారాష్ట్రలో రిజర్వేషన్లు పెంచిన విషయాన్ని గుర్తుచేశారు. స్పీకర్ స్పందిస్తూ "మీరు చెప్పింది నిజమే. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్‌లలోనూ గిరిజన జనాభా పెరిగింది. అక్కడా సమస్య ఉంది. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో చర్చిస్తాన"ని చెప్పారు. రాజ్‌నాథ్‌ను కలిసిన విషయాన్ని కూడా జితేందర్ రెడ్డి స్పీకర్ దృష్టికి తీసుకొచ్చారు. స్పష్టమైన హామీ ఇస్తే ఆందోళన విరమిస్తామని చెప్పగా, తాను ప్రయత్నిస్తానని స్పీకర్ హామీ ఇచ్చారు.

ఉదయం 10 నుంచి స్టార్‌స్పోర్ట్స్-1లో..



మిథాలీ రాజ్

అమ్మాయిలకు కఠిన సవాల్

• ఆస్ట్రేలియాతో భారత్ పోరు నేడు • ముక్కోణపు టీ20

ముంబై: ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను 0-3తో కోల్పోయి డీలా పడ్డ భారత మహిళల జట్టు మరో పోరాటానికి సిద్ధమైంది. గురువారం ఇక్కడ ఆరంభమయ్యే ముక్కోణపు టీ20 సిరీస్ తొలి మ్యాచ్‌లో అదే ఆసీస్‌ను ఢీకొననుంది. ఇంగ్లండ్ మూడో జట్టుగా ఈ టోర్నీలో తలపడుతున్నది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో దక్షిణాఫ్రికాను వారి దేశంలో 3-1తో చిత్తుచేసి ఆత్మవిశ్వాసం నిండిన టీమిండియా..కంగారూలతో మూడు వన్డేల్లో పూర్తిగా చేతులెత్తేసింది. ఇప్పుడు అదే ఆస్ట్రేలియాను పొట్టిక్రికెట్‌లో ఎదుర్కోనుండడం హర్మన్‌ప్రీత్‌సేనకు కఠిన సవాలే. ఆసీస్‌తో వన్డే సిరీస్‌లో రెండు హాఫ్‌సెంచరీలతో ఊపుమీదున్న స్మృతిమంధానా అదే ఫామ్‌ను కొనసాగించాలని పట్టుదలగా ఉంది. పటిష్ఠ ఆస్ట్రేలియా పేస్ బౌలింగ్‌కు ఎదురొడ్డాలంటే అనుభవజ్ఞులైన హర్మన్‌ప్రీత్ కౌర్, మిథాలీ రాజ్ రాణించాల్సి ఉంటుంది. కంగారూలపై మొదటి వన్డేలో 51 పరుగులు చేసిన ఆల్‌రౌండర్ పూజా వస్త్రాకర్, సత్తా కలిగిన మరో బ్యాట్స్‌ఉమన్ వేదా కృష్ణమూర్తి కూడా తమ బ్యాట్లకు పని చెప్పాల్సి ఉంటుంది. ఇక ఆఖరి వన్డేలో భారత్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ముంబై సంచలనం జెమీమా రోడ్రిగ్స్ చకచకా 42 పరుగులు చేయడం ద్వారా సత్తా



ట్రోఫీతో కెప్టెన్లు లానింగ్, హర్మన్ ప్రీత్, హీథర్‌నైట్

చాటింది. ఆమె కూడా అదే ధాటిని కొనసాగించాలని భావిస్తోంది. సీనియర్ పేసర్ జులన్ గోస్వామి రాకతో భారత్ బౌ లింగ్ విభాగం బలపడింది. వన్డే సిరీస్‌లో ఐదు వికెట్లు పడగొట్టిన శిఖా పాండే అదే ప్రదర్శనను పునరావృతం చేస్తే టీమిండియా బౌలింగ్ విభాగానికి తిరుగుండదు. దక్షిణాఫ్రికాతో చారిత్రక సిరీస్ విజయంలో ముఖ్య భూమిక పోషించిన ఆఫ్ స్పిన్నర్ దీప్తి శర్మ, లెగ్గీ పూనమ్ యాదవ్ ఆసీస్ బ్యాటర్లను కట్టడి చేయాలంటే తమ అత్యుత్తమ బౌలింగ్‌ను ప్రదర్శించాల్సిన అవసరముంది. మరోవైపు వన్డే సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసిన ఉత్సాహంలో ఉన్న ఆస్ట్రేలియా.. అదే ఊపును ఈ టోర్నీలో కొనసాగించాలని ఉవ్విళ్లూరుతోంది. వన్డే సిరీ స్‌లో చక్కటి ఆరంభాలను సద్వినియోగం చేసుకోవడంలో విఫలమైన ఆసీస్ కెప్టెన్ మెగ్ లానింగ్..ఆ వైఫల్యాలనుంచి బయటపడాలని భావిస్తోంది. చివరి వన్డేలో 133 పరుగులతో అదరగొట్టిన కీపర్ అలీసా హీలీ..భారత బౌలర్లకు ప్రమాదకరం కానుంది. లెఫ్టామ్ స్పిన్నర్ జెస్ జొనాసెన్‌ను ఎదుర్కోవడంలో భారత బ్యాట్స్‌ఉమన్ తడబడ్డారు. ఆ సిరీస్‌లో ఎనిమిది వికెట్లు దక్కించుకున్న జొనాసెన్ మరోసారి భారత్‌ను కట్టడి చేసేలా కనిపిస్తోంది. ఇతర స్పిన్నర్లు అమందా జేడ్ వెల్లింగ్టన్, ఆష్లీ గార్డెనర్‌లపట్లా భారత్ జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది.

ముక్కోణపు సిరీస్ షెడ్యూల్

మార్చి 22:	భారత్ x ఆస్ట్రేలియా
మార్చి 23:	ఇంగ్లండ్ x ఆస్ట్రేలియా
మార్చి 25:	భారత్ x ఇంగ్లండ్
మార్చి 26:	భారత్ x ఆస్ట్రేలియా
మార్చి 28:	ఇంగ్లండ్ x ఆస్ట్రేలియా
మార్చి 29:	భారత్ x ఇంగ్లండ్
మార్చి 31:	ఫైనల్ మ్యాచ్

(అన్ని మ్యాచ్‌లూ ముంబై బ్రబౌర్న్ స్టేడియంలో ఉదయం 10 గం. నుంచి)

జట్లు

భారత్: హర్మన్‌ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మంధానా (వైస్‌కెప్టెన్), మిథాలీ రాజ్, వేదా కృష్ణమూర్తి, జెమీమా రోడ్రిగ్స్, అనుజా పాటిల్, దీప్తి శర్మ, తానియా భాటియా (కీపర్), పూనమ్ యాదవ్, జులన్ గోస్వామి, రాజేశ్వరీ గైక్వాడ్, శిఖాపాండే, పూజా వస్త్రాకర్, రుమేలీ ధర్, మోనా మెష్రమ్

ఆస్ట్రేలియా: మెక్ లానింగ్ (కెప్టెన్), రాచెల్ హేన్స్ (వైస్ కెప్టెన్), నికోలా కేరే, ఆష్లీ గార్డెనర్, అలీసా హీలీ, జెస్ జొనాసెన్, డెలీసా కిమిన్స్, సోఫీ మోలినెక్స్, బీత్ మూనీ, ఎలీస్ పెర్రీ, మెగన్ షట్, నవోమి స్టాలెన్‌బెర్గ్, ఎలైస్ విలానీ, అమందా వెల్లింగ్టన్.

శ్రీకాంత్.. ఇక డిప్యూటీ కలెక్టర్

సర్కారు ఉత్తర్వులు




అమరావతి (ఆంధ్రజ్యోతి): బ్యాడ్మింటన్ స్టార్ కిడాంబి శ్రీకాంత్‌కు డిప్యూటీ కలెక్టర్‌గా ఉద్యోగం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 30 రోజుల్లోగా ఆయన ఉద్యోగంలో చేరాలని, భూ పరిపాలనా ప్రధాన కమిషనరేట్ (సీసీఎల్ఏ)లో రిపోర్టుచేయాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మన్మోహన్‌సింగ్ బుధవారం జారీ చేసిన ఉత్తర్వు (జీఓ 136)లో పేర్కొన్నారు. గతేడాది ఇండోనేషియాతో పాటు నాలుగు సూపర్ సిరీస్ టైటిళ్లు నెగ్గిన శ్రీకాంత్‌కు జరిగిన సన్మానసభలో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని సీఎం అప్పట్లో హామీ ఇచ్చారు. దీంతో తనను గ్రూప్-1 పోస్టులో నియమించాలంటూ గత జూలై 30న శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరాడు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న సర్కారు అతన్ని క్రీడల కోటాలో గ్రూప్-1 అధికారిగా నియమించేందుకు ఈ ఏడాది జనవరిలో ఉద్యోగ నియామకాలకు సంబంధించిన చట్టాన్ని సవరించారు. ఈ మేరకు ఏపీపీఎస్సీని సంప్రదించి, డైరెక్ట్ రిక్రూటీ కోటాలో అతన్ని డిప్యూటీ కలెక్టర్‌గా నియమించవచ్చన్న క్లియరెన్స్ పొందారు. అనుమతులన్నీ వచ్చాక, శ్రీకాంత్‌ను డిప్యూటీ కలెక్టర్‌గా నియమిస్తూ బుధవారం రెవెన్యూశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. ఏపీపీఎస్సీ ద్వారా నియమితులయ్యే డిప్యూటీ కలెక్టర్‌లకు వర్తించే సర్వీసు, శిక్షణ తదితర నిబంధనలన్నీ శ్రీకాంత్‌కు వర్తిస్తాయని రెవెన్యూశాఖ స్పష్టం చేసింది. శ్రీకాంత్ డిప్యూటీ కలెక్టర్ శిక్షణకు వెళ్లాల్సి ఉంటుందని, అనంతరం మూడేళ్లు విధిగా ప్రభుత్వ సేవలందిస్తానంటూ ఒప్పందం కుదుర్చుకోవాలని సాధారణంగా ఉండే షరతులను జీఓలో పొందుపరిచారు. క్రీడల కోటాలో ఇదివరకే పీవీ సింధుకు కూడా ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్ పోస్టునిచ్చిన సంగతి తెలిసిందే.

దక్షిణాఫ్రికా x ఆస్ట్రేలియా
మూడో టెస్ట్ • తొలి రోజు
మధ్యాహ్నం 2 గం. నుంచి
సోనీ సిక్స్‌లో...

న్యూజిలాండ్ x ఇంగ్లండ్
తొలి టెస్ట్ • తొలి రోజు
ఉదయం 6.30 నుంచి
స్టార్‌స్పోర్ట్స్ సెలెక్ట్ 1లో...

ఐపీఎల్‌లోనూ డీఆర్ఎస్

ముంబై: అంతర్జాతీయ మ్యాచ్‌లకే పరిమితమైన నిర్ణయ సమీక్షా విధానం (డీఆర్ఎస్)ను ఇక ఐపీఎల్‌లోనూ చూడబోతున్నాం. ఈ విషయాన్ని ఐపీఎల్ చైర్మన్ రాజీవ్ శుక్లా ధ్రువీకరించారు. 'ఐపీఎల్‌లో డీఆర్ఎస్ ప్రవేశపెట్టే ఆలోచన ఎప్పటినుంచో ఉంది. దాన్ని ఈసారి అమలుచేయబోతున్నాం' అని శుక్లా తెలిపారు. ఐపీఎల్ ప్రారంభోత్సవానికి ఈసారి అన్ని జట్ల కెప్టెన్లు హాజరుకావడం లేదు. ఆరోజు తొలిమ్యాచ్ ఆడనున్న ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల కెప్టెన్లు మాత్రమే ఆరంభ వేడుకల్లో పాల్గొంటారని బీసీసీఐ బుధవారం ప్రకటించింది. అందరు కెప్టెన్లు వేడుకలకు రావడం వల్ల మరుసటి రోజు మ్యాచ్‌లకు హాజరయ్యే విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఐపీఎల్ చైర్మన్ రాజీవ్ శుక్లా అన్నారు. అందుకే తొలిమ్యాచ్ కెప్టెన్లు మినహా మిగతా జట్ల సారథులను వేడుకలకు హాజరుకానివ్వడం లేదని తెలిపారు.





రాకేష్ పాత్రా

దేశంలో ఎందరో ఆటగాళ్ల మాదిరే ఇతడిదీ నిరుపేద నేపథ్యమే.. టీచర్‌గా తండ్రి సంపాదన అంతంతమాత్రం..కానీ తన కుమారుడిని ఓ ఉత్తమ క్రీడాకారుడిగా తీర్చిదిద్దాలన్నది ఆయన స్వప్నం.. అందుకు ఆ కుటుంబం ఎన్నో కష్టాల కోర్చింది..ఒక్కోసారి రోజులపాటు తినేందుకు తిండి లేకపోయినా ఓర్చుకుంది..తండ్రి ప్రోత్సాహం, తనలోని అద్భుత ప్రతిభను కలగలిపిన అతడు అంతర్జాతీయ జిమ్నాస్ట్‌గా ఎదిగాడు..అయితే దేశ క్రీడా సంఘాల చెత్త రాజకీయాలకు ప్రతిష్ఠాత్మక కామన్వెల్త్ గేమ్స్‌లో చోటు దక్కని వేళ కోర్టు మెట్లెక్కి భారత బృందంలో స్థానం సంపాదించాడు ఒడిశాకు చెందిన జిమ్నాస్ట్ రాకేష్ పాత్రా.. ఆస్ట్రేలియా పోటీల్లో పతకమే లక్ష్యం అంటున్నాడీ యువ క్రీడాకారుడు.

కష్టాలను దిగమింగి..

- కామన్వెల్త్‌కు జిమ్నాస్ట్ రాకేష్
- 'క్రీడ' రాజకీయాలకు బలైన వేళ..
- కోర్టు జోక్యంతో భారత జట్టులో చోటు

కోల్‌కతా : ఒడిశాకు చెందిన రాకేష్ పాత్రా దేశ మేటి ఆర్టిస్టిక్స్ జిమ్నాస్ట్. ఈ స్థాయికి చేరుకోవడంలో అతడు ఎన్నో కష్టాలు, కన్నీళ్లను ఓర్చుకున్నాడు. కానీ జిమ్నాస్టిక్స్ సమాఖ్య, భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) తుచ్ఛ రాజకీయాలను మాత్రం భరించలేకపోయాడు. వాస్తవంగా ఈ ఏడాది కామన్వెల్త్ క్రీడల్లో పాల్గొనే భారత జట్టులో అతడికి చోటు లభించలేదు. దాంతో హతాశుడైన రాకేష్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించాడు. ఫలితంగా అతడిని 'కామన్వెల్త్ బృందం'లో చేర్చారు. ప్రపంచకప్ ఫైనలిస్ట్ రాకేష్.. గోల్డ్‌కోస్ట్ క్రీడల్లో పతకం గెలిస్తే తాను పడిన కష్టాలన్నీ తెరమరుగవుతాయని భావిస్తున్నాడు. పూరి నగరంలోని హడాగడియా ప్రాంతంలో చిన్న ఇంట్లో అతడి కుటుంబం నివసిస్తోంది. తండ్రి దయానిధి పాత్రా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు. రాకేష్ ఐదేళ్ల ప్రాయంలో వారు ఉంటున్న ఇల్లు పూర్తిగా తగలబడింది. అదృష్టవశాత్తు అతడి కుటుంబం ఆ ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడింది. టీచర్‌గా తనకు వచ్చే జీతంతో కుటుంబాన్ని పోషించడమే భారమైన దయానిధి.. తన కుమారుడిని మంచి అథ్లెట్‌గా చూడాలని కలగనేవాడు. 'నాన్నకు నెలకు రూ. 400 జీతం. అందులో సగం నాపైనే ఖర్చు చేసేవారు. దాంతో నెలలో కొన్నిరోజులపాటు నా కుటుంబం పస్తులుండాల్సి వచ్చేది. అ రోజులు ఇప్పటికీ నాకు గుర్తు' అని ముంబైలో నావికాదళంలో చీఫ్ పెట్టీఆఫీసర్‌గా పనిచేస్తున్న రాకేష్ వెల్లడించాడు. రాకేష్ కెరీర్ కోసం అతని తండ్రి దయానిధి తన బాధలన్నింటినీ దిగమింగాడు. రాకేష్ చిన్ననాటి కోచ్ అశోక్ మిశ్రా, బంధువు, మాజీ జిమ్నాస్ట్ సుభేందు పాత్రా సూచన మేరకు కుమారుడు రాకేష్.. జిమ్నాస్టిక్స్‌లో రాణించేందుకు తన తాహతుకు మించి ఖర్చు చేశాడు. 'నాకు జిమ్నాస్టిక్స్‌లో ఎంతో భవిష్యత్ ఉందని కోచ్, అంకుల్ చెప్పడంతో చదువుతో పాటు జిమ్నాస్టిక్స్‌లో నాన్న నన్నెంతో ప్రోత్సహించారు. ఓ మంచి జిమ్నాస్ట్‌గా మారేందుకు అవసరమైన అన్నింటినీ సమకూర్చారు. ఇందుకు మా నాన్న పడిన బాధలు వర్ణనాతీతం' అని రాకేష్ చెప్పాడు. అలా జిమ్నాస్టిక్స్‌లో శిక్షణ పొందిన రాకేష్ ..2004లో కోల్‌కతాలో జరిగిన జాతీయ సబ్ జూనియర్ జిమ్నాస్టిక్స్‌లో తొలి పతకం కైవసం చేసుకున్నాడు. ఆ తర్వాత తన ప్రతిభకు మరింత మెరుగులు దిద్దుకున్న అతడు..2010నుంచీ కామన్వెల్త్, ఆసియా క్రీడల్లో తలపడే భారత జట్టులో సభ్యుడయ్యాడు. అంతేకాదు వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లోనూ పాల్గొన్నాడు. మెల్‌బోర్న్‌లో గత నెలలో జరిగిన వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో రింగ్స్, ప్యారలల్ విభాగాలు రెండింటిలో ఫైనల్‌కు చేరాడు. అయితే జపాన్, చైనాల మేటి జిమ్నాస్ట్‌లతో తలపడి రింగ్స్‌లో నాలుగో స్థానం సాధించడం విశేషం. గోల్డ్‌కోస్ట్‌లో జపాన్, చైనా జిమ్నాస్ట్‌లు బరిలో దిగకపోతుండడంతో రాకేష్‌కు పతకం గెలిచే అవకాశాలు మెరుగయ్యాయి. ప్రస్తుతం అతడు కోల్‌కతాలోని ఈశాన్య సాయ్ కేంద్రంలో శిక్షణ పొందుతున్నాడు. 'గోల్డ్‌కోస్ట్ క్రీడలకు మరో 20 రోజుల సమయం ఉంది. అప్పటికి పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతా. ఇంగ్లండ్, కెనడా నుంచి గట్టి ప్రతిఘటన ఎదురవుతుంది' అని వివరించాడు. భారత బృందంతో కలిసి ఈనెల 31న అతడు ఆస్ట్రేలియా బయలుదేరనున్నాడు. 'గో స్పోర్ట్స్' సహకారంతో గత జూన్‌లో 20 రోజులు రాకేష్ చైనాలో శిక్షణ పొందాడు. ఆ శిక్షణ ఫలితాన్నిచ్చి హాంకాంగ్‌లో జరిగిన ఓ ఇన్విటేషన్ టోర్నీలో రాకేష్ మూడు స్వర్ణ పతకాలు కొల్లగొట్టాడు. లక్ష్యంపై దృష్టి నిలపాలని తల్లిదండ్రులు చెప్పడంతో ఏడాదిగా అతడు సొంత ఊరికి వెళ్లలేదు. 'నాన్నకు సైకిల్ స్థానంలో ఓ స్కూటర్ కొనిచ్చేందుకు ఇంటికి వెళ్లాలనుకున్నా. కానీ దానిని ఆయన తిరస్కరించారు. అంతేకాదు స్వర్ణం సాధించాకే ఇంటికి రా. నా కష్టాలు వృథా కావడం ఇష్టంలేదన్నారు' అని రాకేష్ చెప్పాడు. కామన్వెల్త్ క్రీడల్లో పతకం కనుక సాధిస్తే తన జీవితం మారుతుందని అతడు ఆశాభావంతో ఉన్నాడు.



జాలీ టూర్‌కు చెక్!

- 'కామన్వెల్త్' జాబితాపై సమీక్ష

న్యూఢిల్లీ: ఏ అంతర్జాతీయ క్రీడల్లోనైనా..భారత్ తరపున తలపడే అథ్లెట్లెందరుంటారో వారితో దాదాపు సమంగా అధికారులుండడం కద్దు. ఆ అధికారులంతా ఆయా క్రీడలకు వెళ్లి వెలగబెట్టేదేమీ లేకపోయినా..ప్రభుత్వ ఖజానాపై పడే భారం అంతా ఇంతాకాదు. అయితే ఈసారి అలాంటి 'జాలీ పర్యటన'లకు చెక్ పెట్టాలని కేంద్ర క్రీడల శాఖ నిర్ణయించింది. ప్రభుత్వ ఖర్చుతో ఇతరేతలెవరూ గోల్డ్‌కోస్ట్ కామన్వెల్త్ క్రీడలకు వెళ్లేందుకు అనుమతించరాదని భావిస్తోంది. వచ్చేనెలలో ఆస్ట్రేలియాలో జరిగే కామన్వెల్త్ క్రీడలకు 222మంది అథ్లెట్లు, 57మంది కోచ్‌లు, 19 మంది మేనేజర్లు సహా 106 మంది అధికారులు, 41 మంది ఇతరులతో కూడిన జాబితాను భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) క్రీడా శాఖకు పంపింది. ఈ జాబితాకు క్రీడల మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాథోడ్ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వాల్సి ఉంది. 41 మంది ఇతరులు ఎవరన్న దానిపై క్రీడా మంత్రిత్వ శాఖ అధికారులు ఆరా తీస్తున్నట్టు తెలుస్తోంది. 'జాబితాపై ఒకటిరెండు రోజుల్లో మంత్రి నిర్ణయం తీసుకోనున్నారు. అయితే బృందంతో పాటు వెళ్లే అధికారుల జాబితాను సమీక్షించాలని మాకు సూచనలు అందాయి, క్రీడా గ్రామంలోకి, పోటీల వేదిక వద్దకు అనుమతిలేని అధికారులపై ప్రభుత్వ డబ్బు ఎందుకు ఖర్చు పెట్టాలి' అని మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు ప్రశ్నించారు.



శామ్యూల్స్ (51)

వరల్డ్ కప్‌లో విండీస్

- 'సూపర్‌సిక్స్'లో స్కాట్లండ్‌పై గెలుపు

హరారే: ఐసీసీ వన్డే వరల్డ్ కప్‌నకు వెస్టిండీస్ అర్హత సాధించింది. బుధవారం స్కాట్లండ్‌తో జరిగిన క్వాలిఫయింగ్ టోర్నీ సూపర్ సిక్స్ మ్యాచ్‌లో విండీస్ ఐదు పరుగులతో (డక్‌వర్త్ లూయిస్) విజయం సాధించింది. తొలుత విండీస్ 48.4 ఓవర్లలో 198 పరుగులకు ఆలౌటైంది. గేల్ డకౌట్‌కాగా.. లూయిస్ (66), మార్లన్ శామ్యూల్స్ (51) అర్ధసెంచరీలు చేశారు. ఛేదనలో స్కాట్లండ్ 35.2 ఓవర్లలో 5 వికెట్లకు 125 పరుగులు చేసిన దశలో బోరున వర్షం పడింది. దాంతో.. ఆపై మ్యాచ్ సాగలేదు. బారింగ్టన్ (33), మున్సే (32 నాటౌట్) రాణించారు. రోచ్, నర్స్ చెరో రెండు వికెట్లు తీశారు.

ధోనీ కాళ్లపై సాగిలపడిన అభిమాని

సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్



లఖ్‌నవ్: మాజీ కెప్టెన్ ధోనీకి ఫ్యాన్ ఫాలోయింగ్ ఏ పాటిదో చెప్పనవసరం లేదు. ధోనీ ఇటీవల లఖ్‌నవ్‌లో ఓ కార్యక్రమానికి హాజరైనపుడు ఓ చిన్నారి స్టేజిపైకి వెళ్లి తన తలను మహీ కాళ్లకు తాకించిన వీడియో ఇపుడు వైరల్ అయింది. కార్యక్రమం సందర్భంగా అభిమానిని స్టేజిపైకి రావాల్సిందిగా కోరగా... అతడు పైకి వెళ్లి నేరుగా ధోనీ కాళ్లపై సాగిలపడ్డాడు. వెంటనే ధోనీ ఆ చిన్నారిని లేవనెత్తి కౌగిలించుకొని సెల్ఫీ దిగాడు.

అలీష్బా ఎవరు..?

తనకు తెలియదన్న మహ్మద్ భాయ్

న్యూఢిల్లీ: భారత క్రికెటర్ మహ్మద్ షమీపై అతడి భార్య హసీన్ జహా చేసిన ఆరోపణల కేసుకు సంబంధించి మహ్మద్ భాయ్ అనే లండన్ వ్యాపారవేత్త స్పందించాడు. మహ్మద్ భాయ్ అనే వ్యక్తి పంపిన డబ్బును దుబాయ్‌లో అలీష్బా అనే పాక్ మహిళ నుంచి షమీ తీసుకొన్నాడని హసీన్ ఆరోపించిన సంగతి తెలిసిందే. షమీ భార్య చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, అలీష్బా అనే మహిళ ఎవరో తనకు తెలియదని బుధవారం ఓ ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టంజేశాడు.



పారా అథ్లెటిక్స్ పతక విజేతలకు సీఎం సత్కారం

అమరావతి (ఆంధ్రజ్యోతి): ఈ జనవరి 28 నుంచి 29 వరకు శ్రీలంకలోని కొలంబో వేదికగా జరిగిన అంతర్జాతీయ పారా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించిన ఏపీ క్రీడాకారులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. బుధవారం సాయంత్రం ఉండవల్లిలోని గ్రీవెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో క్రీడాకారులను సీఎం సత్కరించారు. రాష్ట్రానికి చెందిన బేబి భార్గవి, తేజేశ్వరి, రవి, సురేంద్రనాథ్, రాము, రామస్వామి, పైడమ్మ, బంగార్రావు, గణేశ్, శంకర్‌రావు, ధనరాజ్ పతకాలు సాధించిన వారిలో ఉన్నారు. ఏపీ అథ్లెట్లు 6 స్వర్ణాలు, 5 రజతాలు, 4 కాంస్యాలు సాధించారు.

సుప్రీం తీర్పును సమీక్షించాలి

- లేదా చట్ట సవరణనైనా చేయాలి
- ఎకాయెకి అరెస్టు కుదరదనడంపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం

న్యూఢిల్లీ, మార్చి 21: ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద ఎకాయెకి అరెస్టులు చేయరాదంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ తీర్పును సమీక్షించాలి లేదా చట్టంలో సవరణ తీసుకురావాలని కోరింది. ఎస్సీ, ఎస్టీ చట్టంలో తక్షణ అరెస్టుకు సంబంధించిన ప్రొవిజన్లు సుప్రీం తీర్పుతో బలహీనపడతాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ తీర్పుతో దళితులు, బలహీనవర్గాల్లో అభద్రతా భావం నెలకొందని కాంగ్రెస్ సీనియర్ ప్రతినిధి ఆనంద్ శర్మ అన్నారు. "ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది? అటార్నీ జనరల్ ద్వారా తన వాదనను న్యాయస్థానానికి తెలియజేయాలి. లేదంటే తీర్పును ప్రభుత్వం సమర్థిస్తున్నట్లు భావించాల్సి వస్తుంద"ని చెప్పారు. రిజర్వేషన్లను ఎత్తివేయాలన్న బీజేపీ-ఆర్ఎస్ఎస్ కుట్రకు అనుగుణంగానే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని కాంగ్రెస్ ఎంపీలు జ్యోతిరాదిత్య సింధియా, కుమారి సెల్జా ఆరోపించారు.



శృంగేరి మఠంలో రాహుల్, చిత్రంలో సీఎం సిద్ధరామయ్య

2019 ఎన్నికల్లో.. మోదీ ప్రభుత్వం ఓటమి ఖాయం

- నిప్పులు చెరిగిన రాహుల్

చిక్‌మగళూరు, మార్చి 21: కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి పాలవడం ఖాయమని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ నొక్కి చెప్పారు. 'ధర్మం' అన్నమాటకు మోదీకి నిజమైన అర్థం తెలియదని నిప్పులు చెరిగారు. "మోదీ పాలనకు నాలుగేళ్లు నిండాయి. మరో ఏడాది మాత్రమే ఉంది. గత నాలుగేళ్లలో ఆయన పాలన ఎలా ఉందో ఇకపైనా అలాగే ఉంటుంది. పెద్ద పెద్ద ప్రసంగాలు తప్ప ఆయన పాలనలో ఒరిగిందేమీలేదు. ఇదే కొనసాగి.. వచ్చే ఎన్నికల్లో ఆయన ఓటమిపాలవడం ఖాయం" అని రాహుల్ అన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న కర్ణాటకలో పర్యటిస్తున్న రాహుల్ వరుసగా రెండో రోజూ ప్రధాని మోదీపై విరుచుకుపడ్డారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించి మరోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

శృంగేరీ మఠంలో రాహుల్

బెంగళూరు, మార్చి 21(ఆంధ్రజ్యోతి): కర్ణాటకలోని కోస్తా జిల్లాల పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ బుధవారం శృంగేరీ శారదా పీఠాన్ని దర్శించారు. పీఠాధిపతి భారతీ తీర్థ స్వామి ఆశీస్సులు అందుకున్నారు. సంప్రదాయబద్ధంగా పంచె, ధోవతి ధరించి పురోహితులు వెంటరాగా శారదాంబ ఆలయంలోకి ప్రవేశించిన రాహుల్.. కొబ్బరికాయను స్వయంగా కొట్టారు. ఆపై పూజలలో పాల్గొని హారతి అందుకున్నారు. శారదా పీఠానికి కాంగ్రెస్ అధ్యక్షుడు విచ్చేయడం ఇదే తొలిసారి.

ఫేస్‌బుక్‌లో యుద్ధం!

- డేటా లీక్‌పై కాంగ్రెస్, బీజేపీ సమరం

న్యూఢిల్లీ, మార్చి 21: ఫేస్‌బుక్ డేటా చౌర్యం వేదికగా.. రాజకీయ యుద్ధం మొదలైంది. అమెరికాలో ఏర్పడిన వాయుగుండం అల్పపీడనంగా మారి యూరప్ మీదుగా ప్రయాణించి భారత్‌లో తీరాన్ని తాకింది. ఫేస్‌బుక్‌లో ఒక థర్డ్‌పార్టీ యాప్ ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా ట్రంప్ గెలుపునకు వ్యూహాలు రచించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న కేంబ్రిడ్జ్ ఎనలిటికా సంస్థ.. ఎన్నికల వ్యూహాలను రూపొందించేందుకు కాంగ్రెస్‌తో ఒప్పందం కుదుర్చుకుందని కేంద్ర మంత్రి రవిశంకర్ ప్రసాద్ ఆరోపించారు. దీనికి సంబంధించి బుధవారం ఆయన మూడు ప్రశ్నలు సంధించారు. "ప్రజలను ప్రలోభ పెట్టడానికి కాంగ్రెస్ పార్టీ సమాచార తస్కరణపైనా, తిమ్మినిబమ్మిని చేయడంపైనా ఆధారపడుతుందా? ఎన్నికల్లో గెలుపు కోసం కేంబ్రిడ్జ్ ఎనలిటికా ఉపయోగించిన పద్ధతులను (శృంగారం. అవినీతి, దుష్ప్రచారం) కాంగ్రెస్ పార్టీ ఆమోదిస్తుందా? రాహుల్ గాంధీ సోషల్ మీడియా ప్రొఫైల్ విషయంలో కేంబ్రిడ్జ్ ఎనలిటికా పాత్ర ఏమిటి?" అని నిలదీశారు. కేంబ్రిడ్జ్ ఎనలిటికా తొలగించిన ఆ సంస్థ సీఈవో అలెగ్జాండర్ నిక్స్.. 2019 లోక్‌సభ ఎన్నికల్లో యూపీఏకి ఎన్నికల వ్యూహాలను రూపొందించే విషయమై పలువురు విపక్ష నేతలను కలిసినట్టు వస్తున్న కథనాలను ఆయన ఉటంకించారు.

అయితే, ఈ ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ కొట్టిపారేసింది. నిజానికి ఆ సంస్థ సేవలు వినియోగించుకుంటోంది బీజేపీనే తప్ప తాము కాదని ఆరోపిస్తోంది. "కేంబ్రిడ్జ్ ఎనలిటికా సేవలను కాంగ్రెస్ ఎప్పుడూ వినియోగించుకోలేదు. ఆ కంపెనీ ఎప్పుడూ మితవాద పార్టీలతోనే పనిచేస్తుంది. ఉదారవాదులతో కాదు. ఆ సంస్థ బీజేపీతో పనిచేసినట్టు తన వెబ్‌సైట్‌లోనే పేర్కొంది" అని కాంగ్రెస్ ఐటీ విభాగాధిపతి దివ్యస్పందన అన్నారు. 'తప్పుడు ప్రకటనలు, తప్పుడు ప్రెస్‌మీట్లు, తప్పుడు ఎజెండాలు బీజేపీకి, ఆ పార్టీకే చెందిన న్యాయరహిత న్యాయమంత్రికి నిత్యకృత్యమైనట్టు కనిపిస్తోంది" అని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా వ్యంగ్యంగా అన్నారు. 2010లో కేంబ్రిడ్జి ఎనలిటికా సంస్థ తన సేవలను బీజేపీ-జేడీ(యు) కూటమికి అందించినట్టు తన వెబ్‌సైట్‌లోనే పేర్కొంది అని పేర్కొన్నారు. కేంబ్రిడ్జ్ ఎనలిటికాకు చెందిన స్ట్రాటజిక్ కమ్యూనికేషన్స్ లాబోరేటరీస్ ఇండియా జాయింట్‌వెంచర్‌లో భాగమైన ఓవ్లెనో బిజినెస్ ఇంటెలిజెన్స్ (ఓబీఐ)కు బీజేపీకి సంబంధం ఉన్నదని..దాన్ని నడుపుతున్నదే బీజేపీ మిత్రపక్ష ఎంపీ కుమారుడని, 2009లో రాజ్‌నాథ్ సింగ్ సైతం ఓబీఐ సేవలు వినియోగించుకున్నారని ఆరోపించారు. ఓబీఐ సంస్థ వెబ్‌సైట్‌ను పరిశీలిస్తే.. వివిధ రాజకీయ పార్టీలకు, సంస్థలకు ప్రచార నిర్వహణ చేపడుతున్నట్టు కనిపిస్తోంది. దాంట్లో బీజేపీ, కాంగ్రెస్, జేడీయు, ఐసీఐసీఐ, ఎయిర్‌టెల్‌లకు సేవలు అందించినట్టు ఉంది. ఆ పేజీలో పీఎం మోదీ, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ చిత్రాలు కూడా ఉన్నాయి. కేజ్రీవాల్ పేరున్నా..ఆప్‌కు సేవలు అందించినట్టు ఆ వెబ్‌సైట్ పేర్కొనకపోవడం గమనార్హం. కేంబ్రిడ్జ్ ఎనలిటికాతో సంబంధం పెట్టుకుంది ఎవరో వెంటనే విచారణ చేపట్టాలని ఎన్నికల సంఘాన్ని డిమాండ్ చేస్తూ.. కాంగ్రెస్ నేత మనీష్ తివారీ ట్వీట్ చేశారు.

కేంబ్రిడ్జ్ ఎనలిటికా(సీఏ)ను.. 2010లో బిహార్ ఎన్నికలప్పుడు మన దేశానికి చెందిన ఒక పార్టీ సంప్రదించినట్లు బయటపడటం ఈ వివాదాన్ని మరో మలుపు తిప్పేలా కనిపిస్తోంది. ఈ విషయాన్ని సీఏ అధికారి వెబ్‌సైట్‌లోనే పేర్కొన్నారు. దాంతో సీఏను సంప్రదించిన పార్టీ ఏమిటా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఆ ఎన్నికల్లో సీఏ ఒప్పందం చేసుకుంది జేడీయూ, బీజేపీ లేక కాంగ్రెస్సా అనే విషయంలో పూర్తిగా స్పష్టత లేదు.





కేంబ్రిడ్జి ఎనలిటికా లండన్ కార్యాలయం



జుకర్‌కైనా సమన్లు ఇస్తాం! :కేంద్రం

ఫేస్‌బుక్ వినియోగదారుల సమాచారాన్ని తస్కరించడంపై కేంద్రం సీరియస్ అయ్యింది. ఇది నిజమైతే కఠిన చర్యలు తీసుకుంటామని ఫేస్‌బుక్ సీఈవో జుకర్‌బర్గ్‌ను కేంద్ర ఐటీశాఖ మంత్రి రవిశంకర్ ప్రసాద్ హెచ్చరించారు. సమన్లు జారీ చేయడానికి కూడా వెనుకాడబోమని తేల్చి చెప్పారు. సామాజిక మాధ్యమాలను, భావ ప్రకటన స్వేచ్ఛను తాము గౌరవిస్తామని..అదే సమయంలో దానిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

ఫేస్‌బుక్‌ను డిలీట్ చేయండి

- వాట్సాప్ సహ వ్యవస్థాపకుడు బ్రయన్ సూచన



న్యూఢిల్లీ, మార్చి 21: ఇప్పటికి మీరు ఫేస్‌బుక్ యాప్‌ను వందసార్లు డిలీట్ చేసి ఉంటారు. ఎన్నిసార్లు డిలీట్ చేసినా మళ్లీ డౌన్‌లోడ్ చేసుకొమ్మని ఊరించే అతి పెద్ద వ్యసనమది. ఇప్పుడా యాప్‌ను శాశ్వతంగా డిలీట్ చేయమని ఆ సంస్థలో ఏడాది క్రితం వరకూ 300 కోట్ల డాలర్ల (20 వేల కోట్ల రూపాయల) పెట్టుబడులు కలిగిన పెద్ద మనిషే హెచ్చరిస్తున్నారు. ఫేస్‌బుక్ యాప్‌ను డిలీట్ చేయాల్సిన తరుణం ఆసన్నమైందని వాట్సాప్ సహ వ్యవస్థాపకుడు బ్రయన్ యాక్టన్ బుధవారం ట్వీట్ చేశారు. వాట్సాప్‌ను నాలుగేళ్ల క్రితం ఫేస్‌బుక్ 1,23,870 కోట్ల రూపాయలకు కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. వాట్సాప్ మరో వ్యవస్థాపకుడు జాన్ కోమ్ ఇప్పటికీ దానికి నాయకత్వం వహిస్తుండగా, బ్రయన్ యాక్టన్ మాత్రం తన వాటాలమ్ముకొని బయటకు వెళ్లి, సొంత సంస్థను పెట్టుకున్నారు. ఇప్పుడాయన ఆస్తుల విలువ 650 కోట్ల డాలర్లు (42,376 కోట్ల రూపాయలు). ఫేస్‌బుక్‌ను లోపలి నుంచి చూసిన వ్యక్తి ఆ యాప్‌ను డిలీట్ చేయాలని తన ఫాలోవర్స్‌కు సూచన ఇవ్వడం సంచలనం సృష్టించింది. దాంతో తమ ఫోన్లో ఫేస్‌బుక్‌ను ఉంచుకోవడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్న కోట్ల మంది యూజర్స్ మదిని తొలిచేస్తోంది. ఫేస్‌బుక్‌తో పాటు సంస్థ ఉత్పత్తుల్లో భాగమైన వాట్సాప్, ఇన్‌స్టాగ్రాం మీదా అనుమానాలు పెరుగుతున్నాయి. డేటా ప్రైవసీలో రాజీ విషయంలో ఫేస్‌బుక్‌పై పలు పశ్చిమ దేశాలు చట్టపరంగా చర్యలకు ఉపక్రమించాయి. దాంతో ఫేస్‌బుక్ షేర్లు వేగంగా పతనమవుతున్నాయి. ఇదే అభిప్రాయం వాట్సాప్‌కు కూడా వర్తిస్తుందా? అన్న ప్రశ్నకు బ్రయన్ సమాధానం ఇవ్వలేదు. ఆయన వాట్సాప్‌కు ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న 'సిగ్నల్' యాప్‌లో ఐదు కోట్ల డాలర్లు పెట్టుబడిగా పెట్టారు. గత ఏడాది ఫేస్‌బుక్ అభివృద్ధి విభాగం మాజీ అధిపతి చామంత్ పలిహప్పియా... సమాజాన్ని చిన్నాభిన్నం చేయగల టూల్స్‌ను ఫేస్‌బుక్ తయారు చేసిందని ఆరోపించారు. అందులో కీలక బాధ్యతలు నిర్వహించిన పలువురు ఇతర వ్యక్తులు కూడా బయటకు వచ్చాక ఆరోపణలు చేశారు. అన్నింటికన్నా బ్రయన్ యాక్టన్ వ్యాఖ్యలే సంస్థకు ఎక్కువ నష్టం కలిగించాయి.

ఫేస్‌బుక్ రాజీ పడిందా?

ఇంత పెద్ద వివాదం జరుగుతున్నా ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు జూకెర్ బెర్గ్ మౌనంగా ఉండటంపై పెట్టుబడిదారుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. దీనిపై సంస్థ స్పందిస్తూ, సాక్ష్యాధారాల సేకరణలో, నిజ నిర్ధారణలో జూకెర్‌బెర్గ్ 24 గంటలూ నిరంతరం పని చేస్తున్నారని చెప్పింది. శుక్రవారం ఫేస్‌బుక్ ఉద్యోగుల ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో జూకెర్‌బెర్గ్ మనసు విప్పే అవకాశం ఉందని భావిస్తున్నారు. తన వినియోగ దారుల సమాచారాన్ని కేంబ్రిడ్జ్ అనలిటికా తస్కరించినట్లు రెండేళ్ల కిందటే ఫేస్‌బుక్ సంస్థ గుర్తించింది. డిలెట్ చేయాలని కేంబ్రిడ్జి అనలిటికాను ఆదేశించింది. అయితే, ఆ సంస్థ తస్కరించిన డేటాను డిలెట్ చేసిందో లేదో చెక్ చేసుకొనే ప్రయత్నం ఫేస్‌బుక్ చేయలేదు. అక్కడే ఫేస్‌బుక్ రాజీ పడిందని ఆరోపణలు వస్తున్నాయి. ఫేస్‌బుక్ మీద వచ్చిన ఆరోపణలపై న్యూయార్క్, మాసాచ్యుసెట్స్ అటార్నీలు విచారణ జరపనున్నట్లు ప్రకటించాయి. ప్రభుత్వ ప్రైవసీ ఒప్పందాన్ని ఫేస్‌బుక్ ఉల్లంఘించిందన్న ఆరోపణలపై అమెరికా ఫెడరల్ ట్రేడ్ కమిషన్ విచారణ జరపాలని నిర్ణయించింది. 2011లో ఇలాంటి వివాదమే వచ్చినపుడు యూజర్లను అప్రమత్తం చేసేలా ఫేస్‌బుక్.. ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది.



అనలిటికా సీఈవో సస్పెన్షన్

కేంబ్రిడ్జి అనలిటికా సీఈవో అలెగ్జాండర్ నిక్స్‌ను కేంబ్రిడ్జ్ బోర్డు సస్పెండ్ చేసింది. ఆయన చానల్-4 రహస్య ఆపరేషన్‌లో అవాకులు చెవాకులు పేలారు. ఒక నాయకుడిని అపఖ్యాతి పాలు చేసేందుకు ఆయన ఇంటి పరిసరాల్లో ఉక్రెయిన్ యువతుల్ని తిప్పి, దానికి విస్తృత ప్రచారం లభించేట్లు చేస్తామని చెప్పారు. ప్రత్యర్థులకు ఏదో రకంగా డబ్బులు అందజేసి, వాటిని వీడియోలు తీసి, అవినీతిపరుడిగా చిత్రీకరిస్తామన్నారు. కేంబ్రిడ్జ్ అనలిటికా కార్యకలాపాల సమాచారం మొత్తం ఎప్పటికప్పుడు ఆటోమాటిక్‌గా డిలెట్ అయ్యేట్లు చేశామని, జూకెర్‌బెర్గ్ కానీ, ప్రభుత్వాలు కానీ ఎన్ని ఫోరెన్సిక్ దర్యాప్తులు చేసినా దొరికే ప్రసక్తే లేదని వ్యాఖ్యానించారు.



అలెగ్జాండర్ కోగన్

నన్ను బలిపశువును చేశారు

ఫేస్‌బుక్ వివాదానికి కేంద్ర బిందువు అయిన కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం పరిశోధకుడు అలెగ్జాండర్ కోగన్ తనను బలిపశువును చేశారని వాపోయారు. ఫేస్‌బుక్ నుంచి పరిశోధన పేరుతో డేటాను తీసుకున్న కేంబ్రిడ్జ్ అనలిటికాను, ఫేస్‌బుక్ సంస్థను ఆయన తప్పుబట్టారు. తాను రూపొందించిన వ్యక్తిత్వ అంచనా యాప్ ద్వారా 3 కోట్ల మంది ఫేస్‌బుక్ ఖాతాదారుల వివరాలను సేకరించి, కేంబ్రిడ్జ్ అనలిటికాకు అప్పగించినట్లు ఆయన అంగీకరించారు. ఇలా చేయడం చట్టబద్ధమేనని ఆ సంస్థ నమ్మబలికిందన్నారు. సమాచారాన్ని సంపాదించవచ్చనే ఐడియాను తానే ఇచ్చినట్లు కేంబ్రిడ్జ్ అనలిటికా ఆరోపించడంపై కోగన్ మండిపడ్డారు. కేంబ్రిడ్జ్ అనలిటికా సంస్థ తనకు ఇచ్చిన 8లక్షల డాలర్లను 2లక్షల మంది వాలంటీర్లకు 3-4 డాలర్ల చొప్పున డౌన్‌లోడ్ చేసుకున్నందుకు ఇచ్చినట్లు వెల్లడించారు. తాను సంపాదించింది ఏమీ లేదని చెప్పారు. రష్యా గూఢచార సంస్థలతో సంబంధం ఉందన్న ఆరోపణలను ఖండించారు.



చిలకలూరిపేట సభలో మాట్లాడుతున్న జగన్

హోదాపై బాబుకు స్పష్టత లేదు

- చిలకలూరిపేట సభలో జగన్ ధ్వజం

చిలకలూరిపేట, మార్చి 21: ప్రత్యేక హోదా విషయంలో సీఎం చంద్రబాబు స్పష్టమైన వైఖరితో ముందుకు సాగకపోవడం వల్లే సమస్యలు ఏర్పడ్డాయని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గంలో బుధవారం ఆయన పాదయాత్ర జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని కళామందిర్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన సభలో జగన్ మాట్లాడుతూ.. చంద్రబాబు సీఎం అయ్యాక 7 నెలలపాటు ప్రణాళికా సంఘం వద్ద ప్రత్యేక హోదా ఫైలు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. ఆ 7 నెలలూ ఫైల్ విషయం పట్టించుకోకుండా బాబు కాలయాపన చేశారని ఆరోపించారు. ఆపై ప్రత్యేక ప్యాకేజీ అంటూ ప్రజలను మభ్యపెట్టారని విమర్శించారు. ఎన్నికలు దగ్గర పడేసరికి ముఖ్యమంత్రి మాటమార్చారని విమర్శించారు. తన తప్పును ఇతరులపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో ఎవరూ సంతోషంగా లేరని.. రైతులను, పొదుపు సంఘాల వారిని రుణాల రద్దు పేరుతో మోసం చేశారని విమర్శించారు. మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లలో వెలుగుచూసిన సీసీఐ కుంభకోణం చిలకలూరిపేట నుంచే ప్రారంభమైందని ఆయన విమర్శించారు.

చంద్రబాబును బోనెక్కిస్తాం

- బాబు అవినీతిని మోదీ దృష్టికి తీసుకెళ్లా: విజయసాయిరెడ్డి

న్యూఢిల్లీ, మార్చి 21(ఆంధ్రజ్యోతి):'చంద్రబాబును బోనులో పెట్టేంత వరకూ చేయాల్సిందంతా చేస్తాం' అని వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి చెప్పారు. ప్రధానిని కలుస్తున్నదానికి కారణం ఉందని, సీఎం రాష్ట్రంలో అవినీతికి పాల్పడుతున్నారని బుధవారం ఆయన ఢిల్లీలో విలేకర్లతో మాట్లాడుతూ ఆరోపించారు. 'గత నాలుగేళ్లలో రూ.1.2 లక్షల కోట్ల అప్పు పెరిగింది. రూ.97 వేల కోట్ల నుంచి అప్పు రూ. 2.25 లక్షల కోట్లకు పెరిగింది. ఏం చేశారు? ఈ డబ్బులన్నీ ఎక్కడికి వెళ్లాయి? కేంద్రం నుంచి వచ్చిన డబ్బులు ఎక్కడికి వెళ్లాయి? ఈ డబ్బులు మీ జేబుల్లోకి వెళ్లాయి. హవాలా ద్వారా విదేశాలకు తరలించారు. ఇవన్నీ ప్రధానమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. చంద్రబాబును బోనులో పెట్టేంత వరకు.. మళ్లీ మళ్లీ తిరిగి విచారణ చేయడానికి.. చట్టప్రకారం చర్యలు తీసుకునేంత వరకూ చేయాల్సిందంతా చేస్తాం' అని ఆయన వ్యాఖ్యానించారు. తరచూ ప్రధానమంత్రిని కలవడంపై వస్తున్న విమర్శలకు సమాధానం ఇస్తూ.. 'ప్రధానిని కలుస్తా.. మంత్రులను కలుస్తా.. ఎంపీగా కలిసే హక్కు నాకు ఉంది" అని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో తమ పార్టీ ప్రతిపక్షంలోనే ఉందని, ప్రత్యేక హోదా కావాలని మొదటి నుంచి డిమాండ్ చేస్తున్నామని ఆయన తెలిపారు. హోదాకు ప్యాకేజీ ప్రత్యామ్నాయం కాదన్నారు. అవిశ్వాసం పెట్టే విషయంలో బాబు నైతికత ఏంటని విజయసాయిరెడ్డి ప్రశ్నించారు. సీఎం కోరికమేరకే పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని రాజ్యసభలో తాను అడిగిన ఓ ప్రశ్నకు కేంద్రం సమాధానం ఇచ్చిందని ఆయన వివరించారు.

బీజేపీ పలాయనం!

- ఏ విషయం తేల్చని మోదీ, షా
- నా చేతుల్లో ఏమీ లేదన్న స్పీకర్

న్యూఢిల్లీ, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): దాదాపు 13 రోజులుగా లోక్‌సభలో ప్రతిష్టంభన నెలకొన్నప్పటికీ సభను ఎదుర్కొనే ధైర్యం నరేంద్ర మోదీ సారథ్యంలోని బీజేపీ ప్రభుత్వంలో కనపడలేదు. తమ రాష్ట్రాల సమస్యలను తీర్చాలని కోరుతూ వెల్‌లోకి అన్నాడీఎంకె, టీఆర్ఎస్ ప్రతి రోజూ దూసుకువస్తున్నప్పటికీ వారిని బుజ్జగించేందుకు ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయలేదు. నిజానికి అవిశ్వాస తీర్మానాన్ని అడ్డుకోవాలన్న ఉద్దేశం తమకు లేదని, అయితే తమ రాష్ట్రాల సమస్యలు ముఖ్యమని, హామీ ఇస్తే తాము నిరసనలను ఆపుతామని అన్నాడీఎంకె, టీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, స్పీకర్ సుమిత్రా మహజన్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంతకుమార్‌లను వారు కలుసుకున్నప్పుడల్లా ఇదే చెబుతున్నారు. అయితే తమ చేతుల్లో ఏమీ లేదని, అంతా ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ అధ్యక్షుడు అమిత్ షా నిర్ణయించాల్సి ఉందని వారు తెలిపారు. అమిత్ షా... అనంతకుమార్ గదిలో రోజంతా కూర్చుని సభలో పరిణామాలను చిరునవ్వుతో వీక్షిస్తూ ఉండిపోతున్నారు. మోదీ కూడా పార్టీ నేతలను, వచ్చిన ప్రతినిధి వర్గాలను కలుసుకుంటున్నప్పటికీ సభ ప్రతిష్టంభన గురించి మాత్రం ఏమీ మాట్లాడడం లేదు. వీరి నోటి నుంచి పార్లమెంట్‌ను సజావుగా నడిపించేందుకు ఏదైనా సూచనలు వస్తాయేమో చూసిన బీజేపీ నేతలకు ప్రతి రోజూ నిరాశే ఎదురవుతోంది. పార్టీ చీఫ్ విప్‌గా రాకేశ్ సింగ్‌కు కూడా ఎలాంటి సంకేతాలు మోదీ, అమిత్ షా ఇవ్వడం లేదు. శుక్రవారం నాటికి చెబుతామని రాకేశ్‌తో అమిత్ షా అన్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దీనితో శుక్రవారమే సభ వాయిదా పడుతుందని, లేక సోమవారం వాయిదా వేస్తారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. సభలో అవిశ్వాస తీర్మానం చర్చకు వస్తే, ప్రత్యేక హోదాతో పాటు నీరవ్ మోదీ కుంభకోణం, మోదీ హయాంలో జరిగిన తప్పుడు నిర్ణయాలపై చర్చ జరుగుతుందని, ప్రస్తుత పరిస్థితుల్లో దీనికి ప్రభుత్వం సిద్ధంగా లేదని బీజేపీ వర్గాలు తెలిపాయి. తనపై అవిశ్వాసం అన్న పదమే మోదీ జీర్ణించుకోలేకపోతున్నారని ఈ వర్గాలు తెలిపాయి. గుజరాత్ అసెంబ్లీలో కూడా మోదీ ఇదే విధంగా వ్యవహరించారని వారు అంటున్నారు. అన్నాడీఎంకే ఉన్నత స్థాయి కమిటీతో అమిత్ షా ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. తమిళనాడుకు అనుకూలంగా వ్యవహరిస్తే కర్ణాటక ఎన్నికల్లో తమకు నష్టం జరుగుతుందని బీజేపీ వర్గాలు అంటున్నాయి. అలాగే టీఆర్ఎస్ డిమాండ్‌కు తలొగ్గి ఏదైనా హామీ ఇస్తే అది కర్ణాటకలో బీజేపీ హిందూ ఓటు బ్యాంకుకు నష్టం కలిగిస్తుందని కూడా చెబుతున్నాయి. "మాదేముంది. రెండు దక్షిణాది పార్టీలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాయి. వాటిని మరో రెండు దక్షిణాది పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. వారి మధ్య ఐక్యత లేకపోతే మేమేం చేయగలం" అని బీజేపీ నేత ఒకరు వ్యాఖ్యానించారు.



స్పీకర్ సుమిత్రకు అడ్డంగా పెట్టిన టీఆర్ఎస్ ప్లకార్డు

ఏపీకి సహకరించాల్సిన అవసరం లేదు

- కావేరికి, అవిశ్వాసానికి ముడిపెట్టొద్దు: పళని

చెన్నై, మార్చి 21 (ఆంధ్రజ్యోతి): బీజేపీతో 'బంధం'పై అన్నాడీఎంకే పత్రిక 'నమదు అమ్మ' కుండబద్దలు కొట్టింది. ఏపీ హక్కుల సాధనకు మనమెందుకు సహకరించాలని ప్రశ్నించింది. 'టీడీపీ అవిశ్వాస తీర్మానానికి మనమెందుకు మద్దతు ఇవ్వాలి? ఏపీకి హోదా ఇస్తే మనకే నష్టం. మన నాయకురాలు జయలలిత పదేపదే ఈ విషయం గుర్తు చేసేవారు. కేంద్రంపై అవిశ్వాస తీర్మానం పెట్టడం మనకేసాధ్యం. అయితే ఆ ఉద్దేశం మనకిప్పుడు లేదు' అని 'నమదు అమ్మ' పత్రిక పేర్కొంది. కాగా, కేంద్రంపై టీడీపీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని, కావేరి జల వివాదంతో ముడిపెట్టొద్దని తమిళనాడు సీఎం పళనిస్వామి అసెంబ్లీలో అన్నారు.

ఆ రాయితీలు మనకూ ఇవ్వాలి

- హోదా రాష్ట్రాల జాబితాలో ఏపీనీ చేర్చాలి: యనమల



అమరావతి, మార్చి 21(ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదా ఉన్న ఈశాన్య రాష్ట్రాలు, కొండ రాష్ట్రాలకు పారిశ్రామిక రాయితీలను కేంద్రం ఇటీవల పదేళ్లు పొడిగించిందని, అందుకే ఇప్పుడు తాము ఆ రాయితీలను డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు తెలిపారు. బుధవారం ఆయన ఇక్కడ అసెంబ్లీ లాబీల్లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. 'జీఎస్టీ అమలు సమయంలో దేశం అంతా ఒకేపన్ను విధానం ఉంటుందని, హోదా ఉన్న రాష్ట్రాలకు కూడా పన్ను రాయితీలు ఎత్తేస్తున్నామని కేంద్రంలోని పెద్దలు మాతో చెప్పారు. రాయితీలు అమల్లో ఉన్న పరిశ్రమల సంగతేమిటని హోదా ఉన్న రాష్ట్రాల ప్రతినిధులు అప్పట్లోనే జీఎస్టీ కౌన్సిల్లో అడిగారు. ఎవరికైనా అంతే... అని అప్పట్లో అందరిముందూ చెప్పారు. ఆ తర్వాత రహస్యంగా ఆ రాష్ట్రాలకు జీఎస్టీ రాయితీలు ఇచ్చారు. అక్కడ పన్ను రాయితీలు ఉన్న పరిశ్రమలకు జీఎస్టీని కేంద్రమే భరిస్తుందని ఆదేశాలు ఇచ్చారు. ఆర్టీఏ చట్టం కింద వివరాలు సేకరిస్తే ఈ విషయం తెలిసింది. ఆ రాష్ట్రాల పక్కన ఏపీ పేరు కూడా చేర్చాలని కోరినా కేంద్రం ఒప్పుకోలేదు. దానికోసమే మేం ఇప్పుడు పోరాడుతున్నాం' అని ఆయన వివరించారు. ఆ రాష్ట్రాలకు జీఎస్టీ రాయితీల కోసం ఇటీవలి కేంద్ర బడ్జెట్‌లో రూ.27వేల కోట్లు కేటాయించారని, దీనితో అవి ఇప్పుడు అధికారికంగా అమలు అవుతున్నాయని తెలిపారు. ఇక లోక్‌సభలో టీడీపీ ఎంపీలు ఇచ్చిన అవిశ్వాస నోటీసును కేంద్ర ప్రభుత్వమే అడ్డుకుంటున్నట్లు అనిపిస్తోందని యనమల వ్యాఖ్యానించారు. 'పార్లమెంట్‌లో పరిస్థితి సవ్యంగా లేదు కాబట్టి అవిశ్వాసం నోటీసును పరిగణనలోకి తీసుకోలేదని చెబుతున్నారు. కానీ ప్రభుత్వం తన బిల్లులన్నీ అవే పరిస్థితుల్లో ఆమోదించుకుంటోంది. తన పనులన్నీ చక్కపెట్టుకోంటోంది. ఒక్క అవిశ్వాసం నోటీసుకు మాత్రం సభ సవ్యంగా ఉండాలని చెబుతోంది. ఇది సరికాదు. గతంలో కాంగ్రెస్ ఎలా చేసిందో ఇప్పుడు బీజేపీ కూడా అలాగే చేస్తోంది' అని విమర్శించారు. రాజకీయంగా దూరమైనంత మాత్రాన రాజ్యాంగం ప్రకారం రాష్ట్రానికి కేంద్రం ఇవ్వాల్సిననిధులను ఆపడం సాధ్యం కాదని మంత్రి చెప్పారు. పోలవరం పనుల్లో రాష్ట్రం ఖర్చుచేసిన నిధులను కేంద్రం తిరిగి ఇస్తోందని, ముందుగా ఇవ్వడం లేదని తెలిపారు. ఈ విధంగా రాష్ట్రానికి ఇంకా రూ.2,800కోట్లు రావాల్సి ఉందని చెప్పారు. రెవెన్యూ లోటును తాము అధికారంలోకి రాకముందు కేంద్ర పాలనలో ఉన్నప్పుడే రూ.16వేల కోట్లుగా అంచనా వేశారని, దాన్ని కాగ్, రిజర్వు బ్యాంక్, నీతి ఆయోగ్ కూడా నిర్ధారించాయని తెలిపారు. ఇంతమంది వేసిన లెక్కలు కాదని, కేంద్రం సొంత లెక్కలు వేసి, తగ్గించి చూపడం ఏం న్యాయమని మంత్రి ప్రశ్నించారు. పోలవరంలో పనులన్నీ కేంద్రసంస్థల ఆధీనంలోనే జరుగుతున్నాయన్నారు. వాటిపై విచారణ ఏం చేస్తారు, ఎవరిపై చేస్తారంటూ యనమల విస్మయం వ్యక్తం చేశారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.